వార్త
నవ సాహిత్యంపై వెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 324, పేజీలు : 16 వెల : 8.00

ఇక ఆధార్‌కు పాస్ట్‌పోర్ట్ తరహా వెరిఫికేషన్

ప్రధాని మోడీ అయోధ్య పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు

5లో




శనివారం విజయవాడలో సాధారణ ఎన్నికల సన్నద్ధతపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు

## తక్కువ పోలింగ్ ప్రాంతాలపై ఇసి ప్రత్యేక పరిశీలన

### ఓటర్ల జాబితా స్వచ్ఛత, అధిక పోలింగ్ శాతం.. రెండూ ముఖ్యమే

### సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ వ్యాస్‌ల నేతృత్వంలోని బృందం సూచనలు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో ఓటర్ల పూర్తిస్థాయి భాగస్వామ్యం ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు మూలమని. ఓటర్ల జాబితా 100 శాతం స్వచ్ఛత ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవడం కూడా అంతేముఖ్యమని కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) ప్రతినిధుల బృంద సారధి, సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ≫2

# సాగులో మరిన్ని సంస్కరణలు

## వ్యవసాయ రంగంలో రాష్ట్రం శక్తిమంతం కావాలి

## నాణ్యమైన పంట ఉత్పత్తి దిశగా చర్యలు

## 50 శాతం రాయితీపై కిసాన్ డ్రోన్‌లు : సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన ఆర్థిక వనరుగా వ్యవసాయరంగాన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. తదనుగుణమైన చర్యలను కీలకంగా క్రమం తప్పకుండా అమలు చేయాలని సిఎం జగన్ ఆదేశం. అందుకు అనుగుణంగా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికార యంత్రాంగం రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించే విధంగా పటిష్టమైన ప్రణాళికను అమలు చేయాలని సిఎం జగన్‌ఆదేశించారు. ఈ క్రమంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వ యంత్రాంగం అధీకృతంగా కార్యచరణ చేపట్టింది.ఇప్పటికే రాష్ట్ర ఆదాయ వనరుల్లో అగ్రగణ్యంగా ఏపీ ఉంది. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలు,ఇ-క్రాపింగ్,బహుళార్థక ప్రయోజన కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విత్తనం నుంచి నాణ్యమైన పంట ఉత్పత్తి, మార్కెటింగ్ బాధ్యతల్లో ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుంది. 50శాతం రాయితీపై కిసాన్ డ్రోనులను అందిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలక సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు..ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బందిలేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యాచరణలో జాప్యం ఉండకూడదన్నారు.
ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది.అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు. గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు ≫2

# చంద్రబాబుతో 'పికె' వ్యూహం!

## టిడిపి అధినేత నివాసంలో విస్తృత చర్చలు

## జరిపిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్

## గతంలో వైఎస్సార్సీకి సేవలందించిన పికె

## రాబిన్‌శర్మ సర్వేలపై విస్తృతంగా చర్చలు

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. గత ఎన్నికల్లో అధికార వైఎస్సార్సీ ఎన్నికల ప్రచార వ్యూహకర్తగా వ్యవహరించిన ప్రశాంత్ కిశోర్ శనివారం తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు.ఈ ఎన్నికల్లో ఆయన టిడిపి తరపున పనిచేసే అవకాశాలున్నట్లు కీలక సమాచారం.ఈ భేటీపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది. అయితే యువగళం పాదయాత్ర ముగిసిన వెంటనే ఎన్నికల సన్నద్ధతలో భాగంగా లోకేష్ హైదారాబాద్‌లో ప్రశాంత్ కిశోర్‌ను కలిసారు.ప్రశాంత్ కిశోర్ బీహార్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక రాజకీయపార్టీకి అధినేతగా ఉన్నారు.గత ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ మార్గదర్శనంలో సిఎం,వైఎస్సార్సీ అధినేత జగన్ నడిచి విజయాన్ని సాధించారనే ప్రచారం కీలకంగా ఉంది.అయితే ఎన్నికల అనంతరం రమారమీ



రెండేళ్లు సిఎం జగన్‌తో ఉన్న ప్రశాంత్ కిశోర్(పీకే) తరువాత క్రమంలో దూరమయ్యారు.ఓటర్లను ఆకర్షించేందుకు కుల,వర్గ తత్వాలకు సంబంధించి పికె ఇచ్చిన సలహాలను సిఎం జగన్ తీవ్రంగా వ్యతిరేకించారంటారు. పికె ఆలోచన సరళితో ముందుకు నడిస్తే ఏపీలో ముందుకు నడవలేమని సిఎం జగన్ అప్పట్లో సన్నిహితులతో వ్యాఖ్యానించినట్లు సమాచారం. రెండేళ్లుగా ఆయన ప్రశాంత్ కిశోర్‌ను దూరంగా ఉంచారు.ప్రశాంత్ కిశోర్ ఎపిలో జగన్ పాలనపై పలు జాతీయ చానెల్స్‌లో పలు పర్యాయాలు ప్రతికూల విమర్శలు చేసారు. ఈ క్రమంలో ఆయన చంద్రబాబుతో విజయవాడలోని ఆయన ఇంట భేటీ కావడం సంచలన అశంగా పరిణమించింది.ఈ భేటీలో చంద్రబాబు ప్రస్తుత సలహాదారుగా,వ్యూహకర్తగా ఉన్న రాబిన్‌శర్మ కూడా పాల్గొన్నారు. రాబిన్‌శర్మ జట్టు ఇప్పటి వరకు చేసిన సర్వేల నివేదికలపై ఈ సమావేశంలో చర్చిస్తున్నారు. టిడిపితో జనసేన పొత్తు, సోషల్ మీడియాను బలోపేతం చేయడం తదితరంశాలపై ప్రశాంత్ కవిశోర్‌తో చంద్రబాబు చర్చిస్తున్నారంటున్నారు. ఇటీవల తెలంగాణా ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ మార్గదర్శనంలో కెసిఆర్ కొంత వరకు నడిచి దెబ్బతిన్నారనే విమర్శలున్న నేపథ్యంలో చంద్రబాబు ఆయనతో జతకడతారా?అనే అంశంపై విశ్లేషకులు అనుమానంవ్యక్తం చేస్తున్నారు.

### ఐఆర్ఆర్ కేసు

## చంద్రబాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పు వాయిదా

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇన్నర్‌రింగ్ రోడ్డు వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు,ఆయన హయంలో మంత్రిగా పని చేసిన నారాయణలను నిందితులుగా పేర్కొంటూ ఎపి సిఐడి కేసు నమోదు చేసింది.ఈ వ్యవహారాల్లో లబ్ధి చేకూర్చినందుకుగాను స్థిరాస్తితో సహా వివిధ వ్యాపారులు చేసే లింగమనేని రమేష్ ఆయనకు ఇల్లు ఇచ్చారని అభియోగం, ప్రస్తుతం చంద్రబాబు విజయవాడ సమీపంలోని ఉండవల్లి కట్టపై ఉంటున్న నివాసగృహం ఐఆర్ఆర్‌లో ప్రయోజనం కలిగించినందుకు రమేష్ చంద్రబాబుకు ఇచ్చారని సిఐడి ఆరోపిస్తుంది.
అదే విధంగా నారాయణ ఈ వ్యవహారంలో తన బినామీలైన బంధువులకు ప్రయోజనం చేకూర్చుకున్నారని సిఐడి ఆరోపణ.ఇందుకు సంబంధించిన సిఐడి జ్యూడిషియల్ అనుమతి తీసుకున్న తరువాత చంద్రబాబు,ఆయన కుమారుడు మాజీ మంత్రి నారా లోకేష్,మరో మాజీ మంత్రి నారాయణ. ఆయన బంధువులపైన సిఐడి కేసు నమోదు చేసింది.ఈ కేసులో ముందస్తు బెయిల్‌ను కోరుతూ ఎపి హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంలో చంద్రబాబు, సిఐడి తరపు న్యాయవాదులు హైకోర్టులో వాద ప్రతివాదనలు చేసారు. దీంతో ఇరువర్గాలను లిఖిత ≫2



శనివారం గుంటూరులో నంది నాటకోత్సవాల ప్రారంభసభలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

# సజీవంగా నాటకరంగం

### నంది నాటకోత్సవాల ప్రారంభసభలో మంత్రి చెల్లుబోయిన

### ఈ రంగానికి సిఎం మరింత ప్రోత్సాహం: విజయ్‌కుమార్ రెడ్డి

### గుంటూరులో ఘనంగా నంది నాటకోత్సవాలు

**అమరావతి, డిసెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజహితాన్ని కాంక్షించే నాటకరంగాన్ని సజీవంగా ఉంచేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారని సమాచార శాఖ, సినిమాటోగ్రఫీ, బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ తెలిపారు.. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నంది నాటకోత్సవాలు 2022 ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర చలనచిత్ర టివి, మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి, ఎపి స్టేట్ ఫిల్మ్ టివి థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఎక్స్ అఫీషియో సెక్రటరీ, సమాచార పౌరసంబంధాల శాఖ టి.విజయ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ విప్ లేళ్ల అప్పిరెడ్డి, జిల్లా జెసి జి.,రాజకుమారి, నగర పాలక సంస్థ మేయర్ కావటి శివ నాగమనోహం నాయుడుతో కలిసి పాల్గొన్నారు.
తొలుత స్వాతంత్ర్య సమరమోధుడు, కళాకారుడు దివంగత బలిజేపల్లి లక్ష్మీకాంతం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈసందర్భంగా మంత్రి చెల్లుబోయిన మాట్లాడుతూ,కళలు వినోదంతపాటు సమాజంలో సంస్కరణలకు దోహదపడుతున్నాయన్నారు. కళాకారులు ఆర్జితం కంటే ఆశయం, సమాజ హితం కోసం ప్రదర్శనలు చేస్తుంటారని తెలిపారు కళాకారుల జీవన ప్రమాణాలు, వారి ఆశయాలు, తపనపట్ల చిత్తశుద్ధితో వారిని ప్రోత్సహించాలని సిఎం జగన్ నంది నాటకోత్సవాలను ఘనంగా నిర్వ ≫4

### సెంచురీ పరిశ్రమ

## ప్రగతికి మైలురాయి - సిఎం జగన్

**బద్వేలు, డిసెంబరు 23 ప్రభాతవార్త :** బద్వేలు నియోజవకర్గంలో ఏర్పాటు అయిన సెంచరి పరిశ్రమ జిల్లా పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయి అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం గోపవరం మండల పరిధిలోని ఇండస్ట్రియల్ పార్కులో నూతనంగా నిర్మించిన సెంచరి పానెల్ లిమిటెడ్ పరిశ్రమ ఉత్పత్తి యూనిట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం లాంజ్ రూములో ముఖ్యమంత్రి, సెంచురిప్లై కంపెనీకి సంబంధించిన వీడియోను తిలకించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రానికి సమీపంలో గోపవరం మండలంలో ఏర్పాటైన ఇండ స్ట్రియల్ పార్కులో అన్ని మౌలిక సదుపాయాలతో సహా ఎకరా 15 లక్షల రాయితీ ధరతో ఎపిఐఐసి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి వంద ఎకరాల విస్తీర్ణంలో సెంచరీ పానెల్ లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటు అయ్యిందన్నారు. 956కోట్లతో రూపుదిద్దుకున్న ఈపరిశ్రమలో మీడియం డెన్సిటి ఫైబర్ బోర్డు ఐప్రైజర్ ల్యామినేట్స్ ఉత్పత్తిని ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగింది. చెక్క పలకలు, అలంకరణకు సంబంధించిన వుడ్ షిట్స్ తయారీలో దేశంలోనే ప్రసిద్ధిగాంచిన సెంచరీ పానెల్ లిమిటెడ్ సంస్థ అని 2266 మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఈ ప్రాంతంలో ఏర్పాటు అయ్యిందన్నారు. అంతేకాకుండా స్వలాభాలకోసం కాకుండా నియోజకవర్గ పరిసర ప్రాంతాల రైతులకు లబ్ధి చేకూర్చేలా కంపెనీకి అవసరమైన ముడి ≫2

## చిదంబరం నేతృత్వంలో ఎఐసిసి మేనిఫెస్టో కమిటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** కాంగ్రెస్ పార్టీ వచ్చే సార్వత్రిక ఎన్నికలకోసం 16 మందిసభ్యులతోకూడిన మేనిఫెస్టో కమిటీని నియమించింది. సీనియర్ నాయకుడు మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి రాజ్యసభ సభ్యుడు పి.చిదంబరం ఈ కమిటీకి చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కమిటీలో కీలకంగాపనిచేస్తారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంనుంచే సార్వత్రిక ఎన్నికలకు పార్టీ నగారా మోగించింది. క్షేత్రస్థాయినుంచి కేడర్‌ను అప్రమత్తం చేసింది. దీనికి ≫2



ప్రమాదానికి కారణమైన ఒల్వో బస్సు

### చీకట్లోనే తెల్లారిన

## అన్నదాతల బతుకులు

### కల్లూరు సమీపాన జాతీయ రహదారిపై ట్రాక్టర్‌ను ఢీ కొన్న బస్సు

### ఘటనా స్థలంలో నలుగురు రైతుల మృతి

### చెల్లా చెదురుగా బియ్యం, మృతదేహాలు

4లో

# వైకుంఠ ఏకాదశి.. ఆలయాలు కిటకిట

### ● ఉత్తరద్వార దర్శనం కోసం భక్తులు బారులు ● తిరుమల, భద్రాచలం, యాదాద్రి, అన్నవరం తదితర పుణ్యక్షేత్రాలకు వెల్లువెత్తిన భక్తులు

### ● తెల్లవారుజామునుంచే అధిక సంఖ్యలో రాక ● తిరుమలలో 10 రోజులు కొనసాగనున్న ఉత్తరద్వార దర్శనం



శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో పోటెత్తిన భక్తులు

**ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్, డిసెంబరు 23:** ముక్కోటి పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం నుంచి స్వామి వారి దర్శనానికి తెల్లవారు జామున నాలుగు గంటల నుంచే భక్తులు బారులు తీరారు. అన్ని ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరుమల, సింహాచలం, అన్నవరం, శ్రీశైలం వంటి ముఖ్య పుణ్యక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ముక్కోటి ఏకాదశి రోజున ఆలయాల్లో ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని సందర్శిస్తే సమస్త పుణ్యపరంపంరలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. తిరుమలలో భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో ముందుగానే టోకెన్లు జారీ చేశారు తెల్లవారు జామున ఒంటి గంటన్నర నుంచే భక్తులకు వైకుంఠద్వారం ద్వారా దర్శనం కల్పించారు సుమారు నాలుగు వేల మందికి విఐపి బ్రేక్ దర్శనాలు ≫2



శనివారం భద్రాచలంలో ఉత్తరద్వార దర్శనానికి పెద్దసంఖ్యలో వెళుతున్న భక్తులు

24-12Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:43 AM Page 1






వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో శనివారం పుష్పాలంకృతమైన ధ్వజస్తంభం, విద్యుద్దీపాలంకరణలో ఆలయ ప్రాంగణం

# వైకుంఠ ఏకాదశి.. ఆలయాలు కిటకిట

≫ కల్పించారు క్యూలైన్లలో భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించారు. ఈ ఉత్తర ద్వార దర్శనం పది రోజుల పాటు కొనసాగనుందని టిటిడి అధికారులు వెల్లడించారు. శ్రీశైల మహాక్షేత్రంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. తెల్లవారు జామున శ్రీ స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను శోభాయమానంగా ముస్తాబుచేసి స్వామి వారికి ఉత్తర ద్వార దర్శనం ముఖంగా కొలువు దీర్చారు. ఉత్సవ మూర్తులను రావణ వాహనంపై కొలువు దీర్చి గ్రామోత్సవానికి తీసుకువచ్చారు. అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి 5 గంటల తరువాత ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకునే వెసులుబాటు కల్పించారు. అయితే అర్ధరాత్రి నుంచే భక్తులు బారులు తీరి కనిపించారు. శేషపాన్పుపై పవళించిన శ్రీ మహా విష్ణువు, ఆయన పాదాల చెంత మహాలక్ష్మి అమ్మవారు అలంకరణలో స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించుకునే అవకాశం కల్పించారు తెలంగాణలోని రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు, తెల్లవారు జామున ఐదు గంటల నుంచి ఉత్తర ద్వారం ద్వారా దర్శనానికి భక్తులు బారులు తీరారు. హన్మకొండ లోని శ్రీదేవీ భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం, వరంగల్‌లోని శ్రీ బాలాజీ ఆలయాలకు భక్తులు పోటెత్తారు, యాదాద్రిలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారు జామునుంచే భక్తుల తాకిడి పెరిగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు అన్ని ప్రాంతాల్లో స్థానికంగా ఉన్న వైష్ణవాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఆలయ కమిటీలు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. తెల్లవారు జామున మొదలైన ఉత్తర ద్వార దర్శనం సందడి రాత్రి పది గంటల వరకు కొనసాగింది. అలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

# సాగులో మరిన్ని సంస్కరణలు

≫ నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్ల బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు..గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామ్తని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. రైతు అవసరాలకు ఏనాడు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయలేదన్నారు, రాత్రి సమయాల్లో విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్లి రైతులు నానా ఇబ్బందులు పడే వారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ పరిస్థితులను పాదయాత్ర సమయంలో తాను స్వయంగా చూసానన్నారు. ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిది గంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు.

అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ. 8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. ఉచిత సరఫరా, మీటర్లు అమరిక తదితరంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు, నాలుగు దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేల మోగా వాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబందించిన ప్రణాళిక, ఒప్పందం తదితరఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు.. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు. మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు.

వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కూడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు.

ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడదన్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలనా న్నరు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరాచేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్ధమయ్యే విధంగా చెప్పాలన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# ఎఐసిసి మేనిఫెస్టో కమిటీ

≫ తోడు వరుసవెంబడి కాంగ్రెస్ కమిటీలనునియమిస్తూ వస్తోంది. ప్రస్తుత మేనిఫెస్టో కమిటీకి ఛైర్మన్‌గా చిదంబరం, ఛత్తీస్‌గఢ్ మాజీ డిప్యూటి సిఎం టిఎస్ సింగ్‌దేవ్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కూడా కమిటీలో సభ్యులుగా ఉన్నారు. సీనియర్‌నాయకులు కేంద్రమాజీ మంత్రులు ఆనంద్‌శర్మ, జైరామ్ రమేష్‌తోపాటు సీనియర్ నాయకుడు డా. శశిథరూర్, గైకాంగం, గౌరవ్‌గగోయ్, ప్రవీణ్ చక్రవర్తి, ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి, కె.రాజు, ఓంకార్‌సింగ్ మార్కమ్, రంజీత్ రంజన్, జిగ్నేష్‌మేవాని, గురుదీప్ సప్పల్‌లను సభ్యులుగా నియమిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ప్రకటన విడుదలచేసారు. కాగా ప్యానెల్‌లో ఏకైక ముఖ్యమంత్రిగా సిద్దరామయ్య మాత్రమే ఉన్నారు. అంతకుముందు పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఆనంద్‌వర్మ, చిదంబరం, జైరామ్‌రమేష్‌లు ఉన్నారు. ప్రజలనుంచి అభిప్రాయ సేకరణ జరిపి మేనిఫెస్టోను రూపొందించాలని పార్టీపరంగా నిర్ణయించారు. వీరిలో కొందరు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. మరికొందరు రాజ్యసభ, లోక్‌సభ సభ్యులుగా కూడా ఉన్నారు.

# తీర్పు వాయిదా

≫ పూర్వక వాదనలు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. వీటిని పరిశీలించిన హైకోర్టు నాయమూర్తి. చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై తీర్పును రిజర్వ్ చేశారు. ఇదే సందర్భంలో ఎసిబి కోర్టుతో పాటు హైకోర్టులోను నారాలోకేష్ అరెస్ట్ అనుమతి కోరుతూ సిఐడి పిటిషన్‌ను దాఖలు చేసింది. సిఐడి దాఖలు చేసిన లిఖిత పూర్వక వాదనల్లో టిడిప నేత లోకేష్‌పై చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వాటి వారు లిఖిత పూర్వకంగా చంద్రబాబు తరపు న్యాయ వాదులు హైకోర్టులో దాఖలు చేశారు.



సెంచురి ప్లై పరిశ్రమను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి

# ప్రగతికి మైలురాయి

≫ సరుకును రైతులనుంచి నేరుగా కొనుగోలు చేస్తుందన్నారు. భవిష్యత్ అవసరాల కొరతను తీర్చేందుకు గాను ఈ కంపెనీ ద్వారా 8 సంవత్సరాలలో 80 ఎకరాల భూమిలో చెట్లను పెంచేందుకు స్థానిక రైతులను ప్రోత్సహిస్తున్నారన్నారు. పరిశ్రమకు నీటి అవసరాలకు గానుప్రభుత్వం బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నుంచి 07 టీఎంసీ నీటినికూడా కేటాయించడ మైందన్నారు . రిజర్వాయర్ నుంచి ప్లాంటు సైట్ కొరకు రూ. 45కోట్లతో వాటర్ పైపులైన్ ఏర్పాటు చేశామన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా కోసం ఏపీఐఐసీ ద్వారా 19.11 కోట్లు వెచ్చించి 132 కేవి. విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి, అడా చైర్మన్ సింగసాని గురుమోహన్, ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి, సెంచరి ప్లైవుడ్ చైర్మన్ సజ్జన్ బజంకా , మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్, ఎగ్జిక్యూటి డైరెక్టర్ కేశన్ బజంకా తదితరులు ఉన్నారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:23/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 257330
2nd Prize Rs.7000/- 30580
3rd Prize Rs.3500/-
02109 14724 20409 29733 38827
40417 50892 73148 73633 86532
4th Prize Rs.200/-
1798 3638 4222 4390 5487 5634 6333
7269 7511 9452
5th Prize Rs.100/-
1530 1559 4232 4920 6274 6451 6719
7238 7891 9179
6th Prize Rs.50/-
0015 1007 2159 4061 5935 7313 9475
0119 1012 2360 4410 6100 7579 9499
0219 1028 2439 4411 6202 7651 9537
0228 1253 2453 4523 6215 7742 9555
0314 1285 2465 4660 6385 7817 9584
0333 1339 2550 4775 6555 7858 9675
0370 1372 2844 4777 6564 7972 9692
0402 1396 3039 5042 6576 8030 9758
0540 1423 3167 5113 6683 8036 9914
0669 1465 3417 5313 6738 8180 9948
0739 1499 3568 5600 6792 8218
0780 1880 3702 5747 6936 8398
0784 1891 3833 5754 6987 8471
0926 1971 3938 5872 7290 8885
0935 2065 4031 5892 7302 9379

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 839286
2nd Prize Rs.7000/- 20532
3rd Prize Rs.3500/-
28304 31732 33604 40475 42373
46933 52953 55645 56998 63089
4th Prize Rs.200/-
2490 2662 3139 3309 4025 4583 6870
8819 9316 9389
5th Prize Rs.100/-
1122 1566 2189 4133 6376 6390 7060
7182 8626 8826
6th Prize Rs.50/-
0087 1951 3208 4546 5842 7513 8509
0186 2008 3262 4570 5883 7514 8764
0240 2166 3392 4594 6014 7536 8780
0263 2206 3507 4867 6172 7610 9303
0354 2242 3544 4882 6428 7744 9342
0417 2411 3555 4931 6517 7805 9420
0446 2432 3780 4979 6577 7910 9462
0510 2454 3860 5188 6683 7916 9599
0522 2456 4051 5222 6868 7963 9835
0797 2476 4178 5270 6937 8013 9929
0948 2493 4280 5419 7054 8025
1059 2778 4304 5649 7215 8092
1378 2805 4363 5680 7219 8097
1909 2822 4464 5692 7310 8423
1943 3134 4526 5729 7351 8494

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:23/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 441820
2nd Prize Rs.7000/- 06253
3rd Prize Rs.3500/-
11965 15801 35865 43125 57155
63179 70630 71228 76324 86263
4th Prize Rs.200/-
0071 0801 0849 1836 4881 5139 5376
7121 8034 8146
5th Prize Rs.100/-
0555 0637 0745 1453 2190 3189 4041
5034 5143 8570
6th Prize Rs.50/-
0062 1644 3126 4487 5831 7503 9526
0130 1649 3290 4489 5975 7639 9586
0379 1668 3486 4596 6005 7740 9588
0387 1678 3704 4684 6054 7795 9625
0656 1851 3830 4793 6292 7983 9736
0752 1890 3854 4862 6439 8157 9759
0763 1902 3918 4901 6913 8217 9804
0780 2120 4025 4910 7109 8331 9811
0896 2272 4063 5003 7165 8828 9861
1013 2365 4084 5232 7187 8846 9874
1084 2418 4286 5274 7194 8999
1134 2727 4290 5377 7234 9060
1291 2813 4304 5495 7425 9178
1444 2973 4369 5540 7468 9315
1463 3019 4404 5552 7471 9322

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 174481
2nd Prize Rs.7000/- 17520
3rd Prize Rs.3500/-
08097 11781 11873 22272 34696
60164 62364 70102 75656 83585
4th Prize Rs.200/-
0704 2128 2314 5797 6051 7532 8204
8244 8307 9198
5th Prize Rs.100/-
0063 0330 0555 0599 1684 3114 7131
7165 7768 8898
6th Prize Rs.50/-
0285 2099 3660 4694 6307 7506 9262
0366 2232 3908 5083 6540 7696 9341
0503 2308 4015 5105 6646 7892 9425
0525 2365 4058 5288 6664 7900 9703
0657 2435 4092 5381 6704 7915 9751
0701 2500 4098 5576 6948 8088 9770
0746 2506 4154 5579 6968 8198 9789
0756 2530 4160 5624 6990 8234 9870
1409 2531 4198 5655 7019 8259 9921
1425 2718 4230 5691 7056 8613 9947
1512 2950 4332 6064 7149 8740
1720 3084 4386 6076 7345 8912
1912 3147 4413 6079 7386 9106
1932 3408 4535 6158 7462 9163
1938 3572 4673 6298 7503 9209

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:23/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 354119
2nd Prize Rs.7000/- 68172
3rd Prize Rs.3500/-
02616 38569 43151 45347 47556
61449 64569 86617 89695 97058
4th Prize Rs.200/-
0156 0234 1115 3126 6039 6893 6907
7064 8908 9442
5th Prize Rs.100/-
1190 2095 3370 4338 4339 4357 7839
8602 9678 9994
6th Prize Rs.50/-
0011 1197 2984 3777 5096 7078 8563
0149 1228 3123 3813 5200 7082 8697
0319 1271 3222 3864 5249 7189 8859
0355 1672 3232 4052 5286 7283 8879
0430 1680 3323 4493 5458 7370 9145
0434 1703 3347 4556 5545 7544 9201
0494 1882 3381 4560 5634 7601 9218
0574 1959 3408 4664 5858 7629 9288
0606 2000 3478 4684 6062 7677 9431
0783 2262 3496 4693 6158 7731 9962
0883 2337 3525 4694 6328 7974
0903 2454 3567 4842 6664 8095
0912 2600 3634 4923 6819 8196
1005 2684 3724 5071 6906 8252
1009 2720 3756 5084 6996 8506

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 126770
2nd Prize Rs.7000/- 46440
3rd Prize Rs.3500/-
14328 14425 31863 36289 36637
37866 70315 71075 90197 92562
4th Prize Rs.200/-
0543 2887 3158 3217 3266 3540 4999
5418 6539 6546
5th Prize Rs.100/-
1192 1605 2529 2613 3746 4727 5494
5593 6099 7413
6th Prize Rs.50/-
0130 1395 3156 4568 6346 7404 9171
0166 1500 3165 4604 6385 7408 9328
0173 1697 3534 4767 6460 7462 9343
0381 1838 3583 4942 6500 7506 9489
0496 1947 3609 4964 6666 7578 9542
0567 2115 3670 5126 6699 7634 9670
0764 2333 3714 5206 6701 7766 9705
0987 2516 3716 5587 6828 7954 9849
0993 2557 3731 5633 7159 8013 9903
1060 2626 3772 5657 7161 8647 9916
1068 2700 3823 5725 7162 8674
1138 2851 3867 5768 7222 8743
1213 2909 4040 5885 7239 8894
1244 3076 4101 6260 7370 9048
1314 3141 4230 6340 7403 9126

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:23/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 287306
2nd Prize Rs.7000/- 55024
3rd Prize Rs.3500/-
01636 02160 12078 17642 27619
39150 48399 70179 75054 91918
4th Prize Rs.200/-
0675 0737 0778 1176 2032 6180 7162
7867 8517 9524
5th Prize Rs.100/-
2460 3022 3046 4534 6846 7002 8114
8379 8655 9393
6th Prize Rs.50/-
0137 1950 3102 4248 5511 6947 8602
0189 2035 3159 4324 5535 7073 8862
0566 2076 3223 4373 5731 7149 8890
0607 2183 3465 4401 5775 7182 9035
0616 2199 3502 4460 5794 7366 9096
0643 2263 3535 4494 5944 7422 9177
0765 2309 3751 4508 6017 7595 9184
0868 2433 3768 4510 6036 7711 9322
0933 2470 3790 4609 6231 7784 9523
1050 2489 3828 4650 6272 7934 9723
1088 2500 3864 4740 6539 8230
1259 2608 3934 4885 6626 8268
1274 2724 4032 5275 6779 8347
1772 2787 4053 5346 6796 8431
1857 2946 4196 5436 6848 8581

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 583836
2nd Prize Rs.7000/- 47147
3rd Prize Rs.3500/-
04274 19255 21622 34775 63863
64661 71314 75720 79633 85002
4th Prize Rs.200/-
0299 1432 1771 2262 2272 2717 3906
5496 7935 8783
5th Prize Rs.100/-
0404 0895 1228 5035 5740 5990 7519
9133 9169 9456
6th Prize Rs.50/-
0182 1560 3454 5161 6040 7164 8885
0220 1965 3813 5207 6112 7171 9332
0326 2001 3856 5350 6244 7457 9391
0388 2075 3948 5443 6408 7571 9448
0413 2112 3962 5492 6610 7824 9547
0570 2173 4065 5508 6723 7923 9653
0705 2346 4140 5511 6745 7924 9714
0758 2420 4172 5517 6791 8337 9797
0837 2508 4361 5606 6842 8381 9899
1046 2547 4419 5631 6936 8409 9949
1184 2724 4527 5704 6942 8491
1262 2804 4763 5775 6976 8610
1323 2996 4772 5855 7011 8707
1405 3209 4808 5999 7065 8733
1519 3304 5119 6034 7138 8743

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:23/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 723753
2nd Prize Rs.7000/- 83618
3rd Prize Rs.3500/-
02955 08249 21250 29532 45050
51716 63852 63896 87283 94396
4th Prize Rs.200/-
0011 0180 1093 1660 3434 3786 6779
7123 7985 8921
5th Prize Rs.100/-
0738 0904 2361 2935 2960 6801 6867
7445 8369 8441
6th Prize Rs.50/-
0013 1244 2736 4560 6051 7904 9097
0111 1493 2917 4633 6057 7928 9242
0138 1558 2925 4868 6283 7958 9311
0143 1787 2941 4895 6570 8063 9384
0193 1832 3003 4906 6620 8259 9435
0265 1896 3104 4929 6733 8320 9890
0480 1934 3196 5040 6746 8436 9901
0565 1958 3630 5238 6755 8549 9907
0593 1999 3841 5326 6937 8589 9968
0652 2030 3980 5555 6972 8740 9971
0795 2058 4047 5628 7000 8747
1057 2071 4110 5660 7018 8815
1071 2345 4142 5678 7151 8892
1100 2556 4284 5708 7254 9004
1168 2566 4321 6005 7842 9056

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 642488
2nd Prize Rs.7000/- 72921
3rd Prize Rs.3500/-
09223 16023 16661 17423 42490
43113 49049 51550 73321 86410
4th Prize Rs.200/-
0755 2127 2175 2526 3312 3387 6261
6384 7461 7614
5th Prize Rs.100/-
0637 1102 1882 3935 4633 5581 5974
6781 7186 9161
6th Prize Rs.50/-
0012 1067 2845 4880 6414 7855 9508
0020 1074 2974 5008 6428 7982 9722
0025 1131 3028 5015 6674 8048 9729
0060 1411 3063 5448 6704 8095 9763
0092 1789 3078 5565 6850 8100 9823
0219 1926 3294 5566 7009 8137 9866
0263 2049 3316 5588 7060 8355 9904
0284 2169 3828 5771 7199 8461 9908
0290 2256 3905 5819 7238 8464 9913
0355 2368 3950 5866 7282 8565 9951
0467 2459 4103 5875 7497 8657
0471 2484 4225 5945 7544 9001
0619 2504 4400 5947 7546 9144
0724 2587 4515 6132 7601 9428
0763 2718 4649 6189 7636 9454

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:23/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 449439
2nd Prize Rs.7000/- 51961
3rd Prize Rs.3500/-
16381 27222 38428 49902 51410
62741 73217 73938 84979 95339
4th Prize Rs.200/-
0713 1278 1471 2082 3383 5681 7272
8770 9761 9991
5th Prize Rs.100/-
0282 0506 2282 2817 4610 4992 6900
7716 7944 8440
6th Prize Rs.50/-
0008 1224 2628 4262 5523 7118 9023
0105 1346 2678 4396 5561 7405 9034
0185 1377 2682 4412 5649 7418 9164
0227 1450 2766 4502 5705 7551 9570
0252 1614 2974 4525 5912 7588 9665
0353 1666 3119 4554 5942 7610 9681
0530 1672 3276 4692 6114 7975 9698
0538 1693 3616 4766 6406 7984 9752
0567 1887 3780 4880 6572 7997 9802
0647 1930 3787 4986 6636 8068 9857
0711 1940 3799 5155 6692 8075
0820 2044 3809 5207 6697 8131
0840 2398 3930 5245 6718 8463
0973 2531 4124 5332 6733 8849
1012 2556 4241 5374 6877 8936

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 315314
2nd Prize Rs.7000/- 94953
3rd Prize Rs.3500/-
15776 26861 37783 48909 59458
61388 72307 83137 83822 94488
4th Prize Rs.200/-
1251 1626 2470 4089 4758 5941 6471
6564 7259 8147
5th Prize Rs.100/-
0161 0840 5181 5226 6631 7130 7574
8481 8936 9316
6th Prize Rs.50/-
0004 1309 3406 5619 6874 7685 9037
0048 1342 3634 5717 6976 7904 9160
0283 1384 3737 5745 6988 7908 9416
0324 1630 3811 5842 7132 7909 9555
0460 1725 3974 5972 7305 8086 9583
0516 1893 4005 6021 7365 8101 9630
0721 2006 4009 6255 7385 8115 9741
0792 2229 4103 6295 7394 8126 9783
0915 2431 4438 6338 7404 8242 9839
0928 2437 4439 6420 7421 8393 9878
0969 2642 4796 6455 7430 8541
1035 2740 5407 6514 7586 8675
1105 2886 5514 6800 7593 8824
1152 3005 5560 6812 7627 8884
1274 3319 5609 6841 7639 9024

# ఇసి ప్రత్యేక పరిశీలన

≫ ధర్మేంద్ర శర్మ అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్) - 2024 సాధారణ ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై నోవాటెల్‌లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ వ్యాస్ స్వీప్ డైరెక్టర్ సంతోష్ అజ్మేరా, అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్‌తో పాటు ఏపి చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎంఎన్ హరేంధిర, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ వెంకటేశ్వరరావు స్టేట్ పోలీస్ నోడల్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ తదితరులుహాజర య్యారు. సమావేశంలో ఇసిఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా, అదే విధంగా ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించి ప్రోత్సహించడం ప్రధానమని పేర్కొన్నారు. నియోజకదర్గాలు బూత్ స్థాయిలో గతంలో నమోదైన పోలింగ్ శాతాలను పరిశీలించి. తక్కువగా ఉన్నచోట అందుకు కారణాలను అధ్యయనం చేసి పోలింగ్‌శాతం పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భారతఎన్నికల సంఘం మార్గదర్శకాలనకు అనుగుణంగా సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా, విజయవంతంగా ఎలాంటి అవరోధాలు లేకుండా పూర్తి చేసేందుకు సమగ్ర, పటిష్ట ఎన్నికల నిర్వహణ ప్రణాళిక (ఈఎంపీ) అవసరమని. స్వచ్ఛమైన ఓటర్ల జాబితాతో పాటు సమర్థ సుశిక్షితులైన మానవవనరులు, మెటీరియల్ తదితరాలపై దృష్టిసారించాలన్నారు. ప్రస్తుతం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వేదికలు ఓటర్ల జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయని. ఈఎస్ఎంఎస్, సువిధ, ఈఎన్‌కోర్, సీ విజిల్, ఈటీపీబీఎంఎస్, వోటర్ టర్నవుట్, కౌంటింగ్ ఓట్స్ యాప్‌లపై అధికారులు, సిబ్బందికి తప్పనిసరిగా అవగాహన ఉండాలన్నారు. జిల్లాస్థాయిలోనూ సమర్థవంత మానవ వనరులతో ఐటీ టీమ్స్ ఏర్పాటుచేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, జవాబు దారీతనంతో నిర్వహించే దుకు ఐటీ వేదికలు దోహదం చేస్తాయన్నారు. ఎన్ని కల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రివెంటీవ్ చర్యలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ఓటు హక్కుపై స్ఫూర్తిదా యకమైన ప్రముఖులతో అవగాహన కార్యక్రమాలు, విశ్వసనీయత పెంపొందిసూనత క్షేత్రస్థాయి తని ఖీల ఆధారంగా ఓటుకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారం మద్యం డబ్బు తదితరాల అక్రమ రవాణాలను అడ్డుకునేందుకు సరిహద్దు జిల్లాలు, రాష్ట్రాల మధ్య సమన్వయం ఎన్నికల సమయంలో నమోదైన కేసుల విచారణ, రాజకీయ తటస్థత కలిగిన ఎన్‌జీవోలు, పౌర సంస్థల భాగస్వామ్యం, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ తదితర శాఖల మధ్య సమన్వయం తదితరాలపై ఇసిఐ అధికారులు పలు సూచనలు చేశారు. ఎన్ఫోర్స్‌మెంట్ పై ఇసిఐ అధికారులు పలు సూచనలు చేశారు. ఎన్ఫోర్స్మెంట్ పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో కళాశాలలు, పారిశ్రామిక కమ్యూనిటీల్లో అవగాహన కల్పించడం ద్వారా పోలింగ్ శాతాన్ని పెంచొచ్చన్నారు. ఓటరు టర్నౌవుట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్‌ల అమలుపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. జనజాగృతికి వీలుకల్పించే ప్రచార సామగ్రిని పిక్టోర్ ఫార్మాట్‌లో కూడా అందించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తాయని ఇసిఐ అధికారులు సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లాల కలెక్టర్లు ఎస్ఎస్ఆర్-2024 సాధారణ ఎన్నికల సన్నద్ధతకార్యకలాపాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా. ఎస్పీలు శాంతిభద్రతల అంశాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. జిల్లాలోని అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలు, ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ ప్రక్రియ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు, వారి ఫిర్యాదుల పరిష్కారం, ఇంటింటి సర్వే, అనామలీస్, ఫొటో, డెమోగ్రాఫిక్ సిమిలారిటీల పరిష్కారం, స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, డిస్పాచ్, రిసీట్, ట్రైనింగ్ సెంటర్లు, ఎన్నికల సిబ్బంది శిక్షణ తదితరాలను కలెక్టర్లు వివరించారు. అదే విధంగా జిల్లా ఎస్పీలు. శాంతిభద్రతల పరిరక్షణ గత ఎన్నికల నిర్వహణ సమయంలో ఉల్లంఘనలకు సంబంధించిన నమోదైన కేసుల విచారణ, అక్రమ మద్యం డబ్బు తరలింపులను అడ్డుకునేందుకు తీసుకుంటున్న చర్యలు, చెక్‌పోస్టుల మ్యాపింగ్, సమస్యాత్మక, తదితరాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఎస్ఎస్ఆర్-2023 కింద ఈ ఏడాది జనవరి 5న తుది జాబితా ప్రచు రించిన తర్వాత నుంచి దాదాపు 90 లక్షల దరఖాస్తులు వచ్చాయని. వీటిలో 89 లక్షల దరఖాస్తుల పరిష్కారం పూర్తయిందన్నారు. మిగిలిన దరఖా స్తుల పరిష్కారం ఈ నెల 26లోగా పూర్తికాను న్నట్లు తెలిపారు. ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు జరుగుతున్నాయని. వారి సూచనలను పరిగణన లోకి తీసుకుంటూ ఫిర్యాదులను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లా అధికార యంత్రాంగం ఎస్ఎస్ఆర్-2024 ఎన్నికల సన్నద్ధతకు సంబంధించి ప్రతి దశలోనూ సమస్యను సరైన విధంగా గుర్తించడం. విశ్లేషించడం, పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సమీక్షా సమావేశంలో ఇసిఐ ప్రతినిధుల బృందం మార్గదర్శకాలు భవిష్యత్తు కార్యాచరణలో పురోగతికి దోహదం చేస్తాయని సీఈవో ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. సమావేశంలో 26 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో పాటు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీ రావు, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డా పి సంపత్‌కుమార్, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి ఉ.8.01, త్రయోదశి తె.5.55,
కృత్తిక రా.9.19, వ.ఉ.9.19-10.55,
దు.సా.4.11-4.55
శుభసమయం ఉ.6.00-6.50, మూల కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** లోహపు వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**వృషభం :** వినోద కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తారు. అప్పు చేసి కొన్ని ముఖ్యమైన పెట్టుబడులు పెడతారు.

**మిథునం :** ఇ-మెయిల్స్ వంటివి సకాలంలో చూసుకోవడం వలనలాభపడతారు. ధనలాభం.

**కర్కాటకం :** చేతిపని వారికి, కళా సాంస్కృతిక రంగాల వారికి అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి.

**సింహం :** ఇష్టం లేకపోయినా కొన్ని పనులను చేయవలసి వస్తుంది. ఋణ ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** విలువైన సమాచారాన్ని సకాలంలో తెలుసుకుని లాభపడతారు. వాహన యోగం.

**తుల :** దూరప్రాంతాల నుండి రావలసిన ధనం చేతికందివస్తుంది. క్రీడాకారులకు అనుకూలం.

**వృశ్చికం :** అత్యంత ఆశ్చర్యకరంగా ఎక్కువగా శ్రమించకుండానే మంచి ఫలితాలను సాధిస్తారు.

**ధనుస్సు :** భూ, వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం.

**మకరం :** కార్యాలయంలో ఉన్నతాధికారుల నుండి మందలింపులను ఎదుర్కొంటారు.

**కుంభం :** మిమ్మల్ని అభిమానించే వారికి నేడు సహాయ పడతారు. స్వల్ప ధనలాభ సూచన.

**మీనం :** ఆర్థికంగా చెప్పుకోదగిన ఇబ్బందులేవీ ఏర్పడవు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# వైభవంగా వైకుంఠద్వార దర్శనం

## బ్రహ్మ ముహూర్తంలోనే దర్శనం చేసుకొన్న పలువురు ప్రముఖులు

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీవేంకటేశ్వ రస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి ఘడియల్లో శనివారం వేకువజామున 2గంటలకు తిరుమల ఆలయంలో వైకుంఠద్వారాలు తెరచుకున్నాయి. విశేష పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ ప్రముఖులకు ఆలయంలోనికి ప్రవేశం కల్పించారు. వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయంలోనికి ప్రవేశించిన ప్రముఖులందరూ హారతి లేని లఘు దర్శనంలో వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. సాక్షాత్తు వైకుంఠంలో శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా కొలువై భక్తులను కటాక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధనుర్మాసంలో ఎంతో మోక్షంకలిగించే వైకుంఠద్వారంలో దేవదేవుడిని దర్శించుకుని ప్రముఖులంతా భక్తిపారవశ్యంతో ఆనందం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, అధికారులు చక్కగా దర్శనం ,వసతి సౌకర్యాలు కల్పించారని ప్రముఖులు అభినందించారు.

వైఖానస ఆగమోక్తంగా శనివారం తెల్లవారు జామున 1.45గంటలకు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరవడంతో బ్రహ్మముహూర్తంలో 2గంటల నుండి ఏకధాటిగా 3.30గంటల పాటు రాజ్యాంగపరిధిలోని ప్రముఖులు ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ దంపతులు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ప్రశాంత్కుమార్ మిశ్రా, హిమాకోహ్లి, జస్టిస్ ఎస్ఎల్ భట్టి, కర్నాటక రాష్ట్ర గవర్నర్ తావర్చంద్గెహ్లాట్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కిరణ్మయి, జస్టిస్ టి.రాజశేఖర్, జస్టిస్ సుజాత, రాష్ట్రమం త్రులు ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు, జలవన రుల శాఖమంత్రి అంబటిరాంబాబు, సామాచార పౌరసంబంధాల మంత్రి చెల్లుబోయిన వేణుగో పాలకృష్ణ, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, పశుసంవర్ధశాఖ మంత్రి సీదిరి అప్పల రాజు, పర్యాటకసాంస్కృతికశాఖ మంత్రి ఆర్కె రోజా, అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, మంత్రులు గుడివాడ అమర్నాథ్, పెద్దిరెడ్డిరామ చంద్రారెడ్డి, ఆదిమూల పుసురేష్, మేరుగనాగా ర్జున, కారుమూరి నాగేశ్వరరావు, గుమ్మనూరు జయరామ్, పినేపి విశ్వరూప్, సినీ నిర్మాత బండ్ల గణేష్,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ముఖ్య మంత్రి ఓఎస్డి ధనుంజయ్రెడ్డి, రాజ్యసభ సభ్యుడు సిఎం రమేశ్, మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, సినీ నటుడు వసంత్రవి, ఎంపి రామ్మోహన్ నాయుడు, రఘురామకృష్ణమరాజు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి చిన్నరాజప్ప, కేశినేని నాని, కనకమేడల రవీంద్ర కుమార్, తెలంగాణా మాజీమంత్రి గంగులప్రభాకర్, బిజెపి అధికార ప్రతినిధి విష్ణువర్ధన్రెడ్డి, తెలంగాణా బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, సినీనటుడు రాజేంద్రప్రసాద్, టిడిపి నాయకులు నిమ్మలరామానాయుడు, బాలవీ రాం జనేయ స్వామి, ఏలూరి సాంబశివరావు, తెలంగాణా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తదితర అధికారులు,ప్రముఖులు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అందరికీ కలిపి 4,008 విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీ చేశారు. 150 టిక్కెట్లు కొనుగోలుచేయలేదు. వీరందరికీ స్వయంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ వర్గాలు చక్కటి సంతృప్తికర దర్శనం చేయించారు. ఉదయం 5.14గంటల వరకు నిరంతరాయంగా ప్రముఖుల విఐపి బ్రేక్ దర్శనాలు కొనసాగాయి.

అంతకుముందు శుక్రవారం సాయం త్రం వరకు తిరుమలకు చేరుకున్న రాజ్యాంగపరిధిలోని సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయ మూర్తులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ ,ఐపిఎస్ కేడర్ ప్రముఖులకు తిరుమలలో పద్మావతి విచారణ కార్యాలయంపరిధిలోని వెంకటకళానిలయం, రామరాజనిలయం,సీతానిలయం, సన్నిదానం, గోవిందసాయి విశ్రాంతి గృహాల్లో కౌంటర్లు నిర్వహించి వసతి సౌకర్యంతోబాటు దర్శన టిక్కెట్లు జారీచేశారు.

# రాష్ట్రంలో వైకుంఠ ఏకాదశి శోభ, వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్త జనం



ఎన్టీఆర్ జిల్లాలో ఉత్తర ద్వారదర్శనంలో శ్రీచెన్నకేశవస్వామి

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి సందర్భంగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా వైష్ణవాలయాల్లో సందడి వాతావరణం నెలకుంది.స్వామివారు ఆయా వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు.వేకువ జామమునే ఆయా ఆలయాల్లో శ్రీమహావిష్ణువు వివిధ అవతరాలు.అలంకరాల్లో శ్రీదేవి సమేతుడై ఉత్సవ విగ్రహాలు సాక్షత్కరించడం భక్తులను ఆధ్యాత్మిక,అలౌకికానంద భరితులను చేసింది. వేకువ జాము నుంచే నిర్దేశిత గడియల వరకు ఉత్తర ద్వారంలో వేంచేసిన స్వామిని భక్తులు దర్శించుకుని తన్మయులయ్యారు.పలు శైవాలయాల్లోను స్వామివారు ఉత్తరద్వార దర్శనమించారు.ఇవాళ ముక్కోటి దేవతలు భూలోకానికి వచ్చి శ్రీమన్నారాయుడిని పూజిస్తారని పురాణగాధలు చెబుతున్నాయి. ఉత్తర ద్వారం ద్వారా విష్ణుమూర్తిని దర్శిస్తే సమస్త పుణ్యపరపరలు కలిసి వస్తాయని భక్తుల నమ్మకం, రాష్ట్రంలోని ప్రసిద్ధదేవస్థానాలైన తిరుమల తిరుపతిలో శ్రీవెంకటేశ్వరుడిని దర్శించే భక్తులు తరలివచ్చారు.వేకవ జాము నుంచే బారులు తీరి ఆయనను దర్శించుకున్నారు.చిన్నతిరుపతి, కాళ్ళ, భీమవరం, తిరుమలగిరి, వేదాద్రి, సింహ చలం, విజయవాడ,మంటాడ,మచిలీపట్టణం తదితర ప్రాంతా ల్లోని ఆలయాల్లోను, ఇతర వైష ్ణవాలయాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకుంది. విజయవాడ శివారుల్లోని సీతానగరంలో చిన్న జీయరు స్వామి వారి ఆశ్రమ ప్రాంగణంలో వైకుంఠ ఏకాదశ శోభకన్పించింది.

### ద్వారకాతిరుమలలో పోటెత్తిన భక్తులు

**ప్రభాతవార్త: ఏలూరు, పశ్చిమ:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ముక్కోటి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ముక్కోటి పర్వదినం శనివారం రావడం ఈరోజు వెంకటేశ్వర స్వామి వారికి అత్యంత ప్రాధాన్యత గల రోజు కావడంతో భక్తజనం ఆలయాల్లో పోటెత్తారు. ద్వారకాతిరుమలలో వెంకటేశ్వర స్వామి వారిని వైకుంఠ ఉత్తర ద్వారదర్శనం పొందెందుకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పెద్దఎత్తున విచ్చేసారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధరావు ఏర్పట్లను పర్యవేక్షించారు. వేకువ జాము నుండి భక్తులు గోవింద నామస్మరణతో క్యూలైన్లకు చేరుకున్నారు. వందలాదిమంది భక్తులు ఇరుముడితో స్వామివారిని దర్శించుకున్నారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు వైకుంఠ ద్వారదర్శనం పొందారు. తాడేపల్లిగుడెం, తణుకు, పాలకొల్లు, భీమవరం, నరసాపురం తదితర ప్రాంతాలలో ఆలయాలు కూడా భక్తజనకోటితో నిండిపోయాయి. నరసాపురంలో ఎంబరమన్నార్ ఆలయంలో వైకుంఠ ద్వారదర్శనం కోసం భక్తులు పోటెత్తారు. స్థానిక వశిష్ఠా నదిలో పుణ్యస్నానం ఆచరించారు.



ద్వారకాతిరుమలలో స్వామివారి దర్శనం

# గుడివాడలో ఘనంగా కైకాల సత్యనారాయణ కాంస్య విగ్రహావిష్కరణ

## కైకాల కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని

**గుడివాడ,డిసెంబరు23,ప్రభాతవార్త:** గుడివాడ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో నవరస నటనా సార్వభౌముడు కైకాల సత్యనార్యాణ నిలువెత్తు కాంస్య విగ్రహ ఆవిష్కరణ వేడుకలు ఘనంగా జరిగాయి. కైకాల కుటుంబ సభ్యులతో కలిసి ఆయన విగ్రహాన్ని ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని ఆవిష్కరించి, నిలువెత్తు పూలమాలతో నివాళుల్పించారు.

ఒక వ్యక్తిగా గుడివాడలో ప్రస్థానం ప్రారంభించిన కైకాల సత్యనారాయణ, 8వందల చిత్రాల్లోనటించి లెజెండ్ గా ఎదిగిన మహోన్నతుడనీ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే కొడాలి నాని కొనియాడారు. నాడు చంద్ర బాబు సూచనలతో పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేయమని ఆయనతో ఉన్న సాన్నిహిత్యం దృష్ట్యా కైకాలను కోరిన వారిలో తాను ఉన్నానని,



కైకాల సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కొడాలి నాని

మచిలీ పట్నం పార్లమెంట్ సభ్యుడిగా కైకాల గెలవడమే కాక తన ప్రభావంతో ఏలూరు, తెనాలి పార్లమెంట్ సభ్యులను కూడా గెలిపించిన సత్తా కైకాలదని నాటి విషయాలను ఎమ్మెల్యే నాని గుర్తు చేసుకున్నారు. సినీ రంగంలోఉన్నత స్థాయికి చేరుకున్న అజాత శత్రువైన కైకాల జీవితం ఆదర్శప్రాయమని ఎంపీ వల్లభనేని బాలశౌరి కొనీయడారు.

విద్యాభ్యాసం పూర్తి చేసుకుని కళారంగంలో ఓనమాలు నేర్చుకున్న గుడివాడలో కైకాల విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమని ఆయన సోదరుడు సినీ నిర్మాత కైకాల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కైకాల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నాని, ఎంపీ బాలశౌరి సత్కరించారు. అనంతరం కాపు సేవా సిమిత ఆధ్వర్యలో కైకాల వర్ధంతి సందర్భంగా అన్నాసమారాధన నిర్వహించారు. విగ్రహావిష్కరణ వేడుకల్లో కైకాల భార్య నాగేశ్వ రమ్మ, కుమారులు లక్ష్మీనారాయణ, వెంక టరామారావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు కాపు సేవాసమితి అధ్యక్షుడు నల్లగంచు వెంకట రాంబాబు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు పాలేటీ చండి కాపు సేవా సమితి పెద్దలు అళ్ళ చెన్నకేశవరావు, సుంకర గాంధీ, పంచకర్లవెంకట్, పొన్నూరు రామకృష్ణ అడబాల అప్పారావు, తోట శివాజీ, ఏపీ టిడ్కోడైరెక్టర్ పత్తివాడ చిన్నారి, మున్సిపల్ మాజీ చైర్మన్ రంగ నాయకమ్మ, ప్రభాకర నాట్య మండలి కార్యదర్శి మట్టారాజా, కైకాల కుటుంబ సభ్యులు, కళా కారులు, పెద్ద సంఖ్యలో కైకాల అభిమానులు కాపు సంఘాల నేతలు పాల్గొన్నారు.

# సిబ్బంది కృషితో రైల్వే జోన్ అభివృద్ధి: రైల్వే వారోత్సవ వేడుకల్లో జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ అభివృద్ధి పయనం వెనుక, అంకిత భావంతో పని చేసే సిబ్బంది అత్యుత్తమ పనితీరుకు నిదర్శనమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్కుమార్ జైన్ పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే 68వ రైల్వే వారోత్సవ వేడుకలు సికింద్రాబాద్లో రైల్ నిలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జోన్ పరిధజలోని వివిధ విభాగాలకు, డివిజన్లకు 36 జోనల్ ప్రతిభా షీల్డులను, 77 మంది అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత విశిష్ట్ రైల్ సేవా పురస్కార్ అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో రైల్వే అదనపు జిఎం ధనుంజయులు, ఎస్డిజిఎం అరవింద్ మల్ఖేడ్, డిజిఎం ఎ.శ్రీధర్, ఆయా విభాగాల ప్రిన్సిపాల్ హెడ్స్, డిఆర్ఎంలు ఇతర సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం ఎకె జైన్ మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో ఒక ముఖ్యమైన సంవత్సరాలలో ఒకటిగా జోన్ కొత్త మైలురాళ్లను సాధించి, వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పిందన్నారు. రైల్వే నెట్వర్ క్ను 383.85 కిలోమీటర్ల ట్రాక్ను అదనంగా జోడించి, అనేక నూతన ప్రాంతాలకు తొలిసారిగా రైలు సౌకర్యాన్ని కల్పించామన్నారు. మిషన్ ఎలక్ట్రిషన్ సాధించే దిశగా, జోన్ 2022-23లో నిర్ణీత వ్యవధిలో 1.017 రూట్ కిలోమీటర్లను విద్యుద్దీకరించి సరికొత్త రికార్డును నెలకొల్పా మన్నారు. జోన్లో నెట్వర్క్ సామర్థ్యాన్ని పెం పొందించేందుకు అనేక చర్యలు తీసుకున్నామని చెబుతూ ముఖ్యంగా, జోన్లోని గోల్డెన్ క్వాడ్రి లేటర్ గోల్డెన్ దయాగో నల్ అలాగే హై డెన్సిటీ మార్గాల్లో రైళ్ల గరిష్ట వేగాన్ని గంటకు 130 కి.మీలకు పెంచామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో తమ రైల్వే జోన్ రూ.21,635.49 కోట్ల ఆదాయాన్ని ఆర్జించమని, జోన్ చరిత్రలోని అత్యధికమన్నారు. వినియోగదారుల సౌలభ్యంపై నిత్యం ప్రత్యేక దృష్టి సారించామని, 131.854 మిలియన్ టన్నుల సరుకును రవాణా చేయడం ద్వారా రూ.13,051.09 కోట్ల సరుకు రవాణా ద్వారా రెవెన్యూ సాధించామన్నారు. రైల్వే జోన్ పరిధిలో 80 మానవ రహిత లెవల్ క్రాసింగ్లను తొలగించడంతోపాటు 78 ఆర్యూ బిల్లు/ పరిమితి ఎత్తు ససబ్వేలు, 449 కిలోమీటర్ల ట్రాక్ పునరుద్దరణ పనులను పూర్తి చేశామని, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి రైలు ప్రయాణికుల రక్షణ భద్రతను పటిష్టం చేయడం కోసం రైల్వే రక్షణ దళం సిబ్బంది ప్రస్తు సంవత్సరంలో అనేక కార్యకలాపాలు నిర్వహించి, 1,200 మంది తప్పిపోయిన నిరాశ్రయులైన పిల్లలను రక్షించడం జరిగిందన్నారు. అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా, జోన్ వ్యాప్తంగా 119 రైల్వే స్టేషన్లను దాదాపు ఏడు వేల కోట్ల రూపాయల వ్యయంతో పునరాభజవృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని, ఈ స్టేషన్లలో ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు, సౌందర్య ఇంటీరియర్లు, సొగసైన ముఖ ద్వారం, ఆధునిక రైలు ప్రయాణికుల ఆకాంక్షలకు అనుగుణంగా తీర్చి దిద్దబడుతాయన్నారు. గుంతకల్ డివిజన్కు సంబంధించి స్టేషన్ పరిశుభ్రతకు గాను జీఎం షీల్డ్ ఉత్తమ డీజిల్/ ఎలక్ట్రిక్ లోకో షెడ్ (జాయింట్గా) ట్రాక్యం త్రాల ఉత్తమ వినియోగంకుగాను (జాయింట్గా) ఉత్తమ ట్రాక్ షీల్డ్ (జాయింట్గా) ఉత్తమ వినియోగదారులకుగాను (జాయింట్గా) ఉత్తమ ట్రాక్ షీల్డ్ (జాయింట్గా) ఉత్తమంగా నిర్వహించబడే సుదూర రైలు, ఉత్తమంగా నిర్వహించబడే ఏఆర్టి షీల్డ్లను గుంతకల్లు డివిజన్ అందుకున్నది. రైల్వే వారోత్సవాల సందర్భంగా గుంతకల్లు డివిజన్లో పని చేస్తున్న సీనియర్ డిఇఇ /ట్రాక్షన్గా పనిచేస్తున్న కె.సుదర్శన్రెడ్డి తోపాటు మరో పది మందితో కలిపి జోన్ వ్యాప్తంగా 77 మందికి జీఎం వ్యక్తిగత అవార్డులను అధికారులు, సిబ్బందికి అందించిన ఉత్తమ సేవలకు గుర్తింపుగా జీఎం జైన ప్రదానం చేశారు.




జిఎం జైన్ నుంచి అవార్డును అందుకుంటున్న సీనియర్ డిఇఇ (ట్రాక్షన్) సుదర్శన్రెడ్డి

# తిరుమల సమాచారం

## వైకుంఠ ఏకాదశిన స్వర్ణరథంపై 'శేషాద్రివాసుడు'



**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలకొండల్లో కలియుగవైకుంఠంగా విరాజిల్లుతున్న సప్తగిరులపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి వైకుంఠ ఏకాదశి పర్వదినాన శనివారం ఉదయం స్వర్ణమయమైన మహోన్నత రథం అధిరోహించి భక్తులను కటాక్షించాడు. శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి ఉత్సవమూర్తులను విశేషాభరణాలంకృతుడ్ని చేసిన అర్చకులు బంగారురథంపై అధిరోహింపజేశారు. ఉదయం 9గంటలకు ఆలయం ముందు నుండి భక్తుల గోవిందనామస్మరణల మధ్య బంగారురథం కదలగా మహిళా భక్తులు అశ్వాలుగా రథాన్ని లాగి పారవశ్యులయ్యారు. ఉదయం చక్కటి వాతావరణంలో చల్లటిగాలులు వీస్తుండగా భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, వలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన స్వర్ణరథం ఎక్కి విహరించాడు. దారుకుడు ఆయన సారధి. ఈ రథంమీద పయనిస్తూన్న శ్రీమలయప్ప స్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతు లయ్యారు. ఈ వాహనసేవలో పెద్దజీయం గారు, చిన్న జీయంగారు, టిటిడి ఛైర్మన్ భూమన కరుణా కర్రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసిం హాకిశోర్, పాలక మండలి సభ్యులు ,ఆలయ డిప్యూటీ ఇవో లోకనాథం, అర్చకులు, తదిత రులు పాల్గొన్నారు.




రాజవొమ్మంగి ఎపిఆర్ విద్యార్థినులతో స్కూలు సిబ్బంది

## జోనల్ పోటీల్లో ప్రతిభ చాటిన రాజవొమ్మంగి ఎపిఆర్ విద్యార్థినులు

**రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త:** మూడు జిల్లాలు మద్య జరిగిన జోనల్ పోటీల్లో రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాల గిరిజన విద్యార్థినులు ప్రతిభను చాటారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లిలో ఈనెల 20, 21,22 తేదీల్లో జోన్..2లో భాగంగా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల పరిధిలో గల బుట్టాయిగూడెం, కూనవరం, రాజవొమ్మంగి, రంపచోడవరం, కె.ఆర్.పురం, మైలవరం, నందిగామ, విఆర్.పురం, విస్సన్నపేట, జీలుగుమిల్లి ప్రాంతాల ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలకు చెందిన అండర్17, 19 జోనల్ పోటీలు జరిగాయి. ఈపోటీల్లో రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు వాలీబాల్లో ప్రధమ స్థానం, టెన్నీకాయిడ్లో ప్రధమస్థానం, 200 మీటర్ల పరుగుపందెంలో రెండోస్థానాన్ని సాధించి ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అన్నారు. ఈనెల 28, 29,30 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీల ఎంపికకు విద్యార్థినులు వెళ్తున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. గిరిజన విద్యార్థినులు పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటడానికి మంచి తర్ఫీదుని ఇచ్చిన పిఇటి చోళ్ళ అచ్చియ్యమ్మను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈపోటీల్లో గెలుపొందిన విద్యార్థినులతో పాఠశాల ఆవరణలో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థినులను అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, వీరబాబు, సత్తిబాబు, విజయ్కుమార్, రవికుమార్, సింహాచలం, రమణ, శివరామలక్ష్మి, అచ్చియ్యమ్మ, లోవకుమారి, రాజేష్బాబు, అరుణ కాంతి, దత్తు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎన్నారైలంటే జగన్కు గిట్టదు: అచ్చెన్నాయుడు

**అమరావతి, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాసమస్యలపై స్పందించే ఎన్నారైలను వేధింపులకు గురిచేయటం దుర్మార్గమని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించే ఎన్నారైలంటే జగన్రెడ్డికి గిట్టదని మరోసారి బట్టబయలైందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. యష్ బొద్దులూరి అరెస్టు అప్రజాస్వామికమని, అక్రమ నిర్బంధాలతో ప్రజల గొంతు నొక్కే కుట్రకు జగన్రెడ్డి తెరలేపారన్నారు. ఓటమి భయంతోనే ఇలాంటి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.. విదేశాల్లో ఉంటూ కూడా కన్నభూమిపై మమకారంతో ప్రజాసమస్యలపై నిర్భయంగా స్పందించే ఎన్నార యష్ను అరెస్టు చేయటం ప్రభుత్వ సైకో చర్యలకు అద్దంపడుతోందన్నారు. అనారోగ్యంతో



ఉన్న తల్లిని పరామర్శించటం నేరమా? అని ప్రశ్నించారు. ఎయిర్పోర్టులో దిగగానే అక్రమంగా అరెస్టు చేశారని, యష్ భద్రతపై సిఎం బాధ్యత వహించాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎన్నారైలు జగన్రెడ్డి తీరును ఖండించాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

# ఉత్తరద్వారంలో సింహాద్రినాధుడు

## నీలాద్రిగుమ్మం వద్ద పుష్పాలంకరణ

## గోవింద నామంతో మార్మోగిన సింహగిరి

**సింహాచలం ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహలక్ష్మినృసింహస్వామివారి ఉత్తర ద్వార దర్శంనకు (వైకుంఠ ద్వారం)ముస్తాబౌతున్న పెద శేషవాహనం ముక్కోటి దేవతలు శ్రీమన్నరాయణుడిని కనులారా దర్శించుకునే రోజు వైకుంఠ ఏకాదశి .ఈ ఏకాదశి వైష్ణవ భక్తులకు పవిత్రమైనది. తిరుమల సహ అన్ని వైష్ణవ ఆలయాల్లో ఉత్తరం వైపు ఉండే ద్వారాన్ని తెరుస్తారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే సకల పాప నివారిణితో పాటు వైకుంఠ ప్రవేశం చేసినంత పుణ్యం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. అలాగే ఏకాదశి నాడు వ్రతం ఆచరించడం వల్ల శ్రీమన్నారాయణుడిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందని భక్తుల నమ్మకం ,బ్రహ్మరంధ్రం రెండు తలుపులతో ఇమిడి ఉంటుందని ,వీటిని తెరిస్తే యోగి పుంగవులకు భగవంతుడి దర్శనమవుతుందని ,అది కేవలం ఈ మార్గశిర మాసంలోనే వస్తుందంటున్నారు. దీనినే ఉత్తర ద్వార దర్శనమని అంటారు. ధనుర్మాసంలో స్వామివారిని ఉత్తర ద్వారముఖంగా చూడాలని పెద్దలు చేప్తారు. ముక్కోటీ ఏకాదశి పర్వదిన సందర్భంగా వర హానరసింహాడు వైకుంఠనారాయణుడు అలంకారములో భక్తుకోటికి తన దివ్యదర్శన భాగ్యాని అనుగ్రహించారు. పట్టుపీతంబరాలు,సర్వాభరణాలను సింగారించుకుని శ్రీదేవి,భూదేవి సమేతంగా శేషతల్పారుడై ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు. ఉత్స వంలో భాగంగా తెల్లవారు జామున సుప్రభాత సేవతో వైదికులు సింహాద్రి నాడుడిని మేల్కొలిపారు. పాంచ రాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి అర్చ కులు షోడశోపచారాలు నిర్వహించారు. ఉత్స వమూర్తులు గోవిందరా జులస్వామి వారికి వైకుంఠ నారాయణుడి అలంకారం చేశారు. ఉభయ దేవీలనుసర్వాభరణ శోభితంగా స్వామి వారికి ఇరువైపులా ఆశీనులను చేశారు. ఉభయ దేవేరులతో కలిసి వైకుంఠ నారాయణుడు శేష వాహనం పై బేడా తిరువీధికేగారు



,దూపదీపసే వలతో నాదస్వర వాయిద్యాలు ,వేద పండితులు పారాయణలు నడుమ వాయ్యరమైన నడకలతో సింహచలేశుడు ఉత్తరద్వారంలోకి ప్రవేశించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి ,ఆర్డిఓ భాస్కర్రెడ్డి ,వైదిక పెద్దలు వ్యవస్థాపక కుటుంబానికి తోలి దర్శనం చేయించారు. ట్రస్టుబోర్డు చైర్మన్ పూసపాటి అశోక్గజపతిరాజు ఉత్తరంలో దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామివారిని ఆలయ ప్రాంగణంలోని వైకుంఠ ద్వారంలోకి తోడ్కొని వచ్చారు. తెల్లవారు జామున 5గంటలు నుండి మధ్యహ్నాం 12వరకు భక్తులు ఉత్తరద్వారంలో స్వామివారిని దర్శించుకున్నారు.

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

'e' Procurement Tender Notice

VMRDA, Visakhapatnam is inviting tender on "e" Procurement Platform for 5 Nos. of work with a total ECV of Rs. 185.85 Lakhs with last dates varying from 06-01-2024.

For further details login www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA

24-12Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:41 AM Page 1





ప్రమాదానికి కారణమైన ఓల్వో బస్సు, రోడ్డుపై చెల్లా చెదురుగా పడి ఉన్న బియ్యం బస్తాలు, రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వాలంటూ రాస్తారోకో చేస్తున్న దృశ్యం

# చీకట్లోనే తెల్లారిన అన్నదాతల బతుకులు

### కల్లూరు సమీపాన జాతీయ రహదారిపై ట్రాక్టర్‌ను ఢీ కొన్న బస్సు

### ఘటనా స్థలంలోనే నలుగురు రైతుల మృతి

### చెల్లా చెదురుగా బియ్యం, మృతదేహాలు

**అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కల్లూరు సమీపాన 44వ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పామిడి మండలం మాముదూరు గ్రామానికి చెందిన నలుగురు రైతులు ఘటనా స్థలంలోనే మృతి చెందటం విషాదకరం.. మరో అరగంటలో గ్రామానికి చేరుకోబోతున్న రైతులు అనుకోకుండా జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరం. ఏడాది పాటు పొలంలో కష్టపడి ఒడ్లను పండించారు. వాటిని మిషన్‌కి తీసుకెళ్లి బియ్యం ఆడించి ఇంటికి తీసుకురాక ముందే ఆ బియ్యం మూటలతోపాటు కిందపడి ప్రమాదంలో రైతులు కింద పడిపోవడం, కింద పడిపోయిన రైతులపై మరో వాహనం ఎక్కి పోవడంతో అక్కడికక్కడే చనిపోవటం బాధాకరం. జాతీయ రహదారిపై ప్రైవేటు బస్సులు ఎంత వేగంగా వెళుతున్నాయి. అనేదానికి ఇదే ఉదాహరణ. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పామిడి మండలం మాముదూరు గ్రామానికి చెందిన కుమ్మర నాగార్జున (36), శ్రీనివాసులు(40), శ్రీరాములు (35), చిన్న తిప్పయ్య (50), వారి తమ సొంత పొలాల్లో పండిన వరి ధాన్యాన్ని సమీపంలోని కల్లూరులో ఉన్న రైస్ మిల్లుకు శుక్రవారం సాయంత్రం తీసుకొచ్చారు. ఆ రాత్రికి వరి ధాన్యాన్ని మిల్లులో ఆడించుకుని బియ్యం బస్తాలు ట్రాక్టర్‌లో వేసుకొని శనివారం తెల్లవారుజామున స్వగ్రామానికి బయల్దేరారు. కల్లూరు గ్రామాన్ని దాటుకొని పామిడి పెన్నా నది బ్రిడ్జి సమీపానికి వెళ్లిన సమయంలో వెనుక వైపు నుంచి బెంగుళూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఓల్వా బస్సు ఢీ కొట్టింది. బస్సు అతివేగంగా ఢీ కొట్టడంతో ట్రాక్టర్ ట్రాలీలో ఉన్నటువంటి బియ్యం బస్తాలతోపాటు రైతులంతా రోడ్డు మీదకి విసిరేసినట్టు పడ్డారు. అదే సమయంలోనే బస్సు వారి మీద నుంచి వెళ్లిపోవడంతో ఆ రైతులంతా అక్కడికక్కడే బస్సు చక్రాల కింద పడి మృతి చెందారు. వారిలో హరి అనే యువకుడు మాత్రం కాస్త దూరంలో పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు.

**అంతా చిన్న సన్నకారు రైతులే:** మామూడూరు గ్రామానికి చెందిన ఆ రైతులంతా చిన్న సన్నకారు రైతులే తమకున్న ఎకరా రెండెకరాల పొలంలో పండిన వరి ధాన్యాన్ని బియ్యంగా మార్చుకుని స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో ఇలా మృతి ఒడికి చేరడంతో ఆ ప్రాంతంలో బాధిత కుటుంబాల వేదన వర్ణనాతీతంగా మారింది. తమ ఇంటి పెద్దలమరణ వార్త విన్నకుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలపై పడి బోరున విలపించారు. ఇక మాకు దిక్కెవరుదేవుడా..?అంటూకన్నీటి పర్యంతమయ్యారు.

**పరిహారం కోసం రాస్తారోకో..** ఒక్కసారిగా నలుగురు రైతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మాముదూరు గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు పామిడి మండల వివిధ గ్రామాలకు చెందిన రైతులు సంఘటనా స్థళంలో జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. మృతుల కుటుంబాలకు వెంటనే సంబంధిత బస్సు ఓనర్‌తో పరిహారం ఇప్పించాలని లేదంటే ప్రభుత్వమే కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతవరకు మృతదేహాలు కదిలించకూడదు అంటూ భీష్మించుకు కూర్చున్నారు. రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టడంతో దాదాపు 5 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం చేత పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని రాస్తారోకో విరమించాలంటూ శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అస్సార్ బాషా, పామిడి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, గార్లదిన్నె ఎస్సై సాగర్ బాధితులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. అయినప్పటికీ రైతులు బాధిత కుటుంబ సభ్యులు ససేమీరా అంటూ రాస్తారోకో కొనసాగించడంతో గార్లదిన్నె తహశీల్దారు ఉషా రాణి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు నచ్చ చెబుతూ వైఎస్‌ఆర్ భీమాపథకం ద్వారా ఒక్కో కుటుంబానికి ఐదులక్షల పరిహారం అందజేస్తామని అలాగే జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదించి తగిన పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోని విరమించారు.

# సజీవంగా నాటకరంగం

≫హిస్తున్నారని తెలిపారు. నంది నాటకోత్సవాలను కళలకు ప్రాముఖ్యత ఉన్న గుంటూరులో నిర్వహించటంతోపాటు వేదికకు స్వాతంత్ర్య సమరయోధుడు, కళాకారుడు బలిజేపల్లి లక్ష్మీకాంతం కళాప్రాంగణంగా నామకరణం చేయటంతోపాటు, నగరంలో సంఘ సంస్కర్త పేరుతో స్వాగత ద్వారాలు ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. నాటకోత్సవాల్లో సమాజాన్ని ప్రేరణ, ఉత్తేజింపగల, జీవన ప్రమాణాలు అందించే నాటకాలను ప్రదర్శనలో తీసుకురావటం జరిగిందన్నారు. దేశానికి ఆదర్శంగా నంది నాటకోత్సవాల నిర్వహణ జరుగుతోందని తెలిపారు. సత్యహరిశ్చంద్ర నాటకంతో మహాత్మా గాంధీజీ ప్రేరణ పొందినట్టే, అసత్యం ద్వారా వచ్చే అధికారం వద్దు అని సిఎం జగన్ రైతును మోసం చేయనని, రైతురుణ మాఫీపై 2014 ఎన్నికల హామీ ఇవ్వలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అంటే సత్యం అని, కరోనాతో ఎంత విపత్తు వచ్చినా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయటం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలకు రాష్ట్రంలో డిబిటి ద్వారా రూ.2,60,000 కోట్లు సమాజానికి వెన్నుముకగా ఉన్న బిసీలకు రూ.1,80,000 కోట్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు.. బిసి బంధువైన సిఎం జగన్ దేశంలో ఎవరూ చేయని విధంగా ధైర్యంగా జనవరి నుంచి కులగణన చేయటం జరగుతుందన్నారు. సినీరంగంతో పాటు సామాజిక మాధ్యమాలు ఎన్ని వచ్చినా ప్రాచీన కాలం నుంచి వచ్చిన నాటకరంగానికి అధిక ప్రాధాన్యత ఉందని, కళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

**అర్హత ఉన్నవారికే నంది అవార్డులు: పోసాని**

రాష్ట్ర చలన చిత్ర టివి మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి మాట్లాడుతూ, అర్హత ఉన్న వారికే నంది అవార్డులు ప్రదానోత్సవం చేయాలని సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు ప్రపంచంలోనే ఎపుడు లేనివిధంగా కళారంగంలో నిష్ణాతులైన 27 మందిని న్యాయనిర్ణేతలుగా నియమించటం జరిగిందన్నారు. వచ్చే ఏడాది నుంచి వీధి నాటకాలు నంది బహుమతుల ప్రదానానికి పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. రూ.2లక్షల పారితోషికంబహుమతులుకూడ అందిస్తామన్నారు.

**కళారంగానికి తల్లిలాంటిదైన నాటకరంగానికి సిఎం జగన్ ప్రోత్సాహం : విజయ్‌కుమార్‌రెడ్డి**

ఎపి ఫిల్మ్ టివి, థియేటర్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఎక్స్‌అఫీషియో సెక్రటరీ, సమాచార పౌరసంబంధాల శాఖ టి.విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, కళారంగానికి తల్లిలాంటి నాటకరంగాన్ని ప్రోత్సహించాలని, కళారంగంపై ఆధారపడిఉన్న పేద మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి కోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నంది నాటకోత్సవాలను నిర్వహించి కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. నంది నాటకోత్సవాలకు వచ్చిన 115 ఎంట్రీలను ప్రాథమికంగా సెప్టెంబర్‌లో వారి ప్రదేశాలకు వెళ్లి న్యాయనిర్ణేతలు పరిశీలించి 38 నాటికలను తుది ప్రదర్శనలకు ఎంపికచేయటం జరిగిందన్నారు.. కళలకు కాణాచి అయిన గుంటూరులో తుది ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఆదేశించటంతో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నాటకోత్సవాలను 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐదు విభాగాల్లో జరిగే ప్రదర్శనల్లో వివిధ కేటగిరీల కింద మొత్తం 70కి పైగా బహుమతులు అందించే అతిపెద్ద భగీరథ ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నాటకోత్సవాల నిర్వహణకు ఎఫ్‌డిసితో పాటు జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి, జిల్లా అధికారలు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు.. కళాకారులకు, న్యాయ నిర్ణేతలకు, రవాణా, వసతి, భోజనం తదతర అన్ని అంశాలను సక్రమంగా అందించేలా ఎఫ్‌డిసి చైర్మన్ పోసాని వారం రోజుల నుంచి స్వయంగా పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్, వైఎస్సార్ రంగస్థల పురస్కారాలకు 27మంది న్యాయనిర్ణేతలు సుదీర్ఘంగా చర్చించి ఎంపిక చేయటం జరిగిందన్నారు. కళాకారులకు అవార్డులకు మించి ప్రేక్షకుల కరతాళ ధ్వనులంటే మక్కువని, నాటకోత్సవాలను ప్రతిఒక్కరూ వీక్షించి కళాకారులను ప్రోత్సహించి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జెసి జి.రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్రకుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, ఆర్డీఒ శ్రీకర్, ఎఫ్‌డిసి మేనేజర్ శేషసాయి, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ ఆర్జేడీ కిరణ్, రిటైర్డ్ ఆర్జేడీ జాన్సన్ తదితరులున్నారు.

# సాహసోపేత నిర్ణయాల ధీశాలి మాజీ ప్రధాని పివి




శనివారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మాజీప్రధాని పివి వర్ధంతిని కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

### టిఎస్ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

### ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో పివి వర్ధంతి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మాజీ ప్రధాన మంత్రి పివి నర్సింహారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో గొప్ప సాహస నిర్ణయాలు తీసుకున్నారని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం న్యూఢిల్లీ లోని తెలంగాణ భవన్‌లో మాజీ ప్రధాని పివి 19వ వర్ధంతిని నిర్వహిం చారు. తెలంగాణ భవన్‌లోని అంబేడ్కర్ ఆడిటోరియంలో రెసిడెంట్ కమిషనర్ డా.గౌరవ ఉప్పల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ పివి నరసింహా రావు దేశ ప్రధానిగా, దేశ ఆర్థికవ్యవస్థను గాడిన పెట్టారన్నారు. అలాంటి గొప్ప నాయకుడు పివి తెలంగాణలో పుట్టడం గర్వంగా ఉందన్నారు. చిన్ననాటి నుంచే పివికి దేశం అంటే చాలాప్రేమ అన్నారు. పివి నర్సింహా రావు ఉమ్మడి ఎపికి సిఎంగా ఉన్న ప్పుడు ఎన్నో సాహసోపేతమైన నిర్ణ యాలు తీసుకున్నా రన్నారు. పివి పాలనా దక్షణ ఇతర రాష్ట్రాలకు ఉదాహరణగా నిలిచిందన్నారు. ఆయన పాలనా అనుభవం అందరికి స్ఫూర్తిదాయమన్నారు. దేశం ఆర్థికంగా, రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా పివి కీలక భూమిక పోషించారన్నారు. అదేవిధంగా పివి పాలనా దక్షత అనితర సాధ్యం అన్నారు. పివి ఆలోచనలను, మార్గాన్ని ముందుకు తీసు కెళ్లేందుకు భవిష్యత్తు తరాలు నడుం బిగించడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు.

**గాంధీభవన్‌లో నివాళులు అర్పించిన టిపిసిసి మహేష్‌కుమార్‌గౌడ్**

భూసంస్కరణలు, ఆర్థిక సంస్కరణలు చేపట్టి వాటిని పకడ్బందీగా అమలు చేసిన మేధావి పివి నర్సింహారావు అని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మాజీ ప్రధాని పివి నర్సింహారావు 19వ వర్ధంతి సందర్భం గా గాంధీభవన్‌లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పివి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచ మేధావి ఆర్థిక నిపుణులు, బహుభాషా కోవిదులు పివి అని, అందులో మన తెలంగాణ వారు కావడం గమనార్హం అన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు అనిల్‌యాదవ్, ఆదిలాబాద్ కంది శ్రీనివాస్‌రెడ్డి, అల్లం భాస్కర్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో వెంటిలేటర్ల పనితీరును పరిశీలించండి



శనివారం సచివాలయంలో కొవిడ్ పరిస్థితిపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహా

### పిఎస్‌ఎ ప్లాంట్స్ త్వరితగతిన పునరుద్ధరించాలి

### అధికారులకు టిఎస్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొవిడ్ నియంత్రణపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహా సమీక్ష నిర్వహించారు. వివిధ ఆసుపత్రుల్లో ఉన్న వెంటిలేటర్ల పనితీరును పరిశీలిం చాలని, కరోనా బాధితుల చికిత్సకు అవసరమయ్యే ఆక్సిజన్ కన్సన్ట్రేటర్స్‌లను తక్షణమే ఉపయోగంలోకి తేవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాడుకలో లేని వివిధ ఆసుపత్రుల్లో ఉన్న పీఎస్‌ఏ ప్లాంట్స్ త్వరితగతిన పునరుద్దరించాలని అధికా రులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని కొవిడ్ పరిస్థితిపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్‌చోంగ్తు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వి కన్నన్‌తోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ ఆసుపత్రుల్లో ఉన్న కరోనా వార్డుల్లో అవసరమైన యంత్రాలను, డ్రగ్స్‌ను, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్‌లను సమకూర్చుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ఆర్‌టీపీసీఆర్ ల్యాబ్స్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో 34, ప్రైవేటు ఆసుపత్రుల్లో 84 అందుబాటులో ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజు 16500 మందికి ఆర్‌టీపీసీఆర్ ద్వారా టెస్ట్ శాంపిల్స్ సేకరించే సామర్థ్యం కలిగి ఉన్నట్టు మంత్రి తెలిపారు. గత రెండు వారాలుగా వివిధ హాస్పిటల్స్ ద్వారా ఏర్పాటు చేసిన వార్డుల్లో 6344 శాంపిల్స్‌ను కలెక్ట్ చేసినట్టు అధికారులు మంత్రికి తెలిపారు. ఫలితాల కోసం ఎదురు చూస్తున్నట్టు చెప్పారు. డిసెంబర్ నెలా ముగిసేనాటికి 4000 మందికి టెస్ట్‌లు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కొవిడ్-19పై ప్రతిరోజు మీడియాకు బులెటిన్ విడుదల చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహా అధికారులను ఆదేశించారు.

## ఆర్టీసి సిబ్బందికి సహకరించండి

### మహిళా ప్రయాణికులకు టిఎస్ ఎండి సజ్జనార్ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణలోని మహిళా ప్రయాణికులకు ఆర్‌టిసి ఎండి సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. మహిళా ప్రయా ణికులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కలిస్తున్న టిఎస్‌ఎస్ ఆర్‌టిసి కీలక విజ్ఞప్తి చేసింది. తక్కువ దూరం ప్రయాణించే మహిళలు పల్లె బస్సులు ఎక్కాలని కోరారు. తక్కువ దూరం ప్రయాణించే వారు, ఎక్కువగా ఎక్స్‌ప్రెస్ బస్సులు ఎక్కుతు న్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని తెలిపింది. తద్వారా ఎక్కువ దూరం వెళ్లే ప్రయాణికులు, ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఎండి సజ్జనార్ వేదికగా వెల్లడించారు.

## ప్రశాంతంగా మొదలైన వైకుంఠద్వార దర్శనం

### 45నిమిషాలు ముందే మొదలైన సర్వదర్శనం

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేకువజామున వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వైకుంఠ ద్వార దర్శనాలు మొదలయ్యాయి. శనివారం వేకువజామున 2గంటలకు మొదలైన ప్రోటోకాల్ ప్రముఖుల దర్శనాలు ఏకధాటిగా ఉదయం 5.15గంటల వరకు సాగాయి. ఆ తరువాత ముందుగా నిర్ధేశించిన సమయం కంటే 45నిమిషాలు ముందుగానే సామాన్యభక్తుల టైమ్‌స్లాట్ సర్వదర్శనం, ఆన్‌లైన్ టిక్కెట్లు కలిగిన భక్తులను శనివారం సాయంత్రానికి తిరుమల కొండ సామాన్యభక్తులతో నిండిపోయింది. వైకుంఠద్వాదశి పర్వదినం ఆదివారం కావడంతో టిక్కెట్, టోకెన్లు అందుకున్న భక్తులు పెద్దసంఖ్యలో ఆలయం ముందు చేరుకున్నారు. ఏడుకొండలు గోవిందనా మాలతో మారుమోగుతున్నాయి.

-భక్తులకు సంతృప్తికరంగా వైకుంఠద్వార దర్శనం: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తులకు సంతృప్తికరంగా వైకుంఠ ద్వార దర్శనం టిటిడి అధికారులు చేయిస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా



ఆలయంలోనికి అనుమతించారు. సర్వదర్శనం ప్రారంభించడంతో సామాన్యభక్తులు ఏడుకొండల స్వామితోబాటు వైకుంఠద్వార దర్శనం ప్రశాంతంగా చేసుకుంటున్నారు. శనివారం సాయంత్రం వరకు 45వేలమంది భక్తులకు మహాలఘులో దర్శనం కల్పించారు. తిరుమలలో సామాన్యభక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చక్కటి ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో, కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు నిరంతరాయంగా టీ,పాలు, అల్పాహారం, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శన టైమ్‌స్లాట్ వైకుంఠ ద్వార టోకెన్లు శనివారం సాయంత్రం డిసెంబర్ 30వతేదీకి సంబంధించి కేటాయిస్తున్నారు. చక్కటి ఏర్పాట్లు చేశారు. స్లాట్ల వారీగా ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సర్వదర్శనం అనుమతినిస్తున్నారు. రోజుకు 70వేలమంది భక్తులకు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేసి టోకెన్లు జారీచేశారు. పదిరోజులకు 8లక్షలమంది భక్తులు వైకుంఠద్వారంలో వేంకటేశ్వరుని దర్శించుకునేలా ఏర్పాట్లు జరిగాయి.

**నేడు చక్రస్నానం:** వైకుంఠ ద్వాదశి పర్వదినాన ఆదివారం ఉదయం స్వామివారి పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం జరిపిస్తారు. ఆగమోక్తంగా అర్చకులు పవిత్ర కార్యక్రమం నిర్వహించిన అనంతరం సామాన్యభక్తులు పుణ్యస్నానాలాచరిస్తారు.

## దుర్గమ్మ సేవలో కేంద్ర డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** దుర్గమ్మను శనివారం కేంద్ర డిప్యూటి ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం



కేంద్ర డిప్యూటి ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మకు శ్రీ అమ్మవారి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ పి సంపత్‌కుమార్, పశ్చిమ ఏసిపి డా హనుమంతరావు పాల్గొన్నారు.

**దుర్గమ్మకు రు.5లక్షల హారం విరాళం:** దుర్గమ్మకు రు.5లక్షల విలువైన 70 గ్రాముల బంగారు లక్ష్మీ హారాన్ని శనివారం కర్నాటకు చెందిన మంజునాథ్ ఆయన కుటుంబ సభ్యులు కలిసి అందజేశారు. అలాగే నిత్యాన్నదానపథకానికి రు.5లక్షల విరాళాన్ని విజయవాడకు చెందిన దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రై లిమిటెడ్‌కు చెందిన అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం అందజేశారు. దాతలకు పలికారు.

**దుర్గమ్మ సేవలో విఐపిలు:** దుర్గమ్మను శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బి ముత్యాలనాయుడు, రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసరావులు దుర్గమ్మ ను దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మ ప్రసాదం,శేషవస్త్రం,మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**అలరించిన ధర్మపథం:** దుర్గమ్మఆలయంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా ప్రముఖ పండితులు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు చేశారు. ఇక పలువురు కళాకారులు నృత్యరూపకాలను ప్రదర్శించి భక్తులను భక్తితన్మయత్వంలో ఓలలాడించారు.

### బదలీలు, పదోన్నతులతో నిమిత్తం లేకుండా

## మెగా డీఎస్సీ ప్రకటించాలి

### డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు సంబంధం లేకుండా వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గత ప్రభుత్వంలో విడుదల చేసిన 5089 టీచర్ పోస్టులకు అనుబంధ నోటిఫికేషన్ ద్వారా మెగా డీఎస్సీప్రకటించి ఖాళీగా ఉన్న 15వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. టీచర్లకు టెట్, బదలీలు, ప్రమోషన్స్, కోర్టు కేసులు, లోక్‌సభ ఎన్నికల కోడ్, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అంటూ ఈ ప్రక్రియ చాలా కాలయాపన అయ్యే అవకాశం ఉందని.. కావున వీటికి సంబంధం లేకుండా రాబోయే 6 నెలల వరకు పదవి విరమణ అయ్యే ఖాళీలు కూడా అనుబంధ నోటిఫికేషన్‌లో జత చేయాలని ప్రమోషన్ ద్వారా ఎలాగూ మరో 9 వేల టీచర్ పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం ఉందన్నారు. కాబట్టి డీఎస్సీ నియామకాలు పూర్తయ్యేలోపు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. ఆ ఖాళీలు కూడా ఇప్పుడే జత చేస్తే మెగా డీఎస్సీ ద్వారా అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కావున అసెంబ్లీలో గవర్నర్, సీఎం చెప్పినట్టుగా మెగా డీఎస్సీకి నోటిషికేషన్‌ను జారీ చేయాలని రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని.. మెగా డీఎస్సీ అనుబంధ ప్రకటన ఇచ్చి గతంలో దరఖాస్తు చేసుకోని వారికి మరొక అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ర్యాగింగ్‌కు పాల్పడిన 83 మంది విద్యార్థుల సస్పెన్షన్

**ఎడ్యుకేషన్ కెయు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉమెన్స్ హాస్టల్‌లో ర్యాగింగ్ జరిగిందంటూ వార్తాపత్రికల్లో వార్తలు వచ్చాయి. విశ్వవిద్యాలయంలోని కామర్స్, జంతుశాస్త్రం విభాగాల్లోని సీనియర్ విద్యార్థినిలు మొదటగా కాలేజీలో పరిచయ కార్యక్రమం జరిగింది. హాస్టల్‌కు వచ్చిన తరువాత మళ్లీ జూనియర్ విద్యార్థినిలను పరిచయ కార్యక్రమం పేరుతో ర్యాగింగ్ చేయడానికి ప్రయత్నం చేసినట్లు కొంతమంది విద్యార్థినిలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వెంటనే యూనివర్శిటీ కాలేజీ ప్రిన్సిపాల్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్, అకాడమిక్ ఆడిట్ డీన్, హాస్టల్ డైరెక్టర్ అడిషనల్ హాస్టల్ డైరెక్టర్‌లతో కూడిన యాంటీ ర్యాగింగ్ మానిటరింగ్ కమిటీ ప్రాథమిక విచారణ జరిపి రిజిస్ట్రార్‌కు నివేదిక అందచేసింది. నివారణచర్యల్లో భాగంగా 83మంది విద్యార్థినిలను వారంరోజులపాటు మొదటి హెచ్చరికగా హాస్టల్‌నుంచి సస్పెండ్ చేశారు. భవిష్యత్‌లో ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు తప్పవని రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు వెల్లడించారు.

# గుజరాత్‌లో మద్యపాన నిషేధం సడలింపు



## 60 యేళ్ల కట్టుబాటును బ్రేక్‌చేసిన ప్రభుత్వం

**గాంధీనగర్, డిసెంబర్ 23:** గుజరాత్ రాష్ట్రం ఆవిర్భావం నుంచి అక్కడ మద్యపాన నిషేధం అమల్లో ఉంది. మహారాష్ట్రలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతా లను వేరేచేసి 1960 మే 1న గుజరాత్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అక్కడ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నారు. అయితే ఆరు దశాబ్దాల తర్వాత ఈ నిబంధనను గుజరాత్ ప్రభుత్వం బ్రేక్ చేసింది. గాంధీనగర్‌లోని మొట్టమొదటి దేశీయ ఆర్థిక సేవల కేంద్రం గుజరాత్ ఇంటర్నే షనల్ ఫైనాన్స్ టెక్,సిటీలో మద్యం సేవించేందుకు బిజెపి సర్కార్ అనుమ తించింది. పన్ను రహిత ఆర్థిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిన గిఫ్ట్ సిటీ ఆర్థిక ప్రోత్సాహకాలు, మరింత సౌకర్య వంతమైన నియంత్రణ వాతావరణాన్ని అందించడం ద్వారా సింగపూర్ వంటి అంతర్జాతీయ హాబ్‌లతో పోటీ పడేందుకు సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో మద్యపాన సేవనంపై పరిమితులను సడలించే నిర్ణయం వెనుక ఆధునిక యుగంలో ఆర్థిక సేవలు, సాంకేతిక కేంద్రంగా రూపొందించే వ్యూహంలో భాగం. సంప్రదాయ ఆర్థిక సేవలకు మించిన హాబ్‌గా ఇది అభివృద్ధి చెందుతోంది. భవిష్యత్తు కోసం దానిదృష్టిలో ఆవిష్కరణ, స్థిరత్వాన్ని స్వీకరించింది. ప్రభుత్వ విజన్‌కు అనుగుణంగా వైన్ అండ్ డైన్‌కి నిబంధనలు సడలించినట్లు నార్కోటిక్స్ అండ్ ఎక్సైజ్ విభాగం తెలిపింది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులు, జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకు ప్రపంచస్థాయి అనుకూల వ్యాపార వ్యవస్థను అందించడానికి గిఫ్ట్ సిటీ ప్రాంతంలో వైన్ అండ్ డైన్ సౌకర్యాలను అనుమతించేలా మద్య నిషేధం నిబంధనలను మార్చడానికి ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నాం అని ప్రకటించింది.

గిఫ్ట్‌సిటీలో పనిచేసే వ్యక్తులందరికీ మద్యం యాక్సెస్ పర్మిట్, సేవనానికి అనుమతిస్తాం, ప్రతి కంపెనీ అథరైజ్డ్ విజిటర్స్‌కు తమ శాశ్వత ఉద్యోగుల సమక్షంలో తాత్కాలిక అనుమతులు కలిగిన హోటళ్లు, రెస్టారెంట్లు లేదా క్లబ్‌లలో మద్యం సేవించేందుకు అనుమతించే నిబంధన కూడా రూపొందించాం అని పేర్కొన్నారు. పన్ను తటస్థ స్థితి, నియంత్రణ సౌలభ్యం, ఇప్పుడు వైన్ అండ్ సౌకర్యాలతో గిఫ్ట్ సిటీ అగ్రశ్రేణి ప్రపంచ సంస్థలను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది.



## ఉగ్రవాదుల భారీ చొరబాటు కుట్ర భగ్నం

**శ్రీనగర్,డిసెంబరు 23:** భారత్‌లోకి చొరబడేందుకు యత్నించిన నలుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు సమర్ధంగా ఎదుర్కొన్నాయి. వారిపై కాల్పులు జరిపి తరిమికొట్టాయి. చీకట్లో చొరబాటుకు యత్నించిన ముష్కరులను తరిమికొట్టారు. ఈ మేరకు అధికారులు శనివారం వెల్లడించారు. అఖ్నూర్‌లోని ఖోర్ సెక్టార్‌లో నలుగురు ఉగ్రవాదులు భారీ ఎత్తున ఆయుధాలతో అంతర్జాతీయ సరిహద్దు దాటేందుకు యత్నించారు నిఘా పరికరాల సాయంతో వీరిని గుర్తించి భద్రతా సిబ్బంది అప్రమత్తమై కౌంటర్ ఆపరేషన్ చేపట్టారు. ముష్కరులపై కాల్పులు చేపట్టారు. ఈ కాల్పుల్లో ఓ ఉగ్రవాది మృతిచెందినట్లు తెలుస్తోంది. భద్రతా సిబ్బంది కాల్పులతో ఉగ్రవాదులు వెనక్కి పారిపోయారని అధికారులు వెల్లడించారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఓ మృతదేహాన్ని ముష్కరులు తమతోపాటు లాక్కెళ్లినట్లు తెలిపారు. కాగా జమ్ములోని పూంచ్ జిల్లాలో ఇటీవల చేసుకున్న భీకర ఉగ్రదాడి వేళ ఉగ్రవాదుల చొరబాటు ఘటన కలకలం రేపింది. పూంచ్ జిల్లాలో జవాన్లను తరలిస్తున్న సైనిక వాహనాలపై పక్కా ప్రణాళికతోనే ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన విషయం తెలిసిందే. ఈ దాడికిపాల్పడిన ముష్కరుల కోసం భద్రతా దళాలు ముమ్మర వేట సాగిస్తున్నాయి. మరోవైపు పూంచ్ సెక్టార్‌లో దాదాపు 25 నుంచి 30 మంది పాకిస్తానీ ఉగ్రవాదులు నక్కినట్లు భారత సైన్యం అంచనా వేస్తోంది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి దాదాపు 300 మంది పాకిస్తాన్ ఉగ్రవాదులు నక్కినట్లు భారత్‌సైన్యం అంచనా వేస్తోంది.



## ఇకపై ఆధార్‌కు పాస్‌పోర్ట్ తరహా వెరిఫికేషన్ !

**న్యూఢిల్లీ, డిసెంబర్ 23:** కొత్తగా ఆధార్ కార్డ్ తీసుకునేవారిని పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ మాదిరే ప్రభుత్వ అధికారులు ఇంటికొచ్చి ఫిజికల్‌గా వెరిఫై చేయనున్నారు. 18 యేళ్ల దాటిన వారికి ఈ నిబంధన వర్తిస్తుందని అధికారులు తెలిపారు. కొన్ని మీడియా కథనాలప్రకారం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌కు సంబంధించిన ఏ అంశాన్నైనా యూఐడిఎఐ నిర్వహిస్తోంది. కానీ ఫిజికల్ వెరిఫికేషన్ ప్రాసెస్‌ను యూఐడిఎఐకి బదులు రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుంది. కొత్తగా ఆధార్‌కార్డు తీసుకోవాలనుకునే వారు తమకు స్థానికంగా కేటాయించిన ఆధార్ కేంద్రాల్లోకి వెళ్లి ఈ సర్వీస్ పొందవచ్చు. ఆన్ లైన్‌లో వెరిఫికేషన్ ప్రాసెస్‌ను పూర్తి చేసే ముందు అన్ని ఆధార్ అప్లికేషన్లలోని డేటాను క్వాలిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తారు. సబ్‌డివిజన్ మెజిస్ట్రేట్ ఈ వెరిఫి కేషన్ విధానాన్ని పరిశీలిస్తారు. అన్ని వివరాలు సవ్యంగా ఉన్నాయని భావిస్తే 180 రోజుల్లో ఆధార్ కార్డును ఇష్యూ చేస్తారు. ఒక్కసారి ఆధార్ కార్డు ఇష్యూ అయితే ఆ తర్వాత ఏదైనా మార్పులు చేసుకోవాలనుకుంటే యథావిధిగా పాత పద్ధతినే పాటించాలన్నారు.

## ‘ర్యాట్‌హోల్ మైనర్ల’కు లభించని ప్రయోజనం!



### రూ. 50వేల సాయంపై అసంతృప్తి

**డెహ్రాడూన్, డిసెంబరు 23:** సిల్క్యారా సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికులను బయటకు తీసుకురావడంలో కీలక పాత్రపోషించిన ర్యాట్ హోల్ మైనర్లు ‘ఉత్తరాఖండ్ ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇటీవల తమకు అందజేసిన 50వేల సాయం సముచితం కాదని పేర్కొన్నారు. ఉత్తర్‌కాశీలోని సిల్క్యారా సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికులను విజయవంతంగా బయటకు తీసుకురావడంలో ‘ర్యాట్ హోల్ మైనర్ల’ది కీలక పాత్ర ఆరు ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆపరేషన్ చేపట్టినప్పటికీ.. అత్యంత ప్రమాదకరమైన ‘ర్యాట్ హోల్ మైనింగ్’ విధానంలోనే సొరంగంలో చిక్కుకున్న కూలీలను రెస్క్యూ బృందాలు చేరుకోగలిగారు. ఈ క్రమంలోనే ‘ర్యాట్‌హోల్ మైనర్ల’ సేవలకు ప్రతిఫలంగా ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్ దామి ఇటీవల 12 మందిని రూ.50వేల చొప్పున చెక్కులతో సత్కరించారు.అయితే, ఈ ఆపరేషన్ తాము పోషించిన పాత్రకు సాయానికి ఏమాత్రం పొంతన లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ చెక్కులను తిరిగి ఇచ్చేస్తామని చెప్పారు.‘ఆ రోజు చాలా అసాధ్యకరమైన పరిస్థితి యంత్రాలు విఫలమైన వేళ ..మేం సొరంగంలోకి అడుగుపెట్టాం. ఎటువంటి ముందస్తు షరతులు విధించకుండా .. మా ప్రాణాలు పణంగా పెట్టి శిథిలాలు తొలగించాం. ఈ ఆపరేషన్‌లో ‘ర్యాట్‌హోల్ మైనర్లది’ఈ క్రమంలో సీఎం చూపిన చొరవకు కృతజ్ఞతలు కానీ,మా సేవలను లెక్కలోకి తీసుకుంటే ..ప్రభుత్వం అందించిన మొత్తంతో సంతృప్తిగా లేం. ఇది మా మనోధైర్యాన్ని తగ్గిస్తుంది.

చెక్కులు అందజేసిన రోజే మా అసంతృప్తి తెలియజేశాం.దీంతో త్వరలోనే ప్రకటన చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. వారు తమ మాట నిలబెట్టుకోకుంటే .. చెక్కులను తిరిగి ఇచ్చేస్తాం’ అని ర్యాట్ హోల్ మైనర్ల బృందం నాయకత్వం వహించిన వకీల్ హసన్ పిటిఐకి చెప్పారు. శాశ్వత ఉద్యోగం లేదా నివసించడానికి ఇల్లు ఇస్తే మరింత సముచితంగా ఉండేదని.. ఆరోజు సొరంగంలోని కార్మికుల వద్దకు మొదటగా చేరుకున్న మున్నా ఆకాంక్షించారు.

## ఫ్రాన్స్ అధీనంలో భారతీయులున్న విమానం..

**పారిస్,డిసెంబర్ 23 :** మానవ అక్రమ రవాణా జరుగుతోందన్న అనుమానంతో భారత ప్రయాణికులతో వెళ్తోన్న విమానాన్ని ఫ్రాన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న ఘటనపై భారత దౌత్యకార్యాలయం స్పందించింది. సమాచారంతో 303 మంది భారతీయులు ప్రయాణిస్తోన్న విమానాన్ని ఫ్రాన్స్ విమానాశ్రయంలో స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ప్రయాణికుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.ఈ మేరకు ఫ్రాన్స్ అధికారులు మీడియాకు వెల్లడించారు. 303 మంది ప్రయాణికులు, సిబ్బంది గుర్తింపు పత్రాలను తనిఖీ చేస్తున్నాం. అలాగే ప్రయాణానికి కారణాలు పరిశీలిస్తున్నాం అని తెలిపారు. జాతీయ వ్యవస్థీకృత నేర నిరోధక విభాగం నేతృత్వంలో ఈ దర్యాప్తు కొనసాగుతోంది. రొమేనియా సంస్థ లెజెండ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం యునైటెడ్ అరబ్ ఎమిరెట్స్ నుంచి నికరాగువాకు బయల్దేరింది. ఇంధనం నింపడం కోసం ఫ్రాన్స్ వాట్రీ ఎయిర్‌పోర్టులో దిగింది. అప్పటికే మానవ అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారం అందుకున్న ఫ్రాన్స్ అధికారులు ఆ విమానాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రయాణికుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ప్రయాణికుల్లో మైనర్లు ఉన్నారని సమాచారం. అమెరికా లేదా కెనడాలో అక్రమంగాప్రవేశించాలనే ప్రణాళికలో భాగంగా వారు నికరాగువాకు వెళ్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

## మమతాబెనర్జీ.. మోడీపై పోటీ చేయండి

### బెంగాల్ సిఎంకు బిజెపి నేత సవాల్

**కోల్‌కతా, డిసెంబరు 23:** సార్వత్రిక ఎన్నికలు త్వరలో జరగనున్న వేళ అధికార ఎన్డీఎ, ప్రతిపక్ష ఇండియా కూటమిల మధ్య సవాలు ప్రతిసవాళ్లు సాగుతున్నాయి. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తాజాగా ఓ బిజెపి నాయకురాలు సవాల్ విసిరారు. బిజెపి ఎమ్మెల్యే, మహిళా మోర్చా నాయకురాలైన అగ్నిమిత్రాపాల్ మమతా బెనర్జీకి సవాల్ చేశారు. ‘దీదీ వారణాసి నుంచి ఎందుకు పోటీ చేయరు. వారణాసిలో ప్రధాని మోడీపై ప్రియాంకగాంధీ బదులు దీదీ పోటీలో నిల్చోవాలి. ప్రధానిపీఠం ఆశిస్తున్నవారిలో మమతా బెనర్జీ కూడా ఉన్నారు. అలాంటప్పుడు ప్రధానిపై పోటీ చేయడంలో ఎందుకు వెనకాడుతున్నారు.’ అని సవాల్ విసిరారు. వారణాసిలో ప్రియాంక గాంధీ పోటీ చేయాలని మమతా ప్రతిపాదిం చినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో ఆమె ఇలా స్పందించారు. ఇటీవల ఇండియా కూటమి సమావేశం జరిగింది. అందులో కూటమి సీట్ల సర్దుబాటు, లోక్‌సభ ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై నేతలు చర్చించారు.

## ప్రధానిమోడీ అయోధ్యపర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు



### అధికారులతో యుపి సిఎం యోగి సమీక్ష

**లక్నో, డిసెంబరు 23:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 30వ తేదీ నిర్వహించే ఉత్తరప్రదేశ్ పర్యటనలో సుమారు 29 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. వీటి విలువ 3284.609 కోట్ల రూపాయలు విలువైనవిగా ఉంటున్నట్లుయుపి ప్రభుత్వంప్రకటించింది. ఈనెల 30వ తేదీ ప్రధాని అయోధ్యకు రావడంతో పాటు అక్కడ శ్రీరామ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా ప్రారంభోత్సవంచేస్తారు. మర్యాదపురుషోత్తమ్ శ్రీరామ్ అంతర్జాతీయ విమానాశ్రయంతోపాటు అయోధ్య రైల్వేస్టేషన్‌ను కూడాప్రారంభిస్తారు. జనవరి 22వ తేదీ అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈకార్యక్రమాలకు మోడీ హాజరుకానున్నారు. అయోధ్యను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగామార్చేందుకు వీలుగా పలు అభివృద్ధిప్రాజెక్టులు కూడా చేపట్టారు. అయోధ్యలో నిర్మాణం పూర్తయిన 23 ప్రాజెక్టులను కూడా రాష్ట్రప్రజలకు అంకితంచేస్తారని బిజెపి ఎమ్మెల్యే వేద్‌ప్రకాష్ గుప్తా వెల్లడించారు. ఈకార్యక్రమాలను సమీక్షించేందుకు సిఎంయోగి ఆదిత్యానాథ్ స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించారు. మోడీ పర్యటన ఏర్పాట్లు, మార్గదర్శకాలను జారీచేసారు. డిసెంబరు 30వ తేదీ ప్రధాని అయోధ్యకు వస్తారని, శ్రీరామజన్మభూమి మందిరంలో రామవిగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొంటారని తెలిపారు. రామోత్సవ్‌కోసం రాష్ట్రప్రభుత్వం 100 కోట్లను కేటాయించిందని చెప్పారు. ఈనెల 30వ తేదీనుంచి జనవరి 22వ తేదీవరకూ కూడా అయోధ్యలో వివిధ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను కొనసాగిస్తారు. అయోధ్యట్రస్టు నుంచి ఇప్పటికే ఏడువేలమందికి ఆహ్వానాలుపంపించింది. వారిలో మూడువేలమంది వివిఐపిలు కూడా ఉన్నారు. వీరిలో క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లీ, బాలివుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్; బిలియనీర్ పారిశ్రామికవేత్త ముకేష్‌అంబాని, గౌతమ్ ఆదానిలు కూడా ఉన్నారు. దేశ వ్యాప్తంగా నాలుగువేలమంది సాధువులను కూడా ఈ పవిత్రోత్సవానికి ట్రస్టు ఆహ్వానాలు పంపించింది.

## వివో ఇండియా కేసులో మరో ముగ్గురు అరెస్టు



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టరేట్ అధికారులు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద చైనా స్మార్ట్‌ఫోన్ తయారీదారు వివో మరికొన్ని సంస్థలపై నమోదుచేసిన కేసులో మరో ముగ్గురిని అరెస్టుచేసింది. అయితే వారు ఎవరన్నవివరాలను మాత్రం బయటికి వెల్లడించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థ అంతకుముందు నలుగురిని అరెస్టుచేసింది. మొబైల్ కంపెనీ లావా ఇంటర్నేషనల్ ఎండి హరి ఓంరాయ్, చైనానేషనల్ గువాంగ్వెన్ అలియాస్ ఆండ్రూ కువాంగ్, ఛార్టెడ్ అకౌంటెంట్స్ నితిన్ గార్గ్, రాజన్ మాలిక్‌లను అరెస్టుచేసింది. ప్రస్తుతం వీరంతా జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్నారు. వచ్చే ఫిబ్రవరి 19వ తేదీ వీరిని ప్రత్యేక న్యాయ మూర్తి రన్‌గుప్తా ఎదుట హాజరుపరచాల్సి ఉంది. వీరందరిపైనా ఇడి అధికారులు ఛార్జిషీట్‌కూడా దాఖలు చేసారు.

ఢిల్లీలోని పిఎంఎల్‌ఎ కోర్టులో దాఖలు చేసిన ఈ అభియోగపత్రాన్ని కోర్టు విచారణకు స్వీకరించింది. కొందరు సిబ్బంది, అధికారులు కుమ్మక్కు కావడం వల్ల చైనా కంపెనీకి అనుచిత లబ్ధిని చేకూర్చారని ఈడీ తన ఛార్జిషీట్‌లో ఆరోపించింది. గత ఏడాది జులైనెలలోనే ఈడీ అధికారులు వివిఓ ఇండియా సంస్థ, సంబంధిత వ్యక్తులుఇళ్లు ఆఫీసులపై దాడులుచేసి సోదాలు నిర్వహించింది. మరిన్ని భారతీయ మొబైల్‌కంపెనీ లపైనా దాడులుచేసింది. కేంద్ర ఏజెన్సీ తన నివేదికలో వివో ఇండియా అనరకమంగా 62,476 కోట్ల రూపాయలు చైనాకు బదలాయించిందని, భారత్‌లోని పన్నులు ఎగవేతకు పాల్పడుతున్నట్లు అభియోగాలు నమోదుచేసింది.

ఈ చైనా స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీ మరికొన్ని నగరాల్లో 19 కంపెనీలను ఏర్పాటుచేసిందని, 2014లో భారత్‌లోకి ప్రవేశించినప్పటినుంచీ భారీ ఎత్తున లాభాలు ఆర్జించినట్లు ఈడీ గుర్తించింది. ఈ కంపెనీలన్నింటినీ భారత్‌లోని వివో మొబైల్ సప్లయిచెయిన్ పర్యవేక్షణచేస్తోందని, ఈ కంపెనీలకు చైనా జాతీయులు డైరెక్టర్లుగాను, వాటాదారులుగాకూడా ఉంటున్నారని గుర్తించింది.

## భారత్ మూలాలు తెలియనివారిపై చర్యలు తీసుకోవాల్సిందే

### ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

**డెహ్రాడూన్,డిసెంబరు 23:** భారత్‌కున్న ఐదువేల ఏళ్లనాటి చరిత్ర పట్లగౌరవం లేకుండా కొందరుప్రవర్తిస్తున్నారని ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. అలాంటివారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. హరిద్వార్‌లోని గురుకుల్ కంగ్రీ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో జగదీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో తక్కువ సంఖ్యలో ఉన్న ఒక వర్గం అంటే ప్రతిపక్షాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ వాళ్ల భారత్‌కు ఉన్న ఐదు వేల ఏళ్లనాటి చరిత్ర తెలియకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. దేశప్రతిష్టను దిగజారుస్తున్న ఆటువంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. మన దేశ మూలాలు సంస్కృతి పట్ల గౌరవమున్న ప్రతి ఒకనకరూ దేశ వ్యతిరేక శక్తులపై చర్యలు తీసుకునేందుకు అర్హులేనని ధన్‌ఖడ్ అన్నారు. తప్పుదారిపట్టిన కొందరు వ్యక్తులు ఇటీవలి ఏళ్లలో మనదేశం సాధించిన అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకపోతున్నారని జగదీప్ అన్నారు. భారత్‌లో అన్ని రకాల విద్యలను మాతృభాషలో అందించే రోజు ఎంతో దూరంలోలేరన్నారు.

## అయోధ్యలో అడుగుపెట్టిన తొలి విమానం



**అయోధ్య,డిసెంబరు 23:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలిసారి ఓ విమానం దిగింది. పౌర విమానయాన శాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ విషయాన్ని వెల్లడించారు. అయోధ్య మందిర ప్రారంభోత్సవం వేళ ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతు న్నాయి. ఈ క్రమంలోనే స్థానికంగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలిసారి ఓ విమానం దిగింది. పౌరవిమానయాన శాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ మేరకు ఓ ట్వీట్ చేశారు. శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో తొలిసారి ఓ విమానం ల్యాండ్ అయింది. భార తీయ సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మిక పునరుజ్జీవం పట్ల ప్రభుత్వ నిబద్ధత, అయోధ్యను ప్రపంచ ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా మలిచే విషయంలో ప్రధాని మోడీ అంకితభావానికి ఇది నిదర్శనం’ అని పేర్కొన్నారు. అయోధ్యలో గతంలో 178 ఎకరాల విస్తీర్ణంలో చిన్న ఎయిర్‌స్ట్రిప్‌ను రూ.350 కోట్లతో మర్యాద పురుషోత్తం శ్రీరామ్ అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దిన విషయం తెలిసిందే. ఈ నెల 30న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా దీన్ని ప్రారంభించనున్నట్లు ఇటీవల కేంద్ర మంత్రి సింధియా వెల్లడించారు.తొలి విడతలో 65వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో విమానాశ్రయం అందుబాటులోకి రానుందని తెలిపారు. గంటకు రెండు మూడు విమానాలను హ్యాండిల్ చేయగలదన్నారు. 2,200 మీటర్ల రన్‌వే అందుబాటులోకి రానుందని ఇక్కడ ల్యాండ్ చేయొచ్చని చెప్పారు.

## భూములిస్తే ఉద్యోగం కేసు



### బీహార్ డిప్యూటి సిఎం తేజస్వికి ఇడి సమన్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** బీహార్ డిప్యూటి సిఎం తేజస్వి యాదవ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టరేట్ అధికారులు తాజా సమన్లు జారీచేసారు. రైల్వేల్లో ఉద్యోగాలకు భూములిచ్చిన కుంభకోణంకేసులో ఇడి అధికారులు వచ్చే నెల ఐదవ తేదీ తమవద్ద హాజరుకావాలని నోటీసులు జారీచేసింది. అంతకుముందు ఇడి అధికారులు డిసెంబరు 22వ తేదీ సమన్లుజారీచేసారు. అయితే 34 ఏళ్ల డిప్యూటి సిఎం ఈసమన్లను పట్టించుకోలేదు. ఇడి నోటీసులు ఇదొక రోజువారీ వ్యవహారంగా మారిపోయిందని అన్నారు. అదే కేసులో ఆయన తండ్రి ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్‌ను ఈనెల 27వ తేదీ ఈడీ కేంద్ర కార్యాలయానికి రావాలని నోటీసులు జారీచేసారు. రైల్వేమంత్రిగా యుపిఎ వన్ ప్రభుత్వంలో లాలూప్రసాద్ పనిచేసిన కాలంలో ఈ కుంభకోణం జరిగిందని ఇడి కేసులునమోదుచేసింది. ఆర్జేడీ నాయకుడు ఇడి సమన్లపై మాట్లాడుతూ ఇడి, సిబిఐ, ఐటి శాఖల నోటీసులు కొత్తేమీ కాదని, ఇప్పటికే పలు పర్యాయాలు తమకు వచ్చాయని క్రమం తప్పకుండా ప్రతిసారి హాజరు అయ్యానని ఆర్జేడీ నేత పాట్నాలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. లాలూప్రసాద్‌ను ఇప్పటికే గత ఏప్రిల్ 11వ తేదీ ప్రశ్నించింది. నవంబరులో ఇడి లాలూ కుటుంబానికి అత్యంత సన్నిహితుడయిన అమిత్ కత్యాల్‌ను అరెస్టుచేసిన తర్వాత మరింత సమాచారం రాబట్టిందని వినికిడి. అందుకోసమే మళ్లీ ఇరువురికీ సమన్లు జారీచేసింది. 2004 నుంచి 2009 వరకూ అనేకమందిని రైల్వేల్లోని వివిధ జోన్లలో గ్రూప్ డి ఉద్యోగాల్లో నియామకాలు చేసారు.

అందుకు బదులుగా లాలూప్రసాద్ కుటుంబసభ్యుల పేరిట భూములు బదలాయించారని అభియోగాలున్నాయి. అంతేకాకుండా ఆయనకు అనుబంధంగా ఉన్న ఎకె ఇన్ఫోసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపైనా కేసులునమోదు చేసారు. కత్యాల్ ఈకంపెనీకే డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయనే లాలూ కుటుంబం తరఫున ఉద్యోగాలుపొందిన అభ్యర్థులనుంచి భూములు సేకరించారు. ఈ కంపెనీ అడ్రస్ డి 1088గా ఉంది. న్యూఢిల్లీలోని న్యూఫ్రెండ్స్ కాలనీలో ఉంది. ఈ ఇల్లు లాలూప్రసాద్‌కు టుంబసభ్యులకు చెందినదనే చెప్పాలి. అలాగే అమిత్‌కత్యాల్ అనేక ఇతర భూములు కూడా లాలూ కుటుంబానికి సేకరించారు. భూములు సేకరించిన తర్వాత కంపెనీ షేర్లను లాలూప్రసాద్ కుటుంబసభ్యులకు 2014లో బదలాయించినట్లు ఈడీ గుర్తించింది.

పిఎంఎల్‌ఎ చట్టంలోని వివిధ సెక్షన్లకింద ఈడీ కేసులు నమోదు చేసింది. అంతకుముందే సిబిఐ దర్యాప్తుచేసింది. లాలూప్రసాద్, ఆయన భార్య రబ్రీదేవి, తేజస్వియాదవ్‌లకు గత అక్టోబరులో దిగువ కోర్టు బెయిల్‌మంజూరుచేసింది. ఇండియా కూటమిలో ఆర్జేడీ కీలక భాగస్వామిగా ఉంది. ఆరోజు జరిగినకుంభకోణంలో ఉద్యోగార్థులను విభిన్న జోనల్ రైల్వేలు ముంబయి, జబల్‌పూర్, కోల్‌కత్తా, జైపూర్; హాజీపూర్ ప్రాంతాల్లో నియామకాలు చేసినట్లుఈడీ గుర్తించింది. రబ్రీదేవి, ఆమె కుమార్తెలు మీసాభారతి, చందా యాదవ్, రాగిణి యాదవ్‌లనుంచి కూడా ఈడీ అధికారులు వాంగ్మూలాలను నమోదుచేసారు. ఇపుడు తాజాగా మళ్లీ లాలూప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు డిప్యూటి సిఎం తేజస్వియాదవ్‌లను హాజరుకావాలని నోటీసులు జారీచేసారు.

## కెనడాలో విష వాయువు పీల్చి భారతీయ విద్యార్థి దుర్మరణం

**ఒట్టువా,డిసెంబరు 23:** కెనడాలోని అంటేరియా ప్రావిన్సు కిచెనా నగరంలో విషవాయువైన కార్బన్ మోనక్సైడ్(సీవో) పీల్చి భారతీయ విద్యార్థి(28) దుర్మరణం చెందాడు.ఇంట్లోని గ్యారేజీలో కారును రాత్రంతా ఆన్‌లోనే ఉంచి వదిలేయడం వల్ల ఈ వాయువు ప్రబలింది.గ్యాస్ లీకైందన్న సమాచారంతో సత్వరం అక్కడికి చేరుకున్న అత్యవసర సహాయక దళాలు ఇంట్లో ఊపిరాడక ఇబ్బంది పడుతున్న మరో ఏడుగురిని ఆసుపత్రికి తరలించాయి. నాలుగేళ్ల క్రితం ఇక్కడికి వచ్చిన ఆ విద్యార్థి ఇటీవలే పట్టుభద్రుడైనట్లు బాధిత కుటుంబానికి సన్నిహితుడైన డాన్ పటేల్ తెలిపారు. ఉదయాన్నే మొదట నిద్రలేచిన విద్యార్థి గ్యారేజీ తలుపు తెరవగానే చుట్టిముట్టిన కార్బన్ మోనాక్సైడ్ పీల్చి కుప్పకూలిపోయాడు.అంటేరియో ప్రావిన్సు నిబంధన మేరకు ప్రతి ఇంట్లో ఫైర్, కార్బన్ మోనాక్సైడ్ అలారంలో తప్పనిసరిగా ఉండాలి ప్రమాదం జరిగిన ఇంట్లో అటువంటి అలారంలు కనిపించలేదని డిప్యూటీ ఫైర్ చీఫ్ డేవిస్‌సన్ తెలిపారు.

## ఎయిర్‌లైన్స్ ఉద్యోగులకు క్రిస్మస్ డిన్నర్

### 700 మందికి అస్వస్థత

**ఫ్రాన్స్, డిసెంబరు 23:** క్రిస్మస్ సందర్భంగా ఓ విమానయాన సంస్థ తమ ఉద్యోగులను ఖుషీ చేయాలని నిర్ణయించింది. ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ అట్లాంటిక్ కంపెనీ తమ వద్ద పనిచేసే వారికి పసందైన విందు ఇవ్వాలని ప్లాన్ చేసింది. అనుకున్నట్లుగానే గ్రాండ్‌గా డిన్నర్ పార్టీ ఇచ్చింది. అయితే క్రిస్మస్ డిన్నర్ ప్లాన్ బెడిసి కొట్టింది. భోజనం చేసిన ఉద్యోగుల్లో దాదాపు 700 మంది అస్వస్థతకు లోనయ్యారు. డిన్నర్ చేసిన తర్వాత ఉద్యోగులు.. వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నట్లు వైద్యాధికారులు వెల్లడించారు. అయితే డిన్నర్‌కు ఇచ్చిన మెనూలో ఏయే వంటకాలు ఉన్నాయన్న విషయం తెలియరాలేదు. అంతేగాక భారీ సంఖ్యలో ఉద్యోగులు అనారోగ్యానికి గురవడం వెనక ఉన్న నిర్దిష్ట కారణం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఎయిర్‌బస్ సంస్థ కూడా ఇప్పటి వరకు స్పందించలేదు.

కాగా, ప్రపంచంలోని అతిపెద్ద విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్‌కు అనుబంధ సంస్థే ఎయిర్‌బస్ అట్లాంటిక్. ఆ సంస్థ కింద అయిదు దేశాల్లో సుమారు 15,000 మంది పనిచేస్తున్నారు. ఎయిర్‌బస్ సంస్థలో సుమారు లక్షా 34వేల మంది ఉద్యోగులు ఉన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్, హెలికాప్టర్, డిఫెన్స్, స్పేస్, సెక్యూరిటీ పరిశ్రమలు ఆ కంపెనీ పరిధిలో ఉన్నాయి.

24-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 5:56 AM Page 1





శ్రీదేవి భూదేవి ప్రత్యేక అలంకారాలు

## ఉత్తర ద్వార దర్శనం సర్వశుభాలకు నిలయం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంలో వెలసిన ప్రసన్నవరదరాజస్వామి ఆలయం శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిట లాడింది.శైవ క్షేత్రంలో వెలసిన ఒకే ఒక ఆలయం ప్రసన్న వరదరాస్వామి ఆలయం. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంకు అనుబంధంగా ఉన్న ప్రసన్నవరదరాజస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ఇఓ కె.యస్ రామారావు సూచనల తో ఏర్పాట్లు చేపట్టారు. కాగా ప్రసన్న వరద రాజస్వామి దర్శనం తరువాత శ్రీదేవి,భూదేవి సమేత వైకుంఠనాథుని భక్తులు మనసారా దర్శించుకున్నారు. పూజారి శ్రీనివాసాచార్యులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాల్ని అందించారు. ఇక పలు స్వచ్ఛంద సేవా సంస్థలు భక్తులకు ప్రసాదాల్ని ఉచితంగా అందించారు.ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు సూచనలతో ఆలయాధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.వచ్చిన భక్తులు సుదర్శనం చేసుకున్నారు. కాగా శ్రీకాళహస్తీశ్వ రుని ఆలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరు గ్రామంలో వెలసిన చెన్న కేశవ స్వామి ఆలయంలో ఉదయం అభిషేకం నిర్వహించారు. స్వామి అమ్మవార్ల గ్రామోత్స వంనిర్వహించారు.కాగా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. గ్రామోత్స వం నిర్వహించారు.



తొండమనాడులో వెలసిన స్వామిఅమ్మవార్లు

## తొండమనాడు వెంకటేశ్వరుని సన్నిధిలో ఉత్తర ద్వార దర్శనం

**శ్రీకాళహస్తిరూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం వైకుంఠ ఏకాదశి సందర్బంగా భక్తులతో కిట కిట లాడింది. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలే కాకుండా శ్రీకాళహస్తి పట్టణం నుంచి విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.వేకువ జాము నుంచే టిటిడి ప్రత్యేకంగా రూపొందించిన క్యూలలో నిరీక్షించారు. తిరుమలలో దర్శనానికి ఆంక్షలు సమీపంలోని ఆలయాలకు వరంగా మారింది. తిరుమల వెళ్ళి గంటల కొద్ది నిరీక్షించే బ దులు ప్రశాంతంగా మనసార ప్రశాంతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకోవచ్చుననే భావంతో శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల నుంచి వైష్ణవ భక్తులే కాకుండా శివ భక్తులు కూడా భారీ ఎత్తున తరలి వచ్చారు. వైకుంఠ ఏకాదశి సందర్బంగా టిటిడి భక్తులకు సుదర్శనంతో పాటు ఉచిత ప్రసాదాల్ని అందించారు. పలువురు ఇక్కడ ధార్మిక కార్యక్రమాల్ని నిర్వహించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో అన్నదానంలో భోజనం చేస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

## భక్తులతో కిట కిట: అతిథులతో కళ కళ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఓ వైపు భక్తులు మరో వైపు అతిధులతో కిట కిట లాడింది. అధికారులు ఊహించని రీతిలో భక్తులు వచ్చారు.అలాగే అతిధులు ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు విచ్చేశారు. వచ్చిన అతిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనాల్ని ఏర్పాటు చేయటంలో ఎసి మల్లికార్జున ప్రసాద్, ఎఇఓలు ధనపాల్,సతీష్‌మాలిక్ టెంపుల్ ఇన్స్పెక్టర్లు,సుదర్శనం నాయుడు హరియాదవ్ లు చక్కగా పర్యవేక్షించారు. విశేష సంఖ్యలో శాసనసభ్యులు, జ్యూడిషియల్ శాఖకు చెందిన జడ్జిలు వచ్చినట్లు సమాచారం. సుప్రీం కోర్టు జడ్జి ఎస్‌విఎన్.భట్,సూర్యకంట కుటుంబసభ్యులతో స్వామి అమ్మవారి దర్శనానికి రాగా వారికి ఆలయ మర్యాదలతో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. రాష్ట్ర డెప్యూటీ చీఫ్ మినిస్టర్ మరియు గిరిజనశాఖాభివృద్ధి పి.రాజన్న దొర, మాజీ దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కుటుంబసభ్యులతో విచ్చేయగా వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ కె.యస్. రామారావు,ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం ప లికారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాదంలో ఓ సామాన్యభక్తునిలా భోజనం చేసారు.భక్తులకు అందించే నిత్యాన్న ప్రసాదంలో నాణ్యతను ఇలాగే కొనసాగించి భక్తుల మనోభావాలకు అనుగుణంగా తీర్చి దిద్దాలని సూచించారు.ఆలయంలోని అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద వారు పూజలు జరిపించుకున్నారు. **గొబ్బెమ్మ దర్శనం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతి రోజూ అమ్మవారు గొబ్బెమ్మగా పట్టణ భక్తులకు దర్శనం ఇవ్వటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షణలో గ్రామోత్స వం జరిపారు. నాలుగుమాడావీధుల్లో గొబ్బెమ్మ దర్శనమిచ్చి, స్థానికుల నుంచి హారతులందుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ దుర్మరణం

**గండేపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం జెడ్.రాగంపేట 16వ నెంబరు జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. రాజమహేంద్రవరం వైపు నుండి విశాఖపట్నం వైపు చేపల లోడుతో వెళ్తున్న లారీ మండలంలోని జెడ్.రాగంపేట వచ్చే సరికి అదుపుతప్పి రహదారి పక్కన కాలువలోకి దూసుకెళ్ళడంతో లారీలో ఉన్న చేపల బాక్సు లు అన్ని క్యాబిన్‌పై పడటంతో క్యాబిన్‌లో ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు గ్రామానికి చెందిన లచ్చిరెడ్డి రాంబాబు (51), పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెంకి చెందిన రేపల్లె గంగాధర్‌రావు (37) డ్రైవర్, క్లీనర్ ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. రోడ్డు ప్రమాదం సంఘటన తెలిసిన వెంటనే గండేపల్లి ఎస్సై య ర్రంశెట్టి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుని క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ క్లీనర్‌లను ప్రాణాలతో కాపాడేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. డ్రైవర్ క్లీనర్ ఇద్దరు లారీ క్యాబిన్‌లో ఇరుక్కు పోవడంతో క్యాబిన్‌పై చేపలలోడు బాక్స్‌లు పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యి , మృతిచెందారని ఎస్సై యర్రంశెట్టి గణేష్‌కుమార్ తెలిపారు. మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసు పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పనులు తీసుకొని రోడ్లు వేయని పరిటాల కుటుంబం

## రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో:** ఒక నిర్మాణ సంస్థ పేరుతో మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబం రాప్తాడు నియోజకవర్గంలో వివిధ రహదారుల నిర్మాణ పనుల కాంట్రాక్టులు తీసుకుంది. ప్రజల అభివృద్ధికి ఆటంకం కలిగే విధంగా రోడ్డునిర్మాణం పనులు చేయని పరిటాల కుటుంబాన్ని పల్లెల్లో ప్రజలు ప్రశ్నించాలని రాప్తాడు శాసన సభ్యులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక రహదారుల భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబంపై ఎమ్మెల్యే ఆరోపణలు సంధించాడు. 25 ఏళ్ల అధికారంతో వేల కోట్లకు పడగలెత్తిన పరిటాల కుటుంబం వివిధ ప్రాంతాల్లో కాంట్రాక్ట్‌లు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తోంది. ఇన్ని రోజులు తమను అధికారంలోకి కూర్చోబెట్టిన ప్రజలను విస్మరించారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. 2019 ఫిబ్రవరి 16న ఎస్‌కెసి కన్‌స్ట్రక్షన్స్ అనే సంస్థ 52 రోడ్ల నిర్మాణాలకు 57 కోట్ల 49 లక్షల 4వేల అంచనాతో టెండరు దక్కించుకుంది. దీన్ని 62 కోట్ల 54 లక్షల 95వేల అంచనాలు పెంచారు. 18 నెలల్లో ఈ పనులు పూర్తి చేయాల్సి ఉంది అని ఎమ్మెల్యే తెలిపారు. 52 రోడ్లలో 19 రోడ్లు ధర్మవరం, 33 రోడ్లు రాప్తాడు నియోజకవర్గానికి చెందినవి. అగ్రిమెంట్ అయిన తర్వాత పనులు పూర్తి చేయాలి. ఈ పనులను ఇతరులు చేసే అవకాశం ఉండదు. నిబంధనలు అలానే ఉన్నాయి అని ఎమ్మెల్యే వివరించారు. రాప్తాడు నియోజకవర్గంలోని 33 రోడ్లలో కేవలం మూడు రోడ్లు అదికూడా మేము బలవంతం చేస్తే చేశారు. తక్కిన రోడ్లు వేయకుండా నరకం చూపిస్తున్నారు అని తీవ్రస్థాయిలో ఎమ్మెల్యే మండి పడ్డారు. రోడ్లు పెండింగ్ పెట్టిన గ్రామాలకు తాము వెళ్లిన ప్రతి సందర్భంలోనూ గ్రామస్తులను ప్రశ్నిస్తాం. మీ రోడ్లు కాంట్రాక్ట్ తీసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీతను ఎందుకు పెండింగ్‌లో పెట్టిందో నిలదీయాలని కోరతాం అని ఎమ్మెల్యే వెల్లడించారు. పరిటాల సునీతతోపాటు ఆమె భర్త కూడా మంత్రిగా పని చేసే అవకాశం కల్పించిన ప్రజలకు రుణం తీసుకోవడం అంటే ఇదేనా అని అడగండి అని చెబుతాం. రాప్తాడు నియోజకవర్గంలో పూర్తయ్యాయని చెబుతున్న మూడు రోడ్లకు ఇంకా బిటి వేయలేదు. అదే ధర్మవరం నియోజకవర్గంలో 19 రోడ్లకుగాను 16 రోడుర్ల పూర్తి చేశారని, ధర్మవరం మీద పరిటాల కుటుంబానికి ప్రేమ పొంగిపోతోంది. ఎందుకంటే కొడుకు అక్కడికి పంపించి పోటీ చేపించాలని చూస్తున్నారన్నారు. అక్కడ టికెట్ ఇస్తారని పరిటాల శ్రీ రామ్ అక్కడ ఇల్లు కూడా కట్టించుకున్నాడని, టికెట్ ఇవ్వకపోతే ర ఆజకీయ సన్యాసం చేస్తానని శ్రీరామ్ ప్రకటించారన్నారు. నాలుగున్నరేళ్ల తర్వాత ఇప్పుడు పరిటాల సునీత రాప్తాడులో పర్యటిస్తూ ప్రకాష్‌రెడ్డి అభివృద్ధి చేయలేదని అంటోందన్నారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి దాకా రూ.2500 కోట్లు రాప్తాడు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పథకాల కింద ప్రభుత్వం ఖర్చుచేసింది అని ఆయన వివరించారు.

**26న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం:** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమండిసెంబర్26నుంచి ప్రారంభం కానుంది. నియోజకవర్గాల వారీగా వివిధ క్రీడలు జరగనున్నాయి. ముందుగా సచివాలయ పరిధి స్థాయి తర్వాత మండల స్థాయి ఆ తర్వాత నియో జకవర్గ స్థాయిలో టోర్నమెంట్‌లు నిర్వహిం చనున్నారు. క్రీడాకారులను అన్నివిధాలా వసతులు కల్పించనున్నారు. ముఖ్యమంత్రి ముందు చూపుతో క్రీడాకారుల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను ప్రోత్స హించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. క్రీడల నైపుణ్యాలను వెలికితీసి ఆంధ్రప్రదేశ్‌ను క్రీడాశక్తిగా మార్చేందుకు చర్యలు చేపట్టారన్నారు.

# కాంగ్రెస్, టిడిపి నేతల ఉమ్మడి పగటి కలలు


## పశ్చిమ బెంగాల్‌లో జరిగిందే ఆంధ్రాలో రిపీట్ అవుతుంది: ఎంపీ విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం,డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి సాధారణ మెజార్టీ రావడంతో ఆంధ్రప్రదేశ్‌లో పగట కలలు కనడానికి కాంగ్రెస్ పార్టీ నేతలకు తెలుగుదేశం నేతలు తోడయ్యారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి దుయ్యబట్టారు. తెలంగాణ ఏర్పాటు చేశాక ప్రస్తుత ఏపీలో తాను నామరూపాలు లేకుండా పోయినా ఫరవాలేదని, 2013–14 మధ్యకాలంలో కాంగ్రెస్ భావించిందన్నారు. ఈ జాతీయ పక్షం అంచానలకు అనుగుణంగానే గడచిన పది సంవత్స రాల్లో ఏపీలో జరిగిన రెండు జోడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం 3శాతం ఓట్లు రాలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన సమయంలో జరిగిన 2014 పార్లమెంట్ ఎన్నికల్లో ఏపీలోని మొత్తం 25 లోక్‌సభ నియోజకవర్గాల్లో 2.8 శాతం ఓట్లు మాత్రమే దక్కాయని గుర్తు చేశారు. ఒక్క సీటు దక్కలేదన్నారు. తాను ఇచ్చానని చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో నూతన రాష్ట్రవతరణ తర్వాత కాంగ్రెస్ పదేళ్ల ప్రతిపక్ష స్థానానికే పరిమితమైందన్నారు. కిందట నెలలో జరిగిన తెలంగాణ ఎన్నికల్లో 39.40శాతం ఓట్లతో మొత్తం 119 సీట్లకు సాధారణ మెజార్టీకి అవసరమైన 64 స్థానాలు కాంగ్రెస్ సంపాదించిందన్నారు. తాము సాధించిన విజయంతో వచ్చే ఏడాది ఏప్రిల్– మే నెలల్లో పార్లమెంట్‌తోపాటు జరిగే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తమ పరిస్థితి కాస్త మెరుగవుతుందని, నాలుగున్నర సంవత్సరాలకు పైగా ప్రతిపక్ష పార్టీ హోదాలో కునారిల్లుతున్న టీడీపీకి అది తోడ్పడుతుందని కాంగ్రెస్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఆంధ్రా ఓటర్లు కాంగ్రెస్‌ను కొద్దిగా కరుణించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించి టీడీపీకి ప్రయోజనం చేకూర్చవచ్చునే భ్రమల్లో బతుకుతున్నారన్నారు.2019నుంచి సీఎం జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతగా ప్రజలకు దగ్గరైనదీ ఈ కాంగ్రెస్, టీడీపీపార్టీలకు తెలియనిది కాదన్నారు. అయినా,తమ కేడర్‌ను చోటా మోటా నాయకులను ఎన్నికల్లో దింపి పనిచేయడానికి ఈ రెండు పార్టీల నాయకులు , వారికి అనుకూలంగా వండి వార్చే పత్రికలు, టీవీ ఛానళ్లు వ్యాఖ్యాతలు ఇలాంటి ప్రచారం చేస్తు న్నా రన్నారు. ఒక్కసారి పశ్చిమ బెంగాల్ 12 సంవత్స రాల కిందట రాజకీయాలను పరిశీలిస్తే, వచ్చే ఏడాది ఏపీలో ఎన్నికల్లో ఏం జరిగేదీ అర్థమవుతుందన్నారు. 2011లో నాటి పాలక సీపీఎం నాయకత్వంలోని వామపక్ష ఫ్రంట్‌ను ఓడించిందని, ఆ తర్వాత వరుసగా 2016, 20121 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం మమతాబెనర్జీ నాయకత్వంలో తృణమూల్‌ప్రభుత్వం తిరుగులేని ఘన విజయాలు సాధించిందన్నారు. 1977లో తూర్పు తీర రాష్ట్రంలో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి తృణమూల్ కాంగ్రెస్‌పుట్టిన 23ఏళ్లకు అసెంబ్లీలో అసలు ఉనికనే కోల్పోయిందన్నారు. రేపు ఆంధ్ర ప్రదేశ్‌లో జరిగేది కూడా ఇదేన్నారు. ఏపీలో కాం గ్రెస్ చీల్చే ఒకట్రెండుశాతం ఓట్ల ఆసరాతో తమ కు మెజార్టీ వస్తుందనే పగటికలలు టీడీపీ నేతలు స్వస్తిపలికితే కనీసం పదిపరకా సీట్లైనా దక్కించు కునే వీలుంటుందని

# అక్రమ అరెస్టులు కాదు..అంగన్‌వాడీల సమస్యలపై దృష్టి పెట్టండి

## పోస్ట్ పెట్టాడని ఎయిర్‌పోర్టులోనే ఎన్నారై యువకుడి అరెస్టు దుర్మార్గం: చంద్రబాబు నాయుడు

**అమరావతి, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ సమస్యలను పరిష్కరించాలని 11 రోజులుగా సమ్మెలో ఉన్న అంగన్‌వాడీల నిరసనలను ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో జగన్ ప్రభుత్వ అహంకార ధోరణికి నిదర్శమని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదలచేశారు. సేవకు ప్రతిరూపంగా ఉన్న అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయకపోగా, న్యాయం కోసం రోడ్డెక్కిన వారి నిరసనలను అణిచివేయటం దుర్మార్గమని అన్నారు. నాడు అంగన్‌వాడీల కష్టాన్ని సేవను తెలుగుదేశం ప్రభుత్వం గుర్తించిందన్నారు. 2014 నాటికి రూ.4,200 వేతనం పొందుతున్న అంగన్‌వాడీలకు రూ.6,300 నుంచి రూ.10,500 చేశామని తెలిపారు. ఎలాంటి ఆంక్షలులేకుండా సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. అయితే వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్‌వాడీల కష్టాలు మొదలయ్యాయని తెలిపారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వారి జీతాలు పెంచలేదన్నారు. చెల్లింపులు జరపటం లేదని పేర్కొన్నారు. పైగా అర్థంలేని ఆంక్షలుపెట్టి వారి సంక్షేమ పథకాలకు కోతలు పెట్టారన్నారు. దీనిపై నిరసనగా వారు చేపట్టిన సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి పోలీసులు, వైకాపా నేతలు అనుసరిస్తున్న విధానం నివ్వెరపరిచిందన్నారు. న్యాయబద్ధమైన డిమాండ్లతో 21 రోజులుగా సమ్మె చేస్తుంటే పిలిచి మాట్లాడే ప్రభుత్వం చేయకపోవటం నిరంకుశత్వమే అని పేర్కొన్నారు. సోషల్‌మీడియాలో పోస్టు పెట్టాడని, హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి ఎన్నారై యువకుడిని అరెస్టుచేయటంపై పెట్టే శ్రద్ధ అంగన్‌వాడీ సమస్యల పరిష్కారంపై ఈ ప్రభుత్వం ఎందుకు పెట్టలేకపోతుందని ప్రశ్నించారు. అనారోగ్యంతో ఉన్న తల్లికోసం స్వదేశానికి వస్తున్న ఎన్నారై యువకుడు యష్ బొద్దులూరి అరెస్టు కోసం పోలీసులను ప్రత్యేకంగా పక్క రాష్ట్రానికి పంపించి అరెస్టు చేశారన్నారు. కానీ ఇంటి పక్కన నిరసనలు చేస్తున్న అంగన్‌వాడీల సమస్యల పరిష్కరించేందుకు కనీసం సమయం



పెట్టలేదన్నారు.. వీటి ద్వారా జగన్ ప్రభుత్వ ప్రాధాన్యాలు ఏంటో ప్రజలకు స్పష్టంగా అర్థం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం అక్రమ కేసులు, నోటీసులు, వేధింపుల కోసం వెచ్చిస్తున్న సమయాన్ని సమాజానికి సేవచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారంపై పెట్టాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## స్ప్రింగ్‌ఫెస్ట్‌కు సిద్ధమవుతున్న ఐఐటి ఖరగ్‌పూర్

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఖరగ్‌పూర్ ఐఐటిలో గత 64 సంవత్స రాలుగా ప్రతిఏటా నిర్వహించే స్రింగ్‌ఫెస్ట్ వచ్చే ఏడాది జనవరి 26 నుండి మూడు రోజులపాటు జరుగనుంది. విద్యార్థులే నిర్వహించే ఈఫెస్ట్‌కు ఐఐటి క్యాంపస్‌లో ఇప్పటి నుండే ఏర్పాట్లు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎంతో ఆదరణ ఉన్న ఈఫెస్ట్‌లో దేశంలోని వివిధ ప్రాంతాల్లోని 800 ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుతారు. విద్యార్థులు తమలోని సృజనాత్మకశక్తిని, కళానైపుణ్యాన్ని చాటిచెప్పేందుకు ఉపయోగపడే ఈవేదిక నుండి పలువురు విద్యార్థులు పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. డాన్స్, డ్రామా, సంగీతం తదితర కళాత్మక పోటీలతోపాటు ఇతరత్రా మొత్తం 138 అంశాల్లో విద్యార్థినీవిద్యార్థులకు పోటీలు నిర్వహించి రూ.35లక్షలకు పైగా నగదు బహుమతులు అందిస్తారు. ఈస్రింగ్‌ఫెస్ట్‌లో స్టార్‌నైట్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందనటం అతిశయోక్తి కాదు.

## కురుబలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీనే బలపరుస్తాం

### రాష్ట్ర కురుబ సంఘం నేతలు వెల్లడి



నూతనంగా ఎంపికైన ఆరుగురు ఎస్సైలను సన్మానించిన రాష్ట్ర కురువ సంఘం నేతలు

**అనంతపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో:** వచ్చే ఎన్నికల్లో కురుబలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన రాజకీయ పార్టీలకే తమ కురుబల మద్దతు ఉంటుందని రాష్ట్ర కురువ సంఘం సమావేశంలో పలువురు నేతలు వెల్లడించారు. అనంతపురం పట్టణంలో శ్రీ భక్తి కనకదాస కళ్యాణమండపంలో శనివారం నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కురువ సంఘం కార్యవర్గము ప్రమాణ స్వీకారోత్స వం పెద్దఎత్తున జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం రాష్ట్ర కమిటీ దాదాపు 123 మందితో ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇటీవల నూతనంగాఎన్నికైన దాదాపు 6 మంది కురుబ ఆణిముత్యాలు ఎస్‌ఐలుగా సెలెక్ట్ అయిన వారిని రాష్ట్ర కురువ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో క్రింది తీర్మాణాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కురువలకు అన్ని రాజకీయ పార్టీలు కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాలలో ఒక్కొక్క ఎంపి స్థానము కేటాయించానలి, ప్రతి జిల్లాలోనూ ముగ్గురు ఎమ్మెల్యే స్థానాలను ప్రతి రాజకీయ పార్టీ కురవలకు కేటాయించాలని సమావేశం అభిప్రాయబడింది. అలాగే అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులను కలసి కురుబలకు రాజకీయంగా అవకాశం కల్పించాలని కోరాలని, తిరుపతిలో శ్రీ భక్త కనకదాస పీఠానికి స్థలం కేటాయించాలని, కురుబ కార్పోరేషన్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానించింది, అన్ని జిల్లాలో కురుబ మహా గర్జనలు జరిపించాలని, పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ సంఘం ఎన్నికల కమిటీ చైర్మన్ నేములవరం ఈశ్వరయ్య అందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈక ఆర్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీస్, రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు, రాష్ట్ర కురుబ సంఘం మహిళా అధ్యక్షురాలు బుల్లె శివ బాల, రాష్ట్ర కురువ యువజన సంఘం అధ్యక్షులు బుల్లె లింగప్రసాద్, రాష్ట్ర కురువ సంఘం గౌరవ అధ్యక్షులు వీకోట నాగభూషణం, వర్కింగ్‌ప్రెసిడెంట్లు కర్నూలు అడ్వకేట్ మురళీ, మదనపల్లిరెడ్డి ప్రసాద్, రాష్ట్ర అసోషియేషన్ ప్రెసిడెంట్ మేకలపల్లి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి హరినాథ్ సత్యసాయి జిల్లా కురువ సంఘం అధ్యక్షులు మల్లికార్జున, అన్నమయ్య జిల్లా కురువ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్ రు.30కోట్ల డిపాజిట్ల సేకరణ

### సంస్థ చైర్మన్ అమ్మా ప్రసాద్



**విజయవాడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అనుబంధ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మన కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ రు.30కోట్ల డిపాజిట్లను సభ్యలనుండి సేకరించినట్లు సంస్థ చైర్మన్ అమ్మా ప్రసాద్ తెలిపారు. బ్రాహ్మణుల అవసరాలు తీర్చడంలో తమ సొసైటీ ముందంజలో వుందన్నారు. 75,005 మంది సభ్యులతో, 16 శాఖలతో కొనసాగుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రాథమిక పరపతి సంఘంగా తమ సొసైటీ గుర్తింపు పొందిందన్నారు. 893 బ్రాహ్మణ మహిళా గ్రూపులకు అరుంధతి ద్వారా 7.79 కోట్ల రుణాలు, వశిష్ట ద్వారా 389 గ్రూపుల పురుషులకు రు3.52కోట్లు, ఈ రుణాలు రు.45వేలు మొదటిసారి ఇస్తామని, సరిగా చెల్లిస్తే రు.75వేలు, 3వ మారు రు.లక్ష, నాల్గవసారి రు.1,50,000, 5వ సారి రు.2,50,000 లు మంజూరు చేస్తామన్నారు. పురోహితులకు పురోహిత మిత్ర ద్వారా 209 గ్రూపులకు రు.3.34 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. అర్చకమిత్ర ద్వారా రు.0.82 కోట్లు, సత్యదేవ సేవ మిత్ర ద్వారా అన్నవరం వ్రత పురోహితులకు రు.1.08 కోట్లు రుణాలిచ్చామన్నారు. బ్రాహ్మ ణులను పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి రు.264 మందికి రు.5.23కోట్లు బిజినెస్ లోన్లు ఇచ్చామన్నారు. ఇవే కాక విద్యాభారతి, గృహరు ణాలు, స్థలరుణాలు అందించామని, ఇప్పటివరకు 96శాతం రికవరి సాధించామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయాల మేరకు రాష్ట్రం లోని బ్రాహ్మణులందరి సంక్షేమమే ధ్యేయంగా తమసంస్థ పనిచేస్తుందన్నారు.

## సిఎం సారూ.. కడప స్టీల్ ప్లాంట్ ఇంకా నిర్మించలేదా?: లోకేష్ ట్వీట్

**అమరావతి, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్‌రెడ్డి మాటలకు క్లోజ్‌గా అబ్జర్వ్ చేస్తే మనకు జబర్దస్త్ బిల్డప్ బాబాయి గుర్తుకొస్తారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈమేరకు లోకేష్ శనివారం సాయంత్రం ట్వీట్ చేశారు.. జగన్‌రెడినడ మాటలు మాత్రమే కోటలు దాటుతాయని, పనులు గడప దాటవని తెలిపారు. సొంత ఇలాకా కడప జిల్లాలో మూడేళ్లలోస్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తిచేస్తామని చెప్పి తొలిసారి శిలాఫలకం వేసి నేటికి నాలుగేళ్లయిందన్నారు.. రూ.15వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి 25 వేల మదికి ఉద్యోగాలిస్తామంటూ నాడు కోతలు కోశారని, ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్లాంట్ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, కనీసం తుప్పలు తొలగించేందుకు సైతం నిధులు కేటాయించక పోవటంతో తొలుత ఒప్పందం చేసుకున్న లిబర్టీ స్టీల్ ప్లాంట్ పరారైపోయిందన్నారు.. దీంతో జెస్ డబ్ల్యు అనే మరో కంపెనీని బతిమాలుకుని ఏడాది క్రితం మరోమారు శంకుస్థాపన చేశారన్నారు.. మరో మూడునెలల్లో పదవీకాలం పూర్తికావస్తున్నా.. కడప స్టీల్‌ప్లాంట్ పనులు అంగుళం కూడ ముందుకు సాగలేదనానరు. పులివెందులలో రోడ్ల నిర్మాణానికి బిల్లులు ఇవ్వకపోవటంతో కంకర పరిచి తారు వేయకుండా కాంట్రాక్టర్ పరారయ్యారన్నారు. ఇలాంటి దివాళాకోరు సిఎంను నమ్మి వేలకోట్లు పెట్టుబడి పెట్టటానికి ఎవరైనా ముందుకు వస్తారా? .అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

# అఖండ భగవద్గీత పారాయణంతో మార్మోగిన సప్తగిరులు

**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ధర్మక్షేత్రం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై వైకుంఠ ఏకాదశిన శనివారం ఉదయం చేపట్టిన అఖండ భగవద్గీత పారాయణం ఆద్యంతం భక్తిభావాన్ని చాటింది. భగవద్గీతలోని 700 శ్లోకాలు వేదపండితులు నిరంతరాయంగా పారాయణం చేశారు. భగవద్గీత విన్న, పారాయణం చేయడం వల్ల బాధలు తొలగి సుఖసంతోషాలతో ఉన్నట్లు పురాణాల ద్వారా నిరూపితమైందన్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం, 24 డిసెంబర్, 2023




# కిటకిటలాడిన విష్ణాలయాలు

విశాఖసిటీ డిసెంబర్ 23, ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని భక్తులు దర్శించుకున్నారు. దీంతో విష్ణుఆలయాలు కిటకిటలాడాయి. వేకువజామున ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకములు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం ఉత్సవమూర్తులను ఉత్తర ద్వారంగుండా భక్తులు దర్శినం చేసుకొనేందుకు వీలుగా ఏర్పాట్లు చేసి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం 4 గంటలనుండి స్వామివారిని భక్తులు దర్శించుకొనేందుకు ప్రతీఆలయం వద్ద బారులు తీరారు. ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు , వాలంటీర్లులను పెట్టి తగు చర్యలు తీసుకున్నారు. స్వామివారిని ఉత్తరద్వారం గుండా దర్శినం చేసుకున్నంతరం స్వామి వారి మూలవిరాట్‌ను దర్శినం చేసుకొనేవిధంగా ఏర్పాట్లు చేసారు. స్వామివారిని దర్శినం చేసుకున్నా భక్తులకు ఆలయ అర్చకులు తీర్ధ ప్రసాదములు అందజేశారు. ప్రముఖ ఆలయాలలో ఒకటి సింహాచలం అటువంటి నృరసింహాస్వామి వారిని మిగతా 11లో

## కాంగ్రెస్ , టీడీపీ నేతలవి పగటి కలలే

**- పశ్చిమ బెంగాల్‌లో ఏం జరిగిందో... ఆంధ్రాలో అదే రిపీట్ : విజయసాయి**

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కా ంగ్రెస్‌పార్టీకి సాధారణ మెజార్టీ రావడంతో ఆంధ్రప్రదేశ్‌లో పగట కలలు కనడానికి కాంగ్రెస్ పార్టీ నేతలకు తెలుగుదేశం నేతలు తోడయ్యారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి దుయ్య బట్టారు. తెలంగాణ ఏర్పాటు చేశాక ప్రసు_త ఏపీలో తాను నామరూపాలు లేకుండా పోయినా ఫరవాలేదని, 2013-14 మధ్యకాలంలో కాంగ్రెస్ భావించిందన్నారు. ఈ జాతీయ పక్షం అంచానలకు అనుగుణంగానే గడచిన పది సంవత్సరాల్లో ఏపీలో జరిగిన రెండు జోడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం 3 శాతం ఓట్లు రాలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన సమయంలో జరిగిన 2014 పార్లమెంట్ ఎన్నికల్లో ఏపీలోని మొత్తం 25 లోక్‌సభ ఎన్నికల్లో ఏపీలో మొత్తం 25 లోక్‌సభ నియోజకవర్గాల్లో 2.8 శాతం ఓట్లు మాత్రమే దక్కాయని గుర్తు చేశారు. ఒక్క సీటు దక్కలేదన్నారు. తాను ఇచ్చానని చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో నూతన రాష్ట్రవతరణ తర్వాత కాంగ్రెస్ పదేళ్ల ప్రతిపక్ష స్థానానికే పరిమితమైందన్నారు. కిందట నెలలో జరిగిన తెలంగాణ ఎన్నికల్లో 39.40శాతం ఓట్లతో మొత్తం 119 సిట్లకు సాధారణ మెజార్టీకి అవసరమైన 64 స్థానాలు కాంగ్రెస్ సంపాదించిందన్నారు. తాము సాధించిన విజయంతో వచ్చే ఏడాది ఏప్రిల్- మే నెలల్లో పార్లమెంట్‌తోపాటు జరిగే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తమ పరిస్థితి కాస్త మెరుగవుతుందని, నాలుగున్నర సంవత్సరాలకు - మిగతా 11లో

# ఉత్తర ద్వారంలో సింహాద్రినాథుడు

**- నీలాద్రిగుమ్మం వద్ద పుష్పాలంకరణ - గోవింద నామంతో మారుమోగిన సింహగిరి**



11లో



# ఉపమాక క్షేత్రానికి వైకుంఠ శోభ

**- పెద్ద సంఖ్యలో పోటెత్తిన భక్తజనం**



12లో



## అంగన్వాడీల వినూత్న నిరసన



11లో

## 28వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- పాల్గొన్న ఎంపీ, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి**

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



జీవీఎంసీ 28వ వార్డు జై సంతోషిమాత కాలనీలో పలు అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, వార్డ్ కార్పొరేటర్ పల్లా అప్పలకొండతో కలిసి పాల్గొన్నారు. జివిఎంసీ నిధులు రూ. 69.80 వేలతో బిటి రోడ్లు, సిసి డ్రైన్లు నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎంవివి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి విశాఖను పరిపాలన రాజధాని చేయనున్న నేపథ్యంలో నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చే విధంగా ఇప్పటికే అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. అనంతరం ఈ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తేదారులకు ఆదేశించారు. కార్యక్రమంలో 28వ వార్డు వైసిపీ ఇంచార్జి పల్లా అప్పలకొండ, ఆదినారాయణ, బొట్టా నాగతోటపల్లి శ్రీను, కోన కమేష్, జీవీఎంసీ సిబ్బంది స్థానికులు, మహిళలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా భిక్ష కాదు.. ఆంధ్రుల హక్కు









ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శనివారం శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి వారి ఉత్తర ద్వారదర్శనం చేసుకున్న మాజీమంత్రి , ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

- విశాఖపట్నం, ప్రభాతవార్త

# క్రెడాయ్ 9వ ఎడిషన్ ప్రాపర్టీషో క్రమశిక్షణ, అంకితభావానికి ప్రసిద్ధి

**- లోక్‌సభ సభ్యుడు ఎంవివి సత్యనారాయణ**



11లో





## పేదలపాలిట పెన్నిధి జగన్మోహన్‌రెడ్డి

**- వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు**




11లో

## జేఎన్ -1 వేరియంట్‌తో వైద్యశాఖ అప్రమత్తం

**- కెజిహెచ్‌లో ప్రత్యేకంగా బెడ్లు : కెజిహెచ్ వైద్యాధిపతి అశోక్‌కుమార్**

**- ప్రజలు విధిగా మాస్క్‌లు ధరించాలి - వైద్యశాఖాధికారి జగదీశ్వరరావు**



జ్ఞానాపురం , డిసెంబరు 23, ప్రభాతవార్త

మహానగరంలో జేఎన్-1 కోవిడ్ వేరియంట్‌పై జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా కెజిహెచ్ ఆసుపత్రిలో 140 బెడ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్టు కెజిహెచ్ సూపరంటెండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. వీటిలో 40 వెంటిలేటర్ బెడ్స్‌లు కాగా మిగిలిన వంద బెడ్‌లు సాదారణ కోవిడ్ రోగులకు కేటాయించినట్టు ఆయన తెలిపారు. కెజిహెచ్‌లో నమోదైన మూడు కోవిడ్ కేసుల జీనోం సీక్వెన్స్‌ను ముంబాయి పంపినట్టు ఆయన తెలిపారు. పూర్తిస్థాయిలో పరీక్షల అనంతరం వచ్చిన నివేదికలను అనుసరించి తదుపరి జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. సాదారణంగా తాజాగా వస్తున్న జే ఎన్-1 వేరియంట్ విశాఖలో వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జేఎన్-1 వేరియంట్ ప్రజల్లో వ్యాపించకుండా జిల్లా వ్యాప్తంగా ప్రజలు మిగతా 11లో

# ఎకో వైజాగ్, పారిశుద్ధ్య పనులపై కమిషనర్ సమీక్ష



11లో



## ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

### ఉత్తర ద్వారం నుండి వెంకన్న ను దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు

అరకులోయ, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



అరకులోయ లో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పూజలు భక్తి,శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వెలసిన తిరుమల తిరుపతి తరువాత రెండవ తిరుపతి గా పేరొందిన అరకులోయ శ్రీ వెంకన్న ఆలయంలో ప్రతి శనివారం భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు అదిక సంఖ్యలో తరలి వస్తుంటారు. అయితే శనివారం వైకుంఠ ఏకాదశి కావడంతో భక్తులు స్వామి వారిని ఉత్తర ద్వారం నుండి దర్శించుకునేందుకు గాను పోటెత్తారు. దీంతో గోవింద నామ స్మరాలతో వెంకన్న ఆలయం మారు మ్రోగింది. కాగా వైకుంఠ ఏకాదశిని పురష్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్ ఆద్వర్యంలో బాణు గణేష్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం లో ఉదయం 5 గంటల నుండి వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం కాగా, మధ్యాహ్నం 12 గంటలకు స్వామి వారికి, అమ్మ వార్లకు నవకలశ పంచామృత అభిషేకం భక్తి,శ్రద్దలతో జరిరింది. అదే విదంగా సాయంత్రం ఆరు గంటలకు నక్షత్ర హారతి మంత్ర పుష్ప ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఇదిలా ఉండగా వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటే సకల పాపములు హరించి, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ళు జీవిస్తామని భక్తులు ఈ సందర్భంగా విలేకరులకు తెలియజేసారు.

## తాంగులగుడ లో వైభవోపేతంగా భగవద్గీత పూజా మహోత్సవం

### శ్రీ రాధాకృష్ణ దేవాలయం వద్ద భారీ అన్నసంతర్పన - ఆకట్లుకున్న కలశ నగర సంకీర్తన

అరకులోయ, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



అరకులోయ మండలం లోని శ్రీ రాధా కృష్ణ దేవాలయంలో శనివారం వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి సందర ంగా శ్రీ భగవద్గీత పూజా మహోత్స వం వైభవోపేతంగా జరగగా, ఆలయం నుండి అరకులోయ ప్రధాన రహదారి మీదుగా భక్తులు కలశ నగర సంకీర్తనను భక్తి,శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ భగవద్గీత పూజా మహోత్స వం సందర్భంగా ఆలయంలో ఉదయం ఆరున్నర గంటల నుండి ఏరున్నర గంటల వరకు స్వామి వారికి పంచామృత పాలభిషేకం, ఏడు గంటల 35 నిమషాల నుండి 8 గంటల 35 నిమషాల వరకు శ్రీ గీత పూజ కన్నుల పండగగా జరిగింది. అలాగే ఉదయం 9 గంటల 30 నిమషాల నుండి ఆలయం నుండి అరకులోయ ప్రధాన రహదారి, పురవీధుల మీదుగా భక్తులు భకి్త, శ్రద్ధలతో కలశ నగర సంకీర్తను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆద్వర్యం లో స్వామి వారి దేవాలయం వద్ద బారీ స్థాయి లో అన్నసంతర్పన కార్యక్రమం జరిగింది. అదే విదంగా శ్రీ రాధా కృష్ణ దేవాలయం వద్ద మధ్యాహ్నం నుండి గాయత్రి బృందం వారిచే హోమం, ప్రసంగం, గీత పారాయణం, రామకృష్ణ ల నామ సంకీర్తన, వెయ్యి ఒక దీపార్చన కార్యక్రమా లు అంగరంగ వైభవంగా జరిగాయి. అనంతరం మరుచటి రోజు ఉదయం 5 గంటల వరకు భక్త బృందం తో సంకీర్తన కార్యక్రమం జరిగింది. ఆయా కార్యక్రమంలో కమిటీ నాయకులు తాంగుల హరి, అప్పన్న (అప్పు), లింగ, సహదేవ్, భగవాన్, టి డొంబు, టి కేశవ్, కె గోపి, జగన్నాధం, టి గోపి, డొంబు తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు వైసిపిటిఎఫ్ ముఖ్య సలహాదారు త్రినాధ్ క్రికెట్ కిట్ పంపిణీ

అరకులోయ, డిసెంబర్ 23, ప్రభాత వార్త:



ఆడుదాం ఆంధ్రా లో బాగంగా శనివారం వైసిపి టీచర్స్ ఫెడరేషన్ ముఖ్య సలహాదారులు వంతల త్రినాధ రావు యువకులకు క్రికెట్ బ్యాటు, బాలును అందజేసారు. దీనిలో బాగంగా అరకులోయ నియోజకవర్గం పరిదిలోకి వచ్చే గసభ గ్రామం ను సందర్శించిన త్రినాధ్ రావు అక్కడ యువకులను పలకరించి, వారికి క్రికెట్ బ్యాటు, బాలును అందించి క్రీడల్లో రాణించాలన్నారు. ఆడుదాం ఆంద్రా లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనభరిచి కప్పును అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వంతల త్రినాధ్ రావు మాట్లాడుతూ వైసిపి పాలనలో క్రీడలకు పెద్ద పీఠ వేసిందన్నారు. ఆడుదాం ఆంధ్రా లో పాల్గొనడానికి యువకులు ఉత్సా హం చూపుతున్నారని, అందుకే వారికి సహాయం చేయాలన్న ఉద్దేశ్యంలో క్రికెట్ బ్యాటు, బాలును అందజేసినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత ్వం లో రాష్ట్రం తో గిరిజన గ్రామాలు ప్రగతి బాట పట్టాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, ఎంపిటిసి బలరాం, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## డాక్‌సేవా కేంద్రం ప్రారంభం



కూనవరం , డిసెంబర్ 23, ప్రభాతవార్త ః

కూనవరం మండల కేంద్రం టేకులబోరులో "డాక్ సేవా కేంద్రాన్ని "కూనవరం మండల తహసీల్దార్ అనసూయ శనివారం ప్రారంభించారు. తపాలాశాఖ ఆధ్వర్యంలో ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే ఈ డాక్ సేవా కేంద్రం ద్వారా రిజిస్టర్ ఉత్తరాలు, పార్సిల్ బుకింగ్ సహా వివిధ 'ఇండియా పోస్ట్' సేవలను పొందే అవకాశం కలుగుతుంది. తపాలా కార్యాలయంలో జాప్యం తగ్గించడం, వినియోగదారులకు త్వరితగతిన సేవలను అందించడం ప్రధానంగా డాక్ సేవా కేంద్రాలను తపాలా కార్యాలయానికి అనుబంధంగా ఉండేలా తపాలా శాఖ ఏర్పాటు చేసినట్లు డాక్ సేవా కేంద్రాల ద్వారా తపాలా సేవలతో పాటు తపాలా జీవిత భీమా, ఐపీబీపీ తదితర సేవలను వినియోగదారులు పొందవచ్చని తపాలాశాఖ మేల్ ఓవర్సీస్ బి.కృష్టా నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల జనసేన అధ్యక్షుడు దాసరి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## 26నుండి 'ఆడుదాం..ఆంధ్ర'క్రీడాపోటీలు

### కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య

కొయ్యూరు, డిసెంబర్23, ప్రభాతవార్త



ఈనెల26నుండి మండలంలోని అన్ని గ్రామసచివాలయంల పరిధిలో ఆడుదాం..ఆంధ్ర క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందని కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య శనివారం ఒకప్రకటనలో తెలిపారు. గ్రామసచివాలయాల పరిధిలోని క్రీడాకారులంతా ఆసక్తిగల క్రీడలో పాల్గొని సద్వినియోగపర్చుకోవాలన్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయసిబ్బంది, గ్రామవాలంటీర్లు, ప్రజలు పాల్గొని క్రీడాపోటీలను విజయవంతం చేయాలని ఎంపిడిఒ లాలంసీతయ్య కోరారు.

## స్థాయి మరిచిన సిఎం .. సమస్యలు ఎరుగని ఎంపిపి..!

### మండల జనసేన నేతలు గూడెం లక్ష్మణ్, సాగిన బుజ్జిబాబు ఎద్దేవా

కొయ్యూరు, డిసెంబర్23, ప్రభాతవార్త



వైసిపి అధికారంలోనికి వచ్చి నాలుగుసంవత్సరాల తొమ్మిదినెలల కాలంలో ఎప్పుడూరాని సిఎంజగన్, ఎన్నికలు దగ్గరవుతున్నవేళ తన స్థాయిమర్చి కేవలం ట్యాబులు పంపిణీచేయడానికి చింతపల్లి విచ్చేయడం ఎన్నికలస్టంట్‌గా కనబడుతోందని, ఇది గిరిజనులను మరోమారు మభ్యపెట్టడమేనంటూ మండల జనసేననేతలు గూడెంలక్ష్మణ్, సాగినబుజ్జిబాబు ఎద్దేవాచేసారు. శనివారం స్థానిక విలేకరులకు ఇచ్చిన ఒక పత్రికాప్రకటనలో ఇలా ధ్వజమెత్తారు. ఎంపిపి లేదా ఎమ్మెల్యే స్థాయి ప్రజాప్రతినిధులచే పంపిణీ చేయాల్సిన ట్యాబులను సిఎంస్థాయి వ్యక్తి పంపిణీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదిలా ఉండగా సిఎం విచ్చేసినప్పుడు ఎటువంటి మండలసమస్యలు ప్రస్తావించాలో ఎంపిపికి తెలియదా? అని ప్రశ్నించారు. మండలంలో ఎక్కువగా జీడిమామిడితోటలు ఉన్నందున జీడిమామిడి ప్రోసెసింగ్‌సెంటర్ ఏర్పాటుకోరితే గిరిజన యువతకు ఉపాధి దొరకదా? అని జనసేననేతలు ప్రశ్నించారు. అలాగే మండలకేంద్రంలో నేషనల్‌బ్యాంకు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను ఎంపిపి రమేష్ సిఎంఎదుట ప్రస్తావించి ఉంటేబాగుండేదన్నారు. అలాగే వేల ఎకరాలు ఆయకట్టుగల కొయ్యూరుమల్లిఖార్జున స్వామి ఎడమకాలువ మరమ్మతులకు నోచుకోక సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఈ ప్రధానసమస్యను కూడా ఎంపిపి మర్చిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మొత్తంమీద చింతపల్లి సిఎం పర్యటన ఎన్నికల జిమ్మిక్కుగా ఉందని ప్రజలంతా గుర్తించారని జనసేననేతలు గూడెంలక్ష్మణ్, సాగినబుజ్జిబాబు, పీటాసుధీర్ అన్నారు.

## వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని వెంకటేశ్వ అలయానికి భక్తుల తాకిడి

మాకవరపాలెం డిశంబరు 23 ప్రభాతవార్త ః



వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీశ్రీ కళ్యాణవెంటేశ్వరస్వామి అలయంలో వేకువ ఝామునుంచే భక్తుల తాకిడి విపరీతంగా పెరిగిది. ఈమేరకు శనివారం మాకవరపాలెం -తామం గ్రామాల్లో వేంచేసిన కళ్యాణవెంటేశ్వర అలయంలో నగర సంకీర్తనా బృందం సభ్యులు అధ్వర్యంలో జరిగిన అరాధన భక్తియాత్రలో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. మాకవరపాలెం అర్.టి.సి బస్‌స్టాఫ్ నుంచి ప్రదాన రహదారి దిగువ రామాలయం మీదగా తరలివెళ్లి అక ్కడ శ్రీరామచంద్ర సీతా సమేత అంజనేయ స్వామిని దర్శించుకొని తామరం గ్రామం మీదగా వెంటేశ్వర అలయానికి యాత్ర సాగింది.అప్పటికే వెంటేశ్వర అలయ కమిటి సభ్యులు అధ్వర్యంలో గుడి వచ్చే వచ్చే భక్తుల కోసం అవసరమైన ఏర్పాట్లు సిద్దంచేసారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని అలయానికి చేరుకున్న భక్తులకు అర్చకులు స్వాములు వారి గోత్రపనామాలతో పూజలు నిర్వహించారు. వేదమంత్రాలు మంత్రోఛ్చరణ నడుమ అలయ ప్రాంగణమంతా అధ్యాత్మక శోభతో మారుమ్రోగింది.ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని అలయానికి వచ్చిన భక్తులకు నగర సంకీర్తనా బృందం వారు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అలయానికి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ భక్తులు ఎదేఛ్ఛగా తరలివచ్చారు.వైకుంఠ ఏకాధశి పర్వదినం వెంటేశ్వరునికి ప్రీతిపాతమైన శనివారం కావడంతో భక్తుల తాకిడి మరింత పెరిగింది.

## బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలి



మాకవరపాలెం డిశంబరు 23 ప్రభాతవార్త ః

నిబందలను ప్రకారం అడపిల్లకు 18 ఏళ్ళ నిండేవరకూ వివాహం చేయడం నేరమని చట్టప్రకారం చర్యలు తప్పవని ఐసిడిఎస్ సిపిఇఓ మేరీ సువార్త అన్నారు. ఈమేరకు శనివారం మండల కేంద్రం మాకవరపాలెం ఎగువ కాలనీలో 15సంవత్సరాల ప్రాయం ఉన్న అమ్మాయికి వివాహం చేస్తున్నట్లు వచ్చిన సమాచారంతో స్థానిక ఎస్సై రామకృష్టారావుతో కలిసి అవివాహం అడ్డుకున్నారు.ఈసందర్భంగా మేరీ సువార్త మాట్లాడుతూ చట్టప్రకారం యువతీ యుకులకు నిర్ణయించిన వివాహ వయస్సు వచ్చే వరకూ పెళ్లి చేయడం నేరమనా న్నరు.చట్టంలో వివిహ వయస్సు ఎందుకు నిర్ణయించారో ప్రతీ ఒక్కరూ విజ ్ఞతతో గుర్తించాలన్నారు. వివాహవయస్సు అమ్మాయికి 18, అబ్బాయికి 21స ంవత్సరాలు నిండాలన్న నిబందన ఉందన్నారు. నిర్ధేశించిన వయస్సులో ఇరువురికి వివివాహం జరిపించడం వలన వారికి పుట్టబోయే బిడ్డలు అరోగ్యవంతంగా జన్మిస్తారన్న విషయం ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రతీ కుటుంబంలో అడపిల్లను ప్రభుత్వం అందిస్తున్న పోత్సకాలతో ఉన్నతమైన చదువులు చదివించాలన్నారు.భాల్యవివాహాలు వలన కలిగే అనర్ధాలను ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగించుకొని వివాహవయస్సు వచ్చే వరకూ పెళ్లి చేయకూడదని అమె తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై రామకృష్ట కలిసి బాలికను చుదుకునేందుకు కళాశాలలో చేర్పించడం జరిగిందని మేరీ సువార్త తెలిపారు.కార్యక్రమంలో మాకవరపాలెం సచివాలయ మహిళా పోలీస్ ఐసిడిఎస్ సూపరవైజర్ సరోజని అంగనవాడి కార్యకర్తలు మంగ అరోగ్యకార్యకర్త సత్య అశా కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఆనాటి హృదయానుబంధం..ఎంతో'మధురం'..!

### ప్రభుత్వోన్నత పాఠశాల పూర్వవిద్యార్ధుల సమ్మేళనం

కొయ్యూరు, డిసెంబర్23, ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి. ఎక్కడో పెరిగి, విద్య అనే చెట్టునీడకు చేరిన విద్యార్ధులు కొన్ని సంవత్సరాలపాటు ఒకే పాఠశాలలో కలిసిచదివి, కుటుంబీకుల్లా కలిసిపోయి, అటుపై విద్యపూర్తయ్యాక ఎవరిదారిన వారు వెళ్లిపోయి సంవత్సరాల తరువాత కలుసుకుంటే ఆ అనుభూతి వర్ణించలేనిది.. వర్ణించరానిది. అటువంటి సంఘటనే కొయ్యూరు ప్రభుత్వోన్నపాఠశాలకు చెందిన 2004-05 విద్యాసంత్సరంలో పదోతరగతి పరీక్షలురాసి, అటుపై విడిపోయి కొన్ని సంవత్సరాల తరువాత శనివారం కలుసుకుని తమతమ అనుభూతులను, జీవితంలో ఎదుర్కొంటున్న కష్టసుఖాలను ఒకరికొకరు చెప్పుకుని అనుభూతి పొందారు. మండలంలోని గాదిగుమ్మి జలపాతం వద్ద కలిసిన పూర్వవిద్యార్థులు సతీష్, ఆనంద్, అంజి, రవి, అమరావతి, గాయిత్రి, రామలక్ష్మి, రాధ, రాజ్యలక్ష్మి, రాణి, వరలక్ష్మి, రమాకుమారి, అరుణ, వి.రాంబాబు, కె.రాంబాబు, ప్రసాద్, స్వామి, సతీష్‌కుమార్, లోవమణి, రమా, మాధవి, నాగరాజు, కళ్యాణరాజా, పద్మ ఒకరినొకరు హత్తుకుని భావోద్వేగానికి గురై మనోభావాలను పంచుకున్నారు. గత స్మృతులను తీయగా గుర్తుచేసుకున్నారు.

## జోనల్ పోటీల్లో ప్రతిభ చాటిన రాజవొమ్మంగి ఎపిఆర్ విద్యార్థినులు

### రాష్ట్రస్థాయి పోటీల ఎంపికకు వెళ్తున్న విద్యార్ధినులు

రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త



మూడు జిల్లాలు మద్య జరిగిన జోనల్ పోటీల్లో రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాల గిరిజన విద్యార్ధినులు ప్రతిభను చాటారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లిలో ఈనెల 20, 21,22 తేదీల్లో జోన్..2లో భాగంగా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల పరిధిలో గల బుట్టాయిగూడెం, కూనవరం, రాజవొమ్మంగి, రంపచోడవరం, కె.ఆర్.పురం, మైలవరం, నందిగామ, విఆర్.పురం, విస్సన్నపేట, జీలుగుమిల్లి ప్రాంతాల ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలకు చెందిన అండర్.17, అండర్..19 జోనల్ పోటీలు జరిగాయి. ఈపోటీల్లో రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్ధినులు వాలీబాల్‌లో ప్రధమ స్థానం, టెన్నీకాయిడ్‌లో ప్రధమస్థానం, 200 మీటర్లు పరుగుపందెంలో రెండోస్థానాన్ని సాదించి ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అన్నారు. ఈనెల 28, 29,30 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీల ఎంపికకు విద్యార్ధినులు వెళ్తున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. గిరిజన విద్యార్ధినులు పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటడానికి మంచి తర్ఫీదుని ఇచ్చిన పిఇటి చోళ్ళ అచ్చియ్యమ్మను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈపోటీల్లో గెలుపొందిన విద్యార్ధినులతో పాఠశాల ఆవరణలో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థినులను అభినందించారు. ఈకార్యక్రమంలోప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, వీరబాబు, సత్తిబాబు, విజయ్‌కుమార్, రవికుమార్, సింహాచలం, రమణ, శివరామలక్ష్మి, అచ్చియ్యమ్మ, లోవకుమారి, రాజేష్‌బాబు, అరుణకాంతి, దత్తు విద్యార్థినులు పాల్గొన్నారు.

## మెను సక్రమంగా అమలుచేయాలి

### 100శాతం ఫలితాలు వచ్చేలా భోధన ఉండాలని ఆదేశం

చింతూరు డిశంబర్ 23 ప్రభాతవార్త



చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య శనివారం చింతూరు ఐటిడిఎలో నాలుగు మండలాలకు చెందిన అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానోపాధ్యాయులకు విద్యాబోదన, విద్యార్ధుల ఆరోగ్యం, హాస్టళ్ళలో మెను అమలు వంటి అంశాలపై ఆయన పలు సూచనలు చేశారు.మెను సక్రమంగా అమలు చేయాలని, విద్యార్ధుల రక్త శాతాన్ని పరీక్షలు చేయించి రికార్డు చేయాలని,లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉపాధ్యాయులు విద్యార్దులకు రోల్ మోడల్‌గా ఉంటూ విద్యాభోధన చేయాలని, 10వ తరగతి పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించేలా భోధన విధానం ఉండాలని, రెమిడియన్ తరగతులు నిర్వహించాలని, నాడు నేడు నిధులు సక్రమంగా వినియోగించాలని, విద్యార్దులు, ఉపాధ్యాయులు హాజర్ యాప్‌లో సమయ పాలన పాటించాలని సూచించారు. ఈ సమావేశానికి పివోతో పాటు ఎపివో సుజాత, సత్యనారాయణరెడ్డి సిఎంఒ తదితరులు పాల్గోన్నారు.

## అంగన్వాడీలు ఒంటికాలుపై నిరసనలు

రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త



అంగన్వాడీలు తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ చేపట్టిన నిరవదిక సమ్మె 12 రోజుకు చేరింది. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌కు ఎదురుగా అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు చిన్ని కుమారి, కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి ఆద్వర్యంలో జరుగుతున్న సమ్మెలో శనివారం అంగన్వాడీలు ఒంటికాలుపై నిరసన కార్యక్రమాలను చేసారు. గిరిజన సంఘం నాయకులు, చికిలింత పంచాయితీ సర్పంచ్ కోండ్ల సూరిబాబు మాట్లాడుతూ కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సిఐటియు నాయకులు పుట్టా రామరాజు మాట్లాడుతూ మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్పుచేయాలన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు కోండ్ల సూరిబాబు, తెడ్ల అబ్బాయి, సిహెచ్.ధర్మరాజు, సిఐటియు నాయకులు పుట్టా రామరాజు, అంగన్వాడీవర్కర్సు, హెల్పర్సు యూనియన్ అధ్యక్షురాలు చిన్ని కుమారి, కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి, యూనియన్ ఎల్.సత్యవతి, కె.లక్ష్మి, చిన్నమ్ములు, రమణి, రమణ, రత్నం, రాజేశ్వరి, మంగ, రాధ, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



## లక్ష తులసి దళాలతో పూజలు : జెడ్డంగిలో నగర సంకీర్తన

రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల రాజవొమ్మంగి, జెడ్డంగి గ్రామాల్లో శనివారం వైకుంఠ ఏకాధశి సందర్భంగా ఘనంగా పూజలు జరిగాయి. రాజవొమ్మంగి శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష తులసిదళాలతో పూజలు జరిగాయి. గ్రామానికి చెందిన పాపాని కొండలరావు పేరున సతీమణి అప్పలరాజు, కుమారుడు శివలు నిర్వహించిన అన్నదానంలో 600 మంది భక్తులు పాల్గొని తీర్ధప్రసాదాలను స్వీకరించారు. అడ్డూరి సత్యంబాబు, అడ్డూరి కృష్ణవర్మ, భక్తులు పాల్గొన్నారు. జడ్డంగిలో విజయదుర్గ భజన మండలి కొప్పిలి లక్ష్మి ఆద్వర్యంలో చిన్నారులు, మహిళలు సాంప్రదాయ దుస్తులతో కోలాటం, గోవింద నామస్మరణతో నగర సంకీర్తనను చేసారు. అనంతరం వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలను చేసారు. ఈకార్యక్రమంలో కొప్పిలి లక్ష్మి, పూర కళావతి, పూర శ్రీదేవి, కాళ్ళకూరి సుధ, గణజాల మంగ, చిన్నారులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష సిబ్బందికి యుటిఎఫ్ నేతలు సహాయం

రాజవొమ్మంగి, డిసెంబరు 23, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయం వద్ధ నాలుగు నెలలుగా జీతాలు లేక సమ్మెచేస్తున్న కాంట్రాక్ట్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు శనివారం మండల యుటిఎఫ్ ఆద్వర్యంలో బియ్యం, నగదు సహాయాన్ని అందించారు. రాజవొమ్మంగి మండల అభివృద్ధి అధికారి యల్.యాదగిరేశ్వరరావు, యంఇఓ.2 తూము సూరయ్యరెడ్డి చేతులు మీదుగా సమ్మెలో ఉన్న 13 మంది ఒకొక్కరికి 25 కిలోలు బియ్యం, అందరికీ రూ.15 వేలు నగదు సహాయాన్ని ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల యుటిఎఫ్ అద్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ, కోశాధికారి కానెం శ్రీను, గౌరవ అద్యక్షులు సత్యవతి, అసోసియేట్ అద్యక్షులు సుబ్బారావు, తాడే లక్ష్మీ ప్రసన్న, కుటుంబ సంక్షేమ సంఘం కార్యదర్శి శ్రీను, పత్రికాప్రతినిధి శ్రీను, జిల్లా కౌన్సిలర్లు బుజ్జయ్య, రమేష్, గంగరాజు, సిసియస్ కన్వీనర్ మూర్తి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరిపాలన రాజధాని పేరుతో ప్రజా సంపదను దోచుకుంటున్న వైకాపా ప్రభుత్వం



గాజువాక డిసెంబర్ 23, ప్రభాతవార్త

పరిపాలన రాజధాని పేరుతో విశాఖలో ఉన్న ప్రజా సంపదను వైకాపా ప్రభుత్వం దోచుకుంటుందని మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. శనివారం గాజువాక తెదేపా కార్యాలయంలో జరిగిన ముఖ్యనేతల సమావేశంలో పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల సహజ సంపద దోచుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికు రాబోయే రోజులలో ప్రజలు దిమ్మతిరిగే తీర్పును ఇవ్వబోతున్నారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వానికి లోపాయకారికంగా వైకాపా ప్రభుత్వం మద్దతు తెలుపుతూ ఉక్కు కార్మికులకు, నిర్వాసితులకు తీరని అన్యాయం చేస్తుందని విమర్శించారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు తేదేపా వెంటే ఉన్నారని అన్నారు. జాతీయ తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం విజయవంతం వైకాపా గుండేల్లో ప్రకంపనలు సృష్టిస్తుందని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగిన తేదేపా విజయం తథ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు,కార్పోరేటర్ గంధం శ్రీనివాసరావు, నాయకులు సింగూరి అనంత్, గోమాడ వాసు, బుల్లేట్ శ్రీను, కొరికిన చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట

గాజువాక డిసెంబర్23, ప్రభాతవార్త



కేంధ్రంలోని భాజపా ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని బిజెపి మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నారు. జీవీయంసీ 70వ వార్డులో టివియస్ కాలనీ సామాజికభవనంలో నియోజకవర్గ బిజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో శనివారం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాధవ్ పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రధాని సూచనలు మేరకు పార్టీ పరంగా సేవలను విస్తృతం చేసినట్లు తెలిపారు. పేదల పక్షపాతిగా నరేంద్ర మోది దేశ వ్యాప్తంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. ప్రతీ గ్రామంలో సామిజిక అవసరాలను గుర్తించి తదనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బలమైన శక్తిగా భాజపా ప్రజల్లోకి వెళుతోందని అన్నారు. రానున్న ఎన్నికల నాటికి ఏపీలో బిజేపీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. కర్ణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ గాజువాకలోని 20 వార్డులలోని ఉచిత వైద్య శిభిరాలు పెట్టి ఉచితంగా టెస్టులు, అవసరమైనవారికి ఆపరేషన్ చేయించి,మందులు, ఉచితంగా ఇస్తామని అన్నారు. స్ఫూర్తి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసోషియేషన్ సౌజన్యంతో చేపట్టిన ఈ శిభిరంలో కేర్ హస్పటల్ డాక్టర్ వేణి, డాక్టర్ రవికుమార్, నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్లు తమ సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు దీనంకొండ కృష్ణంరాజు, పావని, పద్మ, రోహిణి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పో ఏ 59 5జి విడుదలై అందరికీ 5జి అందించేందుకు కనెక్టివిటీ పునిర్మాణ

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ పరికరాల బ్రాండ్ ఒప్పో అత్యంత సరసమైన 5జి స్మార్ట్‌ఫోన్ ఒప్పో ఏ 59 5జి విడుదల చేసింది. రూ. 14,999 ధరతో ప్రారంభమ్యై ఈ పరికరం ఒప్పో స్టోర్ , ఫ్లిప్‌కార్డు, అమెజాన్ ఇతర రిటైల్ అవుట్‌లెట్ లలో డిసెంబర్ 25 నుంచి అందుబాటులో ఉంటుంది. ఒప్పో ఏ59 5జి రెండు వేరియంట్‌ల ఎంపిక 4జిబి , 6జిబి రామ్‌లను సిల్క్ గోల్డ్ , స్టార్రీ బ్లాక్ కలర్ ఎంపికలలో అందుబాటులో ఉంది. ఒక ప్రకాశవంతమైన సిల్క్ టెక్చర్డ్ డిజైన్ సన్‌లైట్ స్క్రీన్ ను కలిగి ఉంది. ఇది 33డబ్ల్యు సూపర్‌వూక్ టిఎం ఫ్లాస్ ఛార్జింగ్ సిస్టమ్ ఇది పేస్ బుక్ వంటి ఫ్లాట్‌ఫారమ్ లను ఉపయోగిస్తున్నప్పుడు సరళమైన అనుభవాన్ని నిర్ధారిస్తుంది. భారీ బ్యాటరీ , ఫ్లాష్ ఛార్జింగ్ దృఢమైన 5వేల ఎంఎహెచ్ బ్యాటరీని కలిగి వుంది. పనితీరు , పటిమ , ఓర్పు వినియోగదారులకు పుష్కలమైన స్టోరేజ్, మల్టీ టాస్కింగ్ సామర్ధ్యాలను అందిస్తుంది. అంతేకాకుండా ఫోన్ ఐపి54 డస్ట్ ప్రూఫ్, వాటర్‌ప్రూఫ్,రేటింగ్ ను కలిగి వుంది. ఇది స్ప్లాష్ రక్షణ కోసం పరిశ్రమ ప్రమాణాలను అనుగుణంగా ఉంటుంది. కఠినమైన నాణ్యత పరీక్ష డ్రాప్ పరీక్షలు, యుఎస్‌బి ప్లగ్-ఆన్‌ప్లగ్ పరీక్షలు అధిక తేమ, ఉష్ణోత పరీక్షలతో వివిధ పరిస్థితులలో మన్నింక మోడ్ ఆడియో ఈ ధర పరిధిలో ఒప్పో ఏ సిరీస్ లో ఒక మైలురాయిని సూచిస్తుంది.

## ఎపి భూమి హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

### ఆదివాసి జేసి డిమాండ్

చింతూరు డిశంబర్ 23 ప్రభాతవార్త

ఎపి భూమి హక్కు చట్టాన్ని రద్దు చేయాలని ఆదివాసి జేఎసి నాయకులు జల్లి నరేష్ డిమాండ్ చేశారు. ఎపి ప్రభుత్వం తలపెట్టిన ఎపి టైటిలింగ్ యాక్ట్‌ను ఏజెన్సీ ప్రాంతాల్లో వర్తింపచేయకూడదని, అలాగే కోర్టులో పిల్ దాఖలు చేస్తామని,జివో నెంబరు 3కు చట్ట బద్దత కల్పించాలని,1/70 చట్టాన్ని, పిసా చట్టం, అటవి హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ,బోయ, వాల్మీకి, బెంతు, ఒరియా కులాలను యస్‌టి జాబితాలో చేర్చాలి అనే అసెంబ్లీ తీర్మానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు శీలం తమ్మయ్య, తిమ్మసాయి, వెంకటరమణ, గణేష్, బాలకృష్ణ పాల్గోన్నారు.

# సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు

## -టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



స్వర శిక్ష అభియాన్ ఉద్యోగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంపై ఉద్యోగులు కొప్పాక డీఈఓ కార్యాలయం వద్ద చేసు_్తన్న నిరాహార దీక్ష చేస్తున్న శిబిరానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ పాల్గొని వారికి సంఘీభావం తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలపై పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని తెలుగుదేశం పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తామని ఉద్యోగ వర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ఉద్యమాలను అణిచివేయాలని చూస్తుందన్నారు. ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు పేరుతో వెట్టి చాకిరీ చేస్తున్నారని సమాన పనికి సమాన వేతం ఇవ్వవలసిన ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2019ఎన్నికల్లో వీరికి హామీ ఇచ్చి జీతాలు పెంచడం ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తామని వారు ఓట్లతో గెలిచిన ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న వారికి న్యాయం చేయలేదని సమగ్ర శిషు ్యల ఉద్యోగుల సమ్మె నా ్య సమ్మతమైనదని వారి డిమాండ్లను ప్రభుత్వం నేరవేర్చాలని డిమాండ్ చేశారు. కే ంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధమిక విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని ప్రాధమిక విద్య వృద్ధి కోసం అంగన్వాడి మధ్యాహ్నం భోజనం పధకం సమగ్ర శిక్షణా ఉద్యోగులు ఎంతగానో కష్టపడి పనిచేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం జిడిపిలో6శాతం మాత్రమే కేటాయిస్తున్నారని ప్రాధకమిక విద్యకు కేటాయంచడం సరికాదని దీన్ని రెట్టింపు చేయాని అన్నారు బడ్జెట్లో నిధులను మిగిల్చుకోవడానికి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని కొనసాగిస్తున్నారని కనుక సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారి చేస్తున్న పోరాటానికి తెలుగుదేశం పార్టీ మద్దతు ఇస్తుందని తెలుగుదేశం పార్టీ మద్దతు ఇస్తుందని తెలుగుదేవలం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్య పరిష్కారానికి నా వంతు కృషిచేస్తానని నాగజగదీష్ భరోసా కల్పించారు.

# ఉచిత వైద్య శిబిరం

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



నీరజ హెల్పింగ్ హేండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ డాక్టర హారిక బృందంతో శ్రీమణి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని దాసు మాస్టర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా నీరజ హెల్పింగ్ మాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అయినా ఎస్ కె రత్నం పాల్గొని మాట్లాడుతూ మినిషికి కావలసింది తిండి బట్ట, చదువు, ఆరోగ్యం, వీటిని ప్రాధమికంగా తీసుకొని పేదవారికి వీటిని అందించాలనే భావనతో నీరజ హెల్పింగ్ హేండ్స్ చారిటబుల్ ట్రస్ట్ స్ధాపించామని వీటిలో భాగంగా ఉచిత వైద్య శిభిరం నిర్వహించామని అన్నారు. వైద్యశిబిరంలో బిపి, షుగర్, కంటి పరీక్ష, ఈసీజీ క్యాన్సర్, పరీక్ష చేశారు ఈసందర్భంగా డాక్టర్ హారిక మెడికవర్ హస్పిటల్ సూపర్వైజర్ వెంకట్ కి వారి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. నీరజ హెల్పింగ్ హేండ్స్ చారిటబుల్ ట్రస్ట కార్యవర్గ సభ్యులు మహాలక్ష్మి, కిషోర్ కుమార్ గోవిందు బాలమురళీకృష్ణ అజయ్‌కుమార్, ప్రకాష్, గ్రామ పెద్దలు స్కూల్ టీచర్లు, పిల్లలు పాల్గొన్నారు. ఈకార్యక్రమం జయప్రదం చేసినందుకు అందరికి ధన్యవాదాలు యస్ కె రత్నం తెలిపారు.

# పలు దేవాలయాలను సందర్శించిన కె కె రాజు

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త





వైకుంఠ ఏకాదశి పర్వదినం శుభ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజక వర్గం లో పలు దేవా లయాలను సందర్శించి స్వామి అమ్మ వార్లను విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు దర్శించుకున్నారు. 49వ వార్డు ఎన్‌జీజీఓఎస్ కొలని, శ్రీ వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంకు, 14వ వార్డు సీతమ్మధార షిరిడి సాయిబాబా ఆలయంకు , 55వ వార్డు తిక్కవానిపాలెం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాలకు గొల్ల కంచరపాలెంలో శ్రీ కోదండ సీతారామ సంపత్ వెంకటేశ్వర, ధనలక్ష్మి అమ్మవారి దేవాలయంకు వెళ్లారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్ కుమార్‌రాజు, ఆలయం ఈఓలు ప్రసాద్ శేఖర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, వార్డు అధ్యక్షులు కె పి రత్నాకర్, సెక్యూరిటీ శ్రీను, ఐ రవికుమార్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అసోసియేషన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గీతా స్వాధ్యాయ యజ్ఞం నిర్వహణ

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త





స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీ గీత ప్రచార సమితి విశాఖలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు గీతా స్వాధ్యాయ యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ కారయక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ గౌరవ అతిధి అసిత్‌కుమార్ మహాపాత్రో జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. అపోలో హిస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట జె కె నాయక్, సమాజ్ అధ్యక్షుడు , ఓఎస్ఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీల వైస్ ప్రెసిడెంట్ కూడా పాల్గొన్నారు. శ్రీమత్భగవద్గీతలోని 18 అధ్యాయాల్లోని స్లోకాల మంత్రోచ్చారణల మధ్య వేదపండితులు 18యజ్ఞకుండలు , హవనంలో పవిత్రమైన అగ్నిని వెలిగించారు. ఎక్కువగా సమితిలోని మహిళా సభ్యులు సరైన లయతో 18 కుండాలు 18అధ్యాయాలను ఆలపించారు వేదపండితులు వేద ఆశీర్వచనం అందించిన తర్వాత యజ్ఞం ముగించి అన్నప్రసాదం స్వీకరించారు. ప్రొఫెసర్ వేదుల సుబ్రహ్మణ్యం శాస్త్రి వేదలప్రభవతి ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# సత్యదేవుని సన్నిధిలో ముక్కోటి ఏకాదశి

## ఆలయ మర్యాదలతో స్వాత్మానందేంద్ర కు ఘనంగా స్వాగతం

అన్నవరం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధి ముక్కొటి ఏకాదశి సందర్బంగా వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు అర్చకులు తెల్లవారుజామున రెండు గంటలకు గరా ్భలయంలో ఉన్న శ్రీ స్వామి అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొచ్చి తదుపరి శ్రీ స్వామి వార్లకు మహన్యాస రుద్రాభిషేకం పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కొటి ఏకాదశి సందర్భంగా శ్రీ విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మనందేంద్ర స్వామి ఉత్తర ద్వారం గుండా శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఐదు గంటలకు శేష పాన్పుపై విష్ణుమూర్తి లక్ష్మీదేవి అవతారంలో అలంకరించిన శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకునే దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ ప్రాంగణమంతా వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పములతో సుందరంగా అలకరించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కోదూరి రామచంద్రమోహన్, వ్రత మండపాలను దర్శనం క్యూలైన్లను సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు చర్యలు చేపట్టారు. పర్యవేక్షిస్తూ తగు చర్యలు చేపట్టారు. తదనంతరం సర్వాంగ సుందరంగా అలంకరించిన వెండి రథంపై శ్రీ స్వామి అమ్మవార్లను ఆసీనులు గావించి తూర్పు రాజగోపురం చుట్టూ ముమా ్మరు ప్రదక్షణ గావించారు. ఈముక్కోటి ఏకాదశి పూజ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ అర్చకులు, దేవస్థానం చైర్మన్ రోహిత్ ఈవో రామచంద్ర మోహన్ భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రకాష్ లో అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త





శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి అతిసుందరంగా అలకరింపబడిన పాఠశాల ఆవరణ ప్రేక్షకులందరిని విశేషంగా అకట్టుకున్నది చిన్నారులు దేవదూత శాంతాక్లాజ్ వేషధారణలతో అందిరిని అలరించారు. జింగిల్‌బెల్ మెర్రీ క్రిస్మస్ అంటూ అద్భుతంగా బృందగానం చేశారు. నృత్యప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. క్రిస్మస్ వేడుకల సందర్భంగా విద్యారు ్ధలు పోషకవిలువలతో కూడిన అల్పాహారాలతో ఫుడ్‌ఫెస్ ్ట నిర్వహించారు. పాఠశాల డైరెక ్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది ఉత్సా హంగా పాల్గొన్నారు.

# ఎపిక్ ఈవెనింగ్ పోస్టర్ లాంచ్

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



శ్రేయస్ మీడియా గ్రూప్ రాడిసన్ బ్లు రిసార్ ్ట సంయుక్తంగా నూతన సంవత్సరం 2024 వేడుకలను ఎపిక్ ఈవెనింగ్ పేరుతో డిసెంబర్ 31సాయంత్రం సవాన లాన్ లో నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. శనివారం సాయంత్రం రాడిషన్ బ్లూ హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రేయేష్ మీడియా ప్రతినిధులు రవికిరణ్, అభిషేక్ పాణి, దేవలు మీడియాతో తో మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలను పురుష్కరించుకొని ఈకార్యక్రమానికి టాలీవుడ్ నుంచి ప్రముఖులు హాజరవుతారని అన్నారు. ప్రపపంచ ప్రఖ్యాతిగాంచిన వంటకాలతో నూతన సంవత్సరం సాయంత్రాన్ని ఉల్లాసంగా గడిపేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. పాల్గొనేందుకు ఒక్కరికి అయితే 7,499, జంటగా అయితే 13,999రూపాయలు ధరల్లో నిర్ణయించామని , చిన్నపిల్లలకు వయసు వారిగా టికెట్ ధరలు నిర్ణయించామని ఈ టికెట్లను బుక్ మై షో పేటీఎం ఇన్సైడ్ ద్వారా ఇప్పటికే విక్రయయాలలో ప్రముఖ టాలీవుడ్ గాయని గాయకులు శృతి రంజని సాకేత్‌లు పాల్గొంటారని వీరితో పాటు డీజేడెంటి, చెర్రీ బ్యాండ్, గాయని గాయకులు సాయివేద వాగ్దేవి మయుక్ లు పాల్గొని అలరిస్తారని తెలిపారు.

# గీతం ఎమ్‌బిఎ ప్రవేశ పరీక్ష

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

గీతం డీమ్డ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ బిజినెస్ ద్వారా నిర్వహిస్తున్న ఎమ్‌బిఎ కోర్సులలో ప్రవేశానికి గాను జి-బాట్-2024 పేరిటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షను శనివారం నిర్వహించారు. విశాఖతో సహ దేశంలోని వివిధ రాష్ట్రాలలో అనూహ్య స్పందన లభించిందని బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తెలిపారు. రెండేళ్ళ కాల వ్యవది గల గీతం ఎంబిఎ కోర్సులో ఫైనాన్స్ మార్కెటింగ్ హ్యూమన్ రిసోర్సు, ఆపరేషన్స్ బిజినెస్ అనలిటిక్స్ ఇంటర్నేషనల్ బిజినెస్ సప్లై ఛైన్ మేనేజ్‌మెంట్ స్పెసలైజేషన్ లను ఆఫర్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష క్యాబ్-2024 లో ఉత్తీర్ణత సాధించిన వారు ప్రవేశాలకు నేరుగా ధరఖాస్తు చేసుకోవచ్చు నని సూచించారు. ప్రతిభ గల విద్యార్థులకు క్రీడా కారులకు ప్రత్యేక స్కాలర్ షిప్‌లను అందించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

# డ్రైవర్‌లెస్ కార్ల తయారీలో సవాళ్ళు-నార్వే నిపుణుడు వెల్లడి

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



మానవ నియంత్రణ లేకుండా నడిచే స్వయం ప్రతిపత్తి వాహనాల తయారీ పై ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనలలో పలు సవాళ్లు ఎదురవుతున్నాయని అయితే వాటిని లెర్నింగ్ ఆల్గారిథమ్స్ కృత్రిమ మేధ ద్వారా అధిగమించవచ్చునని నార్వేలోని ఎన్‌టిఎన్‌యు విశ్వవిద్యాలయం పరిశోధకుడు ప్రవాస భారతీయుడు డాక్టర్ బి దుర్గాప్రసాద్ వెల్లడించారు గీతం డీమ్డ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్రికల్ ఇంజనీరింగ్ (ఐఇఇఇ) విద్యార్థి విభాగం శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన 2డి అండ్ 3డి విజన్ ఫర్ అటానిమిస్ డ్రైవింగ్ అనే అంశంపై ప్రసంగించారు. సంక్లిష్టమైన శక్తి వంతమైన ఆల్గారిథమ్స్ ఉపయోగించడం ద్వారా స్వయం ప్రతిపత్తిమైన వాహనాలు సమర్ధంగా గమ్యస్థానాలను చేరుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రతికూలమైన వాతావరణ పరిస్థితులు పాడైపోయిన రహదారులు, నీరు మంచు నిలిచి ఉండే మార్గాలలో మనిషి మాదిరిగా స్పందించి వాహనాలను నడపడానికి ప్రతే ్యకంగా సెన్సార్ లను అమర్చడం జరుగుతుందన్నారు. 2డి , 3డి సెన్సార్ లు వాహన వేగం దిశ, త్వరణం , దాని మార్గంలో ఉండే అడ్డంకులతో సహ అనేక రకాల సమాచారాన్ని సేకరించి వాహనంలో ఉండే ఆన్‌బోర్డు సిస్టమ్ విశ్లేషిస్తుందని అది పరిస్థితులకు అనుగుణంగా ప్రతిస్పందించడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన ఆలోచనలతో అటానమస్ వాహనాల డిజైనింగ పై దృష్టి సారించాలని సూచించారు. ఈకార్యక్రమానికి ఇఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ జెబి సెవిన్త్‌లైన్ అధ్యక్షత వహించగా విద్యార్థి కౌన్సిలర్ డాక్టర్ మహ్మద్ కె ఎమ్ చిష్టి, ఫ్యాకల్టీ సలహాదారులు డాక్టర్ బి సూరిబాబు, డాక్టర్ కె రేణు, డాక్టర్ యు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## ముఖ్యఅతిథి డా.బొల్లవరపు జాన్‌వెస్లీ

జగదాంబ, డిసెంబర్ 22, ప్రభాతవార్త




జీవితంలో ఏ సందర్భంలోనైనా విశ్వాసంతో ముందుకు వెళ్తే,వారివెంట దేవుడు అండగాఉంటాడని, బైబిల్‌కూడా అదే చెప్తుందని ఎపి క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ జాన్‌వెస్లీ పేర్కొన్నారు.సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగావిశాఖపట్నం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో 'హైటీ' కార్యక్రమం ఘనంగాజరిగింది.క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ జాన్‌వెస్లీ సంయుక్త కలెక్టర్‌కెఎస్ విశ్వనాధన్‌తోకలిసి కేక్‌కట్‌చేసి ప్రజలకు క్రిస్మస్‌శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ జాన్‌వెస్లీ మాట్లాడుతూ ప్రపంచమంతా చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలనిసర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నామన్నారు. అహంకారం చూపించని వారిని దేవుడు ఉన్నత స్తానంలో నిలుపుతాడమన్నారు.సంయుక్త కలెక్టర్ విశ్వనాథన్ మాట్లాడుతూ అనగారిన వర్గాలకు చెందిన ప్రజలను మేల్కోలిపి వారిలోయేసుప్రభువు చైతన్యం తెచ్చారన్నారు.ముందుగా ప్రార్థనా కార్యక్రమాన్ని డా.లూక్స్ మెమోరియల్ పాస్టర్‌ప్రేమ్‌కుమార్ నిర్వహించారు.సెయింట్ లూక్స్ స్నింగ్ కాలేజీ, సెయింట్‌లూక్స్ మైనార్టీ ఎడ్యుకేషనల సొసైటీ, కేథరిన్‌గ్రూప్ సంస్థ విద్యార్థినులు ప్రార్థనా గీతాలను మధురంగా ఆలపించారు. రెవరెండ్ హ్యారీ తోమస్‌పాస్టర్ డా.లూక్స్ మెమోరియల్ చర్చి దైవ సందేశాన్ని అందించారు.గ్లోరియాశ్యామ్ ప్రత్యేక ప్రార్థనలు తెలిపారు.లమ్ అండ్‌కేర్‌మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్ యేసుపాదం, పీల వెంకటలక్ష్మి,కృపజ్యోతి, అనిల్‌పాల్, ఎన్జీఒ అధ్యక్షులు ప్రజు తదితరులు క్రిస్మస్‌శుభాకాంక్షలు తెలిపారు.కార ్యక్రమాన్ని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖఅధికారిణి ఎస్.జ్యోతి మాధవినిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, జెడ్పీ సిఇఒ ఎం.పోలినాయుడు, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల ఇడి సయ్యద్ సిరాజుల్ల, జిల్లా పంచాయతీ అధికారి ఎంవిఎ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భివాండి మెగా గేట్‌వేని ప్రారంభించిన డెలివరీ

జగదాంబ, డిసెంబర్ 23, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద పూర్తి సమీకృత లాజిస్టిక్స్ ప్రొవైడర్ అయిన డెలివరీ లిమిటెడ్ భివాండిలో తన అతిపెద్ద మెగా గేట్‌వేని విజయవంతంగా ప్రారంభించింది. 1,200,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన భివాండి ట్రెక్కింగ్ టెర్మినల్ భారతదేశంలోని అతిపెద్ద లాజిస్టిక్స్ సౌకర్యాలలో ఒకటి. ఆటోమేటెడ మట్,క్రమబద్దీకరణ,రిటర్న్‌లు,సరుకు రవాణా వాల్యూమ్‌ను ఏకకాలంలో నిర్వహించగల సామర్థ్యాన్ని మిళితం చేస్తుంది.ఆటోమేటెడ్ గేట్‌వే 196 డాకింగ్ స్టేషన్లను కలిగి ఉంది.ఇది ఎనిమిది వేల టన్నులకు పైగా సరుకురవాణా చేయడానికి రూపొందించబడింది. డెలివరీ మేనేజింగ్‌డైరెక్టర్ అండ్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ ఆఫీసర్ సాహిల్ బారువా ఈ టెర్మినల్‌ప్రారంభానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.

# మంత్రముగ్ధులను చేసిన 'అందరి నోట ఘంటసాల పాట'

## కంచర్ల ఉపేంద్రబాబుకు సన్మానం

జగదాంబ, డిసెంబర్ 23, ప్రభాతవార్త



అమర గాయకుడు ఘంటసాల 101 జయంతి సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్,అమ్మాజమ్మ సూర్యప్రకాశరావు చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో అల్లూరి విజ్ఞానకేంద్రంలో నిర్వహించిన 'అందరినోట ఘంటసాల పాట'శీర్షికన సినీ సంగీత విభావరి జరిగింది. ఈ సందర్భగా 'ఉపేంద్రగాడి అడ్డా' అనే తొలి చిత్రంతో హీరోగా ప్రత్యేక గుర్తింపు పొందిన హీరో ఉపేంద్రబాబును ఘంటసాల సేవా పురస్కారంతో ఘనంగా సత్కరించారు.ఆత్రేయ స్మారక్ కళాపీఠం కార్యదర్శిగంటి మురళీ మాట్లాడుతూ వరసగా ఆరు సినిమాల్లో హీరోగా నటిస్తూ, ఉపకార్ గ్రూప్స్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాల్లో ఉపేంద్ర ప్రధానపాత్ర పోషించడం ప్రశంసనీయమన్నారు.హీరో కంచర్ల ఉపేంద్ర మాట్లాడుతూ కళలకు రాజధాని విశాఖలో ఎందరో కళాకారులు ఉన్నారని తన తండ్రి అచు ్యతరావు తీస్తున్న చిత్రాల్లో స్థానిక కళాకారులకు అవకాశం ఇస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన దక్షిణ నియోజకవర్గం నాయకుడు కందులనాగరాజు, సన్‌ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎంఎన్‌కుమారిసంస్థ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నాతిరుమలరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సినీ సంగీతవిభావరిలో పివిరమణ, కళ్యాణి పాడిన నను మరువని దొరవని తెలుసు, రాజేంద్రప్రసాద్‌మంగ పాడిన మనసుపాడింది సన్నాయి పాట, ఫణిభూషణ్ పాడిన శిలపైశిల్పాలు చెక్కినాడు, కెఎస్‌ప్రకాశరావు, శ్రీవిద్యపాడిన మాధవా మాధవా గీతాలు గాయకులు శ్రావ్యంగా ఆలపించారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాసంస్థల ప్రతినిధులు, సంగీతాభిమానులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీగీతా స్వాధ్యాయ యజ్ఞం

జగదాంబ, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ఆలిండియా రేడియో వెనుకభాగాన గల ఉత్కల్ సాంస్కృతిక సమాజ్ ఆలయాల ప్రాంగణంలో శ్రీగీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో శ్రీగీతా జయంతి, శ్రీగీతాప్రచార సమితి స్వర్ణోత్సవాల సందర్భంగా మంగళధ్వని వేదమంత్రాలతో అత్యంత వైభవంగా శ్రీగీతా స్వాధ్యా యజ్ఞం నిర్వహించారు. 18హోమ కుండాలతో 18 మంది రిత్విక్కులు 54 మంది దంపతులచేత వేదమాత్రాలతో, వేద పారాయణం చేస్తూ, మరో పక్క భక్తులు భగవద్గీత శ్లోకాలను పఠిస్తూ సాంప్రదాయ రీతిలో శ్రీగీతా స్వాధ్యాయ యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యమ్రకానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీగీతా జయంతి ప్రాముఖ్యతను,సారాంశాన్ని వివరించారు. గీత యొక్క సారంశాన్ని పరిపూర్ణంగా తెల్సుకుని దాన్ని అనుసరిస్తూ జీవితాన్ని సార్థకత చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమాలకు సంస్థ అధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావుసారథ్యంవహించారు. ఈరోజు నిర్వహించిన శ్రీగీతా స్వాధ్యా యజ్ఞంతో పైన నిర్వహించిన ఆధ్యాత్మిక ఉత్సవాలన్నీ ఘనంగా ముగిసాయి.ఆధ్యాత్మికచింతన, భక్తులందరిలో చైతన్నాన్ని పంచిన ఈ వేడుకలో శ్రీగీతాప్రచారసమితి గౌరవాధ్యక్షులు వై.కృష్ణమూర్తి, అధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు పిజగన్మఎఆహన్‌రావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, కార్యదర్శి ఎం.వనజాదేవి, కోశాధికారి జివిఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన వారికి తీర్థప్రసాదాలు అందచేసారు.

# దివ్యాంగులపట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలి

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్‌రాజు

జగదాంబ, డిసెంబర్ 23, ప్రభాతవార్త



లాసన్స్‌బే కాలనీలో ఉన్న శాంతి ఆశ్రమం డెఫ్ అండ్ డంబ్ స్కూల్లో దివ్యాంగుల ఉపకారణాలు పంపిణి కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, కేంద్రప్రభుత్వరంగ సంస్థ అలిమ్కో జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజి ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.విష్ణుకుమార్‌రాజు ప్రసంగిస్తు దివ్యాంగులకు ప్రతినెలా ఇచ్చే పెన్షన్‌ను రెట్టింపు చేయాలని సమాజంలో వారికి సముచిత స్థానం కల్పించాలన్నారు. దివ్యాంగుల క్రీడలకోసం నిర్ధేశించిన 10 ఎకరాల స్థలంలో వెంటనే నిర్మాణ భాధ్యతనలు చేపట్టిపూర్తిచేయాలనికోరారు. నేటి వరకు దేశమంతా 14700కు పైగాఈ శిబిరాలను నిర్వహించామని 30 లక్షల మందికి పైగా ఉపకరణాలు అందచేసారన్నారు. ఈ ఈర్థిక సంవత్సరానికి 50 లక్షలు మందికి ఉపకరనములు అందచేయాలని ప్రధాని కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. 5 వేల మందిదివ్యాంగులు ఉన్నట్టుసమాచారం ఉన్నదని ఆర్థో, మానసిక, బ్లైండ్ ఇంకా అనేకరకాల దివ్యాంగులు ఉన్నారని వీరందరికి కేంద్రప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులు, దివావ్యంగుల సంక్షేమ శాఖ అధికారి జె.మాధవి, ప్రభుత్వం దివ్యాంగుల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. జివిఎంసి ఎపిడి దుర్గాప్రసాద్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో లెబెన్స్‌హిల్ఫే హిడెన్‌స్ప్రౌడ్, హెల్‌న్‌కెల్లర్, శాంతి ఆశ్రమంతదితర స్వచ్ఛంద సంస్థల నుంచి 500 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఉపకరణముల కోసం పేర్లు నమోదుచేసుకున్నారని ఈకార్యక్రమ కో ఆర్డినేటర్ శ్రీరూపాకుల రవికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేష్‌కుమార్, అప్పలరాజు, పద్మావతి, త్రినాధరావు, నవీన్ అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దుప్పట్లు, బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## పేదలకు దుప్పట్లు, బియ్యం పంపిణీ

ఆరిలోవ, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ముస్తఫా ముస్లిం అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆరిలోవలో శనివారం పేదలకు దుప్పట్లు, బియ్యం పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరై ఆయన చేతులు మీదుగా 150 మంది పేదలకు బియ్యం, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది మస్తఫా ముస్లిం అసోషియేషన్ సభ్యులు పేదలకు, వృద్ధులు తన వంతు సహాయ సహాకారాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ నజీర్, కాలీషా, జానీ, రహీమ్, ఒమ్మి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు

ఆరిలోవ, డిసెంబర్ 23, ప్రభాతవార్త



నగరంలోని అక్కయ్యపాలెం బ్రాంచ్ నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులచే కేక్‌కట్ చేయించి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆలరించాయి. ఈ క్రిస్మస్ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్కూల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉతా ్సహంగా పాల్గొంటారని తెలిపారు. ఈ వేడుకల్లో ఎజిఎం రాజకుమార్, ప్రిన్సిపల్ కె. రఘురామ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అపోలో వైద్యుడు ఖాన్‌కు అరుదైన గౌరవం

ఆరిలోవ, డిసెంబర్ 23, ప్రభాతవార్త





డిసెంబర్ 14వ తేదీన లక్నోలో జరిగిన ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ వార్షిక సమావేశంలో ప్రొఫెసర్ కేటి ధోలాకియా సిఎంఈలో విశాఖపట్నం అపోలో ఆర్థోపెడిక్ హెడ్ డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ అత్యంత అరుదైన, చాలా సున్నితమైన శస్త్ర చికిత్స వివరాలను వివరించారు. ఈ అరుదైన ఆర్థోపెడిక్ సర్జరీ (థెరప్యూటిక్ హిండ్ఫుట్ ఎండోస్కోపిక్ కాల్కానియోప్లాస్టి)ని సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ ఇటీవల అపోలో హాస్పటల్స్‌లో విజయవంతంగా నిర్వహించారు. 54 ఏళ్ళ ఒక రోగికి సంవత్సరాల నుండి మడమ వద్ద నొప్పి, వాపుతో బాధపడుతున్నారు. అతను విశ్రాంతి లేకుండా, అనాల్జెసిక్స్, బ్రేస్, ఫిజియోథెరపీ అండ్ స్టెరాయిడ్ ఇంజెక్షన్లను ప్రయత్నించినప్పటికీ సరైన ఉపశమనం పొందలేక పోయాడన్నారు. అతని ఎంఆర్ఐ స్కాన్ మడమ యొక్క హాగ్లండ్స్ వైకల్యాన్ని నిర్ధారించిందన్నారు. డాక్టర్ ఖాన్ థెరప్యూటిక్ హిండ్ ఫుట్ ఎండోస్కోపిక్ కాల్కానియోప్లాస్టీ చేయుడంతో రోగి కోలుకొని 24 గంటల్లో డిశ్చార్జ్ అయ్యారన్నారు. ఇలాంటి విధానం జరగడం ఆంధ్రప్రదేశ్ ఇదే తొలిసారన్నారు. ఈ సంవత్సరం వార్షిక సి ఎం ఈ లో మన రాష్ట్రం నుండి డాక్టర్ ఖాన్ ఒక్కరు మాత్రమే పాల్గొన్నట్లు తెలిపారు.

## కొనసాగిన అంగన్వాడీల సమ్మె

నర్సీపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కరించాలని నర్సీపట్నంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శనివారం నాటికి 12వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు అనకాపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) మద్దతు తెలపారు. జిల్లా అధ్యక్షులు కె.రామకృష్ణ మాట్లాడుతూ 12 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తక్షణమే వీరి సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. లేనియెడల భవిష్యత్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాసరావు, దంట్ల శివ, అంగన్వాడీ నాయకులు సామ్రాజ్యం, మహాలక్ష్మీ, శోభా, నాగమణి, ఆశాజ్యోతి, కృష్ణవేణి పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో మాలమహానాడు పివి రావు వర్ధంతి

నర్సీపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ పివి రావు 18వ వర్ధంతిని మాల మహానాడు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుంగా సాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా నర్సీపట్నం అబీద్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం పివి.రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బుంగా సాయి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను మొట్టమొదటి సారిగా అడ్డుకున్న మహనీయుడు పివి.రావు అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు, బలిఘట్టం దళిత నాయకులు అల్లంపల్లి ఈశ్వరరావు, చెవల నాగేశ్వరరావు, గొలుగొండ నాయకులు ఎం.వీరబాబు, చిట్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

నర్సీపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



నర్సీపట్నం శారదానగర్ రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులకు విద్యా విలువలతో పాటు ఆధ్యాత్మిక విలువలు అందించడంలో కూడా ముందుంటుంది. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ ఔన్నత్యానికి నిదర్శనం. దీనికి ప్రతీకగా రవీంద్ర భారతి విద్యార్థులు ఒక రోజు ముందుగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రిస్మస్ అనేది కేవలం జన్మదినం మాత్రమే కాదు.. పాపులను రక్షించుటకై ఎత్తిన అతార స్వరూపం. ప్రేమ, శాంతి, ప్రబోధం, అవసరమైతే పావులను కాపాడుట ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడాలని సందేశం మనకు అంతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. పాఠశాల ఆవరణలో పశువుల పాకను, క్రిస్మస్ ట్రీ, స్టార్స్‌ను నిర్మించి, జెసస్ మేరిమాత, జీసఫ్ పశువుల కాపరులను, జ్ఞానుల దేవదూతలు, వస్త్రాలంకరణలో విద్యార్థులు మేరిమాత ఒడిలో చిన్నారి జీసస్‌ను ఉంచి క్రిస్మస్ గీతాలను ఆలపించి దృశ్య నాటికను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ సిజిఎం వసంత, ఏజీఎం మూర్తి, జిఎం రమ్య, జెడ్ ఐ వెంకటేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఆత్యాత్మిక గురువు అద్దంకి రాగవాచారి కీర్తనలు....ప్రవచనాలు

గాజువాక, డిసెంబర్ 23,ప్రభాతవార్త



గాజువాక చినగంట్యాడ త్రిశక్తి ఆలయ ప్రాంగణంలో త్రిశక్తి భజన మండలి అధ్యక్షులు రాజారావు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్రా స్థాయి భజన, కీర్తనలు, కోలాటాలు, నాటకాలు పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ మన భారతదేశ సంస్కృతీ సాంప్రదాయాలను పరిరక్షిస్తూ నేటి యువతకు తెలిపే విధంగా ఇటువంటి కార్యక్రమాలు జరగడం శభపరిణామని అన్నారు. ఆత్యాత్మిక గురువు రాగవాచారి.అద్దంకి కీర్తనలు ప్రవచనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బాస్కరబట్లాచారి, రాజారావు, వాకాడ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన విభాగపు అధ్యక్షులుగా గొర్ల నాగ అప్పలరాజు..

నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి నక్కపల్లి మండలం యువజన విభాగపు అధ్యక్షులుగా నక్కపల్లి మండలం పెద్దొడ్డిగల్లు శివారు సీతంపాలెం గ్రామానికి చెందిన సర్పంచ్ విజయలక్ష్మి భర్త గొర్ల నాగ అప్పలరాజును నియమిస్తూ పార్టీ అధిష్టానం నుంచి శనివారం ఉత్తర్వులు అందుకున్నారు. ఈ మేరకు అప్పలరాజు మాట్లాడుతూ అధ్యక్షులుగా ఎంపిక చేసిన పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు, పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్‌లతోపాటు జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తిలకు ధన్యవాదాలు తెలిపారు. వీరితోపాటు పాయకరావుపేట నియోజకవర్గంలో పాయకరావుపేట మండలానికి గుజ్జల గోవింద్ రెడ్డి, కోటవట్ల మండలానికి అన్నమరెడ్డి సాయి, ఎస్.రాయవరం మండలానికి ఎన్.వెంకటరాజులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం..

### ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోండి..

నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో నిర్వహించే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసే విషయంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని సచివాలయాల వారీగా బాధ్యతలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బందితో ఎండిఓ వి.శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ నెల 26 నుంచి జనవరి 9వ తేదీ వరకు 22 సచివాలయ పరిధిలో పోటీలు నిర్వహించనున్నామని ఆ పోటీల్లో ప్రతి కార్యదర్శి బాధ్యతగా తీసుకొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ సచివాలయాల వారిగా కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రికెట్‌తో పాటు పలు పోటీలను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పోటీలు నిర్వహణపై సచివాలయం వారిగా సమీక్ష నిర్మించారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డి బి.సత్యనారాయణ, ఏవో దెందుకూరు సీతారామరాజు, పంచాయతీ కార్యదర్శులు మజ్జి శ్రీను, పివిపి రాజశేఖర్, అప్పలరాజు, నర్సింగరావు, బాబురావు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.





విశాఖలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడు, రాష్ట్ర మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావులను మర్యాదపూర్వకంగా టిడిపి నాయకులు కె.వి.సత్యనారాయణ, మీగడ సత్యనారాయణమూర్తి, దేవవరపు లోవ రాజు, తదితరులు కలసిన దృశ్యం.. (నక్కపల్లి -ప్రభాతవార్త)

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో...

### సామాజిక తనిఖీల్లో వెలుగు చూసిన అక్రమాలపై అధికారులు నిలదీసిన జడ్పీటిసి గిరిబాబు

గొలుగొండ, డిసెంబర్ 23, ప్రభాతవార్త



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రస్తుతం మండలంలో జరుగుతున్న సామాజిక తనిఖీలు వెలుగు చూస్తున్న అక్రమాలపై ఆయా శాఖల అధికారులను జడ్పీటిసి సుర్ల వెంకటగిరి బాబు నిలదీశారు. ఎంపీపీ గజ్జలపు మణికుమారి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు, మంజూరైన నిధులు, చెల్లింపులు వాటి ద్వారా జరిగిన అక్రమాలపై ప్రధాన చర్చ జరిగింది. జరుగుతున్న సోషల్ ఆడిట్‌లో ఎక్కువ పంచాయతీలో ఒక్కో విధమైన అక్రమాలు బయటపడటంతో ప్రజా ప్రతినిధులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. తమ ప్రమేయం లేకుండానే ఇలా అవినీతి జరగడం ఏమిటంటే జడ్పీటిసి సుర్ల వెంకటగిరి బాబు సంబంధిత శాఖ అధికారులను ప్రశ్నించారు. ఈ విషయాలపై వెంటనే నిగ్గు తేల్చకుంటే తగు చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. జోగుంపేట పంచాయతీలో డిజిటల్ లైబ్రరీ కోసం మంజూరైన 270 బస్తాలు సిమెంటు మాయమైనట్లు సామాజిక తనిఖీల్లో బయటపడటం చర్చనీయమైంది. ఇవే కాకుండా ప్రతి పంచాయతీలో కూడా జరిగిన సోషల్ ఆడిట్‌పై వివరాలు అందజేయాలని కోరారు. అనంతరం జరిగిన పలు శాఖల పనితీరు, గత సమావేశంలో చర్చించిన అంశాలు వాటిపై అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకున్నారు. తదుపరి వెల్లడించాలని ప్రతి సమావేశంలోనూ ఇదే తీరు కొనసాగుతుందని పరిష్కారం కాకుండా సమావేశాలు కొనసాగుతూనే ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు. అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు తెలపాలని సూచించారు. ప్రజలకు అవసరమైన పనులు నిర్వహించకపోవడం ఏమిటో అర్థం కాని స్థితిలో ఉందని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ, ఆర్ఈజీఎస్‌తోపాటు పని శాఖలు వ్యవహరిస్తున్న తీరు బాగోలేదని అన్నారు. ప్రయారిటీ భవనాల నిర్మాణంలో ఆలస్యం ఎందుకో పాల్గొన్నారు. గ్రామాల్లో వ్యక్తం అవుతున్న పలు సందేహాలకు సమాధానం దొరకలేదని ఎందుకు కారణం అధికారులేని ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమలో నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయడు, ఎంపిడిఒ డేవిడ్ రాజ్, వైస్ఎంపిపి జక్కు నాగమణి, మండల వ్యవసాయ సహాల మండలి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, సర్పంచులు ఎంపిటిసిలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వికసిత భారత్‌లో కేంద్ర పథకాలపై అవగాహన

గొలుగొండ, డిసెంబర్ 23, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పలు పథకాలను వివరించేందుకే వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామ సచివాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు గొలుగొండ పీహెచ్‌సి వైద్య అధికారి శ్యాంకుమార్ అన్నారు. పప్పుశెట్టిపాలెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాల వారికి అన్ని శాఖల ద్వారా అందించే ప్రయోజనాలు పథకాలను వివరించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగం ద్వారా రైతులకు చేకూరే సహాయం సూచనలు, వైద్య రంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవడం, గృహ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, పారిశుధ్యం మెరుగైన ఆరోగ్య విధానం, అంగన్వాడీ ద్వారా పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, అందిస్తున్న పౌష్టిక ఆహారంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో మరింత మెరుగ్గా ఈ సేవలను నిర్వహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు తెలిసేలా చేయడం వాటి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందేలా జీవనోపాధికి అనుగుణంగా వినియోగించుకోవాలని కోరారు. ఈవోపీఆర్డి రఘురాం, స్థానిక సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి, ఆత్మ సిబ్బంది కిషోర్,కేంద్ర ప్రభుత్వం ద్వారా వెలువడిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు

అరకులోయ, డిసెంబరు 23, ప్రభాతవార్త



సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మెబాటి పట్టిన అంగన్వాడీలకు సిపిఎం పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఆ పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు తెలిపారు. శనివారం అంగన్వాడీల సమ్మె శిబిరంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని, జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమ్మె నోటిసులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం తగదన్నారు. ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్య జీవో నెం.3, నూతన అటవీ చట్టం, మెగా డీఎస్సీ, వన్ బై సెవెంటీ చట్టం వంటి కీలకమైన సమస్యలపై చింతపల్లి సభలో సీఎం ఎందుకు మాట్లాడలేదని అన్నారు. కనీసం గిరిజన ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా ఈ సమస్యలపై ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. సచివాలయం సిబ్బంది, వాలంటరీలు, మహిళ పోలీసులతో అంగన్వాడీ సెంటర్ తాళాలు పగలగొట్టడం చట్టరీత్యా నేరమని, తాళాలు పగలగొట్టిన వారి పై చట్టప్రకరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు తమ సమస్యలపై రోడ్లు పైకి వచ్చిఆందోళన చేస్తుంటే కనిపించదా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి సందర్భంలో రాజకీయ అవసరాల కోసం ఆలోచిస్తూ రాష్ట్రాన్ని రావణ కష్టంలా మార్చవద్దన్నారు. అంగన్వాడీల యూనియన్ మండల అధ్యక్షురాలు పాంగి వెంకట్ లక్ష్మి, కార్యదర్శి కొర్రా లక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు డి.నాగమ్మ, రాధ భారతి, నిర్మల, సీత, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో జాతీయ రైతుల దినోత్సవం

అరకులోయ, డిసెంబర్ 23, ప్రభాతవార్త



అరకులోయ బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక సంస్థ శనివారం జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా అరకులోయ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే డుంబ్రిగూడ మండలం కంద్రూం గ్రామంలో రైతులకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులకు సేంద్రియ వ్యవసాయ విధానం వలన కలిగే లాభాలపై అవగాహన కలిగించారు. అలాగే రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు పంటలపై వాడడం ద్వారా కలిగే నష్టం, దీనివలన మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కోల్పోవడం అంతేకాకుండా భూ కాలుష్యం, పంటలలో జరిగే నష్టాలపై సోదరీ బ్రహ్మకుమారి లీలా క్లప్తంగా రైతులకు అవగాహన కలిగించారు. యోగిక వ్యవసాయ విధానం కోసం వివరిస్తూ మానసిక సంకల్పాల ప్రభావం ఎలా పంటల పైన పడుతుంది. మనసుకి ప్రకృతికి ఉన్న సంబంధంపై అవగాహన కలిగించారు. దీనితో పాటు వ్యసనముక్తులుగా అయ్యి యోగసాధనతో ప్రకృతిని రక్షించాలి అనే విషయంపై తెలియజేస్తూ రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యసనముక్తులు మరియు సేంద్రియ పద్ధతిలో పంటను పండించే రైతులకు సన్మానించారు. అలాగే రైతులందరికీ క్యాబేజీ విత్తనాలని బహూకరించారు.

## అరకలోయలో వీకెండ్ సందడి - పోటెత్తిన పర్యాటకులు

అరకలోయ, డిసెంబర్ 23, ప్రభాతవార్త




ఆంధ్ర కాశ్మీర్ అందాల అరకులోయలో వీకెండ్ సందడి నెలకొంది. మిచౌంగ్ తుఫాన్ కారణంగా నిన్న మొన్నటి వరకు వెలవెలబోయిన అరకులోయ నేడు పర్యాటకులతో కిటకిట లాడుతుంది. వీకెండ్ కావడంతో ఆంధ్ర పర్యాటకులు అధిక సంఖ్యలో అరకులోయకు విచ్చేయడంతో స్థానికంగా ఉన్న అతిథి గృహాలు రెస్టారెంట్లు కిటకిట లాడుతున్నాయి. అలాగే ప్రముఖ సందర్శిత ప్రాంతాలైన గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యానవన కేంద్రం, డుంబ్రిగూడ చాపరాయి జలపాతం, రణజిల్లేడ జలపాతం తదితర సందర్శత ప్రాంతాలు పర్యాటకులతో సందడి చేస్తున్నాయి. ప్రస్తుత సీజన్లో అరకులోయ లో దట్టంగా పొగ మంచు కురవడం, పాల సముద్రాన్ని తలపించే మాడగడ సన్‌రైజ్ పాయింట్ కనువిందు చేస్తుండడంతో సందర్శకులు అరకులోయకు పోటెత్తుతున్నారు. స్థానిక ప్రధాన రహదారి పర్యాటక వాహనాలతో నిండి పోవడంతో గత వైభవాన్ని తలపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ పర్యాటక కేంద్రమైన అరకలోయలో వీకెండ్ సందడి నెలకొనడంతో స్థానిక వ్యాపారులు, మోటార్ వాహన యజమానులు, అతిథి గృహాలు, రెస్టారెంట్ల నిర్వాహకులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి...

### ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన పరవాడ డిఎస్పి కేవీ సత్యనారాయణ

యలమంచిలి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



యలమంచిలి జాతీయ రహదారిపై రేగు పాలెం జంక్షన్ వద్ద శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై సన్నీబాబు తెలిపారు. వివరాల్లోకెళ్తే మద్దిలపాలెంకు చెందిన మదీనా వల్లి అత్త ఊరైన ఎస్.రాయవరానికి ద్విచక్ర వాహనం స్కూటీపై బయలుదేరారు. రేగుపాలెం జంక్షన్ దగ్గర స్కూటీని వెనక నుండి లారీ గుద్దడంతో స్కూటీ మీద ప్రయాణిస్తున్న మదీనా వల్లి భార్య హసీనా బేబీ కుమారుడు ఆరు నెలల పాప ప్రమాదానికి గురయ్యారు. ఆరు నెలలు పాప మహమ్మద్ అఫ్ సీన్ (06)మృతి చెందినట్లు తెలిపారని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మా దానికి కారణమైన లారీ ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు రూరల్ ఎస్సైసన్నబాబు తెలియజేశారు. సమాచారం తెలుసుకున్న డీఎస్పీ సత్యన్నారాయణ సంఘటనా స్థలాన్ని పరిశీలించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పాయకరావుపేట, డిసెంబర్ 23,ప్రభాతవార్త



స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్.జోషఫ్ సురేష్, ఎస్కాల్ ప్రేయర్ హౌస్‌లు తమ ప్రసంగంలో యేసు క్రీస్తు పుట్టుక గురించి, క్రిస్మస్ పండుగను ఎందుకు జరుపుకుంటారు. ఏవిధంగా జరుపుకోవాలి అనేదానిమీద పిల్లలకు వివరించారు. యేసు క్రీస్తు జీవితం నుండి తల్లి దండ్రులను ఎలా గౌరవించాలి అనే దానిమీద విపులీకరించారు. అలాగే మంచి ప్రవర్తన కలిగి ఇతరుల కోసమే మన జీవితాన్ని త్యాగం చెయ్యాలని, మనం నేర్చుకున్నది ఆచరించాలంటూ పిల్లలకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎస్.రాజేష్, ఎస్.మేఘనశ్రీ బుర్రకథ రూపంలో జీసస్ పుట్టుక గూర్చి వివరించారు. విద్యార్థులంతా క్రిస్మస్ పాటలు పాడి నృత్యాలను ప్రదర్శించారు. ఈ వేడుకలలో పాల్గొన్న చిన్నారులు యేసు క్రీస్తు, దేవదూతలు శాంతా క్లాజ్ వేషధారణతో చూపరులను అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ప్రజలను నిరాశ పరిచిన యువగళం

### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు

మాధవధార, డిసెంబర్ 23, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా పోలిపల్లిలో నిర్వహించిన యువ గళం బహిరంగ సభ, ఉపన్యాసాలు ఉత్తరాంధ్ర ప్రజలను నిరాశ పరిచాయని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ ఛైర్మన్ మూలవెంకటరావు అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం హామీ అమలు చేయలేదని మూల వెంకటరావు అన్నారు. ఉతరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదు, రైల్వేజోన్ ప్రారంభించలేదు.దేశానికే తలమానికమైన స్టీల్‌ప్లాంట్ ప్రైవేటైజేషన్ ప్రక్రియ ఆపలేదు. సంవత్సరానికి 5000 కోట్లు ఆదాయాన్ని సమకూర్చుతున్న వాల్తేర్ రైల్వే డివిజన్‌ను రద్దు చేసి ఒడ్డిసాకు తరలించారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వలేదు. పోలవరం ప్రాజెక్టు, కేంద్ర విద్యాసంస్థల నిర్మాణాలు పూర్తి చేయలేదు. భారతీయ జనతా పార్టీ చేస్తున్న ఈ చర్యల వలన ఉత్తరాంధ్రకు తీవ్ర నష్టం జరుగుతుంది. యువగళం సభలో ఉన్నటువంటి మేధావులు అందరూ ఈ విషయాలపై మాట్లాడుతారని ఆశించాము. కానీ వాటి ప్రస్తావనే రాలేదు. అంతేకాకుండా పైగా భారతీయ జనతా పార్టీ వారిని తెలుగు దేశం పార్టీతో కలిసి పోటీ చేయమని అడుగుతున్నారు. ఆ నేతల ప్రకటనలు అధికార సాధన కోసం ఆరాటం తప్ప ప్రజల కీలక సమస్యలపైలేవు అని అర్థమవుతుంది. ప్రభుత్వ రంగ సంస్థల పునాదుల వలన విశాఖ నగరం మహానగరం అయింది. రానున్న రోజుల్లో 2024వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే పైన పేర్కొన్న పథకాలను పూర్తిగా అమలు చేస్తామని మా నేత రాహుల్ గాంధీ, గిడుగు రుద్రరాజు ముక్త కంఠంతో తెలిపారని ఇకనైనా రాష్ట్రంలో అన్నిపార్టీల వారు ఉతరాంధ్ర ప్రజలకు న్యాయం చేయాలనీ ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ మూల వెంకటరావు తెలిపారు.

## పాడేరు శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు

పాడేరు,డిసెంబర్23,ప్రభాతవార్త





ముక్కోటి ఏకాదశి సందర్భంగా పాడేరు పట్టణం సుండ్రుపుట్టు మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాధశి పూజలు శనివారం తెల్లవాజాము నుంచే ప్రారంభం అయ్యాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడాని భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాన్ని పొందారు.భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయం ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసపోయింది.

### శ్రీ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం ఏర్పాటుకు ప్రత్యేక పూజలు..

పాడేరు శ్రీ ఉమానీలకంతేశ్వర స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాధశి సందర్భంగా కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి నిలువెత్తు విగ్రహం తయారీకి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు ప్రత్యేక పూలు నిర్వహించి పనులను ప్రారంభింపజేసారు.ఈ కార్యక్రమం ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో జరగగా విగ్రహ దాతలు ఉప్పల వెంకటరత్నం, వైదేహి దంపతులు,సభ్యులు కొట్టగుల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.అలాగే ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఆలయప్రధాన అర్చకులు రామం, ఆధ్యాత్మిక బృంధ సభ్యులకు ధర్మకర్త సింహాచలంనాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే శ్రీ ఉమానీలకంతేశ్వర స్వామివారి ఆలయం అభివృద్ధి 20 లక్షల రూపాయలతో చేపడుతున్నట్టు ధర్మకర్త సింహాచలంనాయుడు పేర్కొన్నారు.

## పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి దంపతులు

### అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

పాడేరు,డిసెంబర్23,ప్రభాతవార్త



ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకండమ్మ అమ్మవారిని,పాడేరు శ్రీ ఉమానీలకంతేశ్వర స్వామి వారిని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు దంపతులు శనివారం ఉదయం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందుకున్నారు. ముక్కోటి ఏకాధశి సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.అలాగే శ్రీ ఉమానీలకంతేశ్వర స్వామివారిని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డాక్టర్ నరసింగరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ ఉమానీలకంతేశ్వర స్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ అల్లూరి జిల్లా అధ్యక్షులుగా బొర్రా నాగరాజు బాధ్యతలు స్వీకరణ

పాడేరు,డిసెంబర్23,ప్రభాతవార్త



రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ అల్లూరిసీతారామ రాజు జిల్లా అధ్యక్షులుగా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రానాగరాజు శనివారం విశాఖపట్నంలో బాధ్యతలు చేపట్టారు. పంచాయితీ రాజ్ అల్లూరి జిల్లా అధ్యక్షులుగా బొర్రా నాగరాజును నియమిస్తూ రాష్ట్రపంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్రఅధ్యక్షులు యలమంచలి బాబూరాజేంద్రప్రసాద్ నియామక పత్రం అందజేసి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం ఆయన సమక్ష ంలో చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ చాంబర్ రాష్ట్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

పాడేరు,డిసెంబర్23,ప్రభాతవార్త

ఈనెల 25వ తేదీన క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వమించుకోవడానికి మన్యంలో ఉన్న చర్చిలను ఆయా నిర్వాహాకులు చర్చిలకు రంగులను వేసి విద్యుత్‌దీపాలతో అలంకరించి ఎంతో ఆకర్షణీయంగా ముస ఆతబు చేసారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా అల్లూరి జిల్లా పాడేరు పట్టణంలో ఉన్న కారుణ్య సెంట్రల్ చర్చిను నిర్వాహాకులు బైబిల్ అధ్యాపకులు,ప్రంసగికులు,వివాహ రిజిస్ట్రార్ డా.దైవకృప చిక్కాల ఆధ్వర్యంలో చిర్చని ఎంతో అందంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలాగే మన్యంలో ఉన్న చిర్చలన్నీ రంగులు వేసి విద్యుత్ దీపాల అలంకరణతో అందంగా రూపొందించారు.

## పేదలకు దుప్పట్లు, బియ్యం పంపిణీ

ఆరిలోవ, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ముస్తఫా ముస్లిం అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆరిలోవలో శనివారం పేదలకు దుప్పట్లు, బియ్యం పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరై ఆయన చేతులు మీదుగా 150 మంది పేదలకు బియ్యం, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది మస్తఫా ముస్లిం అసోషియేషన్ సభ్యులు పేదలకు, వృద్ధులు తన వంతు సహయ సహాకారాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ నజీర్, కాలీషా, జానీ, రహీమ్, ఒమ్మి అప్పలరాజు పాల్గొన్నారు.

## ఉత్తరద్వారంలో సింహాద్రినాథుడు

సింహాచలం, డిసెంబరు 23, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీవరహాలక్ష్మీ నృసింహస్వామివారి ఉత్తరద్వార దర్శనానికి ( వైకుంఠ ద్వారం) ముస్తాబౌతున్న పెద శేష వాహనం ముక్కోటి దేవతలు శ్రీమన్నరాయణుడిని కనులారా దర్శించుకునే రోజు వైకుంఠ ఏకాదశి, ఈ ఏకాదశి వైష్ణవ భక్తులకు పవిత్రమైనది. తిరుమల సహా అన్ని వైష్ణవ ఆలయాల్లో ఉత్తరం వైపు ఉండే ద్వారాన్ని తెరుస్తారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే సకలపాప నివా రిణితో పాటు వైకుంఠ ప్రవేశం చేసినంత పుణ్యం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. అలాగే ఏకాదశి నాడు వ్రతం ఆచరిం చడం వల్ల శ్రీమన్నారాయణుడిని దర్శించుకునే భాగ్యం కలుగు తుందని భక్తుల నమ్మకం,బ్రహ్మాండం రెండు తలుపులతో ఇమిడి ఉంటుందని, వీటిని తెరిస్తే యోగి పుంగవులకు భగవం తుడి దర్శనమవుతుం దని,అది కేవలం ఈ మార్గశిర మాసంలోనే వస్తుం దంటున్నారు. దీనినే ఉత్తర ద్వారదర్శనమని అంటారు. ధనుర్మాసంలో స్వామివారిని ఉత్తర ద్వారముఖంగా చూడాలని పెద్దలు చేప్తారు. ముక్కోటీ ఏకాదశి పర్వదిన సందర్భంగా వరహానరసింహుడు వైకుంఠనారాయణుడు అలంకారములో భక్తకోటికి తన దివ్యదర్శన భాగ్యాని అనుగ్రహించారు. పట్టుపీతంబరాలు,సర్వాభరణాలను సింగారించుకుని శ్రీదేవి, భూదేవి సమేతంగా శేషతల్పారుడై ఉత్తరద్వారంలో దర్శనమిచ్చారు. ఉత్సవంలో భాగంగా తెల్లవారు జామున సుప్రభాత సేవతో వైదికులు సింహాద్రినాడుడిని మేల్కోలిపారు. పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి అర్చకులు షోడశోపచారాలు నిర్వహించారు. ఉత్సవమూర్తులు గోవిందరాజులస్వామి వారికి వైకుంఠ నారాయణుడి అలంకారం చేశారు. ఉభయ దేవీలనుసర్వాభరణ శోభితంగా స్వామివారికి ఇరువైపులా ఆశీనులను చేశారు. ఉభయదేవేరులతో కలిసి వైకుంఠ నారాయణుడు శేషవాహనం పై బేడా తిరువీధికేగారు ,దూపదీపసేవలతో నాదస్వర వాయిద్యాలు ,వేద పండితులు పారాయణాలు నడుమ వాయ్యరమైన నడకలతో సింహచలేశుడు ఉత్తరద్వారంలోకి ప్రవేశించారు.ఆలయ సంప్రదాయం ప్రకారం ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి ,ఆర్జిఓ భాస్కర్‌రెడ్డి ,వైదిక పెద్దలు వ్యవస్థాపక కుటుంబానికి తొలిదర్శనం చేయించారు. ట్రస్టుబోర్డు చైర్మన్ పూసపాటి అశోకగజపతిరాజు ఉత్తరంలో దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామివారిని ఆలయ ప్రాంగణంలోని వైకుంఠ ద్వారంలోకి తోడ్కొని వచ్చారు. పుష్పమాలిక ,విద్యుత్ దీప శ్రేణులతో అలంకరించిన వైకుంఠ వేదిక పై వరహానరసింహుడు ఆశీనుడయ్యాడు. స్వామివారి రాక కోసం చలి సైతం లేకచేయక ఎదురుచూస్తున్న భక్తులు ఒక్కసారిగా గోవిందనామస్మరణ చేశారు. తెల్లవారుజామున 5గంటలు నుండి మధ్యహ్నాం 12వరకు భక్తులు ఉత్తరద్వారంలో స్వామివారిని దర్శించుకున్నారు.

## కాంగ్రెస్ , టీడీపీ నేతలవి పగటి కలలే

7వ పేజీ తరువాయి..

పైగా ప్రతిపక్ష పార్టీ హోదాలో కునారిల్లుతున్న టీడీపీకి అది తోడ్పడుతుందని కాంగ్రెస్ పగటి కలలు కంటున్నారనిఎద్దేవా చేశారు. ఆంధ్రా ఓటర్లు కాంగ్రెస్‌ను కొద్దిగా కరుణించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించి టీడీపీకి ప్రయోజనం చేకూర్చవచ్చనే భ్రమల్లో బతుకుతున్నారన్నారు. 2019 నుంచి సీఎం జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ కా ంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతగా ప్రజలకు దగ్గరైనదీ ఈ కాంగ్రెస్, టీడీపీ పార్టీలకు తెలియనిది కాదున్నారు. అయినా, తమ కేడర్‌ను చోటామోటా నాయకులను ఎన్నికల్లో దింపి పనిచేయడానికి ఈ రెండు పార్టీల నాయకులు , వారికి అనుకూలంగా వండి వార్చే పత్రికలు, టీవీ ఛానళ్ల వ్యాఖ్యాతలు ఇలాంటి ప్రచారం చేస్తున్నారన్నారు.ఒక్కసారి పశ్చిమ బెంగాల్ 12 సంవత్సరాల కిందట రాజకీయాలను పరిశీలిస్తే, వచ్చే ఏడాది ఏపీలో ఎన్నిల్లో ఏం జరిగేది అర్థమవుతుందన్నారు. 2011లో నాటి పాలక సీపీఎం నాయకత్వంలోని వామపక్ష ఫ్రంట్‌ను ఓడించిందని, ఆ తర్వాత వరుసుగా 2016, 20121 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం మమతాబెనర్జీ నాయకత్వంలో తృణమూల్ ప్రభుత్వం తిరుగులేని ఘన విజయాలు సాధించిందన్నారు. 1977లో తూర్పు తీర రాష్ట్రంలో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి తృణమూల్ కాంగ్రెస్ పుట్టిన 23 ఏళ్లకు అసెంబ్లీలో అసలు ఉనికనే కోల్పోయిందన్నారు. రేపు ఏపీలో జరిగేది కూడా ఇదేన్నారు. ఏపీలో కాంగ్రెస్ చీల్చే ఒకటైెండు శాతం ఓట్ల ఆసరాతో తమకు మెజార్టీ వస్తుందనే పగటి కలలు టీడీపీ నేతలు స్వప్తి పలికితే కనీసం పది పరకా సీట్లైనా దక్కించుకునే వీలుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

## జేఎన్ -1 వేరియంట్‌తో వైద్యశాఖ అప్రమత్తం

7వ పేజీ తరువాయి..

తప్పనిసరిగా మాస్కులు ధరించాలని వైద్యశాఖ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ పి. జగదీశ్వరరావు తెలిపారు. దేశ వ్యాప్తంగా పెరుగుతున్న కోవిడ్ కేసులు కొంత ఆందోళన కలిగిస్తున్నట్టు ఆయన తెలిపారు. కేరళతో పాటు తెలంగాణా, ఏపీల్లో కూడా కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహారించాలని డిఎంహెచ్ఓ డాక్టర్ జగదీశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే ఈ వేరియంట్‌తో కోవిడ్ రోగులు పెరుగుతున్న అంశాన్ని కేంద్ర ఆరోగ్యశాఖ గుర్తించి రాష్ట్రాల ను అప్రమత్తం చేస్తోంది. దీనిలో భాగంగా విశాఖ మహానగరంలో జిల్లా వైద్యశాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రకటనలు జారీ చేసింది. జిల్లాలోని పిహెచ్‌సిలకు కోవిడ్ కిట్లు అందజేసినట్టు ఆయన తెలిపారు. ఎక్కడైనా కోవిడ్ లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఆర్‌టిపిసిఆర్ పరీక్షలతో కోవిడ్ నిర్ధారణ జరిగితే నమోదైన వైరస్ వేరియంట్ ఏ తరగతికి చెందినదో తెలుసుకునేందుకు సేపిల్స్‌ను పూణేలోని వైరాలజీ కేంద్రానికి పంపనున్నట్టు ఆయన తెలిపారు. అలాగే జిల్లాలో కోవిడ్ లక్షణాలు కనిపిస్తే ఆయా రోగులను కెజిహెచ్ ఆసుపత్రికి తరలించి వారికి మెరుగైన వైద్యం అందించనున్నట్టు జిల్లా ఆరోగ్యశాఖాధికారి జగదీశ్వరరావు తెలిపారు. జేఎన్- 1 వేరియంట్ లక్షణాలను గుర్తిస్తే అలాంటి రోగులకు కూడా చికిత్స అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు గుర్తించిన ప్రైవేటు ఆసుప త్రులతో కూడా చికిత్స అందించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు. డిసెంబరు 20వ తేదీ నుంచి విశాఖ జిల్లా వ్యాప్తంగా కోవిడ్ నివారణకు అవసరమైన చర్యలు యంత్రాంగం చేపట్టినట్టు ఆయన తెలిపారు. ఏరియా, జిల్లా ఆసుపత్రుల్లో కోవిడ్ రోగ లక్షణాలతో వచ్చిన వారిని గుర్తించే కార్యక్రమాలు కూడా విరివిగా నిర్వహించనున్నారు. సీవియర్ దగ్గు, ఆయాసం, గొంతునొప్పి, జ్వరం వచ్చి దగ్గకుండా ఉండటం తదితర రోగాలతో ఆసుపత్రులకు వచ్చిన రోగులకు ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు నిర్వహించనున్నారు. అనుమానితులను కెజిహెచ్‌లో చేర్పించి చికిత్స అందించనున్నారు. కేంద్రప్రభుత్వం కూడా కోవిడ్-19 నియంత్రణ మార్గదర్శకాలను అమలు చేయాలని రాష్ట్రాలకు సూచన చేసింది. ఈ నెల ఫ్యలో కూడా ప్రత్యేకంగా మార్గదర్శకాలు అమలులోకి వచ్చాయి. వీటిలో భాగంగానే ఆసుపత్రు లకు రోగ లక్షణాలతో వచ్చే ఇన్‌ఫ్లుయెంజా లైక్ ఇల్‌నెస్ (ఐఎల్ఐ), సివియర్ అక్యూట్ రెస్పిరేటరీ ఇల్‌నెస్ (ఊపిరితిత్తుల వ్యాధులతో) వచ్చే రోగులను నిరంతరం పర్యవేక్షణ చేపట్టనున్నారు. ఇలా వచ్చే రోగులను పర్యవేక్షించి వారి వివరాల మేరకు ప్రత్యేకంగా నమోదు చేసి ప్రాథమిక స్థాయిలోనే కోవిడ్ జెఎన్-1 వేరియంట్ వంటి కొత్త వేరియంట్‌లను నియంత్రించేలా అధికార యంత్రాంగం ముందస్తు చర్యలను పటిష్ట పరిచింది. ఏడాది చివరన క్రిస్మస్, ఆనంతరం సంక్రాంతి తదితర పండుగలు వస్తున్న నేపథ్యంలో భారీస్థాయిలో జనాలు మార్కెట్లు, ప్రార్థనా మందిరాల్లో ఉండటం జరుగుతుందని వాటిని దృష్టిలో ఉంచుకుని ప్రజలంతా తప్పనిసరిగా మాస్కులు ధరించాలని జిల్లా వైద్యశాఖ ప్రజలను కోరుతుంది. విశాఖకు కేరళకు అవినాభావ సంబంధాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, కర్మాగారాలు భారీ స్థాయిలో విశాఖలో నెలకొన్నాయి. వీటిలో వేలాది మంది కేరళ రాష్ట్రానికి చెందిన కార్మికులు, అధికారులు ఉద్యోగాలు చేస్తున్నారు. వీరితోపాటు విద్య, వ్యాపారాల కోసం వేలాది మంది విశాఖలో స్థిరపడ్డారు. వారంతా ఐటీఐఏ కాలంలో కేరళకు రాకపోకలు సాగిస్తున్నారు. కేరళలో జేఎన్-1 వేరియంట్ కేసులు బయటపడటంతో ఆ రాష్ట్రం అప్రమత్తమైంది. అయినప్పటికీ కేరళ నుంచి విశాఖకు భారీ స్థాయిలో జనాలు రాకపోకలు సాగిస్తుంటారు. వీరి ద్వారా జేఎన్-1 వేరియంట్ విశాఖకు వచ్చే అవకాశాలు లేకపోలేదు. అందుకే ముందు జాగ్రత్తలు జిల్లా యంత్రాంగం చేపట్టడం కూడా అభినందనీయమే.

## అంగన్వాడీల వినూత్న నిరసన

విశాఖసిటీ, డిసెంబర్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది. జీవీఎంసీ వద్ద జరుగుతున్న ధర్నా శిబిరంలో టీచర్స్ ఆయాలు ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకుండా ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తూ చెవిలో పువ్వులు పెడుతుందని తెలియజేస్తూ చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ శిబిరంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను పరిష్కరించకుండా బలవంతంగా తాళాలు బద్దలు కొట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. మంత్రులు మాట్లాడుతూ జీతాలు పెంచం అని ప్రకటిస్తున్నారని ప్రజల సమస్యలను పరిష్కరించలేని మంత్రులు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీలను ఎంతో ఐక్యంగాపట్టుదలగా 12 వ రోజుల నుండి పోరాడుతున్నారని ఈ పోరాటం విజయం సాధించే వరకు విధుల్లో వెంటామన్నారు. అధికారులు ఉద్యోగాలు తొలగిస్తామని బెదిరిస్తున్నారని అంగన్వాడీలు తలుచుకుంటే ఈ ప్రభుత్వాన్ని తొలగిస్తామని హెచ్చరించారు. ఏపీటీయుసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, జయశ్రీ, షిప్ యార్డ్ యూనియన్ నాయకులు ప్రసాద్ జానికిరామ్, సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, యూనియన్ గౌ.అధ్యక్షులు పి.మణి, వై.తులసి, ఇందిరా, ఈశ్వరమ్మ, రత్నం, వెంకటలక్ష్మి, శోభారాణి, నాగేశ్వరి, శ్రీదేవి,శ్యామలాదేవి, తదితరులు తోపాటు అంగన్వాడీ టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.

## పేదలపాలిట పెన్నిధి జగన్మోహన్‌రెడ్డి

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు ఎస్‌ఆర్ నగర్లో ఆరు బ్లాకులుగా నిర్మించిన 281గృహాలు ఇటీవలే లబ్ధిదారులకు అప్పగించడం జరిగింది. ఈ రోజు గృహ ప్రవేశం చేస్తున్న బి 1 బ్లాక్‌లో లబ్ధిదారులు ఆహ్వానం మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చొరవతో శనివారం ఇక్కడ ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల సాకారం అయిందని ఆయన మరల 2024లో ముఖ్యమంత్రిగా ఆయనకి ప్రతి ఒక్కరూ తమ మద్దతు అందించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, హరిపట్నాయక్, గౌరీష్, సతీష్, నేవీలో శ్రీను, గణపతి, సన్నీ నాయుడు, కోలని పెద్దలు యువకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రెడాయ్ 9వ ఎడిషన్ ప్రాపర్టీషో క్రమశిక్షణ, అంకితభావానికి ప్రసిద్ధి

జగదాంబ, డిసెంబర్ 23, ప్రభాతవార్త

క్రెడాయ్ విశాఖపట్నం అధ్యాయం 9వ ఎడిషన్‌ప్రాపర్టీ షో ఎంవిపి కాలనీలో గల ఐకానిక్ గాదిరాజు ప్యాలెస్లో కలర్‌ఫుల్‌గా శనివారం ప్రారంభమయ్యింది. వేదికపై ఉన్న విఐపిలంతా అధికారికంగా జ్యోతి వెలిగించి ప్రాపర్టీషో ప్ర క్రియను ప్రారంభించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎంపి ఎంవివి సత్యనారాయణ ఈ అధ్యాయం క్రమశిక్షణ, అంకితభావానికి ప్రసిద్ధి చెందిందని, ఉత్పత్తియొక్క నాణ్యతను , సకాలంలో డెలివరీని నిర్వహించడం మరియు సంపాదించింది. ప్రజల విశ్వాసం.సాఫ్ట్‌వేర్ అధికారులు నగరంలో ఇల్లు కొనుగోలుచేయాలని నిర్ణయించుకుంటారు, పెట్టుబడి పెట్టడానికి కూడా ఇష్టపడతారన్నారు. ధర్మేంద్ర వరాడ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఒకే పైకప్పుకింద అన్ని వాటాదారులు, తీసుకోవాలనిసంభావ్యకొనుగోలుదారులు సహాయం, ఒక ఇల్లు కొనుగోలు గురించి సమాచారం నిర్ణయం. ఇది ఒక డెవలపర్ , కోనుగోలుదారుల మధ్య వంతెన వంటిదన్నారు. ఎక్స్‌పో గౌరవ కార్యదర్శి , కన్వీనర్ వి.శ్రీను 96 బిల్డర్లు 300 ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్నారని, కొనుగోలుదారులు ఒక యూనిట్‌ను ఎంచుకోవచ్చు తక్షణ గత అధ్యక్షుడుబయానా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది తన బడ్జెట్ , రుచి సరిపోతుంది. క్రెడాయ్ ఎపి జనరల్ సెక్రటరీ బయాన శ్రీనివాసరావు గుర్తుచేసుకున్నారు. ఈ అధ్యాయం ప్రవర్తనా నియమావళిని కలిగి ఉంది మరియు బిల్డర్లు ఎప్పటికి విచలనం చెందరు. నిర్మాణ కార్యకలాపాల కోసం ఏర్పాటు చేసిన నియమాల నుండి వచ్చింది.నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ ఇ ప్రాపర్టీషో ఎంతో ఉపయోగకరమైనదని, అతివేగంగా విస్తరిస్తున్న విశాఖనగరానికి అవసరమైన మౌళిక సదుపాయాలను జివిఎంసి అందిస్తుంది. రిటైర్డ్ వ్యక్తులు దాని సౌకర్యాలు,ప్రశాంతత కారణంగా ఇక్కడ స్థిరపడాలనినేను కోరుకుంటున్నానన్నారుఎస్‌బిఐ డిజిఎం పంకజ్‌కుమార్ అందుబాటులో ఉన్న వివిధ రుణ ఎంపికలను వివరించారు. గృహ కొనుగోలుదారులు, బా ్యంకు అందించిన ప్రోత్సాహకాలు. ఇది కూడా నిర్మాతలకు రుణాలు ఇస్తామని చెప్పారు. ఈ కార ్యక్రమానికి అధ్యక్షుడు కెఎస్‌ఆర్‌కెరాజు (సాయి) అద్యక్షుడు మాట్లాడుతూ నగర విస్తరణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మించడం, అన్ని విభాగాలు నిర్మాణ సమయంలో ప్రజలు, వారి అవసరాలు మనసులో ఉంబడ్డాయి.వి.ధర్మేందర్, ఖజానాధికారి కెవిఆర్ రాజు (రమేష్)కార్యాలయ బేరర్లు, అధిక సంఖ్యలో వినియోగదారులు పాల్గొన్నారు.

## ఎకో వైజాగ్, పారిశుధ్య పనులపై కమిషనర్ సమీక్ష

విశాఖపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ఎకో వైజాగ్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించుటకు ఒక క్యాలెండర్ ను సిద్ధం చేయాలని ఎకో వైజాగ్ సెమినార్ నిర్వహించుటకు అవసరమగు కార్యక్రమాలు కార్యచరణ ను సిద్ధం చేయాలని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ జివిఎంసీ ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. శనివారం జివిఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జివిఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు ఇతర ప్రజారోగ్యపు అధికారులతో ఎకో వైజాగ్ కార్యక్రమాలు పైన పారిశుధ్య పనుల నిర్వహణ పని తీరుపైన సమీక్షించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎకో వైజాగ్ అభివృద్ధి లో భాగంగా ఎకో గ్రీన్ నేపధ్యంలో గ్రీన్ మై స్ట్రీట్ యాడాప్ట్ అ పార్క్ ప్లాంట్ ఈ ట్రీ, పెయింట్ ఏ వాల్ తదితర కార్యక్రమాలు నిర్వహించుటకు కావలసిన కార్యాచరణను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛతలో వార్డుల అభివృద్ధికై వార్డుల మధ్య చేపట్టిన పోటీలలో ఉత్తమ వార్డులను గుర్తించి సేవ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రతినెల ప్రధమ, ద్వితీయ తృతీయ అవార్డులను వార్డుకు 20, 10, 5 లక్షల రూపాయలు చొప్పున వార్డుల అభివృద్ధికి అందించడం జరుగునని తెలిపారు పారిశుద్ధ పనితీరు విషయమై వార్డులలో ఉన్న క్లాప్ వాహనాలు ప్రస్తుతతం ఎన్ని ఏఏ ప్రాంతాలలో పూర్తి సేవలు అందిస్తున్నాయని అలాగే మిగిలిన వాహనాలల రూట్ మ్యాప్ జిపిఎస్ ద్వారా ఏ విధంగా నిర్వహిస్తున్నారని ఆరా తీశారు. పారిశుధ్యం కార్మికులు ఎంతమంది విధులకు హాజరవుతున్నారో నివేదిక సమర్పించాని అలాగే వీధి కుక్కల ఆపరేషన్ లను పెంచాలని ప్రతి జోన్‌లో ఒక డాగ్ సర్జరీ సర్జరీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జివిఎంసీ అదనపు కమిషనర్ ను ఆదేశించారు దోమల నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలన్నారు ప్రతి జోన్‌లో ఒక పెద్ద స్మశాన వాటికను ప్రత్యేకంగా అభివృద్ధి పరిచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కమిషనరు ఆదేశించారు. జివిఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర నరేష్‌కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ (యుసిడి) పాపునాయుడు సిటీ వెటర్నరీ డాక్టర్ కిషోర్, బయాలజిస్ట్ సాంబమూర్తి ఇతర ఎ ఎం ఓ హెచ్ లు, జివిఎంసీ ఎస్ ఆర్ యు మేనేజర్ శ్రీనివాస్ రాజమణి, ప్రజారోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కిటకిటలాడిన విష్ణాలయాలు



7వ పేజీ తరువాయి..

ఉత్తర ద్వారం గుండా దర్శినం చేసుకోవడానికి భక్తులకు వేకువజామున రెండు గంటల నుంచే దర్శనం కోసం అవకాశం కల్పించారు. దీంతో భక్తులు ఆలయంకు చేరుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. మురళీనగర్‌లో గల వైభవ్‌వేంకటేస్వార స్వామిని భక్తులు తోపాటు పలు రాజకీయనాయకులు, అధికారులు, అనాధికారులు, భక్తులు దర్శించుకున్నారు. ఎవరికీ ఎటువంటి అసౌకర్యాం కలగకుండా చర్యలు తీసుకున్నారు. స్వామివారి దర్శించుకున్నా ప్రతీ ఒక్కరికీ ప్రసాదములు అందజేశారు. సీతమ్మధారలో గల సాయిబాబా ఆలయంలో ఉత్తర ద్వార దర్శినం ఏర్పాటు చేసారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు. ప్రత్యేక అలంకరణలో భక్తులకు స్వామివారు దర్శినం ఇచ్చారు. కైలాసపురం శివాలయం , కేశవాలయంలో కూడా స్వామివారికి ఉత్తర ద్వారం ద్వారా దర్శినం కోసం ఏర్పాట్లు చేసారు. కైలాసపురం కొండపై ఉన్నా శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు స్వామివారు దర్శినం చేసుకొనేందుకు భక్తులు కొండకు చేరుకున్నారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు



జగదాంబ, డిసెంబర్ 23, ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వన్‌టౌన్ సమీజంలో గల వాసవిభవన్‌లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించినట్టు సంఘం అధ్యక్షకార్యదర్శులు నల్లూరినూకరాజు, పూసర్లసురేస్‌కుమార్‌లు తెలిపారు.ప్రతి ఏటా నిర్వహించినట్లుఈ సంవత్సరం కూడా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా వైకుంఠ ఏకాదశి నాడు 120 మంది దంపతులచే సామూహిక సత్యనారాయణస్వామి వ్రతములు జరిపించినట్టు కార్యక్రమ చైర్మన్లు పూసర్ల సుధీర్, కట్టమూరి సూర్యనారాయణ తెలిపారు. పూజానంతరం భక్తులందరికి షడ్రషోపేతమైన అల్పాహారం అదచేసారు. కార్యక్రమంలో సంఘం కార్యవర్గం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి కల్పించాలంటూ నిరుద్యోగుల నిరసన దీక్ష

గాజువాక, డిసెంబర్23,ప్రభాతవార్త



ప్రభుత్వ,ప్రవేటు పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాది అవకాశాలు కల్పించాలని కోరుతూ నిరుద్యోగ నిరసన దీక్ష చేపట్టారు. అవినీతి, అక్రమార్జనే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న వైయస్ఆర్ ప్రభుత్వ పాలనను నిరసిస్తూ..విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం రామకృష్ణాపురం హెచ్‌పిసియల్ లేబర్ గేట్ సమీపంలో జనసేన, తెదేపా ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనదీక్ష చేపట్టారు. ఈ దీక్షలో పశ్చిమ జనసేనపార్టీ నాయకురాలు అంగ దుర్గా ప్రశాంతి పాల్గొని మాట్లాడుతూ స్థానికంగా ఉన్న హెచ్‌పిసియల్, కోరమండల్, ఐఓసి, హిందుస్థాన్ షిప్‌యార్డు, డాక్‌యార్డు,తదితర పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాది అవకాశాలు కల్పించడం లేదని ఎక్కడో స్థానికేతరులను తీసుకొచ్చి పరిశ్రమలలో గుత్తేదారుల ద్వారా పనులు చేయించుకుంటున్నారని ఆవేదనలను వ్యక్తం చేసారు. దీనివలన యువతకు ఉపాది లేక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని, పెడదారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. గతంలో వైకాపా ప్రభుత్వం స్థానికులకు 75శాతం ఉపాది అవకాశాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేసారని, కాని అవి అమలు చేయడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. దీక్షలో తెదేపా యూనియన్ నాయకులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు

గాజువాక, డిసెంబర్23,ప్రభాతవార్త

కూర్మన్నపాలెం లక్ష్మిపురం కాలనీలో గల శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని వెన్నతో అత్యంత సుందరంగ అలంకరించారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కళ్యాణోత్సవాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. వెన్నతో అలంకరించిన స్వామి వారిని దర్శించుకొని పులకించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో గోవింద నామ స్వరంతో పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు రావటంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతిచెందిన కాంట్రాక్టు కార్మికుడు

గాజువాక, డిసెంబర్23,ప్రభాతవార్త

హెచ్‌పిసియల్‌లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుడు అనారోగ్యంకారణంగా మృతిచెం దాడు. మల్కాపురం పోలీస్టేషన్ పరిధి రామకృష్ణాపురంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. మల్కా పురం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.....బిహార్‌లోని మధుబాని జిల్లా లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన మహేశ్‌యాదవ్ (39) హెచ్‌పిసియల్ లోని ఒక గుత్తేదారుని వద్ద ఈ నెల 14వ తేదీన కాంట్రాక్టు కార్మికుని చేరాడు. మల్కాపురం రామకృష్ణాపురంలోని కొంతమంది కార్మికులతో నివాసం ఉంటున్నాడు. అయితే శనివారం ఉదయం కాలకృత్యాలు అనంతరం ఒక్కసారి కుప్పకూలి పోవడంతో తోటి కార్మికులు హుటాహుటిన వైద్యంకోసం స్థానిక ఆసపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. తొటి కార్మికులు ఫిర్యాదు మేరకు మృతుడును పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్కాపురం పోలీసులు తెలిపారు.

## పరిపాలన రాజధాని పేరుతో ప్రజాసంపద దోపిడీ



గాజువాక, డిసెంబర్ 23, ప్రభాతవార్త

పరిపాలన రాజధాని పేరుతో విశాఖలో ఉన్న ప్రజా సంపదను వైకాపా ప్రభుత్వం దోచుకుంటుందని మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. శనివారం గాజువాక తెదేపా కార్యాలయంలో జరిగిన ముఖ్యనేతల సమావేశంలో పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల సహజ సంపద దోచుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికు రాబోయే రోజులలో ప్రజలు దిమ్మతిరిగే తీర్పును ఇవ్వబోతున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణకు కేంద్ర ప్రభుత్వానికి లోపాయకారికంగా వైకాపా ప్రభుత్వం మద్దతు తెలుపుతూ ఉక్కు కార్మికులకు, నిర్వాసితులకు తీరని అన్యాయం చేస్తుందని విమర్శించారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు తేదేపా వెంటే ఉన్నారని అన్నారు. జాతీయ తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం విజయవంతం వైకాపా గుండెల్లో ప్రకంపనలు సృష్టిస్తుందని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగిన తేదేపా విజయం తథ్యమని అన్నారు. గాజువాక తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు,కార్పోరేటర్ గంధం శ్రీనివాసరావు, నాయకులు సింగూరి అనంత్, గోమాడ వాసు, బుల్లేట్ శ్రీను, కొరికిన చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పెద్దపీట

గాజువాక, డిసెంబర్23, ప్రభాతవార్త



కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని బిజేపి మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర బిజేపి ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నారు. జీవీయంసీ 70వ వార్డులో టివియస్ కాలనీ సామాజికభవనంలో నియోజకవర్గ బిజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్శింగరావు ఆధ్వర్యంలో శనివారం మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాధవ్ పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రధాని సూచనలు మేరకు పార్టీ పరంగా సేవలను విస్కృతం చేసినట్లు తెలిపారు. పేదల పక్షపాతిగా నరేంద్ర మోది దేశ వ్యాప్తంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. ప్రతీ గ్రామంలో సామిజిక అవసరాలను గుర్తించి తదనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బలమైన శక్తిగా భాజపా ప్రజల్లోకి వెళుతోందని అన్నారు. రానున్న ఎన్నికల నాటికి ఏపీలో బిజేపీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. కర్ణంరెడ్డి నర్శింగరావు మాట్లాడుతూ గాజువాకలోని 20 వార్డులలోని ఉచిత వైద్య శిభిరాలు పెట్టి ఉచితంగా టెస్టులు, అవసరమైనవారికి ఆపరేషన్ చేయించి,మందులు, ఉచితంగా ఇస్తామని అన్నారు. స్ఫూర్తి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసోషియేషన్ సౌజన్యంతో చేపట్టిన ఈ శిభిరంలో కేర్ హాస్పటల్ డాక్టర్ వేణి, డాక్టర్ రవికుమార్, నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్లు తమ సేవలను అందించారు. కార్యక్రమంలో బిజేపి నాయకులు దీనంకొండ కృష్ణంరాజు, పావని, పద్మ, రోహిణి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి



### -వైకాపా నేత సరగడం పత్నిరావు

గాజువాక డిసెంబర్23,ప్రభాతవార్త

విద్య, వైద్యానికి ప్రధాన్యతనిస్తూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వై యస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు పోతున్నారని విశాఖ నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు అన్నారు. శనివారం కెజిహెచ్‌లో రోగులను పరామర్శించిన ఆనంతరం ఆయన మాట్లాడుతూ సి.యం. పుట్టిన రోజు సంధర్బంగా ఇఎస్ఐ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,రొట్టెలు పంచిపెట్టిన సమయంలో ఎం.రామిరెడ్డి అనే రోగిని పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలకోసం రోగి బంధువులు తనను కలవడంతో నగరంలోని కెజిహెచ్ ఆసుపత్రి అధికారులను సంప్రదించి అక్కడకి తరిలించేవిధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం రోగికి అందుతున్న వైద్య సేవలను రోగి బంధువులను అడిగి తెలుసుకున్నామని, కెజిహెచ్ వైద్యులు రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోన్‌రెడ్డి పేదలకు వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నారని, ఒక వ్యక్తికి సుమారు రూ. 25లక్షల వరకు వైద్య సేవలకోసం ఖర్చు పెట్టే విధంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని తీర్చి దిద్దారని తెలిపారు. కెజిహెచ్‌లో అనేక వైద్య సేవలు, రోగులకు అందిస్తున్నారని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని చర్యలు కెజిహెచ్ అధికారులు తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదవాడి జీవన ప్రమాణాలను మెరుగుపర్చిన ముఖ్యమంత్రి జగన్ ను రానున్న ఎన్నికలలో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డినే ప్రజలు ఎన్నుకోవాలని కోరారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి

గాజువాక డిసెంబర్23,ప్రభాతవార్త

జీవీయంసీ 69వ వార్డు తుంగ్లా గ్రామంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోగల శ్రీ విజయరాఘవ స్వామి ఆలయంలో తెల్లవారు జామునుంచే వేద పండితుల మంత్రోచ్చరణతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకొని భక్తులు స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో 69వ వార్డు కార్పోరేటర్ కాకి గోవిందరెడ్డి దంపతులు పాల్గొని ఉత్తర ద్వారం దర్శనం చేసుకున్నారు. ఈ సంధర్బంగా కాకి గోవింరెడ్డి మాట్లాడుతూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్తులు, గ్రామ కమిటీ సభ్యులు కొల్లి కుంచారావు, వాకాడ రామిరెడ్డి, దూడ అప్పారావు, కొల్లి అప్పలరెడ్డి, గిడ్డుతూరి అప్పారావు, ఎన్ గంగిరెడ్డి, పెట్ల శ్రీను, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## భూ సమేతుని ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం...
### వేకువ జాము నుండి బారులు తీరిన భక్తులు



మాధవధార, డిసెంబర్ 23, ప్రభాతవార్త

సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశి లేదా మార్గశిర శుక్లపక్షంలో వచ్చే శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. ధనుర్మాసంలో వచ్చే ఈ ఏకాదశి అంటేనే శ్రీ మహావిష్ణువుకి ఎంతో ప్రీతికరం. అసుర బాధలు భరించలేక దేవతలు బ్రహ్మతో సహా వైకుంఠం వెళ్లి ఉత్తర ద్వారం దాటి శ్రీమన్నారాయణుని దర్శించి తమ బాధలను విన్నవించి, స్వామి అనుగ్రహంతో రాక్షస పీడ నుంచి విముక్తులు అయ్యారు. ఏకాదశి తిథినాడు దేవత లందరూ ఉత్తరద్వారం గుండా వెళ్లి వైకుంఠంలో శ్రీమన్నారాయణుని దర్శనం చేసుకోవడం వల్ల వైకుంఠ ఏకాదశి అని అంటారు. దివి నుంచి భువికి దిగి వచ్చిన మూడు కోట్ల దేవతలకు గరుడ వాహనరూ ఢుడైన మహావిష్ణువు దర్శనానుగ్రహం ప్రసాదించడం వల్ల ఈ రోజుని ముక్కోటి ఏకాదశి అని కూడా పిలుస్తారు. దీన్నే హరివాసరమని, హరిదినమని వైకుంఠ దినమని అంటారు. ఈ ఏడాది వైకుంఠ ఏకాదశి ఎప్పుడు వచ్చింది అంటే డిసెంబరు 22 శుక్రవారం ఉదయం 9గం.ల 39 నిమిషాల తర్వాత ఏకాదశి తిథి ప్రారంభమవుతుంది. 23 శనివారం ఉదయం 7గం.ల 56నిముషాలకు పూర్తవుతుంది. అయితే సూర్యోదయ సమయంలో ఏకాదశి తిథి ఉన్నరోజునే లెక్కలోకి తీసుకుంటారు. కాబట్టి ఇవాళ (డిసెంబర్ 23వ తేదీన) ముక్కోటి ఏకాదశి పర్వదినంగా జరుపుకుంటారు. ఆ రోజున తెల్లవారుజామునే ఏకాదశి ఘడియలు దాటిపోకముందే ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం మంచిదని పండితుల వచనం ఈ క్రమంలో విశాఖ పలు దేవాలయాల్లో వేకువజాము నుండి స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. విశాఖ ఆర్ అండ్ బి కోడలి అప్పయ్య నగర్ వద్ద ఉన్న శ్రీ భూసమైత విజయ వెంకటేశ్వర స్వామి ఆల యంలో ఉత్తర ద్వారా దర్శనం కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ఈఓ పిఎస్ ఎన్ మూర్తి విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ఆలయం సందడిగా మారి పండగ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో వచ్చిన భక్తులకు దర్శనానంతరము ఆలయ ప్రధాన ఆచార్యులు జి సింహం, ఏ.వేణుగోపాలచార్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## వాకర్స్ ఉద్యమ లక్ష్యం ఆరోగ్యమే మహాభాగ్యం!
### ఘనంగా ప్రారంభమైన వాకర్స్ ఇంటర్నేషనల్ సదస్సు



విశాఖపట్నం, డిసెంబర్23, ప్రభాతవార్త

వాకర్స్ ఉద్యమ లక్ష్యం ఆరోగ్యమే మహా భాగ్యమని, కిమ్స్ హాస్పిటల్స్ చైర్మన్ డా.బి.భాస్కరరావు అన్నారు. శనివారం ఆర్కె బీచ్ ఎయు కన్వెన్షన్ హాల్లో ఘనంగా ప్రారంభమైన వాకర్స్ ఇంటర్నేషనల్ మహా సమ్మేళన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న వాకర్స్ ఆధునిక సమాజానికి దిశా నిర్దేశకులుగా, మార్గదర్శకులుగా ఎదగడం అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షులు డా.ఎస్ పి.రవీంద్ర మాట్లాడుతూ నడవండి-నడిపించండి నినాదంతో 1986సం.లో స్వర్గీయ సుంకరి ఆళ్వార్ దాస్ స్థాపించిన వాకర్స్ ఇంటర్నేషనల్ నేడు దేశ విదేశాలలో 1650 శాఖలతో, రెండు లక్షల యాభైవేల సభ్యులతో విశ్వవ్యాప్తంగా ఖ్యాతి గడించిందన్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు డాక్టర్ రవీంద్ర, ప్రథమ మహిళ డా.విజయ రవీంద్ర, ప్రతినిధులు సూర్యతేజ, దివ్య దాస్, కళ్యాణ్, దీపిక దాస్ లను కన్వెన్షన్ చైర్మన్ రోలండ్ విలియమ్స్, వైస్ చైర్మన్ కమల్ బైద్, కె.ద్వారకానాథ్, కోశాధికారి రాంజీ, పూర్వాధ్యక్షులు ఎఎస్ఎన్ ప్రసాద్, డా.డి.డి.నాయుడు, డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉప్పలపాటి శుభ తదితరులు ఘనంగా సత్కరించారు. డా.మురళీకృష్ణ మాట్లాడుతూ క్యాన్సర్‌పై అవగాహనపై ప్రసంగిస్తూ నడక నిత్య వ్యాయంగా చేసుకోవాలని, ఆహార నియమాలు పాటిస్తూ, సకాలంలో గుర్తించగలిగితే క్యాన్సర్‌ని నివారించవచ్చున్నారు. ఈ సభలో వాకర్స్ క్లబ్స్ అధినేతలను 300లకు పైగా ఉత్తమ సేవా ప్రతిభా పురస్కారంతో గౌరవించి, జ్ఞాపికలను అందుజేశారు. రెండు వేలకు పైగా దేశ విదేశ డెలిగేట్స్ పాల్గొన్న ఈ సదస్సులో సంస్థ ప్రతినిధులు నందూరి రామకృష్ణ, పి.కృష్ణంరాజు, కన్వెన్షన్ మీడియా కన్వీనర్ సిహెచ్.శ్రీనివాసరాజు, యూత్ చైర్‌పర్సన్ వంశీ చింతలపాటి తదితరులు పాల్గొన్నారు.

## టీబీ పేషెంట్లకు పౌష్టికాహార ప్యాకెట్ల వితరణ



పీఎం పాలెం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా క్షయ నివారణ అధికారి డా.పూర్ణేంద్రబాబు ఆదేశాల మేరకు మధురవాడ టీబీ యూనిట్ పరిధిలో 110 మందికి ఫుడ్ పాకెట్స్ ను ఇవ్వడం జరిగింది. ఈ ఫుడ్ ప్యాకెట్స్‌ను అరబిందో కంపెనీ వారు జిల్లాలో ఉన్న టిబి పేషంట్లకి నెల నెలా పేషంట్లు మందులు తీసుకునే పరిధిలో ఆరు నెలల కాలవ్యవధిలో పౌష్టికాహార ప్యాకెట్లను సప్లై చేస్తారు. గ్రామంలోని రెండు వారాలకి మించిన దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, కోపంతో పాటు రక్తం పడడం వంటి లక్షణాలు ఉన్నవారు దగ్గరలో ఉన్న గవర్నమెంట్ హాస్పటల్‌కి వెళ్లి కఫం పరీక్షలు చేయించుకోవాలి. కపం పరీక్షలు ఉచితంగా చేయబడును. కపం పరీక్షలు చేయించుకున్న తర్వాత వ్యాధి(టిబి) నిర్ధారణ అయితే ఆ పేషెంట్‌కు ఆరు నెలలపాటు ఉచితంగా మందులు ఇవ్వబడును. ఈ మందులు చాలా విలువైన మందులు ప్రభుత్వం ఉచితంగా ఆ పేషెంట్‌కి అందజేయబడునని మందులు వాడిన పేషెంట్‌కి పౌష్టికాహారము కావాలి కాబట్టి దాతల ముందుకొచ్చి పౌష్టికాహారం ఇవ్వబడును. ఈ దాతలు ఎవరైనా పరవాలేదు. ప్రభుత్వ ఉద్యోగిస్తులైన గ్రామ పెద్దలైనా రాజకీయ నాయకులైన ఎవరైనా కొంతమందిని టీబీ రోగులను దత్తత తీసుకొని పోస్టాహారమును ఇవ్వడానికి ముందుకు రావచ్చు. దాతలు ఎవరైనా ముందుకు వస్తే జిల్లా క్షయ నివారణ అధికారి విశాఖపట్నం వారిని సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ప్రశాంతి, టీబీ సూపర్‌వైజర్లు వి.వీరబ్రహ్మం, సురేష్, సిబ్బంది అనూష, కృష్ణ పాల్గొన్నారు.

## మామిడిలోవ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

24న ఆదివారం 33/11కెవి సొంత్యం లైన్ మెయింటెనెన్స్ కొరకు, ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 1గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. ఈ కారణంగా గండిగుండం రామవరం జి.ఎస్.అగ్రహారం మామిడిలోవ, కొలవానిపాలెం, భీమన్నదొరపాలెం ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగునని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్ -3, విశాఖపట్నం తెలిపారు.

## దారి దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు
### ఇద్దరు యువకులు అరెస్టు.. ఇద్దరు మైనర్లను జువైనల్ హెూమ్‌కి తరలింపు
### -విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి



యలమంచిలి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

లారీ డ్రైవర్‌ను బెదిరించి అతని వద్ద నుంచి సెల్ ఫోన్లు నగదు దోపిడీ చేసి పట్టుకుపోయిన కేసులో ఇద్దరు యువకులను అరెస్టు చేసి. ఇద్దరు మైనర్‌లను జువైనల్ హెూమ్‌కు తరలిస్తున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. శనివారం యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించి వివరాలను ఆయన వెల్లడించారు. యలమంచిలి మండలం జంక్షన్ వద్ద లారీ డ్రైవర్ తన లారీని ఆపి కాలకృత్యాలు తీర్చుకొని సమయంలో రెండు ద్విచక్ర వాహనాలపై ఐదుగురు వచ్చి డ్రైవర్ బెదిరించి అతని వద్దనున్న 1500 నగదు రెండు సెల్ఫోన్లను పట్టుకుపోయినట్లు తెలిపారు. వివరాల్లోకెళ్తే 19వ తారీకు అర్ధరాత్రి సమయంలో కర్ణం బాలకృష్ణ తన లారీలో తన హెల్పర్ సాయంతో అనకాపల్లి నుండి యలమంచిలి వస్తుండగా యలమంచిలి మండలం షేకిల్ పాలెంహైవే రోడ్డు వద్దకు టాయిలెట్ గురించి లారీని పక్కన ఆపి దిగగా రెండు బైకులు మీద గుర్తుతెలియని ఐదుగురు వ్యక్తులు వచ్చి లారీ డ్రైవర్ను కల్పన బెదిరించి వారి వద్దనున్నవి దొంగిలించినట్లు దీనిపై ఫిర్యాదు రాగా యలమంచిలి రూరల్ ఎస్సై సన్నీ బాబు సిబ్బంది సీసీటీవీ ఫుటేజ్ ద్వారా ఐదుగురు ముద్దాయిని గుర్తించి అందులో నలుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ముద్దాయిల్లో ఇద్దరు మేజర్లు పంపించడం జరిగిందని ఇద్దరు మైనర్ బాలురను జువైనల్ కోర్టులో హాజరు పరిచయం జరిగిందని తెలిపారు. జాతీయ రహదారి మీద కట్టుదిట్టమైన రాత్రి సమయాల్లో హైవే పెట్రోలింగ్ ఏర్పాటు చేశామని ఎటువంటి సంఘటన జరిగిన వెంటనే నిందితులను గుర్తించడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు.

## నియోజకవర్గ మండల యాత సేవా సంఘం ఎన్నికలు నిర్వహణ



యలమంచిలి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో నియోజకవర్గ మండల యాత సేవా సంఘం ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. మండల యాత సేవా సంఘం యలమంచిలి మండల అధ్యక్షుడిగా దొడ్డి వెంకటేశ్వరరావు నియమించారు. ఉత్తరాంధ్ర యాత సేవా సంఘం అధ్యక్షులు పిల్లి నూకరాజు పిల్లి సుజాత యాత కార్పొరేషన్ చైర్మన్ ఆదేశాల మేరకు యలమంచిలి నియోజకవర్గ కన్వీనర్‌గా మారేష్ కో-కన్వీనర్‌గా పిల్లి శ్రీను నియమించారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



చోడవరం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాడుగులలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి, పార్థసారథి స్వామి సీతారామస్వామి వేణుగోపాల స్వామి జగన్నాథ స్వామి వాసవి కన్యకా పరమేశ్వర ఆలయం రామాలయం తదితర చోట్ల ఉత్తర ద్వార దర్శనాలు ద్వారా భక్తులు ఆ దేవదేవుని దర్శించుకున్నారు.

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



యలమంచిలి, డిసెంబర్ 23,ప్రభాతవార్త

యలమంచిలి స్థానిక శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో క్రిస్టమస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దేవదూతల వేషధారణ, శాంతా క్లాజ్ వేషధారణలతో అలరించారు. పాఠశాల ప్రిన్సిపల్ రిషి కేశ్‌దాస్ మాట్లాడుతూ జీసస్ అందించిన ప్రేమ, దయ, త్యాగము అనే గుణాల్ని పిల్లలు అలవర్చుకోవాలని సాటి మనుషుల్ని మానవతా దృక్పథంతో చూడాలని తెలిపారు. విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఐ రమణ, ఏసి.ఒ. వెంకట్ రమణ, డీన్ దత్తు అసిస్టెంట్ డీన్ శ్రీనివాసరావు, ఏవో ప్రకాష్, ప్రైమరీ ఇన్చార్జి శ్రీలక్ష్మీ, ప్రైమరీ ఇంచార్జ్ శాంతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## యలమంచిలిలో గీతా జయంతి హిందూ సమ్మేళనం

యలమంచిలి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

హిందూ ఆచార సాంప్రదాయాలు పాటించాస్తూ ఉండాలని సమరసతా సేవా ఫౌండేషన్ ఉత్తరాంధ్ర కన్వీనర్ గరిమెళ్ళ రాధాకృష్ణ అన్నారు. శనివారం యలమంచిలి పట్టణంలో కొత్తపేట శ్రీ సీతారాముల దేవాలయంలో సమరతా సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం, గీతా జయంతి పురస్కరించుకొని ముందుగా హాజరైన భక్తులతో యలమంచిలిలో ప్రధాన రహదారులగూండా, శోభా యాత్ర నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన వేదికపై ముఖ్య అతిథిగా పాల్గొన్న విభాగ్ సంయోజక్ గరిమెళ్ళ రాధాకృష్ణ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ రామనామం గొప్పతనం తెలియజేస్తూ నేడు జీవన విధానంలో భగవద్గీత మానవ జీవిత మనుగడకు, సంసార జీవితంలో ఏ విధంగా తోడ్పడుతుందో తెలియచెప్పారు. అనంతరం భజన, కోలాటం, మేలుకొలుపులు గురువులకు సత్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రచార సంస్థ వ్యవస్థాపకులు సిస్టలా సోమయాజులు, సమరసతా సేవ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారకులు ఆదారి గంగాధర్, అనకాపల్లి జిల్లా మహిళా ప్రముఖ్ పోతు రంగారావు, మహిళా కన్వీనర్ కలిగట్ల లలిత, ధర్మప్రచారకులు నక్కా సత్యన్నారాయణ యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, సంయోజక్ బివి రమణ, మండల కన్వీనర్ రాజాన సత్యన్నారాయణ రాంబిల్లి కన్వీనర్ చింతకాయల గగన్ కుమార్, ఆర్ఎస్ఎస్ పడాల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీలో జాతీయ వినియోగదారుల దినోత్సవం



పాడేరు, డిసెంబర్23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (ఎన్‌సిడి) జాతీయ వినియోగదారుల దినోత్సవం శనివారం నిర్వహించారు. జిల్లా సరఫరాధికారి అధ్యక్షతన విద్యాశాఖ అధికారి, కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజేషన్స్ ప్రెసిడెంట్ ఆర్గనైజర్, సిఎస్‌డిటి ప్రశాంత్ కుమార్, సివిఓ సభ్యులు ఇంకా కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ రసూల్ పాల్గొని వినియోగదారులకు సంబంధించిన హక్కులను బాధ్యతలను తెలియజేస్తూ సభ్యులు ప్రసంగించారు. ప్రతి వినియోగదారుడు వస్తువుని కొనేటప్పుడు బిల్లును తప్పని సరిగా తీసుకోవాలని వస్తువుపై ఉన్న ధరను మ్యానుఫ్యాక్చరింగ్ డేట్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని ఎక్స్పైరీ అయిన తినుబండారము గాని మెడిసిన్స్ గాని గుర్తించినట్లయితే వెంటనే రిటర్న్ చేసి నగదు తిరిగి పొందవలెను అనియు అట్లు పరిశీలించకుండా వాడినట్లయితే ఆరోగ్యానికి భంగం జరుగుతుందని కనుక ప్రతినియోగదారుడు కనీస బాధ్యతగా వస్తువుపై ఉన్న ధరను తయారీ తేదీని గమనించి కొనుగోలు చేయాలన్నారు. ప్రస్తుత కాలంలో అధికంగా డిజిటల్ ట్రాన్సాక్షన్స్ జరుగుతున్నదని వాటిలో కూడాల మోసాలు ఆస్కారం ఎక్కువగా ఉన్నందున ఎటువంటి ఉచిత ప్రలోభాలకు లొంగరాదని మెసేజ్‌ల ద్వారా వాట్సఅప్‌లో ద్వారా వచ్చే లింకులను ఫాలో అవ్వరాదని మీ బ్యాంక్ అకౌంట్లను హాఫ్ చేసి ఆర్థికంగా నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులు అన్ని వినియోగదారుల హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వారి కుటుంబ సభ్యులకు చుట్టుపక్కల వారికి వారిపై అవగాహన కలిగించాలని కోరారు. డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కల్తీలపై జాగ్రత్తగా ఉండాలని ఒకే బ్రాండ్ కలిగిన రెండు రకాల ఉత్పత్తులు మార్కెట్లో ఉన్నాయని వాటిలో ఏది నాణ్యమైనదో పరిశీలించి జాగ్రత్త పడాలని లేనియెడల మోసపోవుటే కాకుండా ఆరోగ్యం ప్రమాదంలో పడునని తెలియజేశారు. తదుపరి వినియోగదార సంఘాల ప్రెసిడెంట్ అయినా దుర్గాప్రసాద్, క్యాప్ కో జిల్లా ప్రెసిడెంట్ చిట్టిబాబు, సభ్యులు మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై బాధ్యతలపై వివరంగా తెలిపారు. తాము ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కలిగిస్తున్నామని ప్రజల నుంచి ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. విజిలెన్స్ కమిటీ సభ్యులైన బైరాగి మూర్తి, శివ ప్రసాద్ కూడా ప్రసంగించారు. జిల్లా స్థాయిలో జరిగిన ఈ కామర్స్, డిజిటల్ వర్తకశకంలో వినియోగదారు రక్షణ అనే సబ్జెక్టుపై జరిపిన వ్యాసరచనలో బహుమతులు పొందిన వారికి జాయింట్ కలెక్టర్ సర్టిఫికెట్ నగదు బహుమతి, మెమెంటో అందజేశారు.

### రాష్ట్రంలో అమలు జరుగుతున్న అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే
## గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు



పాడేరు,డిసెంబర్23, ప్రభాతవార్త

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తప్ప కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్ వేసుకుంటుందని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం హుకుంపేట మండలం మఠం గ్రామ పాఠశాల వద్ద వికసిత్ భారత్ సంకల్పయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా 5కేజీల బియ్యం, ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు, సికిల్ సెలిమియా వ్యాధి గ్రస్తులకు రూ.10వేలు ప్రతి నెలా ఇస్తుంది కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అని కిసాన్ సమ్మాన్ నిధుల ప్రతీ రైతు రూ.6వేలు ఇస్తున్నామని అదేవిధంగా ప్రధానమంత్రి అవాస్ యోజన ద్వారా ప్రతీ పేదవాని ఇంటి నిర్మాణంకి రూ.1,80,000 నరేంద్రమోదీ ప్రభుత్వం నుంచి ఇస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం 2024 తెలుగు క్యాలెండర్లు 200 మందికి మఠం సర్పంచ్ శాంతకుమారి పంపిణీ చేశారు. వ్యవసాయ డ్రోన్ అందరికీ డ్రోన్ ద్వారా పిచికారీ చెయ్యడం చూపించారు. వికసిత్ భారత్ సిబ్బంది, బీజేపీ సీనియర్ నాయకురాలు కురుసా పార్వతమ్మ, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోపాలపాత్రుడు, బీజేపీ జిల్లా ట్రెజరర్ ఆనంద్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి చినతల్లి, గణేష్, సచివాలయ సిబ్బంది మఠం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన కొర్ర సరస్వతి



హుకుంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త

మండల కేంద్రంలో శనివారం గతంలో హుకుంపేట కాంగ్రెస్ మహిళా మండలి అధ్యక్షురాలుగా పనిచేసిన కొర్ర సరస్వతి జనసేన పార్టీలో చేరారు. వారికి అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి చెట్టి చిరంజీవి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా అరకు ఇంచార్జ్ శెట్టి చిరంజీవి మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు నచ్చి గిరిజన మహిళలు జనసేనలో చేరుతున్నారని వారికి మేము స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం కొర్ర సరస్వతి మాట్లడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీ సరికొత్త నూతన రాజకీయాలకు నాంది పలికిందని, పవన్ కల్యాణ్ పోరాటపటిమ ఎంతో మంది రాజకీయాలకు అతీతంగా ఆకట్టుకుందని, ఇటువంటి స్ఫూర్తితోనే, ఎన్నో ప్రజాపోరాటాలు చేయాలనే ఆలోచనతో పార్టీలో చేరానని ఆమె అన్నారు. అంతేకాకుండా జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కల్యాణ్ ఆశయాలు నచ్చి జనసేనలో చేరానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, 2024లో జనసేన పార్టీని అధికారంలోకి తీసుకురాటానికి నా శాయశక్తుల కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా రూరల్ కార్యనిర్వహణ కమిటీ సభ్యులు పరదాని సురేష్, మండల అధ్యక్షులు బలిజ కోటేశ్వరరావు పడాల్, హుకుంపేట జన సైనికులు రాంబాబు, కొండబాబు, మోహన్, నాగరాజు, మహేష్, లింగన్న, నవీన్, నారాయణమూర్తి, రాంబాబు, దొర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం



చోడవరం, డిసెంబరు 23, ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంతంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 4000 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విరాళాలు అందించారు.

## ఆపదహర క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

చోడవరం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



చోడవరం ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనమిచ్చారు. ఆలయ సిబ్బంది శ్రీవారి సేవకులు ఏర్పాటుచేసిన ఏడు ద్వారముల గుండా పయనించి శ్రీనివాసుని దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుండి స్వామివారికి పంచామృతాభిషేకములు, సుప్రభాత సేవ నిర్వహించారు. స్వామివారికి వివిధ రకముల పూలతో వెంకటేశ్వరస్వామి శ్రీదేవి భూదేవికి ప్రత్యేకంగా పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కందర్ప శంకర్ ఎండోమెంట్ కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ, శ్రీవారి సేవకులు ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు శాంతాచార్యులు, గుంటూరు వాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులందరికీ ప్రసాదాన్ని అమ్మేశారు. అలాగే కేశవ స్వామి వారి ఆలయంలో కూడా ముక్కోటి ఏకాదశి పర్వతల వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఉత్తరద్వారం ద్వారా సామాను దర్శించుకుని తీర్థ ప్రసాదల స్వీకరించారు.

## ఉపమాక క్షేత్రానికి వైకుంఠ శోభ

నక్కపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి (ముక్కోట ఏకాదశి) సందర్భంగా శనివారం ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. గరుడాద్రిపై కల్కి అవతారంలో వెలసినస్వామి వారిని ముక్తి మార్గం (వైకుంఠ ద్వారం) ద్వారా దర్శించుకుని తరించేందుకు భక్తకోటి తరలివచ్చింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 8గం.కు మూలవిరాట్‌కు ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాద్, అర్చకులు సంకర్షణపల్లి కష్టమాచార్యులు, ఆధ్వర్యంలో పంచామృతాలతో తొలి అభిషేకం నిర్వహించారు. అర్చన నిత్యపూజాకార్యక్రమాలు, బాలభోగ నివేదన, పుణ్యాహవచనం, సాత్‌ముర్రై వంటి కార్యక్రమాల అనంతరం సామాన్య భక్తులకు ఉత్తర ద్వారదర్శనం కల్పించారు. ఏడాదికొకమారు ముక్కోటి ఏకాదశి పర్వదినాన స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. రాష్ట్రంలో తిరుపతి, అన్నవరం, సింహాచలం, భద్రాచలం తదితర వైష్ణవ ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి నాడే ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది. ఉపమాకలో మాత్రం నిత్యం ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది. ఆరోశతాబ్దానికి చెందిన ఈ ఆలయంలో తిరుపతి మాదిరిగానే ఇక్కడ కూడా పూజలు జరుగుతుంటాయి. తెల్లవారు జామున మూడుగంటల నుంచే మెట్ల మార్గం ద్వారా గరుడాద్రి పర్వతంపై వెలసిన మూల విరాట్ సన్నిధికి చేరుకున్నారు. బేడా మండపంలో ఉంచే స్వామివారి ఉత్సవ మూర్తులను ఈ ఏడాది బేడామండపం దక్షిణ దిశగా ఉన్న శ్రీవారి పోటు వద్ద ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి ఉత్తర దిక్కువగా స్వామి వారిని రంగనాథునిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. దీంతో భక్తులు గర్భాలయంలో ఉన్న వేణుగోపాల స్వామిని దర్శించుకుని బయటకు వచ్చి వేంకటేశ్వర స్వామివారిని ఉత్తర ముఖంగా దర్శించుకున్నారు. కొండపైకి వెళ్లలేని వారికి స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం కల్పించిన దేవస్థానం వారిని భక్తులు అభినందించారు. ఈనేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్య కలగకుండా భారీ ఏర్పాట్లు చేసింది. ప్రత్యేకంగా క్యూలైన్లు షామియానాలు, సెండాల్ఫ్ ఏర్పాటు చేయడంతో ఎటువంటి ఇబ్బందులు పడకుండా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని టీటీడీప మాజీ చైర్మన్ పప్పల చలపతిరావు, సనపు కార్పోరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ, వైస్ఎంపిపి వీసం నానాజీ, హెటిరో డీజీఎంలు సుబ్బారెడ్డి, పుల్లయ్యరెడ్డి, రాజా రెడ్డి, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. విశ్రాంత తెలుగు పండిట్ డా.వేదాలగాయత్రీదేవి వారిచే తిరుప్పావై ప్రవచనాలు వినిపించారు. సాయంత్రం స్వామి వారిని రంగనాధుని అలంకరణలో పుణ్యకోటి వాహనం, ఉత్సవమూర్తులను రాజాదిరాజు, ఆంజనేయ, హంస, గజ తదితర ఎనిమిది వాహనాల్లో ఉంచి తిరువీధి సేవలు నిర్వహించారు.

## జీకేవీధి ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుక నిర్వహణపై స్పందించిన డిఎంహెచ్ఓ

వార్త ప్రభావం

### ఇద్దరు వైద్యాధికారులకు షోకాజు నోటీసులు జారి



గూడెంకొత్తవీధి, డిసెంబరు 23, ప్రభాతవార్త

జీకేవీధి మండల కేంద్రంలో గల ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుక నిర్వహించడంపై అల్లూరి జిల్లా డిఎంహెచ్ఓ చర్యలు చేపట్టారు. శనివారం వార్తాపత్రికలో ప్రచురితమైన జీకేవీధి ఆసుపత్రిలో అన్యమత ప్రచారం వైద్యుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అనే శీర్షికను స్పందించిన డిఎంహెచ్ఓ ఇద్దరు వైద్యాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలైన టువంటి ఆసుపత్రులలో ఎలాంటి మత సంబంధమైన కార్యక్రమాలు చేపట్టరాదని తమ ఆదేశాలను బేఖాతారు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్‌లకు నివేదిక సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు.

## కారు బోల్తా నలుగురికి గాయాలు



ఎస్.రాయవరం, డిసెంబరు 13, ప్రభాతవార్త

మండలంలోని అడ్డురోడ్డు వద్ద జాతీయరహదారిపై జరిగిన కారు బోల్తా పడిన ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. శనివారం ఉదయం తుని నుండి విశాఖ వైపు వెళుతున్న కారు అడ్డురోడ్డు ఫ్లైఓవర్ దాటుతుండగా అదుపు తప్పి రోడ్డు ప్రక్కన లోయలో బోల్తా పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు మహిళలలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఒక బాలుడికి ఇద్దరు యువకులకు చిన్నపాటి గాయాలతో బైటపడ్డారు. ప్రమాదం చూసిన వెంటనే స్థానికులు క్షతగాత్రులను కారు నుండి బైటకు తీశారు. 108 అంబులెన్స్‌కి ఫోన్ చేయడంతో క్షతగాత్రులను నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనాస్థలిని స్థానిక ఎస్‌పి ప్రసాదరావు పరిశీలించి, క్షతగాత్రుల నుండి సమాచారం సేకరించారు. ఎస్.రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చెరకు రైతుల బకాయిలను వెంటనే చెల్లించాలి
### పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే నిరవధిక నిరాహార దీక్షకు సిద్ధం అని హెచ్చరిక



చోడవరం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి చెరుకు సప్లై చేసిన 24,000 మంది రైతులకు చెల్లించాల్సిన రూ.12 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని జనసేన చోడవరం నియోజకవర్గం ఇన్చార్జి టీవీఎస్ రాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తానని హామీ ఇచ్చిన గ్రాంట్‌ని సెప్టెంబర్ నెలలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఉపముఖ్యమంత్రి శాసనసభ్యులు ధర్మశ్రీ హామీ ఇచ్చినప్పటికీ 90 రోజులు కావస్తున్న వారికి పేమెంట్ చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. రైతుల పక్షాన పలుమార్లు ఫ్యాక్టరీ ఎండిని కలిసి మొరపెట్టుకున్నప్పటికి ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రైతులకు పేమెంట్ జరగ లేదన్నారు. ఈ మేరకు శనివారం పార్టీ నాయకులతో ఎండిని కలిసి రైతులకు బకాయిలు చెల్లించని ఎడల జనసేన పార్టీ రైతుల పక్షాన ప్రత్యక్ష పోరాటానికి దిగుతుందని ఆయన హెచ్చరించారు. ఈనెల 27లోగా పేమెంట్లు చెయ్యకపోతే నిరవధిక నిరాహార దీక్షకు దిగుతామని జనసేన పార్టీ తరఫున స్పష్టం చేశారు ఈ సమావేశంలో నాయకులు గూనూరు సూర్యనారాయణ, కర్రి రమేష్, దాడి వెంకట అప్పారావు, డిఎస్ నాయుడు, తుమ్మపాల రమేష్, బుదిరెడ్ల అరుణ్, గెంజి శంకరరావు, మాలి నాయుడు, ఉదయ్ వంశి పాల్గొన్నారు.

## 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



నర్సీపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీలోని జెడ్పీహెచ్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు మున్సిపల్ వైస్‌చైర్మన్ కోనేటి రామకృష్ణ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేసిందన్నారు. ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ ఎండి భాష, నాయకులు దాడి బుజ్జి, యాదగిరి శేష, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మె బ్యానర్స్‌ను కాల్చివేసిన గుర్తుతెలియని వ్యక్తులు
### జీకేవీధి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన యూనియన్ నాయకులు



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ చేపడుతున్న నిరవధిక సమ్మెకు సంబంధించిన బ్యానర్స్ ప్లకార్డులను బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేసినట్లు అంగన్వాడి యూనియన్ సభ్యులు జీకేవీధి మండల సిఐటియు నాయకులు గడుతూరి సత్యనారాయణ తెలిపారు. ఈ అంశంపై జీకేవీధి పోలీస్ స్టేషన్లో యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. అంగన్వాడీల సమ్మెను భగ్నం చేయడంలో భాగంగానే ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. సమ్మెకు సంబంధించిన జెండాలు రకార్డులు తగలబెట్టిన వారిపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. అంగన్వాడి హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి సోమెల అప్పల నరస, గొర్లె దయా వెంకటి పాల్గొన్నారు.

## యువగళం సభ విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు
### మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



యువగళం సభను విజయవంతం చేసిన వారందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. విజయనగరం జిల్లాలో ఇటీవల చేపట్టిన నారా లోకేష్ యువగళం సభ విజయవంతంకు కారణమైన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తునామన్నారు. ప్రజలందరూ సైకో పరిపాలన పోవాలని, టీడీపీ రావాలని నిర్ణయించుకున్నారన్నారు. రానున్న మూడు నెలలు సమయం ఉందని, దీని కోసం కార్యకర్తలు శ్రమించాలని కోరారు. యువగళం సభలో ప్రజలు చూపించిన అభిమానాన్ని ఓట్ల రూపంలో మార్చాలన్నారు. మరో మూడు నెలలు కష్టపడితే మన ప్రభుత్వం వస్తుందన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి టీడీపీ రావాల్సిన అవశ్యకతను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం మండల అధ్యక్షులు ఆర్వై పాత్రుడు, నాతవరం మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, మాజీ ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

## బీజేపీ జిల్లా అధ్యక్షులు నదుకుదిటి ఈశ్వరరావు డిమాండ్

విజయనగరం అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలను ఏ మాత్రం కనికరించకుండా వారిపై అత్యధిక ఆర్థిక భారం పడే విధంగా ఉంది ఈ ప్రభుత్వం తీరు అని విజయనగరం జిల్లా బిజెపి అధ్యక్షుడు నదుకుదిటి ఈశ్వరరావు తీవ్రంగా దుయ్యబట్టారు. శనివారం స్థానిక కోట జంక్షన్ వద్ద బిజెపి పార్టీ పిలుపు మేరకు పెంచిన విద్యుత్ యూజర్ చార్జీలను, ట్రూఅప్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ కోట నుంచి ప్రారంభమై మూడులాంతర్లు, గంటస్తంభం జంక్షన్ వరకు ర్యాలీ చేస్తూ బిజెపి శ్రేణులు ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాదని, పేదలు, మధ్యతరగతి ప్రజల పాలిట జగన్‌మోసం రెడ్డిగా అభివర్ణించారు. గతంలో అధికారంలోకి రాకముందు నాకు ముఖ్యమంత్రిగా ఒక్క అవకాశం ఇస్తే చాలు కరెంటు చార్జీల భారం తగ్గిస్తానని, పేద రైతులకు ఉచితంగా విద్యుత్ కల్పిస్తానని, 200 యూనిట్లు లోపు వాడిన వారికి ఏ ఇతర చార్జీలు వసూలు చేయకుండా యూనిట్‌కు రెండు రూపాయల ఇస్తానన్న హామీ ఏమైందన్నారు. షెడ్యూల్‌కులాలు, షెడ్యూల్ తెగలవారికి ఉచితంగా విద్యుత్ అందజేస్తామన్న మాట నేటికీ అధికారంలోకి వచ్చి 55 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరలేదన్నారు. అంతేకాకుండా తిరిగి కొత్తగా యూజర్ చార్జీలని, ట్రూ అఫ్ చార్జీలు, కన్స్యూమర్ చార్జీలు కొత్త చార్జీలను సృష్టించి ఆంధ్రప్రదేశ్ ప్రజల నడ్డివిరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి శ్రేణులు పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిచో బిజెపి పెద్దఎత్తున ఆందోళన మరింత ఆందోళన చేస్తామన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, రాష్ట్ర క్యావర్గ సభ్యులు కుసుమంచి సుబ్బారావు, జిల్లా అధికార ప్రతినిధి భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శులు బొబ్బిలి శ్రీను, రాజేష్‌వర్మ, ఇమంది సుదీర్ పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాలస్వామిని దర్శించుకున్న జెడ్పీచైర్మన్ దంపతులు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్నంరాజుపేట గ్రామంలో ఉన్న వేణుగోపాల స్వామి ఆలయంను కుటుంబ సమేతంగా విజయనగరం జిల్లా పరిషత్ మజ్జి శ్రీనివాసరావు దంపతులు దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని వేణుగోపాలస్వామి ఆలయం ఉత్తరద్వారం దాటినట్లయితే ఎంతో ముక్తి, మోక్షం కలుగుతాయని ప్రగాఢ నమ్మకం. అందువల్ల తన సతీమణి మజ్జి పుష్పాంజలి, కుటుంబీకులు పాల్గొని ఉత్తర ద్వారం ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ పురోహితులు, వేదమంత్రాలతో చిన్నశ్రీను కుటుంబీకులకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విజయనగరం పట్టణంలో ఉన్న జగన్నాథస్వామి ఆలయాన్ని కూడా కుటుంబ సమేతంగా ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ : ఇల్తామస్

విజయనగరం అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త



చలిరోజురోజుకు తీవ్రతరం దాల్చుతుంది, ఈ నేపథ్యంలో రోడ్లుకిరువైపులా ఎటువంటి సహాయ సహకారాలు లేక నిద్రిస్తున్న కడు పేదలకు విజయనగరం యూత్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిరాశ్రయులు, అభాగ్యులు, అనాథలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యూత్‌పౌండేషన్ అధ్యక్షుడు ఇల్తామస్ మాట్లాడుతూ తన సంపాదించిన సంపదనలో కొంతమేరకు సమాజ అభివృద్ధికి ఇలాంటి వారికి సహాయం చేస్తే భగవంతుడు మనకి సహాయం చేస్తాడని నమ్మకంతో ఇలాంటి సేవాకార్యక్రమాలు మాసంస్థ ద్వారా చేస్తున్నామన్నారు. భగవంతుడు మా సంస్థకు సహాయ సహకారాలు అందజేస్తే ఇంకెనో ్న సమాజహిత కార్యక్రమాలు చేపడతామన్నారు. జిల్లా మొత్తంగా తిరిగి వందమందికి పైగా అనాథులకు దుప్పట్లను అందజేశామన్నారు .ఈ కార్యక్రమంలో అశోక్, రాయల్ క్యాప్ శరత్, రాము, రఘులు పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

శృంగవరపుకోట, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలంలోని వైష్ణవ ఆలయాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. భర్తాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి వేలాది సంఖ్యలో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతం నుంచి భక్తులు బారులు తీరారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుడు ఆలయం వద్ద భక్తుల కోసం అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది స్వామివారిని దర్శించుకునేందుకు మండల నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అలాగే ఎస్.కోట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి కూడా భక్తులు పోటెత్తారు. మొత్తం మీద వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవ ఆలయాలు భక్తులతో కళకళలాడాయి.

# ముఖ్యమంత్రికి అంగన్వాడీల పోస్టు కార్డు విన్నపం

గజపతినగరం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



అంగన్వాడీలు తమ నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం పోస్టుకార్డు ఉద్యమం ద్వారా తమ నిరసన తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకో వాలని, న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి పోస్టు కార్డు ద్వారా తమ ఆవేదనను విన్నవించుకున్నారు. ముఖ్యమంత్రి మంచి మనసుతో తమ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు అధ్యక్షుడు సుభాషిని, కార్యదర్శి జ్యోతి నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో రమణరమ్మ, సన్యాసమ్మ, లక్ష్మి నారాయణమ్మ, ఈశ్వరమ్మ, వాణి, ముత్యాలమ్మ, మినీ అంగన్వాడీ నాయకులు వై.సింహచలం, ఎస్.రామలక్ష్మి, హెల్పర్స్ నాయకులు ఉషారాణి, దుర్గ పాల్గొన్నారు.

# చివర వరకు లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న రంజిత్

కురుపాం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



కేసులకు భయపడకుండా ధైర్యంగా లోకేష్ పాదయాత్రలో మొదటి నుంచి చివరి వరకు తొలి యువత అధికార ప్రతినిధి కురుపాం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్ పాదయాత్రలో పాల్గొన్నారు. శనివారం ఆయన కురుపాం వచ్చిన సందర్భంగా మాట్లాడుతూ పాదయాత్రలో ఎన్నో కష్టాలను చవిచూశామని అయినప్పటికీ నారా లోకేష్ వెంట పాదయాత్రలో పాల్గొన్నామన్నారు. తనకు అధికార పార్టీ నాయకులు అనేక కేసులు పెట్టి బెదిరించి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో నిరిరామంగా పాల్గొన్నారు. పాదయాత్రలో నారా లోకేష్ అప్పగించిన బాధ్యతను పూర్తి చేశారు. నారా లోకేష్‌ను మహిళలు కలవడానికి వారి సమస్యలు తెలపడానికి కార్యక్రమానికి తనకు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేశారు. 226 రోజులు 3132 కిలోమీటర్లు సాగిన యువగళం పాదయాత్రలో రంజిత్ చురుకుగా పాల్గొన్నారు. రంజిత్ కుమార్‌ను నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా కురుపాం నియోకజవర్గంలో తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి కోలా రంజిత్ విశేష కృషి చేస్తున్నారు. కేంద్ర మాజీమంత్రి వైరిచర్ల కిశోర్ చంద్రసూర్యనారాయణదేవ్, మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు కురపాం నియోజకవర్గం తెలుగుదేశంపారీ ఇన్‌చార్జి టి.జగదీశ్వరి సహాయ సహకారాలతో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. మాజీ తెలుగుదేశం మండల కన్వీనర్ కోల చిరంజీవి తనయుడుగా రంజిత్ కుమారు మంచి పేరు ఉంది. తనకు ఎంతో అనుభవం కలిగిందన్నారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని ఆయన అన్నారు. యువగళం పాదయాత్రలో తనను బాగస్వామ్యం చేసినందుకు యువ గళం నిర్వాహకులు కిలారు రాజేష్, అనిమీ రవి నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పోర్ట్ సిటీ పాఠశాలలో లర్నింగ్ ఫెస్ -2023

విజయనగరం అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త



పోర్ట్‌సిటీ పాఠశాలలో రామానుజం పుట్టిన రోజు సందర్భంగా లర్నింగ్ ఫెస్ట్ -2023 అంగరంగ వైభవంగా జరిగింది. సుమారు వెయ్యి ప్రాజెక్టులను వారం రోజుల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి సృజనాత్మకతతో ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. గణితం, సైన్స్‌కు సంబంధించిన ప్రాజెక్టులను మారతమే కాకుండా తెలుగు, హిందీ, ఇంగ్లీషు, సోషల్, కంప్యూటర్ వ్యాయామ విద్య,ఆర్ట్స్, డ్యాన్స్, సంగీతం తదితర విషయాలపై విద్యార్థులు ఉపాధ్యాయులుగాను తల్లిదండ్రులు విద్యార్థులుగాను తమ పాత్రను పోషించారు. విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన ప్రాజెక్టులను చూసి అందరూ ఆకర్షితులయ్యారు. పోర్ట్‌సిటీ పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు మాట్లాడుతూ ఇటువంటి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని విద్యార్థుల విద్యావ్యాప్తికి బాగా దోహదపడతాయన్నారు. ఇటువంటి ప్రాజెక్టులు ప్రదర్శించడం వల్ల విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, బాధ్యత ఒకరినొకరు గౌరవించుకోవడం, విద్యార్థుల్లో అలవాడుతుందన్నారు. ఈ లర్నింగ్ ఫెస్ట్‌లో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ రోహినాఖాన్, డైరెక్టర్లు, మధు, అశోక్, నీలిమ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఎంవిజిఆర్ సివిల్ డిపార్ట్‌మెంటులో డెవలప్‌మెంటు ప్రోగ్రాం

విజయనగరం అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ప్రస్తుత పద్ధతులు, భవిష్యత్ ట్రెండ్స్‌పై ఎఐసిటిఈ చే స్పాన్సర్ చేయబడిన ఆరు రోజుల అటల్ ఫ్యాకల్టీ డెవలప్ పొగ్రాం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దాసం కిశోర్‌కుమార్ హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి దాసం మల్టీ డిస్పెనరీ టీముల మధ్య మెరుగైన సహకారం ద్వారా ప్రాజెక్టు నిర్వహణను మార్చడంలో బిమ్ సాఫ్ట్‌వేర్ కీలకపాత్రను నొక్కి వక్కానించారు. డిజైన్, విశ్లేషణ సామర్థ్యాన్ని చెబుతూ కుమార్ వివరణాత్మక త్రీడి నమూనాలను సృష్టించడం విజువైన్స్ మెరుగు పరచడం, సమాచారంతో కూడిన నిర్ణయం సాఫ్ట్‌వేర్ సామర్థ్యాన్ని హైలెట్ చేశారు. ఎఫ్‌డిపి భాగంలో విశాఖపట్నంలోని హెచ్‌పిసెల్‌కు చెందిన గ్రీన్ బిల్డింగ్‌లో పారిశ్రామిక సందర్శన నిర్వహించారు. ఈ వాలీడెక్టరీ ఫంక్షన్‌లో పాల్గొన్నవారందరికీ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి.మార్కొండేయ రాజు, కో ఆర్డినేటర్ డాక్టర మురళీసాగర్ వర్మ, కన్వీనర్, హెచ్ఒడి, సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, పిజి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి

గరుగుబిల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేవదాయ -ధర్మదాయశాఖ శ్రీ వెంకటేశ్వర, శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో భక్తులకు ఉత్తర (వైకుంఠ) ద్వార దర్శనం కల్పించారు. ఈ ఉత్తర ద్వార దర్శనానికి అత్యధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దర్శనానికి కూడా భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు వి.ఇ. అప్పలచార్యులు వారి ఆధ్వర్యంలో రామాలయం నుంచి శ్రీ ఆంజనేయస్వామి, ఉత్స వ విగ్రహాలు పల్లకి సేవ అత్యం:త వైభవంగా మేళ తాళాలతో, కోలాటం ఆటలతో ముందుకు సాగింది. ఈ పల్లకి సేవ నందు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఉత్తర వైకుంఠ ద్వారా దర్శనానికి భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామి దర్శనం చేసుకున్నారు. తరువాత భక్తులకు దాతాలు శ్రీ బగ్గం మని భూషణ్ లక్ష్మి దంపతులు పార్వతీపురం వారి సహకారంతో ఉచిత ప్రసాదం పులిహోరా వితరణ జరిగింది. ఉదయం దేవాలయంలో దాతలు శ్రీ పొడుగు సంజీవరావు, కల్యాణి దంపతులు చింతలబెలగాం వారి సహకారంతో శ్రీ స్వామి వార్లకు అమ్మవార్లకు అలంకరణ నిమత్తం పూలదండలు సమర్పించారు. దర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా వెంకేటేశ్వర కోలాటం బృందం - తోటపల్లి, రెండు దుర్గాదేవి కోలాటం బృందం కిచ్చాడ గ్రామం వారి శ్రీ స్వామి వారి సన్నిధిలో కోలాటం ప్రదర్శించారు. ఈ ప్రత్యేకరోజు నాడు శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారు ఇంద్రకీలాద్రి విజయవాడ దర్మ ప్రచార రథం తోటపలి శ్రీస్వామి వారి దేవస్థానంనకు వచ్చినంది. ఆలయ అధికారులు, దర్మకర్తల మండలి సభ్యుడు అమ్మవారి దర్మ ప్రచార రథమునకు ఘనస్వాగతం పలికారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్మ ప్రచార రథం దర్శించుకున్నారు. ఈ రోజు స్వామి వారి దర్శనానికి విజయనగరం జిల్లా డిస్ట్రి కోర్టు జడ్జి, పార్వతీపురం మన్యం జిల్లా అడిషనల్ ఎస్పీ దిలిప్‌క విచ్చేసి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి వారు ఆలయ చైర్మన్, దర్మకర్తల మంలి సభ్యులు స్వాగతం పలికి స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఈ రోజు తిరుమల తిరుపతి దేవస్థానాలు, హిందూ దర్మ ప్రచార పరిషత్ విజయనగరం శాఖ వారి ఆధ్వర్యంలో దేవస్థానం నందు గీతా జయంతి ఉత్స వాలు సదర్భంఆ నిర్వమించారు. శ్రీ మద్భగవద్గీత కార్యక్రమం ఈ నెల 6వ తేదీ నుంచి నిర్వహించి ఈ రోజుతో ముగిసింది. స్వామి వారి దర్శనానికి విచ్చే ఇన భక్తులకు అన్నదానం క్యాక్రమం ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జ్యోతి దంపతులచే నిర్వమించారు. గరుగుబిల్లి మండలం స్టేషన్ ఆఫీసర్ అమ్మన్‌రావు, సిబ్బంది సహకారంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో రామాలయం నందు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.వి. సూర్యనారాయణ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాలు ఆలయ దర్మకర్తల మంలి చైర్మన్ మర్రాపు సత్యనారాయణ, దర్మకర్తల మండలి సభ్యుడు గౌరీశంకర్ పాత్రో, గండేటి సింహచలం,, కుసుమూరు సాగర్, బుద్దేపు ఇందుమతి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంఆ పునర్నిర్మాణంలో ఉన్న దేవస్థానానికి ధ్వజస్తంభం నిర్మాణం నిమిత్తం అవసరమైన సోమితి చెట్టును దేవస్థానానికి తీసుకొచ్చారు. ఈ క్యాక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి, చైర్మన్ దర్మకర్తల మండలి సభ్యుడు వారితో పాటు టిటిడిఎస్‌టి సభ్యుడు ద్వారపురెడ్డి ధనుంజయనాయుడు, పారినాయుడు, జి.శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో క్రిస్మస్ వేడుకలు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా ఈ నెల 25 సోమవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించే విషయం తెలిసిందే. అయితే ముందుగా సెమీ క్రిస్మస్ నిర్వహించడమన్నది సంప్రదాయంగా కొనసాగుతున్న విషయం. ఈ సందర్భంగా విజయనగరం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో ఉద్యోగులు సెమీ క్రిస్మస్‌ను ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరై ఉద్యోగులందరికీ యేసుక్రీస్తు ఆశీర్వదాలు ఉండాలని సంవత్స రాంతరం ఆయురోగ్య ఆయుశ్వర్యాలు అందజేయాలని మనసారా కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఏర్పాటు చేసిన కేకు కట్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రాజకుమార్, దత్తిరాజేరు జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, జిల్లాపరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్థానిక కంటోన్మెంట్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన

విజయనగరం అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త



విద్య, వైజ్ఞానిక ప్రదర్శనల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించవచ్చని అందుకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలో ఉన్న కంటోన్మెంట్ సెయింట్‌ఆన్స్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి 2023-24 వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నగరపాలక పాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, డీఈఓ లింగేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారన్నారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు బైజూస్ కంటెంట్ కలిగిన ట్యాబ్‌లను జిల్లా వ్యాప్తంగా అందజేయడం జరిగిందన్నారు. ఈ విద్యావిధానం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందించి రాష్ట్రాన్ని విద్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నదే సీఎం లక్ష్యమని ఆయన తెలిపారు. దీనికి ఉపాధ్యాయులంతా సహకరించి విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని అందుకు దగ్గ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

25 Glorious years

వార్త

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : బలగరాధ

సాలూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త



వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా డైరెక్టర బలగ రాధ అన్నారు. సాలూరు పట్టణంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద శనివారం జాతీయ వినియోగదారుల దినోత్స వంను పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రాధ మాట్లాడుతూ మార్కెట్లో ఎన్నో రకాల మోసపూరితమైన వస్తువులు అమ్మకాలు జరుగుతున్నాయి. కాబట్టి కొనుగోలు చేసేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి, కొనగోలు చేయాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల యాజమాన్యం కన్స్యూమర్ జిల్లా డైరెక్టర బలగ రాధకు పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఎన్.సి.ఎస్ పి.వో డాక్టర్ కె.చిరంజీవులు, ఎన్.ఎస్‌వెస్ పిఓఎటిఎస్ ఎ.నాయుడు, ఎ.రాంబాబు కామర్స్ విభాగం శ్రీనివాసరావు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమం విజయవంతానికి కృషి

వేపాడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతానికి అధికారులంతా కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ కోరారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నిర్వహించిన జరగన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. జగనన్న గృహ లబ్దిదారులను చైతన్యపరచి నిర్మాణాలను వేగవంతం చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పట్నాయక్, పలుశాఖాధికారులు పాల్గొన్నారు.

# ఓపిక పట్టండి త్వరలో అధికారం మనదే : మాజీ ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ఓపిక పట్టండి త్వరలో టీడీపీ, జనసేన పార్టీ అధికారంలోకి వస్తుందని ఎస్.కోట టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. శనివారం ఎస్.కోటలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీల మైత్రితో భారీ విజయం ఖాయమని తెలిపారు. ఇటీవల జరిగిన లోకేష్‌బాబు యువగళం ముగింపు సభతో ఇప్పటికే వైసిపి ప్రభుత్వానికి ముచ్చెమటలు పడుతున్నాయని తెలిపారు. యువగళం సభకు వస్తున్న టీడీపీ, నసేన శ్రేణులను అడ్డుకోవడానికి వైసిపి ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించిందని అయినప్పటికీ లక్షల సంఖ్యలో సభకు హాజరయ్యారని అది చూసి వైసిపి నేతలకు నిద్ర పట్టడం లేదని ఆమె తెలిపారు. వైసిపి అవినీతి, ఆరాచక పరిపాలనను ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికలే వైసిపికి చివరి ఎన్నికలని తెలిపారు. అలాగే ఓటరు జాబితాను పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యువగళం ముగింపు సభకు వచ్చిన నియోజకవర్గ టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, తెలుగు మహిళలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ భర్తాపురం గ్రామంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, నాయకులు కె.మల్లేశ్వరరావు, బీశెట్టి అరుణ, శ్రీనివాసు, సి.హెచ్.కిరణ్, ఎ.చెల్లయ్య పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి

కురుపాం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని భారతీయ జనతాపార్టీ ఉపాధ్యక్షుడు కురుపాం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్ అన్నారు. శనివారం కురుపాం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బిజెపి పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు దర్నా కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నవరత్నాలు పేరిట అనేక హామీలు ఇచ్చారని వాటిలో చాలా వరకు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతు వెన్నముక ఉన్న ఈ రాష్ట్రంలో రైతులు విద్యుత్ సరఫరాలో హామీ గాల్లో కలిపారని ఆయన అన్నారు. సామాన్యుని నడ్డి విరిచారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నడుకూరు ధూళికేశ్వరరావు, ఆగూరు వైకుంఠరావు, గండి మురళి, తిరుపతిరావు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిగ్రీలతో సరిపెట్టుకోవద్దు నిరంతరం విజ్ఞానంతో ఎదగాలి

నెల్లిమర్ల, డిసెంబర్ 23, ప్రభాతవార్త



విద్యార్థులు డిగ్రీ పట్టా అందుకోవడంతోనే సరిపెట్టుకోకుండా నిరంతరం విజ్ఞానంతో పైకి ఎదగాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయం మూడో స్నాతకోత్స వంవేడుకల సందర్భంగా శనివారం ఇక్కడ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత సవాళ్లను ఎదుర్కొనే విధంగా వారిని తీర్చిదిద్దుతున్నామన్నారు. అందుకు అనుగుణంగా కోర్సు లను రూపొందించడం, పరిశోధన కేంద్రాలు ఏర్పాటు, ఆవిష్కరణల దిశగా పయనించడానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించామన్నారు. ప్రతి విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి దిశగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020 ప్రవేశ పెట్టిన ముందర నుంచే ఇక్కడ ఆ విధానాన్ని అమలు చేస్తోన్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న లార్సె న్ అండ్ టోబ్రో ఇన్ఫటిక్ చీఫ్ సస్టయినబిలిటీ ఆఫీసర్ పనీష్‌రావు మాట్లాడుతూ తనకు గౌరవ డాక్టరేట్ అందించడం ఆనందదాయకంగా ఉందన్నారు. విశ్వవిద్యాలయం అన్ని రంఆలలో ముందుడుగులో ఉందన్నారు. తన అనుభవాలను పంచుకున్నారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డి.ఎస్‌రావు మాట్లాడుతూ 2017 నుంచి ఎపి క్యాంపెస్‌లో కోర్సు లు నిర్వహిస్తోన్నామని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా వారిని తీర్చిదిద్దుతున్నామన్నారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కిశోర్ మహంతి మాట్లాడుతూ ఇప్పటి వరకు విశ్వవిద్యాలయంలో అమలు చేస్తోన్న కోర్సు లు వాటి ప్రగతిపై వివరించారు. నేడు పణీష్‌రావుకు గౌరవ డాక్టరేట్‌ను 140 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేస్తోన్నామన్నారు. అలాగే 12 మంది విద్యార్థులకు బంగారు పతకాలను అందజేస్తోన్నామని వివరించారు. అనంతరం విశ్వవిద్యాలయం అధ్యక్షుడు ప్రొఫెసర్ ముక్తి కాంత్ మిశ్రా, ఇతర అతిథులు చేతుల మీదుగా బంగారు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, ఒడిశా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ సుప్రియ పట్నాయక్, రిజిస్ట్రార్ అనితా పాత్రా, డిన్ ప్రొఫెఽసర్ రమణరావు, డీన్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్ ఆచార్యులు, డీన్ డాక్టర సన్నీడయోల్, డీన్ ప్రొఫెసర్ మురళి, డాక్టర్ పుష్పలత తదితర అద్యాపక సిబ్బంది, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్.ఎస్.వర్మ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అత్తారింట్లో పండుగ సంబరాలు



క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లు దేశవ్యాప్తంగా ముమ్మురం అవుతున్న సంగతి తెలిసిందే.. ఇదిలా ఉండగా, అమెరికా కోడలు అయిన ప్రముఖ నటి ప్రియాంక చోప్రా తన అత్తారింట క్రిస్మస్ సంబరాల్లో ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ప్రియాంక చోప్రా, నిక్ జోనాస్ తన సన్నిహిత మిత్రులతో కలిసి హాలిడే డిన్నర్‌ను ఆస్వాదిస్తున్నారు. ఈ వారం అంతా కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఎంతో సంతోషంగా గడిపారు. అంతేకాదు ఒక ఆకట్టుకునే స్నాప్ షాట్‌లో ప్రియాంక చోప్రా, భర్త నిక్ జోనాస్ ఒడిలో కూర్చున్న ఫొటో అభిమానులను ఆకట్టుకుంటోంది.




## 'కన్నప్ప' తొలి షెడ్యూల్ కంప్లీట్



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టుగా రాబోతున్న చిత్రం కన్నప్ప.. జాతీయస్థాయిలో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. కన్నప్ప పోస్టర్‌తో ఆ అంచనాలు మరింతగా పెరిగాయి.. ఇది వరకు ఎన్నడూ చూడని ఓ దృశ్యకావ్యంగా కన్నప్ప మూవీని తెరకెక్కిస్తున్నారు.. న్యూజిలాండ్‌లో 90 రోజుల పాటు నిర్విరామంగా సాగిన తొలి షెడ్యూల్ ముగిసిందని కన్నప్ప యూనిట్ తెలిపింది.. న్యూజిలాండ్‌న, థాయ్ లాండ్, ఇండియాకు చెందిన అత్యంత ప్రతిభావంతులైన 600 మంది ఆర్టిస్టులు, టెక్నీషియన్లతో ఈ తొలి షెడ్యూల్‌ను పూర్తిచేశామని మేకర్స్ తెలిపారు. న్యూజి లాండ్‌లోని అందమైన ప్రదేశాల్లో తొలి షెడ్యూల్ కంప్లీట్ చేసిన యూనిట్ ఇపుడు ఇండియాకు తిరిగి రాబోతోంది.. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. మోహన్‌బాబు, మోహన్‌లాల్, శివరాజ్ కుమార్, ప్రభాస్ వంటి స్టార్ నటులు నటిస్తున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈచిత్రాన్ని దాదాపు 80శాతం న్యూజిలాండ్ లో షూట్ చేయనున్నారు. ఈసందర్భంగా మోహన్‌బాబు తన సోషల్‌మీడియా ఖాతాలో ట్వీట్ చేశారు. న్యూజిలాండ్ లో 600 మంది హాలీవుడ్, భారత్‌లోని అతిరథ మహారథులైన నటీనటులతో, థాయ్‌లాండ్, న్యూజిలాండ్ సాంకేతిక నిపుణులతో విష్ణు మంచు హీరోగా నిర్మిస్తున్న చిత్రం కన్నప్ప అని అన్నారు. 90 రోజుల మొదటి షెడ్యూల్ న్యూజిలాండ్ లోని అద్భుతమైన లొకేషన్స్‌లో ఆ పరమేశ్వరుడు, షిర్డీసాయినాథుని ఆశీస్సులతో అనుకున్నది అనుకున్నట్టుగా దిగ్విజయంగా షూటింగ్ పూర్తిచేసుకుని భారతదేశానికి తిరిగివస్తున్నామని తెలిపారు. ఈచిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై విష్ణు మంచు నిర్మిస్తున్నారు.

**నందమూరి కళ్యాణ్‌రామ్ తాజా చిత్రం డెవిల్.. సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ హీరోయిన్లు.. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక,నిర్మాతగా రూపొందిస్తున్నారు. డిసెంబర్ 29న ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

డెవిల్ విషయంలో సంగీతం,నేపథ్య సంగీతానికి ఈ స్థాయిలో స్పందన వస్తుందని అనుకోలేదు... అందరికీ నచ్చుతుందని అనుకున్నాం. కానీ ఈ రేంజ్‌లో ప్రశంసలు వస్తాయని అనుకోలేదు.. అందరూ ఫోన్లు చేసి ప్రశంసిస్తున్నారు. అర్జున్‌రెడ్డి తర్వాత నన్ను బ్యాగ్రౌండ్ స్పెషలిస్ట్ చేశారు.. కానీ నాకు పాటలకు సంగీతం ఇవ్వటమే తెలుసు. అదే నాకు ఇష్టం... నాకు ఇపుడు ఆర్‌ఆర్ మ్యూజిక్ ఇలా అన్నింట్లో ఆఫర్లు వస్తున్నాయి..

## సహజంగా ఉండాలనే అలా చేశాం..!



డెవిల్ వరకు చాలా విదేశీ సంప్రదాయ వాయిద్యాలు వాడాం.. నాచురల్‌గా ఉండాలనే అలా ప్రయత్నించాం... ఇపుడు అది అందరికీ నచ్చేసింది.. 1940 నేపథ్యం కాబట్టి బాగానే రీసెర్చ్ చేయాల్సి వచ్చింది.. యానిమల్ ఇప్పటి తరం మూవీ.. డెవిల్ కోసం నాటి కాలానికి వెళ్ళాల్సి వచ్చింది.. యానిమల్‌కు పనిచేసి డెవిల్ కోసం రావటంతో ముందు రెండు మూడు రోజులు అడ్జస్ట్ కాలేకపోయాను.. ఆ తర్వాత డెవిల్ ప్రపంచంలోకి వచ్చేశాను. ఈచిత్రంలో కళ్యాణ్‌రామ్‌గారి నట విశ్వరూపాన్ని చూస్తారు.. బింబిసరాను మించేలా ఉంటుంది. సంయుక్తమీనన్ అద్భుతంగా నటించారు.. అభిషేక్ నామాగారు నన్ను చాలా నమ్మారు.. కాస్త లేట్ అయినా పర్లేదు నా కోసం వాళ్లు వెయిట్‌చేశారు... ఆయన తలచుకుంటే ఎవరితోనైనా మ్యూజిక్ చేయించుకునేవారు..కానీ ఆయన నా మీదున్న నమ్మకతో ఆగారు.. నాకు చాలా సపోర్ట్‌గా నిలిచారు.. ఈచిత్రానికి జాతీయస్థాయిలో అవార్డులు కూడ వస్తాయేమో.. డెవిల్ చిత్రానికి కెమెరామెన్ సౌందర రాజన్ ప్రాణం పెట్టారు. అద్భుతమైన విజువల్స్ అందించారు. వాటికి తగ్గట్టుగానే ఆర్‌ఆర్ ఉంటుంది..మేంఎంత చేసినా విజువల్స్ లేకపోతే ఆ ప్రభావం కన్పించదు..డెవిల్‌లైన్‌నుఅభిషేక్‌గారే చెప్పారు.. ముందునుంచి ఆయనే ఇన్వాల్వ్ అయ్యారు.. మ్యూజిక్ సిట్టింగ్స్ లోనూ ఆయనే ఉన్నారు. నిర్మాతగా ఆయన గురించి అందరికీ తెలుసు..ఇపుడు దర్శకుడిగా ఆయన టాలెంట్ అందరూ చూస్తారు.. సందీప్ వంగాతో ఎలా సింక్ అయ్యానో. అభిషేక్‌గారితోనూ అలాగే సింక్ అయ్యాను. ఆయనకు మ్యూజిక్ మీద చాలా పట్టుంది.

## హాలిడే సీజన్‌లో ఫస్ట్‌చాయిస్‌గా...



షారూక్‌ఖాన్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రాజ్‌కుమారి హిరాని కలయికలో రూపొందిన భారీ చిత్రం డంకీ... క్రిస్మస్ కానుకగా ఈచిత్రం డిసెంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తు విడుదలైన సంగతి తెలి సిందే.. తొలి ఆట నుంచి పాజి టివ్ టాక్‌తో ప్రేక్షకుల హృద యాలను డంకీ చిత్రం గెలుచు కుంది.. ఎలాంటి యాక్షన్ సన్నివేశాలు లేకుండా ఫీల్‌గుడ్ ఎంటర్ టైనింగ్‌గా, ఎమోష నల్ కంటెంట్‌తో రూపొందింది.. ఈచిత్రం తొలిరోజు కంటే శుక్ర,శనివారాల్లో అత్యద్భు తమైన స్పందన రాబట్టుకుం టుందని మేకర్స్ తెలిపారు. ఈ రెండు రోజుల్లో సినిమాకు 40 నుంచి 50శాతం బుకింగ్స్ పెరగటమే అని అన్నారు.. అందుకు కారణం స్ట్రాంగ్ మౌత్‌టాక్, ఫీల్‌గుడ్ కంటెంట్‌కారణంగా ఈ హాలిడే సీజన్‌లో ప్రేక్షకులందరూ తమ కుటుంబాలతో కలిసి చూడటానికి డంకీనే మొదటి చాయిస్‌గా ఎంపిక చేసు కుంటున్నారని మేకర్స్ తెలిపారు.

## 'రోటి కపడా రొమాన్స్'

యూత్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ సంస్థ లక్కీ మీడియా అధినేత బెక్కం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్.. హర్ష నర్రా, సందీప్ సరరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు... ఈచిత్రానికి విక్రమ్‌రెడ్డి దర్శకుడు. శనివారం ఫస్ట్‌డౌన్ పేరిట పబ్లిసిటీ వీడియోను విడుదల చేశారు..దీన్ని చూస్తుంటే ఇదొక వైవిధ్యమైన కథాంశంతో



యూత్‌కు ఇది మంచి కిక్‌ఇచ్చేలా ఉంటుందని తెలుస్తోంది. దర్శకుడు మాట్లాడుతూ, ఇది నలుగురుస్నేహితుల మధ్యకథ అని,, వారి స్నేహం, ప్రేమ, వారి లైఫ్ జర్నీ ఈచిత్రంలో చూపిస్తున్నామని తెలిపారు.




## 'స్రవంతి'



ప్రేక్షకులకు నచ్చేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమైన మెగా డైలీ సీరియల్ 'స్రవంతి'.. డిసెంబర్ 25న సోమవారం రాత్రి జెమినిలో ప్రసారం కానుంది.. గతంలో చి.ల.సౌ స్రవంతి అత్యంత ప్రేక్షకారణ పొందిన సీరియల్‌గా నిలిచిందనే విషయం తెలిసిందే. పగ, ప్రతీకారాలతో రగిలిపోతున్న రిషి అమెరికా నుంచి ఇండియాకు వచ్చి స్రవంతికి తన ప్రేమతో దగ్గరై పెళ్లిచేసుకుని స్రవంతిని తన బందీగా తీసుకెళ్తాడు. ఇలా బందీ అయిన బంధ్ ఎలా కొనసాగుతుందనే కథాంశంతో నిర్మితమైన స్రవంతి సీరియల్‌లో భరణి, మీనా,నందకిశోర్, మౌని, తదితరులు నటించారు.ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొంటుందని జెమిని ఆశాభావం వ్యక్తం చేసింది.

## యుకెలో అడ్వాన్స్ బుకింగ్స్ ...

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజా చిత్రం 'గుంటూరు కారం'... జనవరి 12న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుందనే సంగతి తెలిసిందే.. త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్నారు. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో రమ్యకృష్ణ, జగపతిబాబు, ప్రకాష్‌రాజ్, సునీల్, బ్రహ్మానందం కీలకపాత్రల్లో నటిస్తున్నారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి యుకె టికెట్ బుకింగ్స్ ఓపెన్‌చేయగా హాట్‌కేకుల్లో అమ్ముడ వుతున్నాయని మేకర్స్ సమాచారం.. మొదటి 24 గంటల్లో 1000కి పైగా టిక్కెట్లు అమ్ముడుపోవటం విశేషమే.. ఇప్పటికే 3,600కుపైగా టికెట్లు అమ్మకం జరిగి 2900 పౌండ్స్‌ను సొంతం చేసుకుంది.. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జనవరి 12న ఈచిత్రం విడుదల కానుంది.



## 'గేమ్ ఛేంజర్' విశేషాలు

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, కియారా అద్వానీ హీరోయిన్‌గా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం గేమ్ ఛేంజర్... బిగ్గెస్ట్ పొలిటికల్ యాక్షన్‌డ్రామాగా రూపొందు తోంది.. ఈచిత్రంపై అంచనాలు భారీగా నెలకొన్నాయి.ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమాచారం తెలిసింది... తాజాగా




నిర్మాత దిల్‌రాజు ఈచిత్రం రిలీజ్ టైం గురించి ఓపెన్ అయ్యా రు. ఆయన మాటల ప్రకారం వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో రిలీజ్ కానుందని తెలుస్తోంది.. దీంతో ఈ మాసివ్ ప్రాజెక్టు అప్పటికి రాబోతుందని తెలుస్తోంది.. అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

## ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' నుంచి సెకండ్ సింగిల్...

జాతీయ అవార్డు గ్రహీత, సూపర్‌స్టార్ ధనుష్ తాజా చిత్రం కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం ధనుష్ కెరీర్‌ఓలనే అత్యంత భారీ బడ్జెట్‌మూవీ... ఇప్పటికే విడుదలైన టీజర్ నేషనల్‌వైడ్‌గా ట్రెండ్ అయ్యింది.. ఫస్ట్‌సింగిల్ కిల్లర్ క్లిర్.. పాటకు మంచి స్పందన వచ్చింది.. శనివారం మేకర్స్ సెకండ్ సింగిల్ ' క్రీనీ డలే..' పాటను విడుదల చేశారు.. స్టార్ కంపోజర్ జివి ప్రకాష్ ఈపాటకోసం హార్ట్ టచింగ్ నెంబర్‌ను స్కోర్‌చేశారు. రాకేందుమౌళి రాసిన లిరిక్స్ ఆకట్టుకున్నాయి.. జావేద్ ఆలీ ఆలపించారు... ధనుష్, ప్రియాకం అరుళ్‌మోహన్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. 1930-40 బ్యాక్‌డ్రాప్‌లో హ్యూజ్ బడ్జెట్‌తో ఈచిత్రం రూపొందుతోంది.. డాక్టర్ శివరాజ్‌కుమార్, సందీప్ కిషన్ నటిస్తునానన‌రు. పీరియడ్ ఫిల్మ్‌లో ప్రియాకం అరుళ్‌మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. టిజీ త్యాగ రాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జి.శరవణన్ సాయి సిద్ధార్థ సహనిర్మాతలు.. ఈచిత్రం వచ్చే ఏడాది సంక్రాంతికి తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.



## జోష్ సౌత్ ఇండియన్ నంది అవార్డులు

జోష్ సౌత్ ఇండియన్ నంది అవార్డుల పోస్టర్ లాంచ్‌ను తెలం గాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం తన నివాసంలో ఆవిష్కరించారు.. అనంతరం మంత్రి మాట్లాడారు.. సౌత్‌ఇండియన్ స్థాయిలో చేస్తున్న జోష్ నంది అవార్డుల కార్యక్రమానికి తమ ప్రభుత్వం తరపున విధాలుగా అండగా ఉంటామన్నారు... దక్షిణాదిలో ఉన్న అన్నిరంగాలను కలుపుకుని ఇంతటి మహాతనతర కార్యక్రమం చేస్తున్న చైర్మన్ సంజోష్ తగరంకు శుభాకాంక్షలు అని తెలిపారు. సంజోష్ మాట్లాడుతూ, అవార్డుల ప్రదానం జనవరి 26న హైదరాబాద్‌లో జరుగుతుందని తెలిపారు.




**ప్రముఖ దర్శకుడు రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం బబుల్‌గమ్.. మానస చౌదరి హీరోయిన్...ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తోంది.. డిసెంబర్ 29న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు రవికాంత్ పేరేపు మీడియాతో మాట్లాడారు.**



## బబుల్‌గమ్ అందరికీ కనెక్ట్ అవుతుంది:

**ఈచిత్రం జర్నీఎలా స్టార్ట్ అయ్యింది?**

క్షణం తర్వాత కృష్ణ అండ్ లీల చేశాను.. నిజానికి కృష్ణ అండ్ లీల థియేటర్లలో రిలీజ్ కావాల్సి ఉంది.. కానీ కోవిడ్‌తో ఓటిటిలో విడుద లైంది.. లాక్‌డౌన్ కారణంగా యాక్టర్స్ షెడ్యూల్స్ మారిపోయాయి.. చేయాల్సిన ప్రాజెక్టులు ఎక్కువైపోయాయి.. ఈ క్రమంలో కొత్తవాళ్లతో చేయటానికి బబుల్‌గమ్ కథ రాశాను.. రోషన్ నాకు ముందే తెలుసు.. తను హీరోగా పరియం అవుతున్నాడని తెలిసి రోషన్‌ను కలిశాను. ఈ కథకు తను పర్ఫెక్ట్ ఫిట్ అన్పించాడు.. తర్వాత మా జర్నీ మొదలైంది.. జూలైలో షూటింగ్ స్టార్ట్‌చేసి ఫాస్ట్‌గా చేశాం.. బబుల్‌గమ్ అందరికీ కనెక్ట్ అయ్యే కథ.

**కొత్తవాళ్లతో చేయటానికి కారణం?**

ఈసినిమాలో బబుల్‌గమ్‌పై ఒక డైలాగ్ ఉంది.. లవ్, రిలేషన్‌షిప్స్ బబుల్‌గమ్ లాంటిది... మొదట్లో తియ్యగా ఉంటుంది. తర్వాత అంటు కుంటుంది. (నవ్వుతూ)

**ఇది ప్రేమకథా? లేదా ఒక కుర్రాడి జీవితంలోని ప్రేమ ఒక భాగంగా ఉంటుందా?**

ఇది ప్రధానంగా ప్రేమకథ.. ట్రైలర్ రిలీజ్ చేసినపుడు కూడ ఇది రాక్‌స్టార్‌లా ఉంటుందా? లేదా ఒక మ్యూజీషియన్ ఫిల్మ్‌గా ఉంటుందా? అని అడిగారు.. అయితే ఇది ప్రేమకథ ప్రధానంగా ఉండే రిలేషన్‌షిప్ డ్రామా.

**రోషన్ నటనను చాలా మంది అప్రిషియేట్‌చేస్తున్నారు.. ఒక ఆడియన్‌గా మీరేం చెబుతారు?**

రోషన్ ఫెంటాస్టిక్, ట్రైలర్‌లో చూసింది పది శాతమే..సినిమాలో చాలా అద్భుతంగా చేశాడు. రోషన్, మానస ఇద్దరూ చాలా చక్కగా నటించారు. అలాగే ఇందులో నటించిన మిగతా నటీనటులు కూడ చక్కటి ప్రతిభను కనబర్చారు.

**సుమ రషెస్ చూసి ఏమైనా సూచనలు చెప్పారా? కొంచెం బోల్డ్‌కంటెంట్ కూడ ఉంది కదా?**

లేదండీ.వారి ఇన్వాల్వ్‌మెంట్ ఏమీ లేదు.మొత్తం రోషన్ కే వదిలేశారు. నన్ను రోషన్‌ను బలంగా నమ్మారు.

**హీరోయిన్ మానస గురించి చెప్పండి?**

మానస తెలుగమ్మాయి.. చాలా అద్భుతంగా నటించింది.. తనకి తెలుగు అర్థం కావటం వలన మన రైటింగ్‌లోని సబ్‌టెక్ట్స్ కూడ తనకు అర్ధమవుతుంది.. దీంతో మరింత ఈజీ అయ్యింది..ఇపుడు తెలుగమ్మా యిలు హీరోయిన్లుగా వస్తున్నారు.. దీంతో నేటివిటీ ఇంకొంచెం బిలీవబుల్‌గా ఉంటుంది.

**ప్రొడక్షన్ హౌస్ గురించి?**

మహేశ్వరి మూవీస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వండర్‌ఫుల్ నిర్మాణ సంస్థలు. సినిమాకు కావాల్సిన ప్రతిదీ ఎక్కడా రాజీపడకుండా సమకూర్చారు.. పెట్టాల్సిన దానికంటే ఎక్కువ బడ్జెట్ పెట్టారు. ప్రొడక్షన్, ప్రమోషన్స్ చాలా అద్భుతంగా చేశారు.

**మీ నుంచి కొత్త సినిమాల గురించి?**

ప్రస్తుతానికి నా దృష్టి బబుల్‌గమ్ విడుదలపై ఉంది.. ఈసినిమా విడుదలయ్యాక కొత్త ప్రాజెక్టుపై దృష్టిపెడతా.

## విద్యుత్ చార్జీలు తగ్గించండి

### బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పేడాడ సూరపునాయుడు



ఆముదాలవలస, డిసెంబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సమస్యలపై భారతీయ జనతాపార్టీ ఆందోళన ధర్నా కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగా ఆముదాలవలసలో భారీగా ప్రజలు భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలతో ధర్నా జరిగింది. అన్ని అవకాశాలు ఉన్నా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. విద్యుత్ చార్జీలు విడత విడతలుగా పెంచుతూ సామాన్య మధ్య తరగతి ప్రజలపై భారం మోపుతున్నారు. ఈ నాలుగేళ్లలో సుమారు 700 కోట్ల రూపాయలు అదనపు భారం ప్రజలపై పడింది. వర్షాకాలంలో కూడా సరిగ్గా విద్యుత్‌ను సప్లయ్ చేయలేని రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనం అని రాష్ట్ర ఎస్‌సి మోర్చ అధ్యక్షులు దేవానంద్ పేర్కొన్నారు. అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, జిల్లా అధ్యక్షులు భిర్లంగి ఉమామహేశ్వరరావు, గొద్దు భాగ్యలక్ష్మి, మున్సిపల్ అధ్యక్షురాలు సాధు స్వాతి, పూజ మండల అధ్యక్షుడు జగన్, జిల్లా నాయకులు గాంధీ, గురుగుపల్లి వెంకటరావు, బొడ్డేపల్లి చిన్నబాబు, పాతిన గడ్డయ్య, సాధు మల్లేశ్వరరావుతో పాటు బిజెపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఎలక్ట్రికల్ ఏఈకి వినతిపత్రం అందజేశారు.

## ముక్కోటి వైకుంఠ ఏకాదశి పూజలు

### -ఘనంగా గీతా జయంతి



సంతబొమ్మాళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా సంతబొమ్మాళి మండలం చొక్కారవానిపేట, నౌపద, కారిపేటలలో ముక్కోటి ఏకాదశి పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. చొక్కరవానిపేటలోని రుక్మిణీ, సత్యభామ, రాధా, సమేత వేణుగోపాలస్వామి ఆలయం, కారిపేట శ్రీరాధాకృష్ణ ఆలయంలో కొమర అప్పయ్య ఆధ్వర్యంలో, నౌపద శ్రీలక్ష్మి నారాయణ మఠంలలో ప్రధాన అర్చకులు నగేష్ శర్మ ఆధ్వర్యంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా గీతా జయంతి 18 అధ్యయాలు, తిరువీధి, జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సత్సంగ మహాసభకు సభా అధ్యక్షులుగా చొక్కర గణపతి స్వామి ముఖ్యఅతిథిగా విజయనగరంకు చెందిన స్వప్న హైందవి, ఎస్.వి.రమణ పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ హైందవ సంప్రదాయాన్ని హిందూ సనాతన సంప్రదాయాన్ని హిందూ సనాతన ధర్మంను గ్రామ గ్రామాన చాటి చెప్పాలన్నారు. వీటి కోసం సైనికుల్లా పని చేయాలని అన్నారు. ఈ సృష్టిలో భగవద్గీత చాలా గొప్పదని శ్రీకృష్ణ పరమాత్మ చెప్పారని అన్నారు. అనంతరం అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రైస్తవ మతం నుంచి ఆర్.మరువాడకు చెందిన డొంక సంతోష్‌కుమార్, హిందు మతంలోకి మారడంతో ఆయనకి హిందు మత ధర్మం ప్రకారం నుదిటిపై బొట్టు పెట్టి హిందు మతంలోకి ఆహ్వానించారు. అడ్ల తేజారావు మాస్టర్, ఎంపీటీసీ సూరాడ రాజారావు, బైపల్లి భీమారావు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

పాతపట్నం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

పాతపట్నంలో శనివారం వైకుంఠ ఏకాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేకువజాము నుంచి స్థానిక శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తర ద్వారాన్ని తెరవడంతో వేకువజాము నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఉత్తర ద్వారా గుండా ఆలయంలోకి ప్రవేశించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి

హిరమండలం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు వైభవంగా జరిగాయి. ఆలయాలకు భక్తులు బారులు తీరారు. అన్ని ఆలయాల్లో ఉత్తర ద్వారా గుండా దర్శనం కల్పించారు. స్థానిక అంగూరువీధిలోని రమా సత్యన్నారాయణస్వామి ఆలయంలో వేకువజామున స్వామికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గరుడ వాహనంపై స్వామికి ఊరేగించారు. సాయంత్రం పుష్పార్చన నిర్వహిస్తారు, సుభలయ మెట్ట (తపోగిరి)పై వెలసిన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు బారులు తీరారు. సుదర్శన హోమం, పుష్పార్చన, పల్లకి సేవ నిర్వహించారు. ఆలయం నుంచి బ్యారేజీ సెంటర్ వరకు మైక్‌సెట్‌లను ఏర్పాటు చేశారు. అలాగే కోదండరామాలయం, జగన్నాధస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న ఎఎంసి చైర్మన్

సంతబొమ్మాళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



కోటబొమ్మాళి ఎఎంసి చైర్మన్ సుగ్గు పుణ్యావతి తన డైరెక్టర్‌లతో శనివారం కోటబొమ్మాళి కొత్తమ్మతల్లిని దర్శించుకున్నారు. ఆలయం ప్రధాన అర్చకులు, చైర్మన్‌ల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎఎంసి కార్యాలయంలో వైస్‌చైర్మన్‌గా బొడ్డు వెంకటరమణ, మరో పది మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల ధర్నాలో పాల్గొన్న ఎంజీఆర్

పాతపట్నం, డిసెంబర్ 23 ప్రభాతవార్త



అంగన్వాడీ కార్యకర్తల ధర్నాలో పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు పాల్గొని 15వేలు దీక్ష శిబిరానికి అందించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ మాట్లాడుతూ తాము అధికారం లోకి వస్తే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన ఈనాటి ప్రభుత్వం, అధికారం అనంతరం ఎలాంటి సమస్యలను పరిష్కరించకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ అంగన్వాడీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో అంగన్వాడీలు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడీలు చేస్తున్న శ్రమ వెల కట్టలేనిదని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధిని సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యంగా ఉన్నారని గుర్తు చేశారు. కాగా నెలకు అంగన్వాడీ టీచర్‌కు వేతనం 11500, అంగన్వాడీ ఆయాకు 7వేలు ఈ ప్రభుత్వం ఇస్తుంది. చాలా తక్కువ వేతనంతో వాళ్ల పోషణ కష్టతరంగా మారిందని, ఏవిధంగా వారి కుటుంబాలను నెట్టుకు వస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చి కనీస వేతనం 26000 ఇవ్వాలని ఎంజీఆర్ సూచించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు పాతపట్నం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంజీఆర్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర మారథన్

ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త



ఈ నెల 26 నుంచి ప్రతిష్టాత్మకం గా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర మారథన్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండ్ మీదుగా మెయిన్‌రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతి సచివాలయం నుంచి 300మంది వరకు క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవడంతో క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, మున్సిపల్ మేనేజర్ గొలివి హరిమోహన్, కౌన్సిలర్లు బచ్చు జగన్, వరపటి కోటి, నీలాపు ఢిల్లీ, సాలిన ఢిల్లీ, బలివాడ ప్రకాష్ పట్నాయక్, ప్రత్తి అన్వేష్, సయ్యద్ సుల్తానా, వలంటీర్లు, ఆర్పిలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ సిబ్బంది ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు,పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లతో కార్యాచరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అప్పారావు, ఎంపీపీ ప్రతినిధి కారంగి మోహనరావు, జెడ్పీటీసీ ప్రతినిధి ఉప్పాడ రాజారెడ్డి, ఈఓఆర్‌డి రామారావు, కాళ్ల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

భక్తిశ్రద్ధలతో ముక్కోటి వైకుంఠ ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. అన్ని వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. గిలాయివీధి వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన ఉత్తర ద్వారం గుండా భక్తులు దర్శనం చేసుకున్నారు. వెంకటేశ్వరస్వామికి విశేషపూజలు, అలంకరణ, అభిషేకాలు జరిగాయి. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఉపాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు జరిగాయి. బొడ్డఖాళి కళ్యాణ వెంక టేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహించారు. ఈ ఏడాది శనివారం వైకుంఠ ఏకాదశి రావడంతో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు వేకువ జాము నుంచే దర్శ నానికి బారులు తీరారు. పెద్ద జగన్నాధస్వామి ఆలయంలో కూడా వైకుంఠ ఏకాదశి పూజలు జరిగాయి.

## పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వద్ద బాధితులతో ధర్నా చేపట్టారు. నాలుగేళ్ల కాలంలో మూడురెట్లు విద్యుత్ చార్జీలు పెంచారని, 700 కోట్ల అదనపు భారం పడిందని అన్నారు. వర్షాకాలంలో సైతం విద్యుత్ కోతలు తప్పడం లేదని చెప్పారు. వెంటనే ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బర్రి రామ్మూర్తి, ఆశి సత్యంరెడ్డి, నీలవేణి, కృష్ణవేణి, హేమ, విశ్వనాధంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవం వేడుకలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త



జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ రైతు కులసంఘం ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బెల్లువడ కోటేరుబందరోడ్డు జామి ఎల్లమ్మ గుడి ఆవరణలో పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి అంగన్వాడీ ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నెల సూర్యవరప్రసాద్, ఆశి చిరంజీవులురెడ్డి, తిప్పన కూర్మారెడ్డి, కొండ శంకర్‌రెడ్డి, గుజ్జు మోహనరావు, ఉప్పాడ ఢిల్లీ, బచ్చు రఘునాధ్, పాల్గొన్నారు.

## విజయవంతంగా జ్ఞానభారతి వార్షిక క్రీడావేడుకలు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

స్థానిక జ్ఞానభారతి సీనియర్ సెకండరీస్కూల్‌లో 37వ పాఠశాల వార్షికోత్సవ దినోత్సవ క్రీడలు నిర్వహించారు. సెక్రటరీ జోహార్‌ఖాన్ జ్యోతి వెలిగించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ ఆర్. ఈశ్వర్ ప్రసాద్ క్రీడాజ్యోతిని క్రీడాకారులకు అందించి పోటీలు ప్రారంభించారు. వెటరన్ క్రీడాకారుడు శివప్రసాద్, కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తిల ఆధ్వర్యంలో క్రీడా జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు షార్ట్‌పుట్, బాడ్మింటన్, బాస్కెట్‌బాల్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, హెచ్‌ఎం రషీదా సుల్తానా, ఏఓ ప్రేమ్‌సత్తాజ్‌ఖాన్, మేనేజర్ ప్రమోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు కొళిగాం ప్రాజెక్ట్



ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌పోటీలకు కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు ఎంపికైంది. ట్రైన్‌లలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు, పొగ సేవించేటప్పుడు వాటిని గుర్తిస్తూ అలారం మోగే విధానాన్ని తయారు చేశారు. హెచ్‌ఎం వాసుదేవరావు, సైన్స్ ఉపాధ్యాయుడు పాపారావు, విద్యార్థులు జీరు దిలీప్, హిమాంత్ బెహరా, హోం మహాపాత్రోలకు అభినందించారు.

## బెంతు ఒరియాలకు న్యాయం చేస్తాం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త



బెంతు ఒరియా కులస్తులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తమని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. తహాశీల్దార్ కార్యాలయ ఆవరణలో బెంతు ఒరియా కులస్తులతో సమావేశం నిర్వహించారు. బెంతు ఒరియాలకు ఎస్‌టి కుల ధృవపత్రం అందకపోవడంతో ఫీజు రీయంబర్స్‌మెంట్, విద్యాదీవెన, వసతిదీవెన అందడం లేదని, ఉన్నత విద్యలకు ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారని, రత్తకన్నలో అధిక శాతం మంది బెంతు ఒరియాలు ఉన్నారని సంఘ సభ్యులు తెలియజేశారు. దీనిపై జెసి స్పందిస్తూ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. సమావేశంలో పలాస ఆర్‌డిఓ భరత్‌నాయక్, తహాశీల్దార్ మీనాదేవి, డిప్యూటీ తహాశీల్దార్‌లు శ్రీహరి, గురుప్రసాద్ పాల్గొన్నారు. అంతకు ముందు బస్టాండ్ జంక్షన్‌లో ధర్నా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఓ వాహనాలను అడ్డుకున్నారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని చెప్పారు.

## జాతీయ స్థాయి స్విమ్మింగ్‌పోటీలకు వెళ్తున్న క్రీడాకారునికి వితరణ

ఇచ్ఛాపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త



జనవరి 3నుంచి 9 వరకు ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు వెళ్తున్న ఈదుపురంనకు చెందిన గోవింద్ బెహరా అనే క్రీడాకారునికి అదే గ్రామానికి చెందిన జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీల్లో పేరు తీసుకుని రావాలని కోరారు. గతంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, స్విమ్మింగ్ క్రీడాకారులు గోవింద్ బెహరా, సింహాచలం బెహరా, తరుణ్ బెహరాలను అభినందించి మెడల్స్, సర్టిఫికేట్లు అందజేశారు.

## చక్కెర కర్మాగారం తెరిపించాలని జనసేననేత పేడాడ రామ్మోహన్ డిమాండ్

ఆముదాలవలస, డిసెంబర్ 23 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లాలో ప్రధానమైన పరిశ్రమగా పేరుగాంచిన ఆముదాలవలస సహకార చక్కెర కర్మాగారాన్ని స్థానిక రైతులు మరియు షేర్ హోల్డర్లతో కలిసి కర్మాగారం వద్ద జనసేన పార్టీ ఆముదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు గళం వినిపించారు. ఈ సందర్భంగా పేడాడ రామ్మోహన్ మీడియాతో మాట్లాడుతూ దాదాపురగా 25వేల మంది ప్రత్యక్షంగాను మరియు పరోక్షంగాను ఉపాధి మరియు లబ్ధి పొందుతున్న ఈ ఆముదాలవలస సహకార చక్కెర కర్మాగారాన్ని మూత పడేటట్లుగా చేసి జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారని వాపోయారు. ప్రతిసారి ఈ చక్కెర కర్మాగారంను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, సభాపతి తమ్మినేని సీతారాం కేవలం ఎన్నికల హామీని వాడుకుని ప్రజలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే చక్కెర కర్మాగారం ముగిసిపోయిన అధ్యయమని వర్ణిస్తూ రైతుల కష్టాలను అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ముగిసిపోయిన అధ్యయం కాదని చక్కెర కర్మాగారం తెరిపించేందుకు అన్ని విధాల జనసేన పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాడుతుందని, ఈ చక్కెర కర్మాగారం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అందించేందుకు రానున్న జనసేన తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, జనసేన నాయకులు సతీష్‌కుమార్, గంగు కోటేష్, స్థానిక రైతులు, ఫ్యాక్టరీ షేర్ హోల్డర్లు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త
25 Glorious years

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

మెళియాపుట్టి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాదాసీదాగా సమావేశం శనివారం నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఈశ్వరమ్మ అదే విధంగా వారి యొక్క వ్యక్తిగత కారణాల దృష్ట్యా హాజరు కాకపోవడంతో భరణికోట ఎంపీటీసీ రవికుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు శాఖలకు చెందిన వివరాలను అధికారులు చదివి వినిపించారు. సమస్యల పట్ల పలువురు సభ్యులు స్పందిస్తూ ప్రస్తుతం రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలులో మిల్లుల వద్ద రెవెన్యూ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సభ్యులకు కోరారు. గ్రామాలలో నిర్వహించే కార్యక్రమాలకు వారికి భాగస్వామ్యం కల్పించాలని కోరారు. పలు పాఠశాలల్లో మరుగుదొడ్లు, ఇతర సమస్యలు ఉన్నాయని ఎంఈఓ దృష్టికి పలువురు సభ్యులు తీసుకెళ్లారు. జెడ్పీటీసీ గూడ ఎండయ్య, ఎంపీపీ ప్రతినిధి ఉదయ్‌కుమార్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎఎంసి అధ్యక్షురాలుగా పుణ్యావతి

కోటబొమ్మాళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలుగా సంతబొమ్మాళి మండలం ఆకాశలకవరం గ్రామానికి చెందిన సుగ్గు పుణ్యావతి కార్యాలయంలోని తన చాంబర్‌లో శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. అలాగే ఉపాధ్యక్షులుగా మండలం కిష్టిపురం గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ కార్యకర్త బొడ్డు వెంకటరమణ, పది మంది డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి మంత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని తూచా తప్పకుండా రైతుల కోసం పని చేస్తానని ఆమె అన్నారు. రైతులకు వ్యవసాయ మార్కెట్ ద్వారా అందే ప్రతి సేవను అర్హులకు అందే విధంగా కృషి చేస్తానని ఆమె అన్నారు. అనంతరం కోటబొమ్మాళిలోని కొత్తమ్మతల్లి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి జెడ్పీటీసీలు పాల వసంతరెడ్డి, దుబ్బ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, వైసీపీ సీనియర్ నాయకులు సుగ్గు రామిరెడ్డి, రెండు మండలాల నుంచి వచ్చిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలపార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, పార్టీ కన్వీనర్లు పాల్గొన్నవారిలో ఉన్నారు.



## సమర్ధవంతంగా పని చేయాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల దృష్ట్యా తహాశీల్దార్లు, సూపర్‌వైజర్లు, బిఎల్‌ఓలు సమర్ధవంతంగా పని చేయాలని టెక్కలి సబ్‌కలెక్టర్ నూరల్ కమార్ కోరారు. శనివారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమస్యలు ఏమైనా ఉంటే పై అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ జామి ఈశ్వరమ్మ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

కోటబొమ్మాళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



పలు గ్రామాల్లోని ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని భక్తులతో అత్యంత వైభవంగా నిర్వహించారు. హరిశ్చంద్రపురం గ్రామంలో కోదండ రామాలయంలో సామూహిక సత్యన్నారాయణవ్రతం ఉదయంనుంచి పూజా కార్యక్రమాలు, అన్నసంతర్పణ, స్వామివారి తిరువీధి, తదితర కార్యక్రమాలు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, ఉన్నత ఉద్యోగి పూజారి సత్యన్నారాయణ, ఎంపీటీసీ 2 పూజారి సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే దంత, గుంజలోవ, కొత్తపేట, తిలారు, ఊడికలపాడు తదితర గ్రామాల్లో పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని శనివారం తిరుమలలోని శ్రీవెంకటేశ్వరస్వామిని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అందరికీ మంచి జరగాలని రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని స్వామివారిని కోరుకున్నారు.

## అంబరాన్నంటిన వైకుంఠ ఏకాదశి పూజలు

గార, డిసెంబర్ 23 ప్రభాతవార్త



గార మండలం సాలిహుండం గ్రామం శ్వేతగిరి కొండపై వెలసిన శ్రీకాలేయ మర్దన వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయ శాశ్వత ధర్మకర్త మధురెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మహేంద్రడసాయి శర్మ వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మకర్త మధురెడ్డి ఆలయ అర్చకులు సాయిశర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము 3 గంటల నుంచి 5 గంటల వరకు కాళీయ మర్దన వేణుగోపాలస్వామి వారికి పంచామృతాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రత్యేక పూజలు నిర్వహించి పంచ హారతి, నక్షత్ర హారతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. విశేష ఆభరణ అలంకారం నిర్వహించి భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా దర్శనములు చేయించడం జరిగిందని తెలిపారు. భక్తులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారు దర్శనం చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వందల సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాళీయ మర్ధన వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఒడిశా గజపతి జిల్లా పర్లాకిమిడి పట్టణంలోని గజపతి స్టేడియంలో గజపతి ఉత్సవాలు గత నాలుగు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. ఐదవ రోజు ఈ ఉత్సవాలు ముగుస్తున్నాయి.

ప్రభాతవార్త-పాతపట్నం

24-12Pg10exHMNWJQEOG:Layout 1 1/1/02 5:48 AM Page 1






## పునియాకు మద్దతుగా పహిల్వాన్ పద్మశ్రీ అప్పగింత

**న్యూఢిల్లీ:** లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ రెజ్లింగ్ సమాఖ్యకు అధ్యక్షుడిగా ఎన్నికవడంతోమరోసారి వివాదం రేగింది. ఇప్పటికే ఒలింపియన్ సాక్షిమాలిక్ రెజ్లింగ్‌వదిలేస్తున్నట్లు ప్రకటించింది. బజరంగ్‌పూనియా పద్మశ్రీని వెనక్కి ఇచ్చేసారు. ప్రముఖ పారా రెజ్లర్ వీరేందర్‌సింగ్ సైతం వీరికి మద్దతు పలికారు. తన పద్మశ్రీని వెనక్కి ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ దేశ పుత్రిక నాసోదరికోసం నేను కూడా నా పద్మశ్రీని తిరిగి ఇచ్చేస్తాను. ప్రధానమంత్రి నరేంద్రమోడీజీ నా సోదరి సాక్షిమాలిక్‌నుచూసి నేను గర్వపడుతున్నాను. దేశంలోని ఇతర అగ్రశ్రేణి క్రీడాకారులు కూడా దీనిపై తమ నిర్ణయాన్ని ప్రకటించాలని కోరుతున్నానని చెప్పాడు. గూంగా పహల్వాన్‌గా గుర్తింపు పొందిన పారా రెజ్లర్ వీరేందర్‌కు 2021లో పద్మశ్రీ పురసానకరం లభించింది. అదే ఏడాది నవంబరులో అవార్డు అందుకున్న మర్నాడే పారా అథ్లెట్లకు న్యాయంచేయాలంటూ హరియాణా సిఎం ఇంటిముందు అవార్డులతో ఆందోళనకు దిగారు. అయితే ఈపరిణామాలపై తొలిసారి హర్యానాప్రభుత్వం స్పందించింది. ఉపముఖ్యమంత్రి దుశ్యంత్ చౌతాలా మాట్లాడుతూ ఉద్వేఘభరిత నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన క్రీడాకరులను కోరారు. మననిర్ణయాలు భావోద్వేగాలపై ఆధారపడకూడదని అన్నాడు. రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు జరిగాయి. ఫలితాలు వచ్చాయి కానీ క్రీడాకారులు ఇలాంటి సంచలన ప్రకటనలుచేయడం సరికాదని చౌతాలా అన్నారు.

## ఆర్సీబీకి ఆడాలన్నది నాకల.. అది నెరవేరింది

### ఎల్ఎస్జీ కెప్టెన్ కెఎల్ రాహుల్



**లక్నో:** టీమిండియా స్టార్ బానయటర్, ఎల్ఎస్జీ కెప్టెన్ కెఎల్‌రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఐపిఎల్ మొదలైననాటినుంచి తాను ఆర్సీబీ జట్టుకు ఆడాలని కలగన్నట్లు తెలిపాడు. అందుకు తగినట్లుగానే ఆర్సీబీ తనకు ఛాన్స్‌లిచ్చిందని గుర్తుచేసుకున్నాడు. 2013లో ఆదర్సీబీ తరపున ఐపిఎల్‌లోకివచ్చిన కర్ణాటక బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఆమరుసటి ఏడాది టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. ఆస్ట్రేలియాతో టెస్టుసిరీస్ సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఓపెనర్‌గా, వికెట్‌కీపర్‌గా సేవలందిస్తూ వైస్ కెప్టెన్‌స్థాయికి ఎదిగాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో టీమిండియా వన్డే జట్టుకెప్టెన్‌గాకొనసాగి సిరీస్ గెలిపించాడు. తదుపరి టెస్టుసిరీస్‌కోసం సిద్ధం అవుతున్నాడు. ఐపిఎల్‌లో చాలాకాలంపాటు పంజాబ్‌కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. ఒక్కసారికూడా టైటిల్‌గెలవలేకపోయాడు. క్యాష్‌రిచ్‌లీగ్‌లోకిఎంట్రీ ఇచ్చిన లక్నో సూపర్‌జెయింట్స్‌కు నాయకుడిగా వచ్చాడు. గత రెండుసీజన్లలో లక్నో ప్లే ఆఫ్స్ చేరింది కానీ ఫైనల్‌వరకూ రాలేదు. తాజాగా ఆతడు చేసిన వ్యాఖ్యలు ఇపుడు వైరల్ అవుతున్నాయి. యువకుడిగా ఉన్న సమయంలో నా ట్యాలెంట్ రుజువుకోసం ఆర్సీబీ నాకు ఎన్నో ఛాన్స్‌లిచినచందన్నాడు. ఐపిఎల్ మొదలైననాటినుంచే ఆర్సీబీకి ఆడాలన్న కోరిక ఉండేది. ఆర్సీబీ ఎప్పుడూ నా హృదయానికి దగ్గరగా ఉంటుందని అన్నాడు. ఆర్సీబీ కూడా ఐపిఎల్‌లో ఇంతవరకూ ఒక్కసారి కూడా విజేతగా రాలేదన్న సంగతి తెలియందికాదు. ఆర్సీబీకి 19 మ్యాచ్‌లు ఆడిన రాహుల్ 417 పరుగులుచేసాడు. ఇందులో నాలుగు అర్థసెంచరీలున్నాయి. ఐపిఎల్ 2016 సపీజన్‌లో 397 పరుగులతోరాణించిన రాహుల్ జట్టును ఫైనల్‌కు చేర్చడంలో తనవంతుపాత్రపోషించాడు. ఈ ఏడాది ఐపిఎల్ ఎడిషన్‌లో గాయం కారణంగా రాహుల్‌మధ్యలోనే లక్నోను వీడితే కృనాల్‌పాండ్యా కెప్టెన్‌గా కొనసాగాడు.

## మూడుఫార్మాట్లలో టెస్టులంటేనే ఇష్టం: కోహ్లీ

**ముంబయి:** క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలో తనకు టెస్టులంటేనే అమితమైన ఇష్టమని, టీమిండియా తరపున వందకంటే ఎక్కువ టెస్టులు ఆడటం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానని రన్‌మెషిన్ కింగ్ విరాట్‌కోహ్లీ వానయఖానయనించాడు. టెస్టుక్రికెటర్ కావాలన్న నాకల నెరవేడమే కాకుండా ఇక్కడివరకూ వచ్చినందుకు గర్వంగా ఉందని వెల్లడించాడు. సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్‌లో విరాట్‌కోహ్లీ సత్తా చాటాడు. దిగ్గజ బానయటర్ సచిన్ టెండూల్కర్ వనేనడ సెంచరీల రికార్డును బద్దలుకొట్టి సరికొతనత చరిత్ర సృష్టించిన ఈరన్‌మెషీన్ ఐసిసి ఈవెంట్‌లో టాప్‌రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఫైనల్‌లో టీమిండియా ఆసీస్‌చేతిలో ఓటమిని జీర్ణించుకోలేక కన్నీటిపర్యంతం అయ్యాడు. సఫారీగడ్డపై ఒక్కసారికూడా భారత్ జట్టు గెలవలేదు. ఈ అపవాదు చెరిపేసేందుకే మళ్లీ రోహిత్‌తో కలిసి కోహ్లీ సఫారీ గడ్డపై అడుగుపెడుతున్నాడు. కోహ్లీ ఇంటికి వెళ్లడంపై స్పష్టమైన కారణం ఎమిటో తెలియకపోయినా ఈ విషయంపై ఆతడు ముందే బిసిసిఐ అనుమతి తీసుకున్నట్లు తేలింది. ఈనెల 26 నుంచి జరిగే తొలిటెస్టు సమయానికి మళ్లీ దక్షిణాఫ్రికాకు వస్తాడని, మ్యాచ్‌కూడా ఆడతాడని బిసిసిఐ అధికారి ఒకరు చెప్పారు. మరోవైపు ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌చేతివేలి గాయం కారణంగా టెస్టుసిరీస్‌నుంచి తప్పుకున్నాడు. ఆతడి స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌కు పిలుపునిచ్చారు సెలక్టర్లు.

## ఐపిఎల్ 2024కు పాండ్యా దూరం!



**ముంబయి:** ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ యాజమాన్యం ఏరికోరి గుజరాత్ టైటాన్స్ నుంచి తెచ్చుకుని కెప్టెన్సీ అప్పగించిన హార్థిక్ పాండ్యా ఐపిఎల్ 2024 సీజన్ ఆడటం కష్టమేనని తెలుస్తోంది. గాయంతో ఆతడు లీగ్‌మొత్తానికి దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. వన్డేప్రపంచకప్ తర్వాత ఐపిఎల్ 2024కు సంబంధించిన అంశాలుక్రికెట్‌ఫ్యాన్స్‌కు చర్చనీయాంశం అవుతున్నాయి వన్డే ప్రపంచకప్ 2023 సందర్భంగా గాయపడిన హార్థిక్ పాండ్యా తర్వాత ఆస్ట్రేఇయాతో సిరీస్‌కు దక్షిణాఫ్రికా పర్యటనలు దూరమైన అంశం తెలిసిందే. ఈస్టార్ ఆల్‌రౌండర్‌కనీసం ఆఫ్ఘన్‌తోపరన యటననాటికైనా అందుబాటులోకి వస్తా డని భావించారు. గాయం తీవ్రత ఎకునకవగా ఉన్న కారణంగా ఆఫ్ఘన్‌తో సిరీస్‌తోపాటు ఐపిఎల్ 2024 సీజన్‌లోనూ ఆఇడటం కష్టమేనని తెలుస్తోంది. ఐపిఎల్ ముగిసిన వెంటనే టి20 ప్రపంచకప్ ఉన్న నేపథ్యంలో పాండ్యా పరంగా రిస్క్ తీసుకునేందుకు బిసిసిఐ ఇష్టపడటంలేదు. ఒకవేళ టీమిండియా టి20 జట్టు కెప్టెన్సీకి రోహిత్ ఆసకినతచూపించక పోతే ఆబాధనయతలను హార్థిక్ పాండ్యాచేపట్టాల్సి ఉంటుంది. అందుకే బిసిసిఐ ఆచితూచి వ్యవహరిస్తోంది. హార్థిక్ ఐపిఎల్‌కనఉ దైరం అయితే ముంబయి కెప్టెన్‌గా మళ్లీ రోహిత్ శర్మనే నియమిస్తారన్నది ఖాయం అయింది. అయితే తిరిగి రోహిత్ కెప్టెన్సీ చేపట్టడం కష్టమేనని కూడాచెపుతున్నారు. అదే జరిగితే జట్టులో సీనియర్ అజయిన జస్‌ప్రీత్‌బుమ్రా, సూర్యకుమార్‌లలో ఒకరికిముంబయి జట్టు కెప్టెన్సీ బాధ్యతలు వస్తాయి. అయితే బిసిసిఐనుంచి కానీ ముంబయి ఇండియన్స్‌నుంచి కానీ అధికారికప్రకటన మాత్రం రాలేదు.



## సిరీస్ సాధించినా మూడో వన్డేలో కివీస్‌కు షాక్

### 98 పరుగులకే ఆలౌట్ చేసిన బంగ్లాజట్టు.. 9 వికెట్ల తేడాతో బంగ్లా గెలుపు

**బెనోని:** న్యూజిలాండ్‌క్రికెట్ జట్టుకు బంగ్లాదేశ్ గట్టిషాకిచ్చింది. మూడో వన్డేలో అనూహ్యంగా విజేతగా నిలిచింది. పటిష్టమైన కివీస్‌జట్టును సొంతగడ్డపై 98 పరుగులకే ఆలౌట్‌చేసి సతానతచూపించింది. ఏకంగా తొమ్మిది వికెట్ల తేడాతో గెలుపొంది క్లీన్‌స్వీప్‌నుంచి తప్పించుకుంది. కాగామూడువన్డే,మూడు టి20 మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు బంగ్లాదేశ్ న్యూజిలాండ్ పరనయటనకువెళ్లింది. ఇరుజట్లమధ్య ఈనెల 17నుంచి వన్డేసిరీస్ ఆరంభం అయింది. తొలిమ్యాచ్‌కు వర్షం ఆటంకం జరిగితేడక్‌వర్త్ లూయిస్ పద్ధతిప్రకారం కివీస్ బంగ్లాను 44 పరుగులతో ఓడించింది. ఇక రెండో విన్డేలోకూడా ఏడు వికెట్లతేడాతో ఓడించి సిరీస్ కైవసంచేసుకుంది. మూడో వన్డేలో కూడా జోరు కొనసాగించినా న్యూజిలాండ్‌కు బంగ్లాజట్టు గట్టిషాక్ ఇచ్చింది. నేపియర్ వేదికగాజరిగిన మ్యాచ్‌లో బంగ్లాజట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఆరంభంనుంచే దూకుడు పెంచిన బంగ్లా బౌలర్లు న్యూజిలాండ్ బ్యాటర్లను తిప్పలు పెట్టారు. పేసర్లు షోరిపుల్ ఇస్లాతం మూడు, తాంజిం హసన్‌సకీబ్‌మూడు, సౌమ్యాసర్కార్ మూడు వికెట్లతో చెలరేగితే ముస్తాఫిజుర్ ఒక వికెట్‌తీసాడు. బంగ్లా ఫాస్ట్‌బౌలర్ల ధాటికి కివీస్ బ్యాటింగ్ ఆర్డర్ కుదేలయింది. ఓపెనర్ విల్‌యంగ్ 26 పరుగులతో కివీస్ ఇన్నింగ్స్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మరో ఓపెనర్ రచిన్ రవీంద్ర ఎనిమిదిపరుగులకే పరిమితం అయ్యాడు. కెప్టెన్ టామ్ లాథమ్ 21పరుగులచేసాడు. మిగిలినవారంతా విఫలం అయానయరు. దీనితో 31.4 ఓవర్లలో 98 పరుగులుమాత్రమే చేసిన కివీస్ ఆలౌట్ అయింది. లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. బౌలింగ్‌తో చెలరేగిన బ్యాటర్ సౌమ్యా సర్కార్ 167 బంతులతో నాలుగు పరుగులేచేసి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.మరో ఓపెనర్ అనముల్‌హక్ 37 పరుగులుచేసాడు. వన్‌డైన్ బ్యాటర్‌కెప్టెన్ నజ్ముల్ షాంటో అజేయఅర్థసెంచరీచేసాడు. మొత్తంగా 42 బంతుల్లో ఎనిమిది ఫోర్లసాయంతో 51పరుగులుచేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. కాగా బంగ్లాదేశ్‌కు న్యూజిలాండ్ గడ్డమీద ఇదే తొలివన్డే విజయం అవుతోంది. ఈ చారిత్రక విజయంతో బంగ్లా ఆటగాళ్ల సంబరాలు అంబరాన్ని తాకాయి.



## రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ జోరు

### ఐదు వికెట్ల నష్టానికి 233 పరుగులు చేసిన మహిళలు

### అయినా కొనసాగుతున్న భారత్ టీమ్ ఆధిపత్యం

**ముంబయి:** భారత్ ఆస్ట్రేలియాల మహిళాజట్లమధ్య జరుగుతున్న ఏకైక టెస్ట్‌మ్యాచ్ ఆసకినతకరంగా మారుతోంది. మూడోరోజు ఆటముగిసే సమయానికి ఆసీస్ తన రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల నష్టానికి 233 పరుగులుచేసింది. క్రీజ్‌లో అన్నాబెల్ సదర్‌లాండ్ 12, గార్డనర్ ఏడు పరుగులతో ఉన్నారు. ప్రస్తుతం ఆసీస్ 46 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. తహ్లియా మెక్‌గ్రాత్ 73 పరుగులచేసి అర్థసెంచరీతో మెరిసింది బెత్‌మూనీ 33, లిట్చ్‌ఫీల్డ్ 18, పెరీ 45, ఎలీసా హీలే 32 పరుగులుచేసారు. భారత బౌలర్లు హర్మన్‌ప్రీత్ కౌర్ రెండు, స్నేహ్‌రాణా రెండువికెట్లుతీసారు. ఓవర్‌నైట్ స్కోరు 376/7 స్కోరుతో మూడోరోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ స్టార్ పూజావస్త్రాకర్ 47 పరుగులతో వికెట్‌ను కోల్పోయింది. దీప్తిశర్మ 78 కూడా మరో ఎనిమిదిపరుగులు మాత్రమే జోడించి పెవిలియన్‌కు చేరింది. అనంతరం రేణుకా సింగ్ ఎనిమిదిపరుగులతో దూకుడుగా ఆడేక్రమంలో ఔట్ అయింది. దీనితో భారత్ 406 పరుగులకు పరిమితం కావాల్సి వచ్చింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 187 పరుగులకు చేరింది. చివరిమూడు వికెట్లను టీమిండియా 30 పరుగుల వ్యవధిలో చేజార్చుకుంది.

## ప్రభుత్వం చేసే వ్యయంపై నియంత్రణ అవసరం..

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ప్రతి రాష్ట్రం తమ పరిధిలో ప్రజల శ్రేయస్సుని దృష్టిలో పెట్టుకుని తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌కు కేటాయిస్తుంది. ముఖ్యంగా రాష్ట్ర బడ్జెట్‌లు సామాజిక, ఆర్థిక ప్రాధాన్యతలను ప్రతిబింబించే విధంగా తయారు చేస్తుంది. అయితే రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ వ్యయం వినియోగం, పెట్టుబడి, బదలీ చెల్లింపుల ఆధారంగా ఉండాలి అనిగ్రహించాలి. ఎందుకంటే ప్రభుత్వ బడ్జెట్ ఆర్థిక వనరుల కేటాయింపు, వినియోగం ఒక ప్రాంతం శ్రేయస్సు, అభివృద్ధి పథాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవస్థాపక, సామాజిక వృద్ధికి వాస్తవికంగా దోహదపడే రంగాల్లోకి ప్రజా నిధులు న్యాయబద్ధంగా మళ్లించబడుతున్నాయని నిర్ధారించడానికి రాష్ట్రస్థాయి వ్యయాలను పర్యవేక్షించడం అత్యవసరం. వృధా ఖర్చులు, ఆర్థిక దుర్వినియోగం, అవినీతిని నిరోధించడానికి, తద్వారా పౌరుల ప్రయోజనాలను కాపాడడానికి కఠినమైన ఆలోచనాత్మకతమైన నియంత్రణ అవసరం. రాష్ట్ర ప్రభుత్వాలు చేసే ఖర్చులకు వారినే జవాబుదారీగా ఉంచడం వల్ల బడ్జెట్ కేటాయింపులో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. అంతే కాకుండా బాధ్యతాయుతమైన పాలనను ప్రోత్సహిస్తుంది. స్వల్పకాలిక రాజకీయ లాభాలను అందించగల కేటాయింపులు దీర్ఘకాలంలో రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను ప్రమాదంలో పడేసే ప్రజాకర్షక చర్యలను నిరోధించడంలో ప్రభుత్వం వ్యూహాత్మక దృష్టి కీలక సాధనంగా మారుతుంది. వ్యయం రెండు గ్రూపులుగా విభజించబడింది. అభివృద్ధి చెందినవి, అభివృద్ధి చెందనివిగా డివైడ్ చేశారు. అభివృద్ధి వ్యయం ప్రధానంగా గ్రామీణ, పట్టణ అభివృద్ధి కోసం అంటే మౌలిక సదుపాయాలకు సంబంధించిన సామాజిక, ఆర్థిక సేవలపై దృష్టిపెడుతుంది. పంజాబ్, కేరళ మినహా చాలా పెద్ద రాష్ట్రాలలో అభివృద్ధి వ్యయం వాటా 50శాతానికి మించి ఉందని అధ్యయనం పేర్కొంది. అదే సమయంలో వ్యయం అతి తక్కువ స్థాయిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌లు ఉన్నాయి. ఈ రాష్ట్రాలు 1990 నుంచి 2020 వరకు అభివృద్ధి వ్యయంలో క్షీణతను చవిచూశాయని అధ్యయనం వెల్లడించింది. రాష్ట్ర ఆర్థికవ్యవస్థల ఆర్థికకోణాన్ని, ముఖ్యంగా అభివృద్ధికి మూలధన వ్యయం, దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి, మెరుగైన ఉత్పాదకతలో కీలకమైన అంశాలని రవి కపూర్ తలసరి మొత్తం మూలధన వ్యయం చేసే అధ్యయన సమయంలో గమనించినట్లు పేర్కొన్నారు. 1990-91లో 475 ఉండగా, 2008- 09లో 1553కి పెరగ్గా, 2010-11లో 1332కి తగ్గింది. ఆపై 2020-21లో 1926కి పెరిగింది.



## భారీ వర్షాలతో పెరిగిన పప్పుల ధరలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** దేశంలో అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాలు, వరదలతో అనేక ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. కూరగాయల నుంచి పప్పు ధాన్యాల వరకు అన్ని రేట్లు పెరిగి పోయాయి. దీనికి తోడు ఇప్పటికే బియ్యం ధరలు ఆకాశానికి చేరడంతో ఆందోళన కలిగిస్తోంది. వర్షాభావ పరిస్థితులు ఉత్పత్తిపై ప్రభావం చూపితే సరఫరాలో కొరతఏర్పడుతుంది. దీంతో అన్ని రకాల రోజువారీ వినియోగ వస్తువుల ధరలు పెరగనున్నాయి. రవాణా ఖర్చుతో పాటు హోటల్ భోజనం కూడా పెరుగుతుంది. చివరికి ఇదంతా వినియోగదారుడి జేబులపై భారాన్ని మోపనుంది. రిటైల్ మార్కెట్లో పప్పులు ఒక ధర అయితే, జియో మార్ట్, డీమార్ట్, రిలయన్స్ మార్ట్, విశాల్ మార్ట్‌లలో ఈ ధర మళ్లీ మారడాన్ని చూడవచ్చు. మసాలా దినుసుల రేట్లు కూడా భారీగానే పెరుగుతున్నాయి. జీలకర్ర, పసుపు, మిర్చి, మిరియాలు, ఇతర మసాలా దినుసుల ధరలు పెరుగుతున్నాయి. సుగంధ ద్రవ్యాల ద్రవ్యోల్బణం జులై 20 నుంచి 22శాతంపైన ఉంది. ఇది డిసెంబర్, మార్చి మధ్య రిటైల్ ద్రవ్యోల్బణానికి మరో 0.6శాతం పాయింట్లను జోడించవచ్చని ఆర్థిక నిపుణులు చెప్పారు. ఎందుకంటే తదుపరి పంట వరకు ధరలు తగ్గే అవకాశం లేదు. అయితే అధిక ధరలు సాస్‌లు, ప్యాక్ చేసిన ఆహార ఉత్పత్తులు, మసాలాలు, జామ్‌లు, మిఠాయిలు మొదలైన ఇతర ఆహార ఉత్పత్తుల ధరలపై ప్రభావం చూపుతాయి. వర్షాలు కురవకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిన కొద్దిపాటి పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు అవస్థలు పడుతున్నారు. వ్యవసాయోత్పత్తులు ఇప్పటికీ మార్కెట్‌కు సక్రమంగా సరఫరా కాకపోవడంతో కూరగాయలు, కిరాణా ఉత్పత్తులు, ఎండుమిర్చి, ఇతర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. పేద, మధ్య తరగతి ప్రజలు బతకలేని వాతావరణం ఏర్పడింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా వెల్లుల్లి దిగుబడి తగ్గి ఇటీవల కేజీ రేటు రూ.300 మార్కుకు చేరిన విషయం విదితమే.



## వాణిజ్యం

## హెచ్‌సిఎల్‌కు షాక్..4 లక్షల కోట్ల ఎంక్యాప్ ఆనందం ఆవిరి..

**ముంబై, డిసెంబరు 23:** భారతీయ సాంకేతిక రంగం అభివృద్ధిలో హెచ్‌సిఎల్ టెక్ పాత్ర ఎంతో ఉంది. తాజాగా ఈ కంపెనీ మార్కెట్ విలువ 4 లక్షల కోట్లను దాటింది. తద్వారా ఈ ఫీట్ సాధించిన 13వ అతిపెద్ద లిస్టెడ్ కంపెనీగా అవతరించింది. అయితే సంస్థకు ఆ సంతోషం ఎక్కువ కాలం నిలవలేదని చెప్పవచ్చు. అకస్మాత్తుగా వచ్చిపడిన ఓ పెద్ద విపత్తు నుంచి బయట పడేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతోంది. తను హ్యాండిల్ చేస్తున్న ఓ క్లౌడ్ ప్రాజెక్టు రాన్సమ్‌వేర్ దాడికి గురైనట్లు హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ తెలిపింది. ఇందుకు గల కారణాలను, భద్రతా వైఫల్యాలను అర్థం చేసుకునేందుకు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపింది. సమస్య పరిష్కారంకోసం చర్యలు తీసుకుంటున్నట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. 'సైబర్ భద్రత, డేటా ప్రొటెక్షన్‌కు మేము అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. ఘటనకు గల మూల కారణాన్ని అంచనా వేయడానికి, అవసరమైన చర్యలు తీసుకోవడానికి వాటాదారులతో సంప్రదింపులు జరుపుతున్నాం. దీని కారణంగా మా మొత్తం నెట్‌వర్క్‌పై ఎటువంటి ప్రభావం లేదు' అని హెచ్‌సిఎల్ టెక్ తెలిపింది. ఆస్ట్రేలియాలోని విక్టోరియాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ ప్లానింగ్ నుంచి ఓ భారీ కాంట్రాక్టును పొందినట్లు ఈ నెల 14న హెచ్‌సిఎల్ ప్రకటించింది.

## 200 మంది ఉద్యోగులకు షేర్ చాట్ ఉద్వాసన

**ముంబై, డిసెంబరు 23:** ఒకపక్క ఫండింగ్ సమస్యలతో పాటు మరోపక్క వ్యాపారాలు అనుకున్నంత స్థాయిలోవృద్ధిని సాధించక పోవడంతో స్టార్టప్ ఎకోసిస్టమ్ దెబ్బతింటోంది. దీంతో వరుసగా కంపెనీలు తమ ఉద్యోగులను తొలగిస్తూ లేఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. తాజాగా సోషల్ మీడియా స్టార్టప్




యూనీకార్న్ దిగ్గజం షేర్ చాట్ సైతం ఇదే దారిని ఎంచుకుంది. కంపెనీ తమ మొత్తం ఉద్యోగుల్లో 15 శాతం మంది అంటే దాదాపు 200 మందిని తొలగించింది. ఇదే క్రమంలో 2023 సంవత్సరంలో కంపెనీ వాల్యుయేషన్ కూడా 1.5 బిలియన్ డాలర్లు అంటే భారతీయ కరెన్సీ ప్రకారం దాదాపు రూ.28,300 కోట్లు క్షీణించినట్లు వెల్లడైంది. తాజా లేఆఫ్స్ కారణంగా చాలా మంది ఉద్యోగులు పింక్ స్లిప్స్ అందుకోవాల్సి వచ్చింది. కంపెనీ తన ఖర్చులను క్రమబద్ధీకరించుకుని రానున్న 4-6 త్రైమాసికాల్లో వ్యాపారాన్ని లాభదాయకంగా మార్చాలనే ఆలోచనలో ఉంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం గూగుల్, టెమాసెక్ సపోర్ట్ ఉన్న షేర్‌చాట్ సంస్థ కొత్తగా 50 మిలియన్ డాలర్లు ఫండింగ్ పొందేందుకు చివరి దశలో ఉన్నట్లు వెల్లడైంది. దాదాపు 8 యేళ్ల కిందట ప్రారంభమైన కంపెనీ ఇప్పటి వరకు మొత్తంగా 1.4 బిలియన్ డాలర్ల మేర మూలధనాన్ని వివిధ సందర్భాల్లో పెట్టుబడిదారుల నుంచి సమీకరించింది. యేడాది మొదట్లో జనవరి నెలలో షేర్‌చాట్ 20శాతం అంటే 500 మంది ఉద్యోగులను తొలగించింది. దీని తర్వాత అదే నెలలో షేర్ చాట్ సహ వ్యవస్థాపకులు భాను ప్రతాప్ సింగ్, ఫరీద్ అహ్సాన్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్ పాత్రల నుంచి తప్పుకున్నారు. షేర్‌చాట్ పెట్టుబడిదారుల్లో టైగర్ గ్లోబల్, స్నాప్, ట్విట్టర్, లైట్‌స్పీడ్, ఎలివేషన్ కేపిటల్‌తో పాటుగా పవన్ ముంజాల్, అజయ్ శ్రీధర్ శ్రీరామ్ వంటి పరిశ్రమ ప్రముఖులు ఉన్నారు. కంపెనీ విలువ 2021లో ఒక బిలియన్ డాలర్ల మార్కును అందుకోవడంతో యూనికార్న్ హోదాను దక్కించుకుంది. కంపెనీ కొత్తగా ఫాంటసీ స్పోర్ట్స్ యాప్, లైవ్ ఆడియో చాట్ సర్వీస్ కార్యక్రమాలను ఆలస్యంగా ప్రారంభించినప్పటి నుంచి లాభదాయకతను కొనసాగించడానికి కష్టపడుతోంది. అయితే మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం 65మిలియన్ డాలర్ల కంటే తక్కువగానే నమోదైంది. ప్రస్తుత తొలగింపుల తర్వాత కంపెనీ పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య 1,500కి చేరుకుంది.

## 2023లో బెస్ట్ ఎల్ఐసి స్కీమ్స్ ఇవే..

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద జీవిత బీమా సంస్థ. మన దేశంలో నంబర్ వన్. వీటిల్లో అధిక రాబడితో పాటు పన్ను ప్రయోజనాలు కూడా ఉంటున్నాయి. ఎల్ఐసి జీవన్ శాంతి అనేది నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, సింగిల్ ప్రీమియం డిఫర్డ్ యాన్యుటీ ప్లాన్. ఇది పాలసీ మెచ్యూరిటీకి వచ్చిన తర్వాత సాధారణ చెల్లింపులను పొందేందుకు కాలక్రమేణా నిధులనుసేకరించవచ్చు. ఇది పాలసీదారులకు పదవీ విరమణ ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. దీనిలో ఫండ్‌లకు గరిష్ట పరిమితి లేదు. ఫ్లెక్సిబుల్ ప్రీమియం చెల్లింపులు చేసిన తర్వాత వ్యక్తులు యాన్యుటీ చెల్లింపుల ద్వారా జీవితకాల ఆదాయాన్ని పొందేందుకు అవకాశం ఉంటుంది. 2023 జనవరిలో ఎల్ఐసి జీవన్ శాంతి ప్లాన్స్ కోసం యాన్యుటీ రేట్లను పెంచింది. జనవరి 20, 2023న ప్రారంభించబడిన జీవన్ ఆజాద్ ఇన్సూరెన్స్ పాలసీ అనేది పరిమితి ప్రీమియంతో లభించే ప్లాన్, ఇది రక్షణలు, పెట్టుబడులను సులభతరం చేయడానికి రూపొందించబడింది. జీవన్ ఆజాద్ పన్ను ఆదాయ, మెరుగైన రాబడి, మెచ్యూరిటీ ప్రయోజనాలు, మరణ ప్రయోజనాలు వంటి అనేక ఫీచర్‌లో వస్తుంది. పాలసీదారులు గరిష్టం గా 50 యేళ్ల మెచ్యూరిటీ కాలవ్యవధితో, 70 యేళ్ల వయస్సు వరకు తీసుకోవచ్చు. రైడర్ ప్రయోజనాలలో అదనపు ఎంపికలు యాక్సిడెంట్‌డెత్, లైదా వైకల్య ప్రయోజనం తీసుకోవచ్చు. ఎల్ఐసి ప్రీమియం మినహాయింపు పొందొచ్చు. రెండేళ్లకు మించి ప్రీమియంలను తప్పకుండా చెల్లించినట్లయితే, పాలసీదారు రుణ సౌకర్యాన్ని కూడా ఎంచుకోవచ్చు. ధన్ వృద్ధి అనేది నాన్-లింక్డ్ సేవింగ్స్ ఇన్సూరెన్స్ స్కీమ్. ఎండోమెంట్ ప్లాన్‌లతో పాలసీదారులకు పొదుపు క్రమశిక్షణను కలిగిస్తుంది. మెచ్యూరిటీ బెనిఫిట్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రొటెక్షన్, సింగిల్ ప్రీమియం, టాక్స్ బెనిఫిట్స్ వంటి బహుళ ప్రయోజనాలతో పాటు పాలసీ హోల్డర్‌లు స్కీమ్‌లలో ఇన్వెస్ట్ చేయాలనుకుంటే టర్మ్‌ని నిర్ణయించుకోవడానికి ఎంపికలు అందుబాటులోఉన్నాయి. అయితే హామీఇవ్వగల కనీసమొత్తం రూ.1,25,000 గరిష్టంగా రూ.5000 గణిజాల్లో ఎంతైనాఉండవచ్చు. పెట్టుబడిదారులు ఈ పథకంతో పాటు రైడర్ ప్రయోజనాలను కూడా ఎంచుకోవచ్చు. నిర్ణయించిన మెచ్యూరిటీ వ్యవధి ముగిసే సమయానికి అధిక రాబడిని పొందేలా చూసుకోవచ్చు. రక్షణ, పొదుపులను సులభతరం చేసే సంయుక్త చొరవతో 2023 జులైలో జీవన్ కిరణ్ పథకాన్ని ఎల్ఐసి ప్రారంభించింది.



## మళ్లీ కొత్త సమరానికి ఉద్యోగులు..2024 గురించి షాకింగ్ నివేదిక!

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక మందగమనం కారణంగా చాలామంది ఉద్యోగులు తమ ప్రస్తుత జాబ్స్ మానేందుకు కొద్దిగా సంకోచిస్తున్నారు. అయితే 2024లో ఈట్రెండ్ పూర్తిగా మారిపోనుందని తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 28శాతం మందిఉద్యోగులు తమ ప్రస్తుత యజమానులను విడిచిపెట్టాలని ఉద్యోగ మార్పు గురించి ఆలోచిస్తున్నారు. వీరు కొత్త ఉద్యోగ అవకాశాల కోసం చురుకుగా వెతుకున్నట్లు బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) సర్వేలో వెల్లడైంది. అందువల్ల యజమానులు తమ ఉద్యోగులకు నిజంగా ముఖ్యమైనది ఏమిటో అర్థం చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడం, పెట్టుబడి పెట్టడం గతంలో కంటే చాలా క్లిష్టమైనదిగా మారినట్లు నివేదికలో పేర్కొంది. బిసిజి ఇండియా, ఆస్ట్రేలియా, జపాన్, యూకే, అమెరికా, కెనడా, ఫ్రాన్స్, జర్మనీతో సహా మరో 8 దేశాల్లో 11వేల మంది నుంచి సేకరించిన సర్వే సమాచారం ప్రకారం ఈ వివరాలను వెల్లడించింది. వీరిలో సగం మంది పని గంటలు, వేతన చెల్లింపులు, బెనిఫిట్స్ కోసం మారుతున్నట్లు వెల్లడించారు. మరికొందరు తమకు ఇష్టమైన పనికోసం, సపోర్ట్ కోసం మారుతున్నట్లు పేర్కొన్నారు. అసలు ఉద్యోగం మారడానికి ఏది పురికొల్పుతుందని ప్రశ్నించగా, ఎక్కువ మంది ఉద్యోగులు ఫంక్షనల్ విషయాలను ప్రస్తావించినట్లు వెల్లడైంది. సంస్థ నిర్వాహకుల పట్ల తీవ్ర అసంతృప్తి, అట్రిషన్ రిస్క్ రెట్టింపు కావడంతో ముడిపడి ఉంటుంది. ప్రపంచ సగటు 28శాతంతో పోలిస్తే, ఆ సెంటిమెంట్‌తో 56శాతం మంది ఉద్యోగులు ప్రమాదంలో ఉన్నారు. వాస్తవానికి తమ మేనేజర్‌లతో ఎక్కువగా సంతృప్తి కలిగి ఉండడం రాజీనామాలు రెండింతలు కావడానికి కారణం అవుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.